



# మనసులో మాట

KANCHARLA

సంచలన తెలుగు దిన పత్రిక






ప్రచురణ:-విశాఖపట్నం:- పబ్లిషర్ కంచర్ల ఉపేంద్ర:- సంపుటి:1 సంచిక:69:- గురువారం 30 అక్టోబర్ 2025:- ఎడిటర్ కంచర్ల అచ్యుతరావు:-పేజీలు25:- వెలరూ/ 7-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణా: గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్


### ఆ రెండు పదవులు
## ఖాళీగాలేవు

- రాజకీయాల్లో ప్రస్తుతం ఏ సీటు ఖాళీగా లేదన్న అమిత్ షా
- నితీశ్ బీహార్ సీఎంగా, కేంద్రంలో మోదీ ప్రధానిగా ఉంటారన్న అమిత్ షా
- మరోవైపు, తేజస్వి యాదవ్‌ను ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించిన మహాఘట్‌బంధన్



2

### తెలంగాణకు మొంథా తుఫాన్
## సీఎంకీలక ఆదేశాలు

- రైతులకు నష్టం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచన
- మొంథా ప్రభావం అధికంగా ఉన్న జిల్లాల అధికారులు అప్రమత్తంగా ఉండాలన్న సీఎం
- ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై హైడ్రా, జీహెచ్‌ఎంసీ వెంటనే స్పందించాలన్న ముఖ్యమంత్రి



2

# మొంథా మిగిల్చిన విధ్వంసం

మొంథా తుఫాన్ ఫంజా విసిరింది. అనుకున్నంత తీవ్రత లేకపోయిన ఈదురుగాలులు, ఎడతెరపి లేని వర్షాలు కారణంగా భారీ నష్టాన్ని చవిచూడవలసి వచ్చింది. తుఫాను రాష్ట్రంలోని 22 జిల్లాలు, 403 మండలాలపై తీవ్ర ప్రభావం చూపింది. దీంతో ఆయా ప్రాంతాలలోని సుమారు 4 లక్షల ఎకరాలలో పంట నష్ట సంభవించిందని ప్రభుత్వం ప్రాధమికంగా అంచనా వేసినట్లు తెలుస్తోంది. అనేక ప్రాంతాలలో రాకపోకలు నిలిచిపోయాయి. తీరప్రాంతాలలోని రహదారులు దెబ్బతినగా, పలు ప్రాంతాల్లో విద్యుత్తు స్థంబాలు నేలకూలాయి. ఇదిలావుండగా, మొంథా తుఫాను వస్తుందని భారీ నష్టం సంబంవించే అవకాశం ఉందని భావించిన ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకుని ప్రాణనష్టం జరగకుండా చూసింది. ఎక్కడ కూడా ప్రజలు ఇబ్బందులు పడకూడదన్న భావనతో ఎక్కడికక్కడ సహాయక బృందాలను ఏర్పాటు చేసింది. ముందస్తు చర్యలలో భాగంగా 1204 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసింది. తుఫాన్ ప్రభావంతో ఇబ్బందులు ఎదుర్కొనే సుమారు 75 వేల 802 మందిని పునరావాస కేంద్రాలకు తరలించారు. ఎప్పటికప్పుడు ప్రజలకు సమాచారం అదించాలన్న భావనతో సెల్ టవర్లను సిద్ధం చేశారు. వీటి ద్వార సుమారు 3.5 కోట్ల మందికి మెస్సేజ్‌లు పంపించారు. దీనికి తోడుగా ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్ , మంత్రి లోకేష్, హోంమంత్రి అనిత ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. డ్రోన్ల సహాయంతో సమాచారం, యంత్ర పరికరాలు, వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబు ఏరియల్ పర్యటన చేశారు. ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా మొంథా తుఫాన్ దాని పని అది చేసుకుపోయింది. 4 లక్షల పంటపలాలు నీటిమునిగింది. తీర ప్రాంతాలలో రహదారులు దెబ్బతిన్నాయి. అనేక గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. విద్యుత్తు స్థంబాలు నేతకొరిగాయి. ముఖ్యంగా ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలు, విశాఖపట్టణం, కృష్ణా, ఉమ్మడి గుంటూరు, ఉమ్మడి ప్రకాశం, పొట్టి శ్రీరాములు నెల్లూరు ఇలా అనేక జిల్లాలలో తీవ్ర నష్టాన్ని చూపింది. శ్రీకాకుళం జిల్లాలో ఎడతెరపు లేని వర్షం కారణంగా వంశధార ,నాగావళి, బహుదా నదుల ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. వజ్రపు కొత్తూరు మండలం పెద్ద బడాం వద్ద కల్వర్టు కొట్టుకు పోయింది. ఆముదాలవలస, నర్సన్న పేట, టెక్కలి ప్రాంతాలలో వేసిన కందితో పాటుగా ఇతర పంటబాగా దెబ్బతిన్నాయి. ఎడతెరపిలేని వర్షాల కారణంగా అనేక జిల్లాలలోని సరిహద్దు గ్రామాలకు రాకపోకలు నిలిచి పోవడంతో జనజీవనం అస్తవ్యస్థమైంది. అయితే మండలాల వారీగా వర్షం కారణంగా ఎంత నష్టం జరిగిందనేది ప్రాధమిక అంచనా వేస్తున్నట్లు అధికారులు వెల్లడిస్తున్నారు



- పలు జిల్లాలను కదిపేసి..తడిపేసిన తుపాను
- గాలుల బీభత్సానికి ఇద్దరు మృతి, భారీగా ఆస్తి, పంట నష్టం
- కోనసీమలో 20 వేల ఎకరాల్లో వరి పంట ధ్వంసమైనట్లు మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడి
- తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సీఎం చంద్రబాబు ఏరియల్ సర్వే, సమీక్ష
- పునరావాస కేంద్రాల్లోని బాధితులకు ఆర్థిక సాయం, నిత్యావసరాల పంపిణీ
- నష్టాల అంచనాలకు రంగంలోకి దిగిన కలెక్టర్లు, అధికార యంత్రాంగం







2

## శభాష్ సీఎం సారూ..

ప్రకృతి వైపరీత్యాలను ఎలా ఎదుర్కోవాలో సీఎం చంద్రబాబు సారథ్యంలోని ప్రభుత్వ యంత్రాంగానికి తెలిసినట్టు మరెవరికీ తెలియదనే విషయం మరోసారి 'మొంథా' తుపాను నేపథ్యంలో రుజువైంది. మొంథా తుపాను సమాచారాన్ని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించిన నాటి నుంచి తుపాను ప్రభావిత ప్రాంతాల్లోని కలెక్టర్లు, అన్ని శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ సీఎం చంద్రబాబు చక్కని ప్రణాళికతో అడుగులు వేశారు. ఎప్పటికప్పుడు టెలీ, వీడియో కాన్‌ఓరెన్స్ లతో..మరో వైపు ఆయా జిల్లాల ఇన్చార్జి మంత్రులను నేరుగా పంపి దిశానిర్దేశం చేయించారు. గతంలో హుద్ హుద్, కోనసీమ హరికేన్ తుపాన్లను సమర్ధవంతంగా ఎదుర్కొన్న అనుభవం చంద్రబాబుకు ఉంది. ఆ అనుభవమే మొంథా తుపాను ఆటలు సాగకుండా తోక ముడిచేలా చేశారు. తుపాను ప్రభావిత జిల్లాలలో అధికారులు కూడా తమకిదో ఛాలెంజ్



అన్నట్టుగానే భావించి అలుపెరగకుండా పనిచేశారు. క్రింది స్థాయి అధికారులను అప్రమత్తం చేశారు. మొత్తంపై 'శభాష్ సీఎం సార్' అని మరోసారి చంద్రబాబుని రాష్ట్ర ప్రజలు అనుకునేలా చేశారు. తుపాను అనగానే ఆస్తి నష్టం ఎంతో కొంత తప్పదు. అలాగే పంటలను కాపాడటం కష్టమే. ఇవి కాకుండా మనుషులకు, పశువులకు పెద్ద నష్టం వాటిల్లలేదు

# రఫేల్‌పై 'శివాంగీ'నాదం..

### రాష్ట్రపతితో ఉన్న ఈ పైలట్ ఎవరో తెలుసా?

: రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము బుధవారం రఫేల్ యుద్ధ విమానంలో విహరించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు. ఇందులో యుద్ధ విమాన పైలట్ శివాంగి సింగ్‌తో దిగిన ఫొటో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. 'ఆపరేషన్ సిందూర్' సమయంలో ఆమెని బంధించినట్లు పాక్ ప్రచారం చేయడంతో సింగ్ పేరు అప్పట్లో మార్మోగింది. ఇంతకీ ఎవరీ 'రఫేల్ రాణి'..పహల్గాం దాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టిన సమయంలో దాయాది పాకిస్థాన్ సోషల్ మీడియాలో విపరీతంగా అసత్య ప్రచారం చేసిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగానే భారత్‌కు చెందిన రఫేల్ సహా పలు యుద్ధ విమానాలను నేలకూల్చామని, ఓ మహిళా పైలట్‌ను బంధించామని పాక్ అబద్ధాలు వల్లెవేసింది. ఈ ప్రచారాన్ని భారత్ అప్పట్లోనే ఖండించింది. దీంతో నాడు శివాంగీ సింగ్ పేరు నెట్టింట తెగ వైరల్‌గా మారింది. ఇప్పుడు ఆమెతో రాష్ట్రపతి ముర్ము ఫొటో దిగడంతో శివాంగీ మరోసారి వార్తల్లో నిలిచారు. ఆమె కోసం నెటిజన్లు శోధిస్తున్నారు.వాయుసేన 'గోల్డెన్' గర్ల్‌సింగ్ స్వస్థలం వారణాసి. అక్కడే పాఠశాల విద్యాభ్యాసం పూర్తి చేసిన ఆమె.. బెనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో డిగ్రీ పట్టా అందుకున్నారు. ఈ క్రమంలోనే ఎన్‌సీసీలో చేరారామె. ఆపై 2016లో ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో శిక్షణ తీసుకున్నారు. చిన్నతనం నుంచీ పక్షిలా ఆకాశంలో ఎగరాలని కలలు కన్న ఆమె.. ఎప్పటికైనా పైలట్ అవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. మొదటి దశ యుద్ధ విమాన పైలట్లుగా నియమితులైన మోహనా సింగ్, భావనా కాంత్, అవనీ చతుర్వేది స్ఫూర్తితో పైలట్‌గా శిక్షణ తీసుకున్నారు. 2017లో రెండో దశ యుద్ధ విమాన పైలట్లలో ఒకరిగా



ఎంపికైన శివాంగీ.. మిగ్-21 బైసన్ యుద్ధ విమానాలు నడపడంలో ప్రావీణ్యం సాధించారు. మిగ్ ఫైటర్ జెట్లు నడిపిన అనుభవంతోనే 2020లో దేశంలోనే అత్యాధునిక రఫేల్ యుద్ధ విమానాన్ని నడిపే అవకాశం దక్కించుకున్నారు. అప్పటి నుంచి అంబాలా ఎయిర్‌బేస్‌లోని 'గోల్డెన్ యారోస్' స్క్వాడ్రన్ బృందంలో భాగంగా విధులు నిర్వర్తిస్తున్నారురఫేల్ రాణిగా.2022లో జరిగిన గణతంత్ర వేడుకల్లో 'భవిష్యత్తు కోసం భారత వైమానిక దళం రూపాంతరం చెందుతోంది' అనే థీమ్‌తో ఇండియన్ ఎయిర్ ఫోర్స్ శకటాన్ని ప్రదర్శించింది. ఈ శకటంలో రఫేల్ ఫైటర్ జెట్ యుద్ధ విమానం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ శకటంపై శివాంగి సింగ్

మిగతా 2

### బీహార్‌లో భాజపా
## రిమోట్ కంట్రోల్ సర్కారు

- ప్రధాని మోదీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డ రాహుల్ గాంధీ
- ఓట్ల కోసం మోదీ ఏమైనా చేస్తారని విమర్శ
- ఛఠ్ పూజ సమయంలో మోదీ స్విమ్మింగ్ పూల్‌లో స్నానం చేశారని ఆరోపణ
- పారిశ్రామికవేత్తల కోసమే మోదీ పనిచేస్తున్నారని ఫైర్
- దేశవ్యాప్తంగా కులగణన చేపడతామని హామీ
- బీహార్‌లో డబుల్ ఇంజన్ ప్రభుత్వాన్ని కూల్చాలని పిలుపు



2




# మొంథా తుఫాన్ సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు

హైదరాబాద్: తెలంగాణలో మొంథా తుపాన్ ప్రభావంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిఅధికారులను ఆరా తీశారు. వరి కోతల సమయం కావడంతో పాటు పలు చోట్ల కళ్లాల్లో ధాన్యం ఆరబోసిన నేపథ్యంలో రైతులకు ఎటువంటి నష్టం వాటిల్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాల్లోనూ తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఉమ్మడి ఖమ్మం, ఉమ్మడి వరంగల్, ఉమ్మడి నల్గొండ జిల్లాల్లో మొంథా తుపాన్ ప్రభావం అధికంగా ఉండగా, హైదరాబాద్ సహా ఇతర జిల్లాల్లోనూ భారీ వర్షాలు కురుస్తుండడంతో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సీఎం ఆదేశించారు.మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ జంక్షన్‌లో గోల్కొండ ఎక్స్‌ప్రెస్, గుండ్రాతిమడుగు స్టేషన్‌లో కోణార్క్ ఎక్స్‌ప్రెస్ నిలిచిపోవడంతో పలు రైళ్లను దక్షిణ మధ్య రైల్వే అధికారులు దారిమళ్లించిన నేపథ్యంలో ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. తుపాన్ ప్రభావం అధికంగా ఉన్న జిల్లాల్లో ఎస్‌డీఆర్ఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు సమన్వయంతో పనిచేయాలని, జిల్లా కలెక్టర్లు ఆయా బృందాలకు తగిన మార్గదర్శకత్వం వహించాలని సీఎం సూచించారు. వాగులు, వంకలు పొంగే ప్రమాదం ఉన్నందున జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండి, లోతట్టు ప్రాంతాల కుటుంబాలను సహాయక శిబిరాలకు తరలించాలని పేర్కొన్నారునీటి పారుదల శాఖ అధికారులు, సిబ్బంది రిజర్వాయర్లు, చెరువులు, కుంటల నీటి మట్టాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, నీటి విడుదలపై ముందుగానే కలెక్టర్లకు, క్షేత్రస్థాయి సిబ్బందికి సమాచారం ఇవ్వాలని రేవంత్ రెడ్డి ఆదేశించారు. పూర్తిగా నిండిన చెరువులు, రిజర్వాయర్ల వద్ద ఇసుక బస్తాలను ముందుగానే సిద్ధంగా ఉంచాలని తెలిపారు. రోడ్లపై నీరు నిలిచిన ప్రాంతాల్లో, లో లెవల్ బ్రిడ్జీలు, కాజ్‌వేలపై నుంచి రాకపోకలను పూర్తిగా నిషేధించాలని, పోలీసులు, రెవెన్యూ అధికారులు వాటి సమీపంలో బారికేడ్లు ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేయాలన్నారు. తుపాన్ ప్రభావంతో వర్షపు నీరు నిలువ ఉండి దోమలు, ఇతర క్రిమికీటకాలు విజృంభించే అవకాశం ఉన్నందున నగర, పురపాలక, గ్రామ పారిశుద్ధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారువైద్యారోగ్య శాఖ తగినంత మందులు అందుబాటులో ఉంచుకోవాలని, అవసరమైన చోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ప్రాణనష్టం, ఆస్తినష్టం, పశునష్టం చోటుచేసుకోకుండా అన్ని శాఖలు జాగ్రత్తలు వహించాలన్నారు. రెవెన్యూ, విద్యుత్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, వైద్యారోగ్య, పోలీస్, అగ్నిమాపక శాఖలు, ఎస్‌డీఆర్ఎఫ్ సిబ్బంది సమన్వయంతో పని చేయాలని ముఖ్యమంత్రి కోరారు. హైదరాబాద్ నగరంలో ప్రజల నుంచి వచ్చే వినతులకు జీహెచ్ఎంసీ,హైడ్రా, ఎన్‌డీఆర్ఎఫ్, అగ్నిమాపక శాఖ సిబ్బంది తక్షణమే స్పందించాలని సీఎం రేవంత్ ఆదేశించారు.

# ఆ రెండు పదవులు ఖాళీగా లేవు

పాట్నా: బీహార్ లోని అసెంబ్లీ ఎన్నికల్లో రాజకీయం వేడి పెరిగింది. ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్ది చలికాలంలో హాట్ హాట్గా మారింది. నేతలు నువ్వా నేనా అన్నట్లుగా ప్రచారం చేస్తున్నారు. బుధవారం బీహార్ లోని దర్భంగాలో జరిగిన ర్యాలీలో కేంద్ర హెూంమంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా అమిత్ షా మాట్లాడుతూ... ఆర్‌జేడీ, కాంగ్రెస్ పార్టీ వారసత్వ రాజకీయాలు చేస్తున్నాయని మండిపడ్డారు. ఆర్‌జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ తన కుమారుడు తేజస్వి యాదవ్ బీహార్ ముఖ్యమంత్రిగా, కాంగ్రెస్ సీనియర్ నేత సోనియా గాంధీ తమ కుమారులను బీహార్ ముఖ్యమంత్రిగా, తన కుమారుడు రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేయాలని కోరుకున్నారని, కానీ రెండు పదవులు ఖాళీగా లేవని ఇండియా కూటమిని ఎగతాళి చేశారుమహాఘటబంధన్‌ను దొంగల కూటమి అని ఎద్దేవా చేసిన షా లాలూ యాదవ్ పశుగ్రాసం, బిటుమెన్, భూమి-ఉద్యోగాల కుంభకోణాలలో పాల్గొన్నారని, కాంగ్రెస్ రూ.12 లక్షల కోట్ల అవినీతి కేసుల్లో చిక్కుకుందని ఆరోపించారు. రాష్ట్రంలో మహాఘటబంధన్ అధికారంలోకి వస్తే, కాంగ్రెస్-ఆర్జేడీ కలయిక నిషేధిత పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా సభ్యులను ఉంచడం కొనసాగిస్తుందా అని కేంద్ర హెూంమంత్రి ప్రశ్నించారు.పాట్నాలోని ఫుల్వారీ షరీఫ్‌లో పీఎఫ్ఐ కార్యకర్తలు చురుగ్గా ఉన్నారని, దేశవ్యాప్తంగా సోదాలు నిర్వహించి ఆ సంస్థ సభ్యులను కటకటాల వెనక్కి నెట్టారు.బిహార్‌లో ఆర్‌జేడీ-కాంగ్రెస్ కూటమి అధికారంలోకి వస్తే పీఎఫ్ఐ సభ్యులు జైలులోనే ఉంటారని మీరు అనుకుంటున్నారా..? అని ఆయన ప్రశ్నించారు. ఈ తీవ్రవాద సంస్థను నిషేధించింది ఎన్‌డీఏ ప్రభుత్వమేనని అమిత్ షా పేర్కొన్నారు. బెగుసరాయ్ జిల్లాలో జరిగిన మరో ర్యాలీలో అమిత్ షా రాహుల్ గాంధీ ఓటరు అధికార్ యాత్రను విమర్శించారు. కొన్ని నెలల క్రితం చొరబాటుదారులను రక్షించే యాత్ర ప్రారంభించడానికి రాహుల్ గాంధీ బీహార్‌కు వచ్చారని ఆరోపించారు. రాహుల్ గాంధీ, లాలూ యాదవ్ చొరబాటుదారుల పేర్లు ఓటర్ల జాబితాలో ఉండేలా చూసుకోవాలని కోరుకుంటున్నారని. తేజస్వి, రాహుల్ బీహార్‌లో జంగల్ రాజ్ ను తిరిగి తీసుకురావాలని చూస్తున్నారని కేంద్రం మంత్రి అమిత్ షా తెలిపారు.

### రఫేల్‌పై 'శివాంగీ'నాదం..

మొదటి పేజీ తరువాయి

సెల్యూట్ చేస్తూ కనిపించారు. గణతంత్ర వేడుకల పరేడ్‌లో పాల్గొన్న రెండో పైలట్‌గా ఘనత సాధించారు. ఆ సమయంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త ఆనంద్ మహీంద్రా 'రఫేల్ రాణి' అంటూ చేసిన పోస్ట్ ఆకట్టుకుంది.

# బీహార్‌లో భాజపా రిమోట్ కంట్రోల్ సర్కారు

బీహార్ (మనసులో మాట), అక్టోబరు 29:నీతీశ్ కుమార్‌ను ఎదురుగా పెట్టి బిహార్‌లో భాజపా రిమోట్ కంట్రోల్ సర్కారును నడుపుతోందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. భాజపా నేతృత్వంలోని కేంద్రం సామాజిక న్యాయానికి వ్యతిరేకమని విమర్శించారు. ప్రతిపక్షాలు పట్టుబట్టడం వల్లే మోదీ ప్రభుత్వం కుల గణనకు అంగీకరించిందన్నారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ముజఫ్ఫర్‌పుర్‌లో నిర్వహించిన తన తొలి ప్రచార సభలో రాహుల్ ప్రసంగించారు. మహారాష్ట్ర, హరియాణాల్లో ఓట్ల చోరీ జరిగిందని, బిహార్‌లోనూ ఇది పునరావృతమవుతుందని ఆరోపించారు"బిహార్ ప్రభుత్వం రిమోట్ కంట్రోల్ ద్వారా నడుస్తోందని తేజస్వీ యాదవ్ ఆరోపించారు. ఆయన వ్యాఖ్యలతో ఏకీభవిస్తున్నాను. భాజపా (%దీజీ%) కేవలం నీతీశ్ కుమార్‌ను వాడుకుంటోంది. దేశసంపద కొంతమంది సంపన్నుల చేతుల్లోకి వెళ్లిపోతోంది. బిహార్ వంటి ప్రాంతాలు పేదరికంలో కూరుకుపోవడానికి ఇదే కారణం. నోట్ల రద్దు వల్ల దేశ ఆర్థిక వ్యవస్థకు జరిగిన నష్టంపై ప్రధాని మోదీ మౌనంగా ఉన్నారు. ఛఠ్ పూజ సందర్భంగా దిల్లీలోని యమునా నది ఘాట్ వద్ద పూజలు చేయనున్నట్లు ప్రకటించిన ఆయన.. ఆ తర్వాత అది కృత్రిమంగా నిర్మించిందని తెలుసుకుని వెనకడుగు వేశారు" అని రాహుల్ విమర్శించారు. ఓట్ల కోసం ప్రధాని మోదీ ఎంతకైనా వెళ్తారంటూ అనుచిత వ్యాఖ్యలు చేశారు.రాజకీయాల్లో ఏ సీటూ ఖాళీగా లేదు: అమిత్ షా కీలక వ్యాఖ్యలబిహార్ లో 'ఇండియా' కూటమి అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రయోజనాలు కాపాడతామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. రాజ్యాంగ పరిరక్షణకు కట్టుబడి ఉన్నామన్నారు. రాష్ట్ర ప్రజలు తమ సామర్థ్యాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఆధునిక నలంద విశ్వవిద్యాలయానికి కాంగ్రెస్ హయాంలోనే నాంది పడిందన్నారు. భవిష్యత్తులో అమెరికన్లు సైతం తమ ఉన్నత విద్య కోసం ఇక్కడి వస్తారని జోస్యం చెప్పారు.రూ.500కే సిలిండర్: తేజస్వీ యాదతాము అధికారంలోకి వస్తే రూ.500కే వంటగ్యాస్ సిలిండర్లు అందజేస్తామని ఆర్జేడీ నేత, 'మహాగఠ్‌బంధన్' సీఎం అభ్యర్థి తేజస్వీ యాదవ్ ప్రకటించారు. ఇటీవల కాలంలో ఎన్డీయే ప్రభుత్వం రాష్ట్రంలో తీసుకున్న అనేక ప్రజాకర్షక చర్యలు.. గతంలో తాను ఇచ్చిన హామీలకు నకలు అని విమర్శించారు. బయటి వ్యక్తుల నియంత్రణలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వాన్ని గద్దెదించాలని పిలుపునిచ్చారు. అవినీతి, శాంతిభద్రతలపై రాజీలేని వైఖరిని అవలంబిస్తానని తెలిపారరాహుల్ వ్యాఖ్యలను ఖండించిన భాజపాప్రధాని మోదీపై రాహుల్ గాంధీ చేసిన అనుచిత వ్యాఖ్యలను భాజపా తీవ్రంగా ఖండించింది. ఆయన వీధి రౌడీలా మాట్లాడారంటూ మండిపడింది. "ప్రధానికి ఓటు వేసిన ప్రతి వ్యక్తిని ఆయన అవమానించారు. ఓటర్లను, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా ఆయన వ్యాఖ్యలు ఉన్నాయి. కాంగ్రెస్, రాహుల్ గాంధీ చొరబాటుదారులకు బహిరంగంగా అండగా నిలుస్తున్నారు" అని దుయ్యబట్టింది.

# మొంథా మిగిల్చిన విధ్వంసం

రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 29:

మొంథా తుపాను ఏపీకి తీవ్రమైన నష్టాన్ని మిగిల్చింది. పెను విధ్వంసం సృష్టించింది. రాష్ట్రంలో తుపాను ప్రభావిత జిల్లాలలో వేలాది ఇళ్ళు, వేల హెక్టార్లలో పంటలు, విద్యుత్తు టవర్లు దెబ్బతిన్నాయి. తీరం వెంబడి గృహాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. కాకినాడ జిల్లా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహించే పిఠాపురం నియోజకవర్గం యూ కొత్తపల్లి మండలం ఉప్పాడ సముద్ర తీర గ్రామాలలో అనేక ఇళ్ళు నేల కూలాయి. ఉప్పాడ- కాకినాడ బీచ్ రోడ్డు పూర్తిగా ధ్వంసమైంది. భారీ గాలులకు చెట్లు, విద్యుత్తు స్తంభాలు నేలకూలాయి. ఎడతెరిపిలేని వర్షాల కారణంగా రహదారులు ధ్వంసమయ్యాయి. లోతట్టు ప్రాంతాలు జలదిగ్బంధంలో ఉన్నాయి. జనజీవనం స్తంభించింది. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సహాయక చర్యలు చేపట్టాయి. బాపట్ల జిల్లాలో వరద నీటిలో చిక్కుకున్న పలువుర్ని పోలీసులు సురక్షితంగా కాపాడారు. కాకినాడ, మచిలీపట్నం మధ్య నర్సాపురం సమీపంలో మొంథా తుపాను తీరాన్ని దాటినట్లు భారత వాతావరణ శాఖ (ఐఎండీ) తెలిపింది. ఆ తర్వాత క్రమంగా బలహీనపడి తీవ్ర వాయుగుండంగా, ఆపై వాయుగుండంగా మారింది. ఇది వాయవ్య దిశగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, దక్షిణ ఛత్తీస్‌గఢ్ మీదుగా పయనించి రాబోయే ఆరు గంటల్లో అల్పపీడనంగా బలహీనపడనుందని అధికారులు వెల్లడించారు.

**కోస్తా జిల్లాల్లో తీవ్ర నష్టం..**

ఈ తుపాను కారణంగా కోస్తా జిల్లాల్లో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఒక్క కోనసీమ జిల్లాలోనే 20 వేల ఎకరాల్లో వరి పంట దెబ్బతిన్నదని వ్యవసాయ మంత్రి కే అచ్చెన్నాయుడు తెలిపారు. అలాగే తూర్పు గోదావరి జిల్లాలో ఇప్పటి వరకూ 13,500 హెక్టార్లలో వరి పంట మునిగిపోగా, 2,050 హెక్టార్లలో పాక్షికంగా నీట మునిగినట్టు ఈ జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. అలాగే పలు జిల్లాలలో కూడా తీవ్ర నష్టం వాటిల్లింది.

**తుపాను ప్రభావిత జిల్లాలలో సీఎం పర్యటన..**

ముఖ్యమంత్రి చంద్రబాబు తుపాను ప్రభావిత జిల్లాలలో బుధవారం పర్యటించారు. హెలికాప్టర్ ద్వారా ఏరియల్ విజిట్ చేశారు. మునిగిన పంట పొలాలను, పునరావాస కేంద్రాలను స్వయంగా ఆయన పరిశీలించారు. బాపట్ల, పల్నాడు, కృష్ణా, కోనసీమ, ఏలూరు జిల్లాలో సీఎం ఏరియల్ సర్వే కొనసాగింది. చిలకలూరిపేట, పర్చూరు, చీరాల, కోడూరు, నాగాయలంక మీదుగా ఓడల రేవు వరకూ ఏరియల్ విజిట్ చేశారు. కోనసీమ జిల్లా అల్లవరం మండలం ఈదలరేవులో ల్యాండ్ అయి అక్కడ నుండి రోడ్డు మార్గాన ప్రయాణించి నీట మునిగిన పంట పొలాలు పరిశీలించారు.

అంతకు ముందు మంత్రులు, జిల్లా కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి, సహాయక చర్యలపై కీలక సూచనలు చేశారు. గత నాలుగు, ఐదు రోజులుగా సమర్థంగా చర్యలు తీసుకోవడం వల్లే నష్టాన్ని తగ్గించగలిగామని ఆయన పేర్కొన్నారు. మరోవైపు, ప్రభుత్వం బాధితులను ఆదుకునేందుకు కీలక నిర్ణయం తీసుకుంది. పునరావాస కేంద్రాల్లో తలదాచుకున్న వారికి ఒక్కొక్కరికి రూ.1,000 చొప్పున ఆర్థిక సాయం అందించనుంది. ఒక కుటుంబంలో ముగ్గురి కంటే ఎక్కువ సభ్యులుంటే గరిష్ఠంగా రూ.3,000 అందిస్తారు. మొత్తం 75,000 మందిని పునరావాస కేంద్రాలకు తరలించారు. వీరితో పాటు మత్స్యకారుల కుటుంబాలకు 25 కిలోల బియ్యం (చేనేత, మత్స్యకారులకు 50 కిలోలు), కిలో కందిపప్పు, లీటరు పామాయిల్, కిలో చొప్పున ఉల్లిపాయలు, బంగాళా దుంపలు, చక్కెరను ఉచితంగా పంపిణీ చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అధికార యంత్రాంగం నష్టాలను అంచనా వేసేందుకు రంగంలోకి దిగారు. బుధవారం జిల్లా కలెక్టర్లు, ఆయా శాఖలకు చెందిన ఉన్నతాధికారులు తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు.

**పలు జిల్లాలలో ఈదురుగాలులు..**

ఇదిలా ఉండగా తుపాను ప్రభావం మాత్రం ఇంకా కనిపిస్తోంది. శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, అల్లూరి, విశాఖ, అనకాపల్లి జిల్లాలలో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాలలో కూడా భారీ వర్షాలు పడతాయని తెలిపింది. అలాగే కాకినాడ, కోనసీమ, తూర్పు, పశ్చిమ గోదావరి, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, అనంతపురం జిల్లాలలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఏదేమైనా భారీ విపత్తు నుండి క్షేమంగా బయటపడినా రానున్న మరో రెండు మూడు రోజులు ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. విద్యుత్తు స్తంభాలు, కాలువలు, నదులు, సముద్రపు ప్రాంతాలలో అత్యంత జాగ్రత్తగా ఉండాలి. ఏ ముప్పు చెప్పిరాదు

# తుఫాను బాధితులకు రెడ్ క్రాస్ సొసైటీ సహాయక చర్యలు




పాడేరు అక్టోబర్ 29 ( మనసులో మాట ): అల్లూరి సీతారామరాజు జిల్లాలో మొంథా తుఫాను ప్రభావంతో కచ్చా ఇల్లులు జారిపోవడంతో వాటిని గుర్తించి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బాధితులకు పలు సామాగ్రిని అందజేసింది. రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ఆదేశాల మేరకు ఎక్కడైతే ఇల్లులు కూలిపోయిన బాధితులున్నారో వారిని గుర్తించి ఆదుకోవాలని తెలిపారు. రెడ్ క్రాస్ సొసైటీ బృందం పలు వంటసామాగ్రి టార్పాల్ తో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బోర్ర నాగరాజు సొంత నిధులతో బస్తా బియ్యం, కూరగాయలు మంచి నూనె అందజేశారు. జిల్లాలో విపత్తుకర పరిస్థితులలో పునరావాసం ఉండేందుకు రెడ్ క్రాస్ సొసైటీ తరఫున తమ వద్ద నిలువ ఉన్న పలు సామాగ్రిని అందజేయడం జరుగుతుందని అన్నారు. జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో జిల్లాలోని తుఫాను బాధితులకు సహాయం చేసేందుకు రెడ్ క్రాస్ బృందం సంసిద్ధంగా ఉందని అన్నారు. బాధితులకు ఆదుకునేందుకు జిల్లా కలెక్టర్ రాష్ట్ర రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో తమ బృందం ఎప్పటికప్పుడు సహాయక చర్యల్లో పాల్గొంటుందని అన్నారు. మరికొన్ని గ్రామాలకు పూర్తిగా ఇల్లు కోల్పోయిన వారికి సహాయం చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని తెలిపారు. పాడేరు మండలం మినుములూరు, కందమామిడి గ్రామాలలో మట్టి ఇల్లులు కూలిపోయిన వారికి తమ వంతు సహకారాన్ని అందజేశారు. కందమామిడి ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటుచేసిన పునరావేశ కేంద్రాన్ని పరిశీలించి వారికి అందుతున్న సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బోర్ర నాగరాజు తోపాటు జిల్లా వైస్ చైర్మన్ ఎస్ గంగరాజు ప్రధాన కార్యదర్శి జి గౌరీ శంకర్రావు, కోశాధికారి సూర్యారావు కార్యవర్గ సభ్యులు టి ప్రసాద్ నాయుడు మినుములూరు మాజీ ఎంపీటీసీ రమణ తదితరులు పాల్గొన్నారు

# తుఫాను సహాయక చర్యలు పై దృష్టి సారించండి

**తుఫాను కారణంగా తలెత్తిన నష్టాన్ని అంచనాలు సిద్ధం చేయండి**

**తుఫాన్ లో సమర్థవంతంగా పని చేసిన ప్రభుత్వ యంత్రాంగానికి అభినందనలు: జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్**



పాడేరు, అక్టోబర్ 29 ( మనసులో మాట ): తుఫాను కారణంగా తలెత్తిన నష్టాన్ని అంచనా వేయడం, సహాయక చర్యలను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ అన్నారు.తుఫాన్ లో సమర్ధవంతంగా పని చేసిన ప్రభుత్వ యంత్రాంగానికి అభినందనలు తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తుఫాన్ లో నిరంతరంగా క్షేత్ర స్థాయి లో తిరుగుతూ, సమర్థవంతంగా జిల్లా అధికారులు, సచివాలయ సిబ్బంది 24/7 పని చేసారని, వారి సేవలు ఆమోఘమని, వారందరినీ జిల్లా కలెక్టర్ అభినందించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా మన సేవల పట్ల సంతృప్తి చెంది అభినందించారని కలెక్టర్ తెలిపారు. ఇదే స్ఫూర్తి తో ఇంకో రెండు రోజులు పని చేయవలసి ఉంటుందన్నారు. అలాగే గ్రామ స్థాయిలో నాయకులు, యువత ముందుకు వచ్చి ఈ విపత్తు సమయంలో అండ గానిలిచిన ప్రతీ ఒక్కరికి అభినందించారువిద్యుత్ పునరుద్ధరణ, పంట నష్టం అంచనా, గృహ నష్టం సర్వే మరియు సహాయ కేంద్రాల నిర్వహణపై దిశానిర్దేశం చేశారు. తక్షణమే విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనులపై దృష్టి సారించాలని అధికారులు ఆదేశించారు. రాబోయే 2, 3 గంటలలో గరిష్టంగా ఎంతవరకు విద్యుత్‌ను పునరుద్ధరించగలరో అంచనా వేసి ఆ దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు వ్యవసాయ శాఖ మొదట 150 ఎకరాల వరకు మాత్రమే పంట నష్టం ఉందని నివేదించినప్పటికీ, ఈ సంఖ్య ఎక్కువయ్యే అవకాశం ఉన్నందున సెన్సిటివ్‌గా వ్యవహరించాలని ఆదేశించారు. నష్టాన్ని అంచనా వేసేటప్పుడు ఫోటోలు, వీడియోలు, పూర్తి డాక్యుమెంటేషన్‌తో కూడిన ప్రిలిమినరీ ఎస్టిమేట్ పంపాలన్నారు, దీని ఆధారంగా పోస్ట్ సైక్లోన్ ఎన్యూమరేషన్ బృందాలను నియమిస్తామన్నారవిలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్, మండల్ అగ్రికల్చర్ అసిస్టెంట్ మరియు ఏడీలు రైతుల వద్దకు వెళ్లి, నీట మునిగిన పంటలకు ఏం చేస్తే బతికే అవకాశం ఉంటుందో సలహాలు ఇచ్చి దగ్గరుండి పనులు చేయించాలని సూచించారు. వ్యవసాయ, ఉద్యానవన శాఖలు కలిసి పనిచేస్తూ, తుఫాను వల్ల ఎంత ప్రాథమిక నష్టం జరిగిందో, ఎన్యూమరేషన్ ఎప్పుడు ప్రారంభించాలో తెలియజేస్తూ కంట్రోల్ రూమ్‌కు రియల్ టైమ్ డేటా పంపాలన్నారుతుఫాను కారణంగా పాక్షికంగా, పూర్తిగా దెబ్బతిన్న గృహాలు 106 కాగా ప్రతి దెబ్బతిన్న ఇంటికి సంబంధించి, వీఆర్ఓలు మరియు ఇంజనీరింగ్ అసిస్టెంట్ కనీసం నాలుగైదు ఫోటోలతో పాటు రిపోర్ట్ పంపాలని ఆదేశించారు. నష్టం తాజాగా తుఫాను వల్లనే జరిగిందా, లేక గతంలోనే ఉందా అనే విషయాన్ని తప్పనిసరిగా ధృవీకరించాలి అన్నారునష్టం ఎ స్థాయిలో ఉందొ చూసి ధ్రువీకరించి, ఇంటి యజమాని పేరు, ఆధార్ నంబర్, బ్యాంక్ అకౌంట్, ఫోటోలతో కూడిన పూర్తి వివరాలను పంపాలన్నారు. మండల ప్రత్యేక అధికారి ఈ నివేదికలను ధృవీకరించి, కౌంటర్‌సైన్ చేసి పంపాలాన్నారు. సోషల్ మీడియాలో సర్క్యులేట్ అవుతున్న పాత నష్టపు ఫోటోల పట్ల అప్రమత్తంగా ఉండాలని, నిజమైన బాధితులకు మాత్రమే న్యాయం జరిగేలా దృష్టి సారించాలన్నారుప్రస్తుతం 13 పునరావాస కేంద్రాల్లో 774 మందిని తరలించి భోజనం వంటి సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. పునరావాస కేంద్రాల్లో ఉన్నవారి ఫోటోతో కూడిన పూర్తి వివరాలు అందజేయాలన్నారపునరావాస కేంద్రాల్లో కు తరలించబడి వారు కనీసం 24 నుండి 48 గంటలు పునరావాస కేంద్రాల్లోనే ఉన్నారా లేదా అని నిర్ధారించుకోవాలని, లేదంటే నిజమైన బాధితులకు నష్టం జరుగుతుందని హెచ్చరించారఎక్స్ గ్రేషియా రిలీఫ్ సెంటర్లలో 48 గంటలకు పైగా ఉన్నవారికి ప్రభుత్వ జీవో ప్రకారం ఎక్స్ గ్రేషియా చెల్లించడం జరుగుతుందని తెలిపారు. ?ఒక్కరు ఉంటే రూ 1,000, ?ఇద్దరు ఉంటే రూ 2,000, ?ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ ఉంటే గరిష్టంగా రూ 3,000 ఇవ్వడం జరుగుతుందన్నారు

# తుఫాన్ బాధితులకు శరగడం ఆహారం పంపిణీ

పెందుర్తి మనసులో మాట అక్టోబర్ 29: మొంథా తుఫాను బాధితులకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాజీ కార్పొరేటర్ శరగడం చిన్న అప్పలనాయుడు ఆహారం పంపిణీ చేశారు. పెందుర్తి తాండ్రపాపారాయ కళ్యాణమండపంలో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రం, జేఎన్ఆర్ఎం కాలనీలలో ఉన్న 600 మంది నిర్వాసితులకు ఆహారం పొట్లాలను బుధవారం సాయంత్రం అప్పలనాయుడు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ హుదుద్ తుఫాను సమయంలోను, కరోనా విపత్తులోనూ సహాయ కార్యక్రమాలు కొనసాగించినట్లు తెలిపారు. ఇలాంటి విపత్కర సమయాలలో ప్రభుత్వం సాయ మందించినప్పటికీ మానవతా దృక్పథంతో ప్రజలు ముందుకొచ్చి బాధితులను ఆదుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు గొర్లె రాము నాయుడు తదితరులు పాల్గొన్నారు

## పట్టుదలతో చదివి గవర్నమెంట్ పిడి
# ఉద్యోగం సాధించిన డాక్టర్ షహనాజ్ కు అభినందన

గాజువాక (మనసులోమాట)అక్టోబర్ 30

గాజువాక బిజేపి పార్టీ కార్యాలయంలో షహనాజ్ ని రాష్ట్ర మీడియా పేనలిస్ట్ డాక్టర్ కరణంరెడ్డి నరసింగరావు సాలువాతో సత్కరించి ఘణంగా అభినందించారు. ఈ సందర్భంగా కేఎన్ఆర్ మాట్లాడుతూ విశాఖ జిల్లా మర్రిపాలెంకి చెందిన ఒక ఆటో డ్రైవర్ యసీన్ కుమార్తె షహనాజ్ చిన్నతనం నుండి ఎంతో చురుకుగా ఉండేదని చదువుతో పాటు సామాజిక సేవ కూడా చేస్తూ ఉండేదని అన్నారు. బి.ఈడి తో పాటు ,ఇంగ్లీష్ లో పిజి కష్టపడి చదివి మంచి మార్కులు సాధించారని అన్నారు. కూటమి ప్రభుత్వం నిర్వహించిన మెగా డీఎస్సీలో ఒకేసారి మూడు ఉద్యోగాలకు ( ఇంగ్లీష్ టీచర్, పిఈటి,పిడి ) ఎంపికయ్యారని తెలిపారు. వివాహమై ఇద్దరు పిల్లలు ఉన్న ఏకైక ముస్లిం మహిళగా నిలిచారని అన్నారు. ఇటీవలే జెడ్.పి హైస్కూలు చిన్నదొడ్డిగల్లు,నక్కపల్లి మండలం అనకాపల్లి జిల్లాలో వ్యాయమ ఉపాధ్యాయురాలిగా (పిడి) ఉద్యోగంలో చేరారని చెప్పారు. ఉద్యోగంలో చేరిన కొన్ని రోజులలోనే తన సేవలను గుర్తించి, ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ వాళ్ళు ఆమెని ఏ.పి.టి.ఫ్ కౌన్సెలర్ గా అనకాపల్లి జిల్లా కి నియమించడం జరిగిందని అన్నారు. డాక్టర్ షహనాజ్ నేటి యువతకు ముఖ్యంగా వివాహమైన మహిళలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు.పేద కుటుంబంలో పుట్టినా పట్టుదలతో కష్టపడి చదివి ఉన్నత విద్యను అభ్యసించి అనుకున్న లక్ష్యాన్ని సాధించడం గొప్ప విషయమన్నారు. అమ్మ చారిటబుల్ ట్రస్ట్ లో ,ప్రైవేటు స్కూళ్లలో టీచర్ ఉద్యోగం చేసేటప్పుడు తన



ఆహ్వానం మేరకు అప్పటి రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి చేతుల మీదుగా పార్టీ కండువా కప్పుకుని బిజేపిలో చేరారని చెప్పారు. తమ బిజేపి కార్యకర్త మంచి గౌరవప్రదమైన పి.డి ఉపాధ్యాయ ఉద్యోగం సాధించారని కొనియాడారు. గతంలో బిజేపి సభ్యత్వం చేసేటప్పుడు చాలా మందిని పార్టీలో చేర్పించారని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అందుకోవాలని , హైస్కూలు హెడ్ మాస్టర్ కావాలని ఆకాంక్షించారు. డాక్టర్ షహనాజ్ మాట్లాడుతూ తన తల్లి తండ్రులు ఫాతిమా,యసీన్ ,తన భర్త వంశీ ప్రోత్సాహంతో తాను అనుకున్న లక్ష్యాన్ని సాధించానని తెలిపారు. తనలాంటి వారిని ఎంతో మందికి సహాయం చేస్తూ, తనను మోరల్ సపోర్ట్ చేస్తూ తనను సత్కరించిన బిజేపి నాయకులు కేఎన్ఆర్ కి, శంకరరావుకి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు గూటూరు శంకరరావు,సిరసపల్లి సత్యనారాయణ, రామునాయుడు,బొండా సూరిబాబు తదితరులు పాల్గొన్నారు

# మొంథా తుపాన్ కారణంగా కుప్పకూలిన పెంకుటిలు

నాతవరం అక్టోబర్29( మనసులో మాట)

నాతవరం మండలం గ్రామం చెందిన అడిగర్ల రాములమ్మ పెంకుటిల్లు మొంథా తుపాన్ కారణంగా కుప్ప కూలిపోయింది వర్షం గాలులు కారణంగా పెంకుటిల్లు ఒక గది పొట్టు ఉన్న గోడలు పెంకుటిల్లి పైకప్పు పడిపోవడం జరిగింది మధ్యాహ్నం కావడంతో ఏం ప్రాణహాని జరగలేదని చెప్పారు ఇది నైట్ జరుగుంటే మాకు హాని జరిగేది అని చెప్పారు ఇల్లు పడిపోవడంతో అడిగర్ల రాములమ్మ కన్నీరు పెట్టుకుంది దీన్ని అధికారులు పట్టించుకోని మాకు న్యాయం జరిగేలా చూడమని చెప్పారు కూటమి ప్రభుత్వం మాకు సహాయం చేయాలని కోరారు.

# ఒడిషా, రాజస్థాన్‌లోనూ భారీ వర్షాలు



**భువనేశ్వర్అక్టోబర్ 29,( మనసులో మాట ):** మొంథా తుపాను ప్రభావంతో ఒడిషా, రాజస్తాన్‌లోనూ మంగళవారం భారీ వర్షాలు కురిసాయి. ముఖ్యంగా ఒడిషాలోని తీర, దక్షిణ భాగానికి చెందిన 15 జిల్లాలు తుపాను ప్రభావానికి గురయ్యాయి. భారీ వర్షాల కారణంగా కొండచరియలు విరిగిపడ్డం, ఇళ్లు ధ్వంసమవ్వడం, చెట్లు కూలడం వంటి ఘటనలతో సాధారణ జనజీవనం స్తంభించింది. మల్కాన్‌గిరి, కొరాపుట్, గజపతి, గంజాం, కంధమాల్, కలహండి, నబరంగ్‌పూర్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసాయి. గజపతి జిల్లాలో అనక గ్రామ పంచాయతీ పరిధిలోని రహదారిపై కొండచరియలు విరిగపడడంతో ఐదు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. అలాగే ఇదే జిల్లాలో కాశీనగర్ బ్లాక్‌లోని పర్లోడ పంచాయతీ వద్ద లింగ-బరభ రహదారిపైనా కొండచరియలు విరిగిపడ్డాయి. తుపాను ప్రభావంతో రాజస్తాన్‌లోని బుండి జిల్లాలో నైన్వా వద్ద 24 గంటల వ్యవధిలో 130 మీమీ వర్షపాతం నమోదయింది. ఉదయపూర్, కొటా జిల్లాలోనూ భారీ వర్షాలు కురిసాయి.

కేరళలో ఎనిమిది జిల్లాలకు ఎల్లో అలెర్టు

తుపాను ప్రభావంతో కేరళలోని ఎనిమిది జిల్లాలో బుధవారం భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతవరణ శాఖ హెచ్చరించింది. తిరువనంతపురం, కొల్లాం, పథనంథిట్ట, అలప్పుజ, కొట్టాయం, ఇడుక్కి, ఎర్నా కుళం, త్రిస్సూర్ జిల్లాలకు ఎల్లో అలెర్టు జారీ చేసింది.

ఎన్‌డిఎంఎ హెచ్చరికలు

మొంథా తుపాను నేపథ్యంలో మొబైల్ ఫోన్లకు నేరుగా రియల్ టైమ్ హెచ్చరికలను జారీ చేయడాన్ని జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ (ఎన్‌డిఎంఎ) ప్రారంభిం చింది. ఆంధ్రప్రదేశ్, ఒడిషా వ్యాప్తంగా మంగళవారం ఇలాంటి హెచ్చరికలను జారీ చేసింది.

రైల్వే మంత్రి సమీక్ష

మొంథా తుపాను నేపథ్యంలో రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. తుపాను హెచ్చరికలను అంచనా వేస్తూ ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారుల్ని మంత్రి ఆదేశించారు. ముఖ్యంగా విజయవాడ, విశాఖపట్నం, గుంటూరు డివిజన్లలోవార్ రూమ్‌లను ఏర్పాటు చేయాలని, అవసరమైన సామాగ్రి, యంత్రాలను సిద్ధం చేసుకోవాలని సూచించారు.

# లొంగిపోయిన 51మంది మావోయిస్టులు



**రాయ్‌పూర్ అక్టోబర్29,(మనసులోమాట):** ఛత్తీస్‌గఢ్ లోని బీజాపూర్ జిల్లాలో 51మంది మావోయిస్టులు లొంగిపోయారు. వారిలో 20మందిపై మొత్తంగా రూ.66 లక్షల రివార్డు ఉన్నట్లు పోలీసులు బుధవారం ప్రకటించారు. 51మందిలో తొమ్మిది మంది మహిళలు ఉన్నారు. లొంగిపోయిన వారిలో పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ (పిఎల్‌జిఎ) బెటాలియన్ నెంబర్01 మరియు నెంబర్లు 01,02 మరియు 05కు చెందిన ఐదుగురు సభ్యులు, ఏరియా కమిటీ మరియు గ్రూప్‌కు చెందిన ఏడుగురు సభ్యులు ఉన్నారు. స్థానిక సంస్థ స్క్వాడ్ (ఎల్‌ఒఎస్) గ్రూప్‌కు చెందిన ముగ్గురు సభ్యులు, ఒక మావోయిస్టు గ్రూప్ కమాండర్, మావోయిస్టుల బృందానికి చెందిన 14మంది సభ్యులు, 20మంది దిగువ స్థాయి సభ్యులు ఉన్నారని బీజాపూర్ ఎస్‌పి తెలిపారు. 2024 జనవరి నుండి, బీజాపూర్‌లో మొత్తం 650మంది మావోయిస్టులు జనజీవన స్రవంతిలో చేరారని, ఎన్‌కౌంటర్లలో 196మంది మరణించారని అన్నారు. 986మంది మావోయిస్టులను అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు.


# ఫుడ్ పాయిజన్.. 128 మంది విద్యార్థులకు అస్వస్థత

**తమిళనాడు,అక్టోబర్ 29,( మనసులో మాట ):** తమిళనాడులోని ఎక్సెల్ కళాశాల లో 128మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. కుమార పాళయంలోని ఎక్సెల్ కళాశాల హాస్టళ్లలో కలుషితాహారం తిని..గత మూడు రోజులుగా 128 మంది విద్యార్థులు వాంతులు, విరేచనాలతో బాధపడుతున్నట్లు అధికారులు పేర్కొన్నారు. అక్టోబర్ 26న రాత్రి భోజనం చేసిన తర్వాత నలుగురు విద్యార్థినులకు కడుపునొప్పితో పాటు వాంతులు అయ్యాయి. దీంతో వారిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. మరుసటి రోజు మూడు బాలికల హాస్టళ్లు, రెండు బాలుర హాస్టళ్లలో 55 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. మూడు రోజులుగా మొత్తం 128మంది విద్యార్థులు అస్వస్థతకు గురయినట్లు అధికారులు తెలిపారు. ఆహార నమూనాలను సేకరించి ప్రయోగశాలకు పంపా మ న్నారు. ప్రస్తుతం విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉంద న్నారుకళాశాలకు చెందిన పలు హాస్టళ్లలో మొత్తం దాదాపు 3,757 మంది బాలురు, బాలికలు ఉం డగా.. ఉమ్మడి వంటగదిలో వారికి ఆహారాన్ని తయారు చేసి వివిధ మెస్‌లకు పంపిణీ చేస్తున్నట్లు కళాశాల యాజమాన్యం వెల్లడించింది. విద్యార్థులు అస్వస్థతకు గురవడంతో నవంబర్ 2వ తేదీ వరకు మెస్‌లను మూసివేయాలని, కళాశాలకు సెలవులు ప్రకటించాలని కలెక్టర్ దుర్గామూర్తి కళాశాల యాజమాన్యాన్ని ఆదేశించారు. ప్రాథమిక విచారణలో నీటి నిల్వ ట్యాంకులను సరిగా శుభ్రం చేయనట్లు ఆహార భద్రత శాఖ అధికారులు



గుర్తించారు. ఘటనపై దర్యాప్తు కొనసాగుతుందన్నారు.

# రాఘోపూర్‌లో హ్యాట్రిక్ దిశగా తేజస్వి




బీహార్, **అక్టోబర్29,(మనసులోమాట):** బీహార్‌లోని వైశాలి జిల్లా రాఘోపూర్ అసెంబ్లీ నియోజకవర్గానికి ఘన చరిత్ర ఉంది. ఇప్పటికే ఇద్దరు ముఖ్యమంత్రులను అందించిన ఈ నియోజకవర్గం మూడో ముఖ్యమంత్రిని అందించాలని ఉవ్విళ్లూరుతోంది. మహాగఠ్‌బంధన్ ముఖ్యమంత్రి అభ్యర్థి తేజస్వీ యాదవ్‌కు ఇది పెట్టని కోట. గత రెండు ఎన్నికల్లో ఘన విజయం సాధించిన ఆయన మూడోసారి ముచ్చటగా హ్యాట్రిక్ కొట్టడానికి సిద్ధమవుతున్నారు. పట్నా రూరల్‌లోని వైశాలి జిల్లాలో ఉన్న రాఘోపూర్ గంగాతీరంలో ఉంటుంది. అధిక భాగం నదీ పరీవాహక ప్రాంతంలో ఉండే ఈ నియోజకవర్గంలో 3.4 లక్షల మంది ఓటర్లున్నారు. ఈ నియోజకవర్గానికి అగ్ర నేతలు కొత్తేమీకాదు. 1995లో లాలూ ప్రసాద్ ఇక్కడి నుంచి గెలిచి ముఖ్యమంత్రి అయ్యారు. ఆ తర్వాత ఎన్నికల్లో రబ్రీదేవి ఇక్కడి నుంచి ప్రాతినిధ్యం వహించారు. ఆమె ముఖ్యమంత్రిగా సేవలందించాంలాలూ, రబ్రీల కుమారుడు తేజస్వీ యాదవ్.. 25 ఏళ్ల వయసులో 2015లో రాఘోపూర్ నుంచి పోటీ చేసి గెలిచారు. ఆ తర్వాత 2020లోనూ ఆయన 38,000 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ఈసారి గెలిస్తే హ్యాట్రిక్ కొడతారు. ఆయనకు కాంగ్రెస్ పార్టీ, వికాస్‌శీల్ ఇన్సాన్ పార్టీ (వీఐపీ) మద్దతుగా నిలుస్తున్నాయి. జాలరుల కమ్యూనిటీ నిషాద్‌లకు ప్రాతినిధ్యం వహించే వీఐపీ పార్టీ బలం తేజస్వికి కలిసి వస్తోందిసామాజికవర్గ బలరాఘోపూర్‌లో యాదవ సామాజిక వర్గానికి చెందినవారు అత్యధికంగా ఉన్నారు. వారి ఓట్లు సాధించకుండా ఇంతవరకూ అక్కడ ఎవరూ గెలవలేదు. ప్రస్తుతం ప్రతిపక్ష నేతగా ఉన్న తేజస్వి.. రాష్ట్రంలో 10శాతం ఉన్న యాదవ సామాజిక వర్గాన్ని ఏకతాటిపైకి తేగలిగారు. 20ఏళ్లుగా అధికారానికి దూరంగా ఉన్న ఆ వర్గంలో మళ్లీ రాష్ట్రంపై పట్టు సాధించాలనే ఆకాంక్ష పెరిగింది.భాజపా అభ్యర్థీ గట్టి నేతేతేజస్వితో పోటీపడే భాజపా అభ్యర్థి సతీశ్ కుమార్ గట్టిగానే పోరాడుతున్నారు. 2010లో ఆయన జేడీయూ తరపున పోటీ చేసి రబ్రీదేవిని ఓడించి జెయింట్ కిల్లర్‌గా నిలిచారు. మరోసారి ఆ ఫలితాన్ని పునరావృతం చేస్తానని ఆయన ధీమా వ్యక్తం చేస్తున్నారు. గతంలో జిల్లా కేంద్రమైన హాజీపుర్‌కు చేరుకోవాలంటే 6 నుంచి 7 గంటలు పట్టేదని, ప్రధాని మోదీ.. ఈ ప్రాంతం మీదుగా జాతీయ రహదారిని మంజూరు చేశాక పరిస్థితి మారిందని 59 ఏళ్ల సతీశ్ కుమార్ చెబుతున్నారు. ఎన్డీయేలో చీలిక వల్ల 2020లో తాను ఓడిపోయానని ఆయన అంటున్నారు. గత ఎన్నికల్లో చిరాగ్ పాశ్వాన్ పార్టీ ఒంటరిగా పోటీ చేసిందని, ఆ పార్టీ అభ్యర్థికి 30,000 ఓట్లు వచ్చాయని, ధీమా వ్యక్తం చేస్తున్నారుజన్ సురాజ్ పార్టీ నుంచి చంచల్ సింగ్ పోటీ చేస్తున్నారు. తేజస్వి సోదరుడు తేజ్ ప్రతాప్ యాదవ్ పార్టీ నుంచి 36 ఏళ్ల ప్రేమ్ కుమార్ బరిలో ఉన్నారు. రాఘోపూర్‌లో మొత్తం 13 మంది పోటీ చేస్తున్నారు. అయితే పోటీ మాత్రం తేజస్వి, సతీశ్ కుమార్ మధ్యే నెలకొంది.



# బంగ్లాలో పాక్ ఐఎస్ఐ పడగ.. భారత్‌పై విషం చిమ్మే యత్నం..



**ఢిల్లీ అక్టోబర్ 29,( మనసులో మాట ):** సీమాంతర ఉగ్రవాదాన్ని ఎగదోస్తూ భారత్‌తో తరచూ తగవు పెట్టుకుంటోన్న పాకిస్థాన్.. ఇప్పుడు మరో ఎత్తుగడ వేసింది. బంగ్లాదేశ్ వేదికగా న్యూఢిల్లీపై గూఢచర్యానికి పాల్పడేం దుకు సిద్ధమైంది. ఇందులోభాగంగానే ఢాకాలోని తమ దౌత్య కార్యాలయంలో పాక్ నిఘా సంస్థ ఐఎస్ఐ ప్రత్యేక సెల్ ఏర్పాటుకు ఇరుదేశాల మధ్య అంగీకారం కుదిరినట్లు తెలుస్తోంది. ఈ మేరకు విశ్వసనీయ నిఘా వర్గాలను ఉటంకిస్తూ ఆంగ్లమీడియా కథనం వెల్లడించిందిగత కొంతకాలంగా బంగ్లాదేశ్ పాక్ మధ్య స్నేహబంధం పెరుగుతోంది. తాజాగా పాకిస్థాన్ జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ కమిటీ ఛైర్మన్ జనరల్ సాహిర్ షంషద్ మీర్జా బంగ్లాదేశ్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా రక్షణ రంగంలో పరస్పరం మరింత విస్తృత సహకారం అందించు కోవాలని ఇరుదేశాలూ నిర్ణయించుకున్నాయి. పర్యటనలో భాగంగా షంషద్ మీర్జా నేతృత్వంలోని ఎనిమిది మంది సభ్యుల బృందం.. బంగ్లా జాతీయ భద్రతా నిఘా సంస్థ (ఎన్ఎస్ఐ), డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫోర్సెస్ ఇంటెలిజెన్స్ విభాగం అధికారులతో చర్చలు జరిపిందిఈ సందర్భంగా ఢాకాలోని పాక్ హైకమిషన్‌లో నిఘా అధికారులను నియమించుకునేందుకు బంగ్లాదేశ్ అనుమతినిచ్చినట్లు సదరు కథనం వెల్లడించింది. దీంతో త్వరలోనే ఢాకా మిషన్‌లో ఐఎస్ఐ ప్రత్యేక సెల్ ఏర్పాటు కానున్నట్లు సమాచారం. ఈ సెల్‌లో ఐఎస్ఐ నుంచి ఒక బ్రిగేడియర్ స్థాయి అధికారి, ఇద్దరు కల్నల్స్, నలుగురు మేజర్లు ఉండనున్నారట. భారత్‌పై మరింత నిఘా పెట్టేందుకే పాక్ ఈ కుయుక్తులు పన్నుతున్నట్లు తెలుస్తోంది. బంగ్లాలో భారత వ్యతిరేక శక్తులకు శిక్షణ ఇచ్చి ఢిల్లీ పైకి ఎగదోయడమే దాయాది పన్నాగంగా తెలుస్తోంది.ఈ సెల్ ఏర్పాటుకు అనుమతినిచ్చినందుకు గానూ.. బంగ్లాకు సైనిక శక్తిలో పాక్ సహకారం అందించేలా సాంకేతిక సహకారం, శిక్షణ కార్యక్రమాలు, ఆయుధ వ్యవస్థల సరఫరా, సంయుక్త నౌకా, వాయుసేన విన్యాసాలు చేపట్టనున్నట్లు సదరు కథనాల సారాంశం. ఇక, పాక్ వద్ద ఉన్న జేఎఫ్-17 థండర్ ఫైటర్ జెట్ల పైనా ఢాకా ఆసక్తి కనబరుస్తోంది. త్వరలోనే బంగ్లాదేశ్ అత్యున్నత స్థాయి మిలిటరీ బృందం .. పాక్‌లో పర్యటించి దీనిపై అవగాహన ఒప్పందం చేసుకోనున్నట్లు సమాచారం.బంగ్లాదేశ్‌లో షేక్ హసీనా స్థానంలో అధికార పగ్గాలు చేపట్టిన తాత్కాలిక ప్రభుత్వం క్రమంగా పాకిస్థాన్ పంచన చేరుతోంది. పాక్ నుంచి ఆయుధాలు, ఆహార ధాన్యాలు దిగుమతి చేసుకోవడం మొదలుపెట్టింది. ఇప్పటికే పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, బంగ్లా తాత్కాలిక సారథి యూనస్ పలుమార్లు ద్వైపాక్షికంగా భేటీ అయ్యారు. రెండు దేశాల మధ్య తరచూ సైనికాధికారుల పర్యటనలు కొనసాగాలని పాక్, బంగ్లా అంగీకారానికి వచ్చాయి.

# సంధికి తూట్లు.. 'విరమణ'లో ఉన్నా ఆగని విధ్వంసం

**గాజా,అమెరికాఅక్టోబర్ 29,( మనసులో మాట ):** రెండేళ్లుగా కొనసాగిన ఇజ్రాయెల్-హమాస్ యుద్ధంలో వేలాది మంది పాలస్తీనీయులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. చివరకు అమెరికా జోక్యంతో సంధి కుదిరినప్పటికీ.. ఉల్లం ఘనలు జరుగుతుండటం ఆందోళలకు కారణమవు తోంది. తాజాగా ఇజ్రాయెల్ మెరుపు దాడులతో గాజా మరోసారి దద్దరిల్లింది. డ్రోన్లు, యుద్ధ, నిఘా విమానాలతో విరుచుకుపడింది. ఈ ఘటనలో ఒక్కరోజే 100 మందికిపైగా చనిపోయారు. దీంతో కాల్పుల విరమణ ఒప్పందంతో ఊపిరి పీల్చుకుంటున్న పాలస్తీనావాసుల్లో మళ్లీ గుబులు మొదలైంపరస్పర ఆరోపణలుఅమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్యవర్తిత్వంతో రెండేళ్ల కాల్పులకు తెరదించుతూ అక్టోబర్ 10న ఇజ్రాయెల్-హమాస్ కాల్పుల విరమణ ఒప్పందంపై సంతకాలు చేశాయి. ఇది అమల్లోకి వచ్చిన పక్షం రోజుల్లోనే ఉల్లంఘనలపై ఇరుపక్షాలు ఆరోపణలకు దిగాయి. బందీల మృతదేహాలను అప్పగించడంలో హమాస్ ఉల్లంఘనలకు పాల్పడుతోందని ఇజ్రాయెల్ ఆరోపిస్తున్న సమయంలోనే ఓ ఇజ్రాయెల్ సైనికుడు రఫాలో ప్రాణాలు కోల్పోవడం నెతన్యాహు ఆగ్రహానికి కారణమైంది. ఆయన ఆదేశాల మేరకు గాజాపై ఐడీఎఫ్ భీకర దాడులు చేపట్టింది. ఇందులో భారీ ప్రాణ నష్టంతోపాటు మౌలిక సదుపాయాలు ధ్వంసమయ్యాయిఇజ్రాయెల్‌కు మద్దతుగా ట్రంప్.అయితే, గాజాలో ఇజ్రాయెల్ సైనికుడి మరణానికి తాము కారణం కాదని హమాస్ స్పష్టం చేసింది. కాల్పుల విరమణకు



కట్టుబడి ఉన్నామని తెలిపింది. ఇజ్రాయెల్ జరిపిన భీకర దాడులు కాల్పుల విరమణ ఉల్లంఘనేనని స్పష్టం చేసింది. దీనిపై ఇజ్రాయెల్ దీటుగా స్పందించింది. తమ సైనికుల వైపు వేలెత్తి చూపుతే చెయ్యి తీసేస్తామని హెచ్చరించింది. అయితే, కాల్పుల విరమణ మళ్లీ అమల్లోకి వచ్చినట్లు తాజాగా తెలిపింది. ఈ వ్యవహారంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇజ్రాయెల్‌కు మద్దతుగా నిలిచారు. సైన్యంపై దాడులు చేస్తే ఎదురుదాడి చేయొచ్చని అన్నారు. అయినప్పటికీ గాజాలో శాంతిని ఎవరూ అస్థిరపర్చలేరని చెప్పారు.ఇజ్రాయెల్ చేపట్టిన తాజా దాడుల్లో 104 మంది ప్రాణాలు కోల్పోగా, వీరిలో అనేక మంది చిన్నారులు, మహిళలు ఉన్నారు. మరో 250 మంది గాయపడినట్లు అంచనా. అయితే, కాల్పుల విరమణ అమల్లోకి వచ్చినప్పటి నుంచి ఇజ్రాయెల్ చేపట్టిన దాడుల్లో ఇప్పటివరకు పలువురు పాలస్తీనీయన్లు చనిపోయారని, సుమారు 600 మంది గాయపడినట్లు గాజా ఆరోగ్యశాఖ ఆరోపించింది. మొత్తంగా ఈ యుద్ధంలో ప్రాణాలు కోల్పోయిన వారిసంఖ్య 68,643కు చేరుకుందని, లక్షా 70 మంది గాయపడినట్లు వెల్లడించింది.

# కెనడాలో భారత పారిశ్రామికవేత్త హత్య.. బిష్ణోయ్ గ్యాంగ్ పనే



**కెనడా అక్టోబర్ 29,( మనసులో మాట ):** కెనడా లో లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ విధ్వంసం రోజురోజుకి పెరిగిపోతుంది. ఇటీవల ఆ దేశంలో భారత సంతతికి చెందిన పారిశ్రామికవేత్త దర్శన్ సింగ్ సహాసి హత్యకు గురయ్యారు. దర్శన్‌ను తామే చంపామని తాజాగా బిష్ణోయ్ గ్యాంగ్ అంగీకరించింది.ఈ మేరకు బిష్ణోయ్ గ్యాంగ్‌లో సభ్యుడైన గోల్డీ ధిల్లాన్ సోషల్ మీడియాలో ఓ పోస్టు పెట్టాడు. సహాసి మాదకద్రవ్యాల వ్యాపారంలో భాగమయ్యాడని ఆరోపించాడు. అతని వద్ద నుంచి తాము డబ్బు డిమాండ్ చేశామని.. అది అందకపోవడంతో చంపేశామని పేర్కొన్నాడు. అధికారుల వివరాల మేరకు... సోమవారం అబోట్స్‌ఫోర్డ్‌లోని సహాసి (66) ఇంటి వెలుపల జరిగిన కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయారు. పారిశ్రామికవేత్త తన ఇంటి వెలుపల ఉన్న కారు వద్దకు వెళ్తుండగా.. అప్పటికే అక్కడ మరో కారులో దుండగుడు వేచి ఉన్నట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలింది. కాల్పుల అనంతరం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకునేసరికే సహాసి ప్రాణాలు కోల్పోయారు. దీనిపై దర్యాప్తు కొనసాగుతుంది. ఈ క్రమంలో బిష్ణోయ్ గ్యాంగ్ తామే ఈ హత్య చేశామని ప్రకటించడం గమనార్హం. 1991లో సహాసి కెనడాకు వెళ్లారు. తొలుత చిన్న ఉద్యోగిగా పనిచేసిన ఆయన.. తర్వాత నష్టాల్లో ఉన్న ఓ వస్త్ర యూనిట్‌లో వాటా సంపాదించారు. తర్వాత దాన్ని ప్రపంచవ్యాప్తంగా విస్తరించారు. సహాసి హత్య నేపథ్యంలో కెనడాలో భారతీయుల భద్రతపై మరోసారి చర్చ మొదలయ్యింది. పంజాబీ గాయకుడే లక్ష్యంగా కాల్పులు.ఇదిలాఉండగా.. కెనడాలోని పంజాబీ గాయకుడు చాని నట్టన్ ఇంటి వెలుపల కాల్పులు జరిగాయి. దీనికి కూడా బిష్ణోయ్ గ్యాంగ్ బాధ్యత వహించింది. గోల్డీ ధిల్లానే సోషల్ మీడియా పోస్టులో పేర్కొన్నాడు. నట్టన్‌తో తమ గ్యాంగ్‌కు వ్యక్తిగతంగా ఎలాంటి శత్రుత్వం లేదని పేర్కొన్నాడు. అయితే, గాయకుడు సర్దార్ ఖేరాతో నట్టన్‌కు పెరుగుతున్న సాన్నిహిత్యం వల్లే అతన్ని లక్ష్యంగా చేసుకున్నట్లు తెలిపాడు. ఖేరాతో కలిసి పనిచేసే ఏ గాయకుడినైనా తాము లక్ష్యంగా చేసుకుంటామని హెచ్చరించాడు. ఈ కాల్పుల ఘటనపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. భారత్‌తోపాటు విదేశాల్లో హత్యలు, దోపిడీలు, ఆయుధాలు, మాదకద్రవ్యాల అక్రమ రవాణా వంటి కార్యకలాపాలతో సంబంధం ఉన్న ఈ లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌ను ఇటీవల కెనడా ఉగ్రవాద సంస్థగా ప్రకటించింది. ఈ గ్యాంగ్ ఆగడాలు పెరుగుతుండటంపై స్థానికంగా ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ క్రమంలోనే ఆ గ్యాంగ్‌ను ప్రభుత్వం ఉగ్రవాద సంస్థగా ప్రకటించింది.

# ఢిల్లీలో స్వేచ్ఛగా జీవిస్తున్నా: షేక్ హసీనా



**ఢిల్లీ,అక్టోబర్ 29,( మనసులో మాట ):** ఢిల్లీలో తాను స్వేచ్ఛగా నివసిస్తున్నానని బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా పేర్కొన్నారు. అయితే తన కుటుంబంపై జరిగిన హిం సాత్మక దాడుల నేపథ్యంలో పలు జాగ్రత్తలు తీసుకుం టున్న ట్లు తెలిపారు. విద్యార్థుల ఆందోళనలతో అనూహ్యరీతిన ప్రధాని పీఠం నుంచి దిగిపోయిన షేక్ హసీనా గతేడాది ఆగస్టు 5 నుంచి బంగ్లాదేశ్‌ను వీడి భారత్‌కు వచ్చారు. నాటి నుంచి ఆమె ఢిల్లీలో నివసిస్తున్నారు. అప్పుడప్పుడు సోషల్ మీడియాలో పోస్టులు పెట్టే హసీనా బుధవారం తొలిసారి మీడియా ముందుకు వచ్చారు. ఇందులో భాగంగా అవామీ లీగ్ పార్టీ నేతలపై ఆరోపణలు, స్వదేశానికి తిరిగి వెళ్లాలనే ఆలోచనలు మొదలైన విషయాల గురించి హసీనా మాట్లాడారు. వచ్చే ఏడాది బంగ్లాలో జరగనున్న జాతీయ ఎన్నికల్లో పోటీ చేస్తానన్నారు. ఎన్నికల్లో తమ పార్టీ పోటీ చేయకపోతే.. తమకు ఉన్న లక్షలాది మంది మద్దతుదారులు ఎన్నికలను బహిష్కరిస్తారన్నారు. భవిష్యత్తులో తన స్వదేశంలో అధికారం చేపట్టడానికైనా.. ప్రతిపక్ష పాత్ర పోషించడానికైనా తమ పార్టీ సిద్ధంగా ఉందన్నారు. బంగ్లాదేశ్‌లో రాజ్యాంగ పాలన, రాజకీయ స్థిరత్వం తీసుకురావాలంటే తిరిగి తమ ప్రభుత్వం అధికారం చేపట్టాలని అన్నారు. దేశ భవిష్యత్తును ఏ ఒక్క వ్యక్తిగానీ కుటుంబం కానీ నిర్వహించాలని తాను అనుకోవట్లేదని స్పష్టం చేశారుతాను దేశం విడిచి వెళ్లిన అనంతరం అవామీ లీగ్ నేతలపై దాడులు చేయడం, పార్టీపై నిషేధం విధించడంతో అక్కడి తాత్కాలిక ప్రభుత్వం తమ స్వీయ ఓటమిని ఒప్పుకుందన్నారు. తదుపరి అధికారంలోకి వచ్చే ప్రభుత్వమైనా రాజ్యాంగబద్ధంగా ఎన్నికవ్వాలని ఆకాంక్షించారు. యూనస్ ప్రభుత్వం తనపై చేసిన ఆరోపణలను హసీనా ఖండించారు. అవన్నీ రాజకీయంగా తనను బలహీనపరచడానికి చేసిన కుట్రగా పేర్కొన్నారు. తనపై అభియోగాలు నమోదు చేసే ముందు బంగ్లాలోని కోర్టులు కూడా తనకు ఎటువంటి ముందస్తు నోటీసులు ఇవ్వలేదన్నారు. తన వాదనను వినిపించడానికి కూడా అవకాశం ఇవ్వలేదన్నారువిద్యార్థుల ఆందోళనలతో అనూహ్యరీతిన ప్రధాని పీఠం నుంచి దిగిపోయిన షేక్ హసీనా గతేడాది ఆగస్టు 5 నుంచి బంగ్లాదేశ్‌ను వీడి భారత్‌లో తలదాచుకుంటున్నారు. ఈ అల్లర్లలో 1400 మంది ప్రాణాలు కోల్పోయారని ఐక్యరాజ్యసమితి అంచనా వేసింది. అనంతరం ఏర్పాటైన తాత్కాలిక ప్రభుత్వం షేక్ హసీనా నాయకత్వంలోని అవామీ లీగ్ పార్టీని నిషేధించింది. అయితే ప్రభుత్వ నిషేధాన్ని తాము అంగీకరించడం లేదనీ, తమ కార్యకలాపాలు యథాతథంగా కొనసాగుతాయని అవామీ లీగ్ స్పష్టం చేసింది.

# పాక్, బంగ్లా మధ్య మరింత రక్షణ సహకారం

**ఇస్లామాబాద్ అక్టోబర్ 29,( మనసులో మాట ):** రక్షణ రంగంలో మరింతగా సహకరించుకోవాలని పాకిస్థాన్, బంగ్లాదేశ్ నిర్ణయించుకున్నాయి. రెండు దేశాల మధ్య తరచూ సైనికాధికారుల పర్యటనలు కొనసాగాలని నిర్ణయం తీసుకున్నాయి. బంగ్లాదేశ్ పర్యటనలో ఉన్న పాకిస్థాన్ జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ కమిటీ ఛైర్మన్ జనరల్ సాహిర్ షంషద్ మీర్జా.. మంగళవారం బంగ్లా సైన్యాధిపతి జనరల్ వకీర్-ఉజ్-జమాన్‌తో సమావేశమయ్యారు. రెండు దేశాల మధ్య రక్షణ సహకారం విస్తరించడంపట్ల ఇందులో సంతోషం వ్యక్తమైంది. 'ప్రాంతీయ, అంతర్జాతీయ భద్రత పరిస్థితులపై ఇరువురు సైనిక ప్రముఖులు చర్చించారు. రెండు దేశాల బంధాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని గుర్తు చేసుకున్నారు. శిక్షణ, సంయుక్త విన్యాసాలు, ఉగ్రవాదాన్ని వ్యతిరేక పోరాటంలోని



అనుభవాలను పంచుకోవడం వంటి అంశాలు చర్చకు వచ్చాయి' అని మంగళవారం పాకిస్థాన్ సైన్యం అధికార ప్రతినిధి విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# సంపాదకీయం

## ప్రైవేటుపరంతో అన్యాయమే!

కనీస హక్కులు, సౌకర్యాలు లేకుం డా బతుకును భారంగా మోస్తున్న భవన నిర్మాణ కార్మికుల సంక్షేమాన్ని కో రుతూ కార్మిక సంఘాలు చేసిన అనేక పోరాటాలతో 1996లో భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టం ఏర్పడింది. రాష్ట్రం లో 25 లక్షల మంది ప్రత్యక్షంగా, కోటి మంది పరోక్షంగా ఉన్న 37 రకాలైన భవన నిర్మాణాల కార్మికులకు ఈ చట్టం ప్రకా రం సంక్షేమ సౌకర్యాలు అమలు చేయబడుతున్నాయి.కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలుక ఊడినట్లుగా నేడు భవన నిర్మాణ కార్మికులకు అంతంత మాత్రంగా అమలు జరుగుతున్న సంక్షేమ సౌకర్యాల అమలుకు ముగింపు పలికేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తుంది. ఈ నేపథ్యంలో కార్మిక సంక్షేమ బోర్డు నిధులను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించి చేతులు దులుపుకోవాలని చూస్తున్నాయిఎఐటీయూ జాతీయ కమిటీ పిలుపు మేరకు మార్చి 4న తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ తో ఢిల్లీ, పంజాబ్, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాల్లో భవన నిర్మాణ కార్మికులు రాష్ట్ర జిల్లా కేంద్రాల్లో ఆందోళనలు చేశారుతెలంగాణ రాష్ట్రంలో కాం గ్రెస్ ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమాన్ని ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించేందుకు నిర్ణయించు కొని కార్మిక సంఘాలు, నిర్మాణ రంగ నిపుణు లు ఎవరితోను చర్చించకుండా గుట్టుచప్పుడు కాకుండా రేవంత్ ప్రభుత్వం టెండర్లకు పిలిచింది. ఎన్నికల సందర్భంగా రా ష్ట్రంలో భవన నిర్మాణ కార్మికులకు కాంగ్రె స్ పార్టీ ఇచ్చిన హామీలకు ఇది వ్యతిరేకమైనది. ఈ నిర్ణయం రాష్ట్రంలోని కోటిన్నర మంది కార్మిక కుటుంబాలకు తీవ్రనష్టం కలిగిస్తుంది. 1996 కార్మికుల చట్టంనిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.10 లక్షలు, సహజ మరణానికి రూ.5 లక్షలు, శాశ్వత అంగవైకల్యానికి రూ.5 లక్షలు, పా క్షిక అంగవైకల్యానికి రూ.4లక్షలు, ప్రసూ తి, దహన సంస్కారాలు తదితర వాటికి రూ లక్ష, వివాహానికి తులం బంగారంతో పాటు లక్ష రూపాయల నగదు, పిల్లల ఉన్నత చదువుల వరకు సంక్షేమ బోర్డు ని ధుల ద్వారా ఆర్థిక సహకారం చేసేందుకు కేటాయించేలా భవన కార్మికుల చట్టం 1996ను తీసుకొచ్చారు.కేరళ, తమిళనా డు, పంజాబ్ తదితర రాష్ట్రాల్లో అమలవుతున్న ఈ సంక్షేమ పథకాలను రాష్ట్రంలో మరింత మెరుగుపరిచి అమలు చేయాలనే డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి. అయితే రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నిధులను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించేందుకు రహ స్యంగా టెండర్లు పిలవడాన్ని వ్యతిరేకిస్తూ ఐఎఫ్‌టీయు అనుబంధ తెలంగాణ ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం, సిఐటీయూ, బీఆర్టీయూ, బీఎన్ఆర్‌కేఎస్, ఎన్‌బిఎన్ కెఎస్, టీబీఎన్సెఎస్, టీబీఎన్‌కేటీయు లాంటి భవన నిర్మాణ కార్మిక సం ఘాలు జేఏసీగా ఏర్పడి 2024, నవంబరు 23న 'చలో హైదరాబాదు' కార్యక్రమాన్ని నిర్వహించాయి. చీకట్లోకి నెట్టడవే2009 వివరాల ప్రకారం, రాష్ట్రంలో మొత్తం 33 జిల్లాల్లో వివిధ నిర్మాణ రంగా ల్లో పనిచేస్తున్న కార్మికులు 25,71,468 మంది ఉన్నారు. వీరిలో 14,50,366 మం ది పురుషులు కాగా.. 11,20,102 మంది మహిళా కార్మికులు ఉన్నారు. 2009లో బోర్డులో సభ్యత్వం నమోదుచేసుకున్న కా ర్మికుల్లో ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా 10,60,656 మంది నిర్మాణ కార్మికుల స భ్యత్వాన్ని రెన్యువల్స్ ఆగిపోయాయి.అందువల్ల ఇప్పుడు 15,10,350 మంది సభ్యు లు తమ సభ్యత్వం రెన్యూవల్ చేసుకున్నారని సంక్షేమ అధికారులు ప్రకటిస్తున్నారు. 2009 నుంచి భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ద్వారా నిర్మాణ కార్మి కులకు 11 రకాలైన సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ఆర్థిక సహకారాన్ని అందిస్తున్నారు. పనిలో నిత్యం ప్రమాదాలతో సాగుతున్న భవన నిర్మాణ కార్మికుల జీవితాలలో ప్రైవేటు కంపెనీల చేతుల్లో బోర్డు ను పెట్టడం చీకట్లోకి నెట్టడమే అవుతుందికేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక సంక్షేమాన్ని, సదుపాయాలను పెంచేందుకు నిర్ణయాలు తీసుకోకపోగా, బోర్డు ఆధ్వర్యంలో అమలవుతున్న సంక్షేమ పథకా లకు ఎసరు పెట్టే ప్రక్రియను ప్రారంభించడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణిం చొచ్చు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ద్వారా కార్మికులకు అందిస్తున్న సౌకర్యాల్లో ప్రభుత్వం తమ బాధ్యతను వదులుకొని ప్రైవేటు కంపెనీలకు అప్పగించడం అన్యాయం.తెలంగాణ రాష్ట్రంలో 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ 'అభయహస్తం' పేరుతో ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో కార్మిక సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నట్లుగా నమ్మించి అధికారంలోకి వచ్చింది. అయి తే గద్దెనెక్కిన కొద్దికాలానికే తమ హామీని విస్మరించి కార్మిక సంక్షేమాన్ని గాలికి వదిలేసిందిటెండర్లలో బీమాతో, స్కిల్డ్ కార్మికులుగా పనిచేస్తున్న 10వేల మంది భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు లో చేర్చేందుకు కుట్ర చేస్తున్నారు.ఒక పక్క న 25,71,880 మంది సభ్యత్వం తీసుకున్న నిర్మాణ కార్మికుల్లో అందరి సభ్య త్వాన్ని రెన్యువల్ చేయకుండా ఇంకో 10 వేల మందిని అదనంగా చేర్చాలని చూ డటం అన్యాయం కిందకు వస్తుంది.ఉద్యమం అవసరనిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ద్వా రా కార్మికులకు అమలు చేయబడుతున్న వివిధ సదుపాయాలన్నింటిని ఎగ్గొట్టేందుకు ప్రభుత్వం అంతర్జీనంగా కంపెనీలకు అవకాశం కల్పించబోతుంది. ఆధార్ కార్డు, రేషన్ కార్డు, లేబర్ కార్డుల్లో చిన్న చిన్న తప్పుల సాకులు చూపించి కార్మికులకు పరిహారం అందకుండా ప్రయత్నాలు జరుగుతున్నాయి. వెల్ఫేర్ బోర్డులో కార్మికుల సొమ్మును బడా కార్పొరేట్ శక్తుల స్వాహా చేసేందుకు అవకాశమందిభవిష్యత్తులో అడ్డా కార్మికుల పరిస్థితి అనాథలుగా మా రే ప్రమాదం రానుంది. బడా కార్పొరేట్ కంపెనీల యజమానుల వద్ద పనిచేస్తున్న ఈ కార్మికులు రవాణా సౌకర్యం కానీ, పెట్రోల్ అలవెన్స్ కానీ, నిర్దిష్టమైన పనిగంటలు కానీ, ఎలాంటి చట్టబద్ధమైన హక్కు లు, సౌకర్యాలు లేకుండా వెట్టిచాకిరి చేస్తున్నారనడంలో సందేహంలేదు.మహాన గరాల్లో పనిచేస్తున్న కార్మికులు ప్రమాదాలకు గురై దిక్కులేని చావు చస్తున్నారే తప్ప మరణించిన వ్యక్తికి అటు కంపెనీలు గానీ ఇటు ప్రభుత్వం కానీ వారి కుటుంబాలను ఆదుకునేందుకు ఎలాంటి చర్యలు, ఆర్థిక సహాయం అందించడం లే దు. అందువల్లే ఈ కార్మికులకు చట్టబద్దమైన వేతనాలు, సౌకర్యాలు సదుపాయాలను కల్పించాల్సి న అవసరముంది. తెలంగాణ రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డులో కోట్లాది రూపాయల నిధులు ఉన్నా యి1996లో ఏర్పా టు చేసిన ఈ బోర్డులో భవన నిర్మాణ కా ర్మిక సంఘాల ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, యజమానుల నుంచి త్రైపాక్షిక కమిటీని ఏర్పా టు చేయాలి. కమిటీ నిర్ణయాలతోనే నిధులను ఖర్చు చేయాలి. నష్ట పరిహారం చెల్లిం చాలని 2, 97, 277 మం ది కార్మికులు బోర్డుకు చేసుకున్న దరఖాస్తులు ఇప్పటికీ పెండింగులోనే ఉన్నాయి. ఇందులో అత్యధికంగా ఖమ్మం జిల్లాలో 35,892 కాగా.. వరంగల్(అర్బన్)లో 24,312, వరంగల్ (రూరల్)లో 22,167 ఉన్నాయి.

డాక్టర్ కంచర్ల అచ్యుతరావు
ఎడిటర్, మనసులో మాట దిన పత్రిక



# పేదరికాన్ని జయించేలా చేశారు



దేశం నిజమైన అభివృద్ధి, ఆ దేశ ప్రజల జీవన ప్రమాణాలు పెంచడంలోనే ఉందని కేరళ ప్రభుత్వం నిరూపించింది. దేశంలో 100 శాతం అక్షరాస్యత సాధించిన రాష్ట్రంగా ఇప్పటివరకు చరిత్ర సృష్టించిన కేరళ- ఇప్పుడు మరో మైలురాయి అందుకుంది. ఈ నవంబరు 1 నాటికి నీతి ఆయోగ్ ప్రతిపాదించిన తీవ్ర పేదరిక రహిత లక్ష్యాలని సాధించిన రాష్ట్రంగా నిలవనుంది. పేదరిక నిర్మూలన అంటే అంత ఆషామాషీ కాదు. కానీ కేరళ సాధించింది. పరిపాలనా వికేంద్రీకరణ, సమగ్రమైన, పటిష్ట పాలన అందించడం, వ్యవసాయం, కార్మికరంగం, ప్రజా సంక్షేమ పథకాలు, ఆహారం, ఆరోగ్యం, విద్య, నైపుణ్యాలు ఇలా ప్రతి రంగం పటిష్టంగా పనిచేసేలా చర్యలు తీసుకుంది. కేరళ ప్రభుత్వం సాధించిన ఈ విజయం ఇప్పుడు దేశ ప్రజలనే కాదు, ప్రపంచం దృష్టిని కూడా ఆకర్షిస్తోందిమే 2021లో తీవ్ర పేదరిక నిర్మూలన ప్రాజెక్టు (ఇపిఇపి)ని కేరళ ప్రారంభించింది. తీవ్ర పేదరికాన్ని గుర్తించడం, పరిష్కరించడం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రాజెక్టులో భాగం చేసిన కుటుంబాల వివరాలని 2024లో కేరళ రాష్ట్ర ప్రణాళిక బోర్డు ప్రచురించింది. స్థానిక వార్డుల నుండి 1,18,309 పేద కుటుంబాలని ఈ ప్రాజెక్టులో భాగం చేశారు. వీటిల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందుతున్న వారిని మినహాయించారు. ఆహారం, ఆదాయం, ఆశ్రయం, ఆరోగ్య సంరక్షణ లేని కుటుంబాలనే తుది జాబితాలో చేర్చారు. దీని ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లోని 81 శాతం (64,006) కుటుంబాలు తీవ్ర పేదరికంలో ఉన్నాయని తేలింది. 40 వేల కుటుంబాలని ఆరోగ్య సంక్షోభాలు ప్రభావితం చేశాయి. 34,523 గృహాల్లో ఆహార అభద్రత ఉంది. 15,091 కుటుంబాలకి తగినంత ఆశ్రయం లేదు. ఈ గణాంకాలే ప్రతి ఇంటికి సూక్ష్మ స్థాయి ప్రణాళికలని రూపొందించేలా చేశాంపేదలని గుర్తించడం ఒక ఎత్తయితే, వారి జీవనప్రమాణాలని పెంచడం మరో ఎత్తు. ఆ దిశలో కేరళ వేసిన ప్రతి అడుగుకి ఎంతోమంది జీవితాలు ప్రభావితమయ్యాయికేరళలో మేం లేకపోతే మా బిడ్డ ప్రాణాలు పోయేవి.కేరళలో అమలవుతున్న 'హృదయం' ప్రాజెక్టు గురించి ఉత్తరప్రదేశ్ నుండి వలస వచ్చిన శిశుపాల్ కుటుంబం ఇలా చెబుతోంది. శిశుపాల్ రెండేళ్ల క్రితం కసర్‌గడ్‌లోని కొత్తూర్‌కి వలస వచ్చాడు. గడ్డి కోసే యంత్రాన్ని ఆపరేట్ చేసే పనికి కుదిరాడు. భార్య గృహిణి. వాళ్లకి ఐదు నెలల బాబు రామ్‌రాజ్ ఉన్నాడు. తనకి పుట్టుకతోనే గుండె సంబంధించిన వ్యాధి ఉంది. ఊపిరి తీసుకోవడం కూడా చాలా కష్టం. కడుపునిండా పాలు కూడా తాగలేని ఆ బిడ్డ అవస్థ అంతాఇంతా కాదు. ఈ పరిస్థితుల్లోనే రామ్‌రాజ్‌ని ములియార్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అక్కున చేర్చుకుంది. 'హృదయం' ప్రాజెక్టులో ఆ బిడ్డ పేరు నమోదుచేశారు. రామ్‌రాజ్‌ని మొదట కన్నూర్ ప్రభుత్వ ఆస్పత్రికి అక్కడి నుండి రోజుల వ్యవధిలోనే కోజీకోడ్ అస్టర్ ఎంఐఎంఎస్ హాస్పటల్‌కి చేర్చారు. అక్కడ రామ్‌రాజ్‌కి గుండె ఆపరేషన్ నిర్వహించారు. రూపాయి ఖర్చు లేకుండా ప్రభుత్వ పథకంలో ఈ చికిత్స జరిగింది. ఈ మొత్తం వ్యవహారాన్ని దగ్గరుండి చూసిన శిశుపాల్ ఆస్పత్రి నుండి వచ్చేటప్పుడు రెండు చేతులు పైకెత్తి కేరళ ఆరోగ్య వ్యవస్థకి దణ్ణం పెట్టాడు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి అత్యున్నత వసతులు గల ఆస్పత్రి వరకు అడుగడుగునా వైద్య సిబ్బంది చూపించిన ఆదరణకి ఆ క్షణంలో అతని కళ్లు వర్షించాయిఅక్కడే ఉన్న శిశుపాల్ భార్య రుచి ధారాపాతంగా వస్తోన్న కన్నీళ్లని ఆపుకుంటూ ఇలా అన్నది. 'మేము మా రాష్ట్రం (ఉత్తరప్రదేశ్)లోనే ఉంటే మా బిడ్డని కోల్పోయేవాళ్లం. ఎందుకంటే మేము పేదవాళ్లం. మాలాంటి ఎంతోమంది అక్కడ సరైన వైద్య సౌకర్యాలు లేక బిడ్డలని పోగొట్టుకున్నారు. కానీ మేము మాత్రం ఇక్కడికి వచ్చి మా బిడ్డని బతికించుకున్నాం' అని చెబుతున్నప్పుడు ఆమె గొంతు దు:ఖంతో వణికింది. ఆరోగ్యరంగంలో కేరళ సాధించిన విజయానికి రామ్‌రాజ్ ఉదంతం ఒక ఉదాహరణ మాత్రమే!57 వయసులో చదువుకేరళ అక్షరాస్యత మిషన్ గురించి తెలుసుకుంటే ఎన్నో విజయగాథలు మన కళ్లముందు ఉంటాయి. కొల్లాంకి చెందిన పూతక్కులమ్ పంచాయతి ప్రెసిడెంట్ అమ్మి కథ అందులో ఒకటి. అక్షరాస్యత మిషన్ ప్రాజెక్టు పనిమీద కోఆర్డినేటర్ శోభా పూతక్కులమ్ పంచాయతిని సందర్శించారు. కుటుంబ ఆర్థిక పరిస్థితుల కారణంగా చదువు మధ్యలో ఆపేసిన మహిళలని తిరిగి చదువుబాట పట్టించడం ఈ ప్రాజెక్టు లక్ష్యాలలో ఒకటి. అప్పుడు 'ఇందులో నేను కూడా భాగం కావొచ్చా?' అని అమ్మి అడిగింది. అప్పుడు ఆమె జీడిపప్పుల ఫ్యాక్టరీలో పనిచేస్తున్న కార్మికురాలు. అమ్మి పరిస్థితి ప్రతి చోటా ఉంది. ఉన్నత చదువులు చదువుకోవాలనుకున్న ఆడపిల్లలు చదువు మధ్యలోనే ఆపేసి కుటుంబ బాధ్యతల్లో తలమునకలవుతారు. పెళ్లి, పిల్లల బాధ్యతల్లో మునిగిపోయి, ఆర్థిక వెసులుబాటు లేక వాళ్ల చదువు కోరిక అలాగే ముగిసిపోతుంది. కానీ అమ్మికి అలా అవ్వలేదు. భాగంగా ఉచితంగా ఉన్నత చదువులు చదివింది. చదువు ఆమెని ఎంతలా అందలం ఎక్కించిదంటే.. 2020లో ఆమె పూతుక్కులమ్ పంచాయతి ప్రెసిడెంట్‌గా ఎన్నికైంది. ఇంకా అమ్మి తన చదువుని కొనసాగిస్తోంది. ఒక మహిళ ఆకాంక్షలకి, ఆలోచనలకి కేరళ ప్రభుత్వం ఇచ్చిన ప్రోత్సాహం అది. మహిళా అక్షరాస్యతలో కేరళ రాష్ట్రం సాధించిన ప్రగతికి ఇటువంటి ఉదాహరణలు ఎన్నోఆ రాష్ట్రంలో కౌలు రైతులకి భూమి యాజమాన్య హక్కులని మంజూరు చేశారు. భూమి లేని వ్యవసాయ కార్మికులకి మిగులు భూమిని పున:పంపిణీ చేశారు. ఈ చర్యలు గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలని గణనీయంగా మెరుగుపరిచాయి. కార్మిక చట్టాల అమలులో కూడా కేరళ ముందంజలో ఉంది. అక్కడ అనేక రంగాల్లో కనీసవేతనాలు అమలవుతాయి. మహిళల ఆరోగ్యం, విద్య, ఉపాధిలో కూడా ప్రత్యేక కార్యచరణ ఉంది. అభివృద్ధి అంటే మనం ఒక్కళ్లమే ఆర్థికంగా పుంజుకోవడం కాదు.. మన చుట్టూ ఉన్న కుటుంబాలు, సమాజాలు కూడా ఎదగాలి. అది కూడా 'ఆరోగ్యంగా, సంక్షేమంగా, ఉపాధియుతంగా ఉండాలి' అని కేరళ నిరూపించింది.

# నేడు ప్రపంచ చేతుల పరిశుభ్రతా దినోత్సవం



ఎక్కువ వ్యాధులు మన చేతుల నుంచి వైరస్, బ్యాక్టీరియాల ద్వారానే వ్యాప్తి చెందుతున్నాయి. ఏటేటా ప్రపంచవ్యాప్తంగా 35 లక్షల మంది చిన్న పిల్లలు డయేరియా, నిమోనియా వంటి వ్యాధులతో చనిపోతున్నారు. చేతులు కడుక్కోవడం వల్ల డయేరియా వచ్చే అవకాశాలు 30 శాతం, శ్వాసకోశ వ్యాధులు 5 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లల్లో 21 శాతం తగ్గుతాయని పరిశోధనల్లో వెల్లడైంది. అంతర్జాతీయ అధ్యయనం ప్రకారం భారతదేశంలో 44 శాతం మంది మాత్రమే భోజనానికి ముందు చేతులు కడుక్కుంటున్నారని వెల్లడైంది.చేతులు కడుక్కోవడం అనేదాన్ని ఒక అలవాటుగా మార్చుకోవాలి. ముఖ్యంగా భోజనానికి ముందు చేతులు కడుక్కోవడం మర్చిపోకూడదు. తినడానికి ముందు, తిన్న తర్వాత చేతులు సరిగ్గా కడుక్కోకపోతే కొన్ని రకాల వ్యాధికారక క్రిములు మన శరీరంలోకి ప్రవేశిస్తాయి. ఇవి తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీస్తాయి. ముఖ్యంగా సాల్మోనెల్లా ఈ-కోలై, నోరోవైరస్ వంటి బ్యాక్టీరియా, వైరస్‌లు చేతుల ద్వారా సులభంగా వ్యాపిస్తాయి. ఇవి ఆహారం ద్వారా కడుపులోకి చేరి వాంతులు, విరేచనాలు, జ్వరం, కడుపు నొప్పి వంటి లక్షణాలను కల్గిస్తాయి. హెపటైటిస్ ఎ వంటి వైరస్‌లు కూడా కలుషితమైన చేతుల ద్వారా వ్యాప్తి చెంది కాలేయ సమస్యలకు దారితీస్తాయి. కేవలం బ్యాక్టీరియా, వైరస్‌లే కాకుండా కొన్ని రకాల పరాన్నజీవులు కూడా శరీరంలోకి ప్రవేశిస్తాయి. మలంలోని సూక్ష్మక్రిములు, లేదా మట్టిలో ఉండే కొన్ని రకాల పరాన్నజీవుల గుడ్లు చేతులకు అంటుకొని, వాటిని శుభ్రం చేసుకోకుండా ఆహారం తీసుకున్నప్పుడు శరీరంలోకి వెళ్తాయి. ఇది దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. ముఖ్యంగా పిల్లల్లో ఈ సమస్యలు ఎక్కువగా కన్పిస్తాయి. తరచుగా చేతులు శుభ్రం చేసుకోకపోవడం వల్ల రోగనిరోధక శక్తి కూడా బలహీనపడుతుంది, దీనివల్ల ఇతర ఇన్ఫెక్షన్లు కూడా సులభంగా సోకే అవకాశం ఉంటుంది. ఈ క్రిములు శరీరంలోకి ప్రవేశించకుండా అడ్డుకోవడానికి సబ్బు, నీటితో కనీసం 20 సెకన్ల పాటు చేతులు శుభ్రంగా కడుక్కోవడం అత్యంత ప్రభావవంతమైన పద్ధతి. గోర్లు, వేళ్ల మధ్య, చేతి వెనుక భాగాలను శుభ్రంగా రుద్ది కడగాలి. సబ్బు అందుబాటులో లేనప్పుడు, కనీసం శానిటైజర్ ఉపయోగించొచ్చు. టాయిలెట్ వాడిన తర్వాత, ముక్కు చీదినప్పుడు, తుమ్మినప్పుడు, దగ్గినప్పుడు, పెంపుడు జంతువులను తాకిన తర్వాత, గాయాలను శుభ్రం చేసిన తర్వాత, చెత్తను పారవేసిన తర్వాత, ఆహారం తయారు చేయడానికి ముందు, తిన్న తర్వాత తప్పనిసరిగా చేతులు కడుక్కోవాలి. చేతులు శుభ్రం చేసుకోకపోవడం వల్ల కలిగే నష్టాలు చాలా ఉన్నాయి. ఇది సాధారణ జలుబు నుండి తీవ్రమైన డయేరియా వంటి అంటు వ్యాధుల వరకు దారితీస్తుంది. వ్యక్తిగత పరిశుభ్రత పాటించకపోవడం వల్ల పాఠశాలలు, కార్యాలయాలు, ఆసుపత్రులు వంటి సమూహ ప్రదేశాల్లో వ్యాధులు వేగంగా వ్యాపిస్తాయి. ఇది అనారోగ్యంతో పాటు వైద్య ఖర్చులకు, పని కోల్పోవడానికి కూడా దారితీస్తుంది. ప్రతి ఒక్కరూ చేతులు శుభ్రంగా కడుక్కోవడం అలవాటు చేసుకోవడం ద్వారా తమ ఆరోగ్యాన్ని, ఇతరుల ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవచ్చు.ఆరోగ్యం, వ్యాధి నివారణలో కీలకమైన భాగమైన చేతులను శుభ్రంగా కడుక్కుంటే వ్యాధులు దరిచేరవు. చేతులను శుభ్రంగా సబ్బుతో కడుక్కోవడం వల్ల బాక్టీరియా, వైరస్‌లు, ఇతర హానికర జీవులను తొలిగిపోయి అనేక అంటువ్యాధుల నుండి బయటపడతామని.. ముఖ్యంగా కోవిడ్-19 మహమ్మారి కాలంలో ఎక్కువగా శుభ్రం చేసుకున్నాం. ఉదయం నుంచి సాయంత్రం వరకూ సబ్బులు, పేస్టులు, మందులతోపాటు మరికొన్ని ఆరోగ్య పరమైన అంశాల గురించి టీవీల్లో ప్రకటనలు వస్తూనే ఉంటాయి. అన్నీ వింటానే ఉంటాం. కానీ పరిశుభ్రత విషయంలో మాత్రం పిల్లల నుంచి పెద్దల వరకూ అశ్రద్ధ వహిస్తూనే ఉంటారు. ఆనక అనారోగ్యం పాలవుతుంటారు. ఏదైనా ఆహార పదార్థాలు తినే ముందు చేతులు కడుక్కుంటే మంచిది. కొందరు ఏముంటుందలే అనే భావనతో తిన్నాక ఎలాగు కడుక్కుంటాం కదా అంటూ లాగించేస్తుంటారు. కొందరు ఆత్మీయతతో షేక్ హ్యాండ్ ఇస్తుంటారు. అలాంటప్పుడు కూడా చేతులను కడుక్కోవాల్సిందే. అలాకాకుండా ఉముంటుందని భావించి తినేస్తే వారి చేతుల ద్వారా మనచేతులకు వచ్చిన వైరస్‌లు శరీరంలోకి ప్రవేశించి అనారోగ్యానికి గురవుతారు. అదే చేతులు కడుక్కుంటే ఏమైనా వైరస్‌లు అంటి వుంటే తొలగిపోతాయి.

# విష జ్వరాలను అశ్రద్ధ చేయొద్దు



రాష్ట్రంలో వాతావరణ పరిస్థితులు మారిన నేపథ్యంలో విష జ్వరాలు విజృంభిస్తున్నాయి. గాబరా పడకుండా జాగ్రత్తగా దగ్గరలోని ఆరోగ్య కేంద్రాల్లోని డాక్టర్లను కలిసి వారిచ్చే మందులను వాడుకోవటం ద్వారా త్వరగా తగ్గిపోతాయి. నిర్లక్ష్యం చేస్తే వాటి ఉధృతి పెరిగి ఆరోగ్యం మరింత క్షీణించే అవకాశం ఉంటుంది. అందుకే ప్రతి ఒక్కరూ వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా వ్యహరిస్తూ వ్యాధులకు దూరంగా ఉండొచ్చు. ఏదైనా జ్వరమో, ఇతర వ్యాధులకు గురైతే వెంటనే అప్రమత్తమైతే త్వరగానే తగ్గించుకునే వైద్య సదుపాయాలు ప్రభుత్వ వైద్యశాలల్లో అందుబాటులో ఉన్నాయి.చలి వాతావరణంలో విష జ్వరాలు (వైరల్ ఫీవర్స్) వ్యాప్తిస్తుండటం సర్వసాధారణంగా జరిగేదే. వైరస్‌లు ఒకరి నుంచి మరొకరికి త్వరగా వ్యాపించగల సూక్ష్మ సూక్ష్మక్రిములు. వైరల్ ఇన్ఫెక్షన్ల వల్ల విష జ్వరాలు వస్తాయి. వైరస్‌లు చాలా చిన్న ఇన్ఫెక్షన్ ఏజెంట్లుగా ఉండి శరీరంలోని కణాలపై దాడి చేస్తాయి. వైరల్ జ్వరం తుమ్మడం, దగ్గు, శ్వాస తీసుకోవడం లేదా సోకిన వ్యక్తి తాకిన వస్తువులను తాకడం ద్వారా వ్యాపిస్తుంది. జలుబు, ఫ్లూ వైరస్‌లతో సహా వివిధ వైరస్‌లు వైరల్ అనారోగ్యానికి కారణమవుతాయి. ఆహారం, పానీయాలు ప్రాణాంతక వైరస్‌లతో కలుషితం కావొచ్చు. కలుషితమైన ఆహారాన్ని మింగడం వల్ల నోరోవైరస్, ఎంట్రోవైరస్ వంటి వైరల్ ఇన్ఫెక్షన్లు వస్తాయి. కీటకాలు లేదా జంతువుల ద్వారా సంక్రమించే వైరస్‌లు జ్వరం, రాబిస్ వంటి వైరల్ ఇన్ఫెక్షన్లకు కారణమవుతాయి. వైరల్ ఇన్ఫెక్షన్ ఉన్న వ్యక్తితో శారీరక ద్రవాలను మార్పిడి చేయడం ద్వారా సంభవించొచ్చు. హెపటైటిస్ బి, హెచ్ఐవి. తక్కువ రోగనిరోధక శక్తి కారణంగా, పిల్లలు ఇన్ఫెక్షన్ల భారిన పడే ప్రమాదం ఉంది. వృద్ధులు చాలా బలహీనమైన రోగనిరోధక శక్తితో ఇన్ఫెక్షన్లకు ఎక్కువ అవకాశం ఉంది. వాతావరణ కాలుష్యం, ఆ ప్రభావిత ప్రాంతాల్లో ఎక్కువగా వైరల్ ఇన్ఫెక్షన్లు వ్యాప్తి చెందటానికి కారణమవుతాయి. అవగాహన లోపంతో కొందరు ఈ జ్వరాన్ని నిర్లక్ష్యం చేస్తుం టారు. ఫలితంగా అది ఉధృతి దాలుస్తుంది. విపరీతమైన జ్వరం వచ్చినప్పుడు కొందరు అధిక శరీర ఉష్ణోగ్రతను తగ్గించడానికి యాంటీ బయాటిక్స్ వాడతారు. మరికొందరు సొంతంగా వైద్యాన్ని పాటిస్తారు. ప్లేట్‌లెట్స్ పడిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. తీవ్రమైన వైరల్ ఇన్ఫెక్షన్లు, రుతుపవనాల మార్పులు, పర్యావరణ ఇన్ఫెక్షన్ల వల్ల కలిగే జ్వరాన్ని వైరల్ జ్వరంగా చెప్పొచ్చు. సాధారణ శరీర ఉష్ణోగ్రత పెరుగుదలే అత్యంత సాధారణ లక్షణం. ఇది వాతావరణ పరిస్థితులు మారిన సమయంలో వర్షాలు కురుస్తున్న సమయంలో అన్ని వయసుల వారిని ప్రభావితం చేస్తుంది. సమస్యలను నివారించడానికి, సజావుగా కోలు కోవడానికి కాలానుగుణ జ్వరానికి చికిత్స చాలా అవసరంఇవీ తెలుసుకోండ వైరల్ జ్వరాలు రెండు నుండి మూడు రోజులు, ఒక్కోసారి రెండు వారాల పాటు కూడా ఉండొచ్చు శరీరం వైరస్‌తో పోరాడుతున్నప్పుడు వైరల్ ఇన్ఫెక్షన్లు రోగనిరోధక శక్తిని తాత్కాలికంగా బలహీనపరుస్తాయి. జ్వరమొచ్చిన వారు ఇతర ఇన్ఫెక్షన్లకు గురయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుంది తగినంత విశ్రాంతిని శరీరానికి ఇస్తే వేగంగా కోలుకోవచువిష జ్వరాల్లో రకాలివి%వైరస్‌లతోనే వ్యాపించే విష జ్వరాలు ఆయా ప్రభావిత ప్రాంతాల్లో మరింతగా విజృంభిస్తుంటాయి. విష జ్వరాల్లో కొన్ని సాధారణ రకాలు కూడా ఉన్నాయి. శ్వాసకోశ వైరల్ జ్వరాలు, దోమల ద్వారా సంక్రమించే వైరల్ జ్వరాలు, ఎక్సాంథెమాటిక్ వైరల్ జ్వరాలు , జీర్ణకోశ వైరల్ జ్వరాలు, హెమరేజిక్ వైరల్ జ్వరాలు. వాటి గురించి తెలుసుకుందాం.శ్వాసకోశ వైరల్ జ్వరాలు : ఈ జ్వరాలు ఇన్ఫ్లుయెంజా, కోవిడ్ 19, ఆర్ఎస్‌వి వంటి శ్వాసకోశ వ్యవస్థను ప్రభావితం చేసే వైరస్‌ల వల్ల సంభవిస్తాయి. లక్షణాలు సాధారణంగా జ్వరం, దగ్గు, గొంతు నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఉంటాయిదోమల ద్వారా సంక్రమించే వైరల్ జ్వరాలు: ఈ జ్వరాలు డెంగ్యూ, చికున్‌గున్యా, జికా వైరస్ వంటి దోమ కాటు ద్వారా వ్యాపిస్తాయి. లక్షణాలు తరచుగా అధిక జ్వరం, కీళ్ల నొప్పులు, దద్దుర్లు కొన్నిసార్లు తీవ్రమైన సమస్యలను కల్గివుంటాయి క్సాంథెమాటిక్ వైరల్ జ్వరాలు: ఇవి వైరల్ ఇన్ఫెక్షన్లు. ఇవి జ్వరంతో పాటు దద్దుర్లు కూడా కలిగిస్తాయి. మీజిల్స్, చికెన్ పాక్స్, రుబెల్లా ఉదాహరణలు. జ్వరం తర్వాత దద్దుర్లు కనిపిస్తాయిజీర్ణకోశ వైరల్ జ్వరాలు: ఈ ఇన్ఫెక్షన్లు నోరోవైరస్ లేదా రోటవైరస్ వంటి వైరస్‌ల వల్ల సంభవిస్తాయి. ఇవి ప్రధానంగా జీర్ణవ్యవస్థను ప్రభావితం చేస్తాయి. జ్వరం, వాంతులు, విరేచనాలు, కడుపు నొప్పి లక్షణాలహెమరేజిక్ వైరల్ జ్వరాలు: ఇవి ఎబోలా, లస్సా జ్వరం వంటి తీవ్రమైన, తరచుగా ప్రాణాంతక వైరల్ ఇన్ఫెక్షన్లు. అధిక జ్వరం, రక్తస్రావం, కొన్ని సందర్భాల్లో, అవయవ వైఫల్యం లక్షణాలు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం
గురువారం 30 అక్టోబర్ 2025


## రైవాడ జలాశయం నుండి వరద నీటి విడుదల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**అనకాపల్లి రూరల్, అక్టోబర్ 29**:( మనసులో మాట ):దేవరపల్లి మండలం, రైవాడ జలాశయంలో బుధవారం ఉదయం నాటికి నీటి మట్టం 112.95 మీటర్లకు చేరుకుంది. జలాశయం గరిష్ట నీటి మట్టం 114.00 మీటర్లు కాగా, ప్రస్తుతం జలాశయంలోకి సుమారు 10,000 క్యూసెక్కుల వరద నీరు (ఇన్ఫ్లో) వస్తోంది.ఈ నేపథ్యంలో, జలాశయం నుండి అదనపు నీటిని విడుదల చేయాల్సిన అవసరం ఏర్పడడంతో, మూడు స్పిల్వే గేట్లు తెరచి సుమారు 9,000 క్యూసెక్కుల నీటిని శారదా నదిలోకి విడుదల చేయడం జరుగుతోంది. దీని ఫలితంగా నదీ పరివాహక ప్రాంతాల్లో నీటి ప్రవాహం పెరిగే అవకాశం ఉంది. కాబట్టి రైవాడ జలాశయం దిగువ భాగంలోని ప్రజలు, రైతులు, పశువులను కాసే వారు, మత్స్యకారులు మరియు ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండాలి. అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని, పిల్లలను , పశువులను నది పరిసరాలకు వెళ్లనివ్వవద్దని జిల్లా పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజలు భయపడవలసిన అవసరం లేదు ు స్థానిక పోలీసు, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు.



## విమ్స్ లో ఫార్మాసిస్ట్ లేరు విమ్స్‌లో పాలనా నిర్లక్ష్యంతో రోగుల అసంతృప్తి

**ఫార్మసిస్ట్ పోస్టు కోసం ఎదురు చూపు**

**ఆర్భాటాలెక్కువ, ఫలితాలు తక్కువ**

**పజా, మేధావర్గాల ఆగ్రహం తక్షణమే పరిస్థితులు చక్కదిద్దా లని కలెక్టర్ కు విజ్ఞప్తి**



**విశాఖపట్నం (మనసులో మాట) అక్టోబర్ 29**:ఉత్తరాంధ్ర లో కేజీహెచ్ తర్వాత పేరు గాంచిన విమ్స్‌లో ఫార్మసిస్ట్ పోస్టు లేకపోవడం, వైద్య సేవలు అంతంత మాత్రంగా ఉంటుందడంతో ప్రజలు తీవ్ర అసంతృప్తి ని వ్యక్తం చేస్తున్నారు.కేజీహెచ్ తరవాత అత్యధిక ప్రజా విశ్వాసం పొందిన ప్రముఖ ప్రభుత్వ వైద్య సంస్థ విమ్స్ ( విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సస్ )లో ఫార్మసిస్ట్ పోస్టు లేకపోవడం సిబ్బంది, రోగుల్లో తీవ్ర అసంతృప్తిని రేకెత్తిస్తోంది. ఆరోగ్య సదుపాయాలు అందించడంలో ముందు వరుసలో ఉండాల్సిన ఈ ఆస్పత్రి పరిపాలనా లోపాలతో ఇప్పుడు కొట్టుమిట్టడుతున్నది.ఇటీవల పీఎఫ్ మొత్తాలపై జరిగిన నిర్వాకం అధికారుల నిర్లక్ష్యానికి ఉదాహరణగా నిలిచింది. సిబ్బంది పెట్టిన డబ్బులు పూర్తిగా రాకపోవడం, కొంత మొత్తమే జమ కావడం వల్ల వారు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. “మేము కష్టపడి వేసిన డబ్బులే ఇప్పుడు మా ముఖాన కొడుతున్నారు ” అంటూ ఉద్యోగులు వాపోతున్నారు. సమస్యలను పరిష్కరించాల్సిన అధికారులు ఎందుకో మౌనం వహించడం, ఎప్పుడు పూర్తి మొత్తాలు అందుతాయో తెలియక సిబ్బంది తిక మక పడుతున్నారు. మరోవైపు ఈ సమస్యలను పక్కన పెట్టి కొన్ని వర్గాలు సన్మానాలు, సత్కారాలు చేసుకోవడం హాస్యాస్పదంగా ఉందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.విమ్స్ వంటి ప్రధాన ప్రభుత్వ ఆస్పత్రిలో సిబ్బంది హక్కులు నిర్లక్ష్యానికి గురవడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. పరిపాలనాధికారుల పనితీరుపై దృష్టి పెట్టకుండా వ్యక్తిగత ప్రచారాలకే ప్రాధాన్యం ఇస్తున్నారా?” అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు పూర్వపు సేవలు అందేలా రోగుల్లో నమ్మకాన్ని నిలబెట్టుకోవాలంటే వెంటనే కలెక్టర్ తగిన చర్యలు తీసుకోవాలని సిబ్బంది, ప్రజాసంఘాలు ప్రభుత్వాన్ని కోరుతున్నాయి. గతంలో ఎంతోకీర్తి నర్జిచిన ఈ పెద్దసుపత్రి పేదల సేవకు ఉపయోగపడేలా అన్ని సదుపాయాలను సమాకూర్చాలని ప్రభుత్వాని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు

## మృతి చెందిన అనాధ మహిళకు అంత్యక్రియలు

**మాడుగుల అక్టోబర్ 29 (మనసులో మాట)**:మాడుగుల మండలంలోని ఎం. కోడూరు గ్రామంలో గత 4 సంవత్సరాలుగా బిక్షాటన చేసుకుంటూ బ్రతికే ఒక గుర్తు తెలియని స్త్రీ మూర్తి మంగళవారం ఎం.కోడూరు గ్రామంలో ఆకస్మికంగా మృతి చెందడంతో విషయాన్ని గుర్తించి న ఎం.కోడూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రసాద్,రెవిన్యూ అధికారి నాగరాజు సమక్షంలో గ్రామ పంచాయతీ వర్కర్లు సహాయంతో టీడీపీ గ్రామశాఖ అధ్యక్షులు పోతిన అర్జున రావు,కలిమి శివ,ఉగ్గిన సత్తిబాబు,మజ్జి చిన్న సహకారంతో



బిచ్చమెత్తుకొని జీవించే మృతి చెందిన మహిళను ఎం.కోడూరు స్మశానవాటికలో గౌరవంగా అంత్యక్రియలు నిర్వహించారు

## తుఫాన్ వర్షాలకు నేలకొరిగిన వరి పొలాలు



**గొలుగొండ (మనసులో మాట )అక్టోబర్ 29**:మూడు రోజులుగా కురుస్తున్న తుఫాన్ వర్షాలకు వరి చేలు నీట మునిగాయి. పంట పొట్ట దశలోఉన్న తరుణంలో వారిచేలు నెలకొరిగాయి. ఎన్నడూ లేని విధంగా కురుస్తున్న వర్షాలకు పంటలు పూర్తిగా దెబ్బతినడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి పంట చేతికొస్తున్న దశలో ఈ విధంగా వర్షాలకు నాశనం అవ్వటం నాశనమవడం రైతులను తీవ్రంగా కలిసి వేస్తోంది. గొలుగొండ డ మండలంలో కృష్ణా దేవి పేట, అమ్మపేట, కొత్త మల్లంపేట, పప్పు సెట్టిపాలెం తదితర ప్రాంతాల్లో వందలాది ఎకరాల్లో వరిచేలు పూర్తిగా దెబ్బతిన్నాయి. చెరువుల్లో అధికంగా వర్షం నీరు చేరడంతో ఆ నీరు పొలాల్లోకి పొంగి ప్రవహిస్తున్నాయి. పొలాల్లోకి చేరి నీటిని కూడా బయటకు వదలడానికి వర్షం అవకాశం ఉండటం లేదు. దీంతో రైతులు దిక్కుతో స్థితిలో ఉన్నారు. తేలిక రక వరి విత్తనాలు వేసిన రైతులు పూర్తిగా నష్టపోయారు. వర్షాలు ఆగితే తప్ప మిగిలిన పంటను కాపాడుకోవడం కష్టమనిరైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్ట పరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

## పది ఏళ్ళుగా మాలధారణ భక్తులుకు ఉచిత అన్న ప్రసాదం

**ఎస్. రాయవరం, అక్టోబర్ 29, (మనసులో మాట)**:ఎస్. రాయవరం మండలం అడ్డురోడ్డు తిమ్మాపురం లో అయ్యప్ప సేవాసంఘం అధ్వర్యం లో మాలధారణ భక్తులు కు ఉచితంగా అన్నప్రసాదం కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ప్రతిరోజు మూడువంద మంది భక్తులు కు స్థానిక నూకాంబికా అమ్మవారి ఆలయం వద్ద అయ్యప్ప, శివ, భవాని మాల ధారణ భక్తులుకు ప్రతిరోజు అన్నప్రసాదాన్ని స్థానిక భక్తులు, వర్తకులు సహాయ సహాకారాలుతో ఉచితంగా అయ్యప్ప సేవా సంఘం ప్రతినిధులు తెలిపారు. 2015 నుండి మాలధారణ భక్తులుకు ఉచిత అన్న ప్రసాదం నిర్వహిస్తున్న ట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో కోరుప్రోలు పిఏ సి ఎస్ చైర్మన్ గుర్రం రామకృష్ణ, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు పప్పల శివ,కమిటీ సభ్యులు లోవరాజు, శివ, సూర్యం, పృధ్వీ, అశోక్, సత్తిబాబు, వాసుతదితరులు పాల్గొన్నారు.



## విధులు పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు



**పాడేరు, అక్టోబర్ 29( మనసులో మాట)**: ఈ రోజు ప్రభుత్వ సర్వ జన ఆసుపత్రి ముఖ్య పర్యవేక్షక అధికారిణి, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి హేమలత దేవి ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని వార్డులను పరిశీలించారు. ప్రసూతి విభాగంలో ఉన్న గర్భిణీలను, బాలింతల బాగోగులను అడిగి తెలుసుకున్నారు. జనరల్ మెడిసిన్, సర్జరీ, పిల్లల అన్ని వార్డులు పరిశీలించారు. రోగులుకు అందుతున్న సౌకర్యాలు మందులు, ఆహారం గురించి అడిగి తెలుసుకున్నారు. తుఫాను వల్ల రోగులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తక్షణమే పరిష్కరించాలని పరిసరాలు పరిశుభ్రంగా ఉండేందుకున్ని వేళలా అన్ని విభాగాల సిబ్బంది అప్రమత్తతో వ్యవహరించి లోపాలు ఉంటే వెంటనే గుర్తించి సరిచేయాలని ఆదేశించారు. విధులు పట్ల నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై నిఘా ఉంచి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ముఖ్య పర్యవేక్షక అధికారిణి వెంట ప్రసూతి విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సృజన, ఆసుపత్రి రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జి.వెంకట్, ఇతర నర్సింగ్ సిబ్బంది ఉన్నారు.

## ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు కూలిన తాటాకు ఇల్లు



**కొయ్యూరు, అక్టోబర్ 29 (మనసులో మాట)**: అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం రావణాపల్లి పంచాయితీలోని రేవడ వీధి గ్రామంలో ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షానికి మంగళవారం రాత్రి 12 గంటల సమయంలో మాదల గంగరాజు,చిన్నమ్ములు అను వారికి చెందిన తాటాకు ఇల్లు పడిపోయింది.విషయాన్ని ముందుగానే గ్రహించి వారు బయటకు పరుగులు తీశారు. ధాన్యంతో పాటు లోపల ఉన్న సామాన్లు అన్నీ తడిసి ముద్దయ్యాయని అన్నారు.ప్రభుత్వం తమను ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

### చింతవానిపాలెం రహదారి
## మార్గంలో రోడ్డుకు అడ్డంగా పడిన చెట్టు

**చెట్టును త్వరితగతిన తొలగించిన పోలీసులు**



**కొయ్యూరు, అక్టోబర్ 29 (మనసులో మాట)**: కొయ్యూరు నుండి చింతవానిపాలెం వెళ్ళే రహదారి మార్గంలో రహదారికి అడ్డంగా చెట్టు పడిపోవడంతో కొయ్యూరు సిఐ శ్రీనివాసరావు,మంప ఎస్ఐ శంకర్రావు, కొయ్యూరు ఎస్ఐ కిషోర్ వర్మ అక్కడికి చేరుకొని తమ సిబ్బంది సహాయంతో చెట్టును తొలగించారు.

### తుఫాన్ కారణంగా తాటాకు ఇల్లు కూలిపోయిన
## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన సీఐ,ఎస్ఐ



**కొయ్యూరు, అక్టోబర్ 29 (మనసులో మాట)**: ప్రస్తుతం తుఫాన్ ప్రభావం వల్ల కురుస్తున్న వర్షాలకు అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం రావణాపల్లి పంచాయితీ లోని రేవడవీధి గ్రామంలో మంగళవారం రాత్రి 12 గంటల సమయంలో మాదల గంగరాజు అను వ్యక్తి తాటాకు ఇల్లు కూలిపోవడంతో, విషయం తెలుసుకున్న కొయ్యూరు సీఐ శ్రీనివాసరావు, ఎస్ఐ కిషోర్ వర్మ అక్కడికి చేరుకొని జరిగిన సంఘటన గురించి అడిగి తెలుసుకున్నారు. సంబంధిత అధికారులకు తెలియజేసి న్యాయం జరిగేలా చూస్తామని సీఐ తెలిపారు. వర్షాలు అధికంగా కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సీఐ,ఎస్ఐ సూచించారు.

## వర్షాలకు దెబ్బతిన్న 17 గృహాలు



**కోటవురట్ల(మనసులో మాట) అక్టోబర్ 29:** కోటవురట్ల మండలంలో గత మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు వివిధ గ్రామాల్లో 17 గృహాలు పాక్షికంగా దెబ్బతిన్నట్లు తహసిల్దార్ తిరుమల బాబు తెలిపారు. బుధవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో మాట్లాడుతూ పాములవాక జల్లూరు, చినబొడ్డేపల్లిలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాల్లో 100 మంది బాధితులు ఆశ్రయం పొందుతున్నట్లు తెలిపారు. వీరికి అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. మండలంలో గల ఎనిమిది గిరిజన గ్రామాల్లో మరో నలభై మంది కోసం పునరావాస కేంద్రం ఏర్పాటు చేసామన్నారు. మైనర్ ఇరిగేషన్ ట్యాంకుల్లో పూర్తిస్థాయిలో నీరు చేరిన నేపథ్యంలో వాటిపై ప్రత్యేకంగా దృష్టి సారించామన్నారు. గట్లు తెగిపోకుండా, గండ్లు పడకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు.వర్షం పూర్తిగా తగ్గిన తర్వాత రెవిన్యూ, వ్యవసాయ శాఖ అధికారులతో పంట నష్టంపై సర్వే నిర్వహించనున్నట్లు ఉన్నట్లు తెలిపారు.

## కూలిన మత్స్య కారుల ప్లాట్ఫారం విజయనగరం

**(మనసులోమాట):అక్టోబర్ 29:** విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు బుధవారం స్థానిక శాసనసభ్యులు నడికుదుటి ఈశ్వరరావు మండల నాయకులు, అధికారులతో కలిసి రణస్థలం మండలం మెంటాడ పంచాయతీలోని ధోని పేట నందు మొంథా తుఫాన్ కారణంగా సముద్ర అలల దాటికి మత్స్యకారుల సౌలభ్యం కొరకు సముద్ర తీరంలో ఏర్పాటుచేసిన సిమెంట్ ప్లాట్ఫార్మ్ శిథిలమై సముద్రంలో కొట్టుకుపోయి, అలాగే సముద్ర తీరం కూడా అలలు దాటికి కోతకు గురిఅయింది.జరిగిన నష్టాన్ని పునరుద్ధీకరించే చర్యల్లో భాగంగా స్థానిక ఎమ్మెల్యే , అధికారులతో కలిసి మెంటాడ పంచాయతీలోనూ తుఫాన్ కారణంగా జరిగిన నష్టాన్ని, ప్రభావిత ప్రాంతాలను పర్యవేక్షించిన విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు.

### కంచర్ల మీడియా డైరెక్టర్
## ఉపేంద్రకు సిబ్బంది జన్మదిన శుబాకాంక్షలు



విశాఖపట్నం (మనసులోమాట) అక్టోబరు 29: ప్రముఖ సినీ నటుడు, కంచర్ల టీవీ న్యూస్, కంచర్ల ఎంటర్ టైన్ మెంట్ చానల్, మనసులోమాట దినపత్రిక మేనేజింగ్ పార్టనర్ కంచర్ల ఉపేంద్రబాబు జన్మదిన వేడుకలను ఆ సంస్థ ఉద్యోగులు బుధవారం ఘనంగా నిర్వహించారు. విశాఖ నగరంలోని ఎంవీపీ కాలనీ ఉషోదయ కూడలిలో గల కంచర్ల మీడియా ప్రదాన కార్యాలయంలో కేకు కత్తిరించిన ఉద్యోగులు, ఉపేంద్రబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ సందర్భంగా కంచర్ల గ్రూప్ మార్కెటింగ్ మేనేజర్ రవీంద్ర, సబ్ ఎడిటర్ రామఅప్పారావు మాట్లాడుతూ అటు సినీ రంగంలోను, ఇటు మీడియా రంగంలోను తనదైన శైలిలో రాణిస్తున్న ఉపేంద్రబాబు ఆయా రంగాలలో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని





ఆకాంక్షించారు. అలాగే విశాఖ ప్రజలకు ఎన్నో రకాలుగా సేవలందిస్తూ సేవారత్నగా పేరొందిన తండ్రి డాక్టర్. కంచర్ల అచ్యుతరావు అడుగుజాడల్లో నడుస్తూ సమాజంలో మంచి పేరు ప్రఖ్యాతులు సాధించాలని అభిలషించారు. కార్యక్రమంలో వీడియో ఎడిటర్లు గంగాధర్, కొండబాబు, హర్ష, అకౌంటెంట్ సౌజన్య, పిసిఆర్ ఇన్చార్జ్ లాలం నరేష్, రిషప్షనిస్టు రీతూ తదితరులు పాల్గొన్నారు.

### తుఫానుడను సైతం లెక్కచేయకుండా
## ఉద్యమాలే మాకు ప్రాణం అంటూ నిరసన

**46వ రోజుకు చేరిన మత్స్యకారుల నిరసన దీక్ష**



**నక్కపల్లి అక్టోబర్ 29 మనసులో మాట**:తుఫాను సైతం లెక్కచేయకుండా మత్స్యకారులు 46వ రోజు నిరసన దీక్ష కొనసాగించారు. విషం చిమ్మే కంపెనీలు తమకు వద్దని బల్క్ డ్రగ్ వద్దు రాజయ్యపేట ముద్దు అంటూ నినాదాలు చేశారు.46 రోజులుగా బల్క్ డ్రగ్స్ పార్క్ వద్దంటూ అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం రాజయ్యపేట గ్రామంలో తుఫానులో కూడా నిరసనను కొనసాగిస్తున్న గ్రామస్తులు ఈ సందర్భంగా మత్స్యకారులు మాట్లాడుతూ సముద్రం మత్స్యకారులకు ప్రాణమని అలాంటి ప్రాణమైన సముద్రాన్ని కలుషితం చేసే దానికి ఇలాంటి బల్క్ డ్రగ్స్ పార్కు ఏర్పాటు చేయడం కనుక్కొన్న నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని ఇలాంటి ఫ్యాక్టరీల వలన పూర్తిగా మత్స్యకారుల మనుగడ కనుమరుగవుతుందని దీనివలన రాష్ట్రవ్యాప్తంగా మత్స్య సంపద నాశనం అవుతుందని , పచ్చటి పొలాలు నాశనం అవుతాయని ఇలాంటి పరిణామాలు దారి తీసే బల్క్ డ్రగ్స్ పార్క్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకునే అంతవరకు ఈ ఉద్యమం కొనసాగుతుందని ఈ ఉద్యమంలో మా ప్రాణ త్యాగాలకైనా వెనకాడబోమని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు బి.బాబ్జి, మత్యకారు నాయకులు గోసల సోము, తాతీలు , సూరిబాబు , జి.స్వామి, కాశి, నానాజీ, చేపల సోమేశ్, దేలపల్లి రమణ, కోదండ, రమణ తదితరులు పాల్గొన్నారు.

## తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో పునరావాస చర్యలు వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్



**అనకాపల్లి, అక్టోబర్ 29 (మనసులో మాట)**:“మొంథా” తుఫాను ప్రభావంతో చోటుచేసుకున్న భారీ వర్షాలు, గాలుల కారణంగా తుఫాను అనంతర పరిణామాలు క్షేత్ర స్థాయిలో పరిశీలన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ బుధవారం చోడవరం మండలంలోని తుఫాను పునరావాస శిబిరాలను పరిశీలించారు. కలెక్టర్ విజయ కృష్ణన్ ద్వారకానగర్, బాలాజీ నగర్, రెల్లి వీధి ప్రాంతాలను సందర్శించి, ప్రభావిత ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడారు. వారి సమస్యలు, అవసరాలను తెలుసుకొని, తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజల తాగునీరు, విద్యుత్, వైద్యసేవలు, ఆహార పంపిణీ వంటి చర్యలు త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ విజయ కృష్ణన్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పునరావాస కేంద్రాల్లో సరిపడ మౌలిక సదుపాయాలు కల్పించి, ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఈ సందర్శనలో తహసీల్దార్, మరియు విభాగాధికారులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న కలెక్టర్


**విజయనగరం, (మనసులోమాట )అక్టోబర్ 29:** జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి తుఫాన్ ప్రభావిత మండలాల పర్యటనకు బయలుదేరిన సందర్భంగా గజపతినగరం సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగినట్లు గమనించారు. వెంటనే తన వాహనాన్ని ఆపించి, స్వయంగా దిగి, గాయపడిన వ్యక్తుల వద్దకు చేరుకున్నారు. బాధితుల స్థితిని తెలుసుకున్నారు. అంబులెన్స్‌ను ఏర్పాటు చేయించి తక్షణం ఆసుపత్రికి తరలించారు. ఎక్కడైనా ప్రమాదం, అత్యవసర పరిస్థితి ఉంటే మానవతా దృష్టితో స్పందించాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. గోల్డెన్ హావర్ లో అందించిన సాయం మనిషి ప్రణాలను కాపాడుతుందని ప్రాణం కంటే విలువైనది మరేమీ లేదని అన్నారు. కలెక్టర్ యొక్క ఈ మానవతా స్పందనను చూసి అక్కడ చేరిన



ప్రజలు ప్రశంసించారు. ప్రజలకు చేరువైన అధికారిగా ఆయన ప్రవర్తన మరోసారి వెలుగులోకి వచ్చింది.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# తుఫాన్ ప్రభావంతో విద్యుత్ సరఫరా నిలిపివేత



**నక్కపల్లి అక్టోబర్ 29 మనసులో మాట**:మాంథా తుఫాన్ ప్రభావం తో మండలంలో పల్లిచోట్ల విద్యుత్ సరఫరా నిలిపివేశారు. మంగళవారం ఉదయం నుంచి బుధవారం మధ్యాహ్నం వరకు సరఫరాలో అంతరాయం ఏర్పడుతూనే ఉంది. ఉపమాక గొడిచర్ల ,వేంపాడు సబ్ స్టేషన్ల పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. గొడిచర్ల ఎస్–ఎస్ పరిధిలోని ఉదయం 10 గంటలకు విద్యుత్తును పునరుద్ధరణ చేసిన తిరిగి మరలా రెండు గంటలకు నిలిపి వేశారు. విద్యుత్ సరఫరా లేకపోవడంతో ప్రజల నానా ఇబ్బందులు పడుతున్నారు.ముఖ్యంగా తాగునీటికి వాడుక నీటికి ఇబ్బందులు అధికంగా ఉన్నాయి. ఉప్మాకే ఎస్ఎస్ పరిధిలోని నక్కపల్లి పట్టణానికి తప్ప పల్లె గ్రామాలైన పెద్ద బోధిగల్లం పరిధిలోని విద్యుత్తు పూర్తిగా నిలిపివేశారు. లైన్లో పై చెట్లు కొమ్మలు చెట్లు పడటం వల్ల ఈ అంతరాయం ఏర్పడిందని తెలుపుతున్నారు. పెద్దబోదుగల్లం రూరల్ ఫీడర్ లోని సబ్ రిజిస్టర్ కార్యాలయం ఉండడం వల్ల విద్యుత్ సరఫరా లేకపోవడం వల్ల కార్యాలయంలోని ఏ ఒక్క లావాదేవీ కూడా జరిగి ఉండలేదు. రోజుల తరబడి విద్యుత్ అంతరాయం వల్ల ఆఫీసుల నిర్వహణ కూడా కష్టతరంగా మారింది. విద్యుత్ ఎప్పుడు వస్తుందో తెలియక వినియోగదారులు అవస్థలు ఎదుర్కొంటున్నారు.

# తుఫాను ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే పంచకర్ల

**పెందుర్తి ( మనసులోమాట) అక్టోబరు 29:** మొంథా తుఫాన్ ప్రభావంతో ముంపుకు గురైన ప్రాంతాలను జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు, అధికారులతో కలిసి బుధవారం పరిశీలించారు. పెందుర్తి మండలం పినగాడి జంక్షన్, అక్కిరెడ్డిపాలెం నుండి జుత్తాడ వెళ్ళు రోడ్డులో దెబ్బతిన్న కల్వర్టును ఆయన పరిశీలించారు. పినగాడి జంక్షన్ నుండి కోటపాడు రహదారిపై తుఫాను కారణంగా భారీగా నీరు ప్రవహించడంతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను గ్రహించిన ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు నేషనల్ హైవే అథారిటీ అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు, ఇరిగేషన్, రెవెన్యూ అధికారులతో మాట్లాడి సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. అలాగే తుఫాను కారణంగా దెబ్బతిన్న కల్వర్టులు,రోడ్లు, సాగునీటి చెరువులు, గడ్డలు, వరి పంట నష్టం, పూరిల్లు, కచ్చా ఇండ్లకు, జరిగిన నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక పంపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి వెంకట అప్పారావు, ఎంపీడీవో అప్పలరాజు, పి ఆర్ డిపార్ట్మెంట్



డిఈ,ఇరిగేషన్ డిపార్ట్మెంట్ నళిని, ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్ బాలరాజు, నేషనల్ హైవే అధికారులు, మండల పార్టీ అధ్యక్షులు కొరుపోలు రాము నాయుడు, కరక దేవుడు, సీనియర్ నాయకులు బైలపూడి హర గోపాల్, పెందుర్తి పిఏసిఎస్ చైర్మన్ ఐతి సింహాచలం, నేటిపల్లి మహేష్, సేనాపతి సోమశేఖర్, ఉగ్గిన అచ్చిబాబు, డిబిఎల్ నాయుడు ,బడితబోయిన రాము, సదరం భీమేశ్వరావు, రాపర్తి కృష్ణమోహన్, రాపర్తి కిషోర్, అక్కిరెడ్డి నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# శుద్ధ జలము సరఫరా చేయండి అంటువ్యాధులు రాకుండా చర్యలు తీసుకోండి

**జిల్లా కలెక్టర్ ఎస్ రాంసుందర్ రెడ్డి**



**విజయనగరం. (మనసులోమాట ) అక్టోబర్ 29:** జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాల పరిశీలనలో భాగంగా బుధవారం తెర్లాం మండలంలోని గంగన్నపాడు గ్రామాన్ని జిల్లా కలెక్టర్ శ్రీ ఎస్. రాంసుందర్ రెడ్డి ప్రత్యక్షంగా పరిశీలించారు. ఆ గ్రామం లో నర్సిపల్లి వారి బంధ చెరువు ఓవర్ ఫ్లో కావడంతో గ్రామంలోని ప్రధాన వీధుల్లో నీటి ప్రవాహం కొనసాగుటుండటం గమనించిన కలెక్టర్ ఇరిగేషన్ ఏఈ తో మాట్లాడి తక్షణం నీటి ప్రవాహం బయటకు పోయే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్న కలెక్టర్ ఎవరూ ప్రమాదానికి గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నీటి మట్టం పెరిగిన ప్రాంతాల ప్రజలు అవసరమైతే పునరావాస కేంద్రాలకు వెళ్లాలని సూచించారు. ఇప్పటికే ప్రమాదకరంగా ఉన్న ప్రాంతాల్లోని నాలుగు కుటుంబాలను అధికారులు సురక్షితంగా పునరావాస కేంద్రాలకు తరలించారని పేర్కొన్నారు. నవంబర్ నెల కోట బియ్యం పంపిణీ జరుగుతున్నది లేనిది ఆరా తీశారు. నీటి ప్రవాహం పూర్తిగా తగ్గిన తరువాతనే ఆయా కుటుంబాలను తిరిగి తమ ఇళ్లకు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ, గ్రామ పంచాయతీ అధికారులకు కలెక్టర్ గారు ఆదేశించారు.అదేవిధంగా, వరద నీరు తగ్గిన తర్వాత గ్రామంలోని బోర్లు, హ్యాండ్పంపులు, నీటి ట్యాంకులలోని త్రాగునీటిని పరీక్షించి మాత్రమే ప్రజలకు సరఫరా చేయాలని, అప్పటివరకు వాటర్ ట్యాంకర్ల ద్వారా శుద్ధ జలాన్ని సరఫరా చేయాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు.తుఫాన్ అనంతరం వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున గ్రామంలో శానిటేషన్ పనులు వేగవంతం చేయాలని, బ్లీచింగ్ పౌడర్ చల్లి దోమల నివారణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ పర్యటనలో బొబ్బిలి ఆర్డీవో రామ్మోహన్ రావు, తాసిల్దార్ హేమంత్ కుమార్, ఎంపీడీవో రాంబాబు, ఇరిగేషన్ ఎఇ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# గర్భిణీ స్త్రీలకు సుఖవంతమైన ప్రసవం ప్రభుత్వ ఆసుపత్రిలోనే

**హుకుంపేట అక్టోబర్ 29 (మనసులో మాట):**గర్భిణీ స్త్రీలకు సురక్షితమైన, సుఖవంతమైన ప్రసవం ప్రభుత్వ ఆసుపత్రులలోనే సాధ్యమని ఐసిడిఎస్ శాఖ సిడిపిఓ గునుపూడి.సువర్ణమ్మ అన్నారు.మంగళవారం హుకుంపేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని స్థానిక వైద్యాధికారి సౌజన్య తో ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు అందుతున్న వైద్యసేవల వివరాలు తెలుసుకున్నారు.తదుపరి భీమవరం పంచాయతీ గుమ్మడిగండువ గ్రామానికి చెందిన గర్భిణీ స్త్రీ వంతల కాంతమ్మను ఆసుపత్రి బెడ్డు వద్ద పరామర్శించి ఆమె ఆరోగ్య పరిస్థితిని విచారించారు.ఈ సందర్భంగా వైద్యాధికారి సౌజన్య మాట్లాడుతూ గర్భిణీ స్త్రీల యోగక్షేమాలపై ప్రతిరోజూ ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని తెలిపారు. డెలివరీ కోసం డాక్టర్లు నిర్ణయించిన తేదీకి ముందురోజే ఆసుపత్రికి రావడం, వైద్యుల సూచనలు పాటించడం ద్వారా తల్లి, బిడ్డ ఆరోగ్యం కాపాడవచ్చని సిడిపిఓ సువర్ణమ్మ సూచించారు.అదే గ్రామానికి చెందిన మర్రి జ్యోతి, మర్రి శాంతిలను కూడా ఆసుపత్రికి తీసుకురావాలని ఆమె సంబంధిత ఆశా వర్కర్‌కు



సూచించారు.ఆమె వైద్యాధికారిని ఉద్దేశించి మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల నుంచి వచ్చే మహిళలకు సకాలంలో అన్ని రకాల వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలి. గర్భిణీ స్త్రీల సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి" అని సూచించారు.ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ వి. కృష్ణవేణి, పబ్లిక్ హెల్త్ నర్స్ జి. జానకి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్ కారణంగా నష్టపోయిన
# రైతులకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలలి



**అరకులోయ, అక్టోబర్ 29 (మనసులో మాట):** అరకులోయ మండలం చినలబుడు పంచాయితీ దొరవలస,గొందివలస,తుడుం గ్రామాల్లో మువ్వల రాజు,వంతాల దస్మత్,గొల్లూరి సొన్ను పంటపొలాల్లో తుఫాన్ వల్ల దెబ్బతిన్న వరి పంటను ఆదివాసి గిరిజన సంఘం బృందం పరిశీలించి నష్టపరిహారం చెల్లించాలని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు.బాలదేవ్ తెలిపారు ఈ సందర్భంగా పొద్దు బాలదేవ్ మాట్లాడుతూ భీకరమైన మొంథా తుఫాన్ ప్రభావం అల్లూరి సీతారామరాజు జిల్లాలో తీవ్రమైన ప్రభావం చూపిందని వరి, చోడి , రాజ్మా పంటలు నీట మునిగితీవ్రంగా నష్టం వాటిల్లిందని రెవెన్యూ, వ్యవసాయ శాఖల జిల్లా మండల అధికార యంత్రాంగం సమగ్రమైన సర్వేలు చేసి నష్టపోయిన రైతులకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలన్నారు. అంతేకాకుండా పంట బీమా పథకం అమలు చేసి తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ఇల్లు కోల్పోయిన వారికి ఇల్లు మంజూరు చేయాలని బాలదేవ్ డిమాండ్ చేశారు. అనేక ప్రాంతాల్లో కల్వర్టు ,రోడ్లు, వంతెనలు కొట్టుకు పోయాయని తక్షణమే మరమ్మతు చేయాలని కూలిపోయిన పాఠశాల భవనాలను యుద్ధ ప్రాతిపదికన మంజూరు చేసి నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం చినలబుడు పంచాయతీ నాయకులు పెసా కార్యదర్శి మురిసి మల్లన్న ,కొర్రా సుబ్బారావు ,కొర్రా రాజు, మురిసి అప్పన్న, అప్పారావు ,మువ్వల రాజు, మామిడి రాంబాబు, గెమ్మెల దాసు పాల్గొన్నారు.

# తుఫాన్ బాధిత మండలాల్లో స్పెషల్ ఆఫీసర్ సుడిగాలి పర్యటన

**దెబ్బతిన్న రహదారులన్నీ వెంటనే పునరుద్ధరించాలని ఆదేశాలు**



**విజయనగరం, (మనసులోమాట ) అక్టోబరు 29:** జిల్లా ప్రత్యేకాధికారి రవి సుభాష్ పట్టంశెట్టి సంయుక్త కలెక్టర్ సేదు మాధవన్ తో కలసి బుధవారం తుఫాన్ బాధిత మండలాల్లో పర్యటించారు. జామి, ఎస్.కోట, ఎల్.కోట, కొత్తవలస, వేపాడ మండలాల్లో పర్యటించి తుఫాన్ నష్టాలను పరిశీలించారు. జామి మండలం లో భీమసింగి జంక్షన్ వద్ద ఆర్ అండ్ బి రహదారి పై నీరు నిల్వ ఉండడం తో ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి నీరు తగ్గే మార్గం చూడాలన్నారు. ఎస్.కోట లో సంతగవిరమ్మ పేట లో పర్యటించి రహదారులను పరిశీలించారు. ఎల్.కోట నుండి వేపాడ వెళ్లే మార్గం లో నున్న రైల్ అండర్ బ్రిడ్జ్ వద్ద నీరు నిల్వ ఉండడం తో సాయంత్రం లోగా నీరు తొడించాలని ఆదేశించారు. కొత్తవలస లో తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ను సందర్శించారు. ఫిర్యాదులను ఎలా నమోదు చేస్తున్నారు, రెజిస్టర్లను ఎలా నిర్వహిస్తున్నారు అనే అంశాలను పరిశీలించారు. డ్యూటీ ప్రొసీడింగ్స్ తనిఖీ చేసి సిబ్బంది హాజరును తనిఖీ చేశారు. ప్రత్యేకాధికారి వెంట జె సి తో పాటు ఆయా మండలాల తహశీల్దార్లు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు

## శ్రీ నీలకంఠేశ్వర స్వామిని
## దర్శించుకున్న కరణం ధర్మశ్రీ , బొడ్డేడ ప్రసాద్




**మునగపాక, అక్టోబర్ 29, మనసులో మాట:**మండలం వెంకటాపురం గ్రామంలో శ్రీ శ్రీ నీలకంఠేశ్వర స్వామి ఆలయంలో కార్తీకమాసం 30 రోజులు నిత్య అన్నసంతర్పణ కార్యక్రమం జరుగుతున్న విషయం అందరికి తెలిసినదే.అందులో భాగంగా గ్రామ సర్పంచ్ సుందరపు తాతాజీ ఆధ్వర్యంలోబుధవారం మొంథా తుఫాన్ లో ఒక పక్క జోరు వాన కురుస్తున్నా సరే ఈ అన్నసంతర్పణ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ , వైఎస్ఆర్సిపి అనకాపల్లి పార్లమెంట్ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్ ముఖ్య అతిథులుగా పాల్గొని, నీలకంఠేశ్వర స్వామిని దర్శించుకున్నారు. తదనంతరం వెంకటాపురం గ్రామ సర్పంచ్ సుందరపు తాతాజీ తనయుడు సుందరపు హేమంత్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా కరణం ధర్మశ్రీ , బొడ్డేడ ప్రసాద్ ఇరువురు హేమంత్ చేత కేక్ కట్ చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు పెంటకోట సోము సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు ఆడారి గణపతి అచ్చియనాయుడు, బొడ్డేడ బుజ్జి, బొడ్డేడ లిల్లి, బుద్ధరాజు మాధవవర్మ మరియు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ముంపు ప్రాంతాల్లో పర్యటించిన పర్యటించిన బొడ్డేడ ప్రసాద్



**మునగపాక, అక్టోబర్ 29, మనసులో మాట:**అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గం మునగపాక మండలంలోని చూచుకొండ,గణపర్తి, మెల్లిపాక మొంథా తుఫాన్ వల్ల లోతట్టు ప్రాంతాలను బుధవారం ఉదయం నుంచి అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల పెద్దలతో మాట్లాడుతూ జలాశయాలు పూర్తిగా నిండిపోవడంతో జలాశయాల గేట్లు ఎత్తి జలాశయాల్లో నీటిని విడుదల చేయడం వల్ల లోతట్ట ప్రాంతాలు అప్రమత్తంగా ఉండాలని ప్రసాద్ సూచించారు. శారద నది పరివాహ ప్రాంతాలలో పర్యటించి పంట పొలాలను పరిశీలించారు. ప్రసాద్ వెంట ఆయా గ్రామాల వైసీపీ నేతలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## చుక్కపల్లి గ్రామంలో పర్యటించిన జిల్లా కలెక్టర్



**చీడికాడ, అక్టోబర్ 29 (మనసులో మాట):** మండలంలో చుక్కపల్లి గ్రామాన్ని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ బుధవారం పర్యటించారు తుఫానుకు గ్రామంలో నాగిని నాగిరి బంధ చెరువు పొలాల్లో ఉన్న నీరు పొంగి ప్రవహించి చుక్కపల్లి ఆర్ అండ్ బి రోడ్డుపై పారడంతో చుక్కపల్లి నుండి చోడవరం వెళ్లే రాకపోకలు స్తంభించిపోయాయి కల్వర్టు కూరుకు పోవడం వల్ల ఆర్ అండ్ బి రోడ్డుపై తుఫాన్ నీరు రావడం జరిగిందని గ్రామస్తులు తెలిపారు విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ బుధవారం చుక్కపల్లి గ్రామాన్ని సందర్శించారు నాగిరి బంధ చెరువును పరిశీలించారు అధికారులు వెంటనే కల్వర్టు నీరు బయటకు వెళ్లేటప్పుడు చూడాలని ఆదేశించారు ఆమె వెంట మండల ప్రత్యేక అధికారి మూర్తి ఎంపీడీవో హేమ సుందర్ ఇన్చార్జ్ డిప్యూటీ ఎంపీడీవో గోపి పంచాయతీ కార్యదర్శి రామలింగేశ్వర రావు వివిధ శాఖల అధికారులు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు

# తుఫాను పునరావాస కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే రమేష్ బాబు

**పెందుర్తి (మనసులోమాట) అక్టోబరు 29:** పెందుర్తి మండలం జీవీఎంసీ 96వ వార్డు తాండ్రపాపారాయుడు కళ్యాణ మండపంలో ఏర్పాటుచేసిన మోంథా తుఫాను పునరావాస కేంద్రాన్ని జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు బుధవారం సందర్శించారు. తుఫాన్ పునరావాస కేంద్రంలో ఉన్న ఏకలవ్యకాలనీ నిర్వాసితులతో మాట్లాడి వారి కష్టసుఖాలు అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిత్యం తుఫాన్ పరిస్థితులు మినిట్ టూ మినిట్ మోనరటింగ్ చేస్తూ అవసరమైన సలహాలు సూచనలు అందిస్తున్నారని తెలిపారు. తుఫాన్ పునరావాస కేంద్రాలకు విచ్చేసిన ప్రజలకు ఉదయం టిఫిన్ మధ్యాహ్నం రాత్రి భోజనం వసతి ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. ఇల్లు కోల్పోయిన వారికి తుఫాను తగ్గిన అనంతరం ఇంటింటికి వెళ్లి నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక అందించాలని ఆదేశాలు జారీ చేశారు. తుఫాన్ తీవ్రత తగ్గేంతవరకు అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. పాత గోడలు, కరెంటు స్తంభాల సమీపంలోనూ ఉండవద్దని హెచ్చరించారు. అన్ని శాఖల అధికారులు చాలా అప్రమత్తంగా పనిచేస్తున్నారని, ముఖ్యంగా పోలీస్, విద్యుత్ శాఖ, రెవిన్యూ అధికారులు



ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని, అన్ని శాఖల అధికారులు ఫోన్ నెంబర్లు పనిచేస్తాయని, ఎక్కడ ఏ ఇబ్బంది కలిగిన వెంటనే వారికి సమాచారం తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెందుర్తి మండల ఎంపీడీవో అప్పలరాజు , మండల రెవెన్యూ అధికారి వెంకట అప్పారావు, జోన్ 8 జోనల్ కమిషనర్ శంకరరావు,బీజేపీ పార్టీ పెందుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ గొర్లి రాము నాయుడు, పెందుర్తి పిఎసిఎస్ చైర్మన్ అయితి సింహాచలం, మండల పార్టీ అధ్యక్షులు కొరుపోలు రాము నాయుడు,కరక దేవుడు, సేనాపతి సోమశేఖర్, డబిల్ నాయుడు, బైలపూడి హర గోపాల్,నేటిపల్లి మహేష్, రాపర్తి కిషోర్, రాపర్తి కృష్ణమోహన్ అక్కిరెడ్డి నరసింహ మూర్తి,ఉగ్గిన అచిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పేద కుటుంబానికి 35 బియ్యం ఇవ్వాలి

**చింతలపూడి పంచాయతీలో వెంటనే రేషన్ సరఫరా చేయాలి**

**లిపునరావాస కేంద్రంలో కనీస సౌకర్యాలు కల్పించాలి**



**మాడుగుల అక్టోబర్ 29 (మనసులో మాట):**మోంథా తుపాను వల్ల పనులు కోల్పోయిన దళిత గిరిజనులు చేతివృత్తి దార్లుకు వ్యవసాయ కూలిలకు ప్రతి,కుటుంబానికి 35 లు బియ్యం పప్పు దుంపలు సరఫరా చేయాలని చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి వెంకన్న డిమాండ్ చేసారు బుధవారం చింతల పూడి పంచాయతీలో పర్యాటించి సచి వాలయంలో ప్రభుత్వం ఆదివాసీ గిరిజనులకు ఎర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని పరిశీలించిన అనంతరం మాట్లాడారు మోంథా తుపాను బీభత్సం, సృష్టించిందని దీని వలన శారదా పరి వాహక ప్రాంతంలోను రైవాడ ఆయకట్టు భూములకు తీవ్ర నష్టం వాటెల్లిందని తెలిపారు గత మూడు రోజులు నుండి కురుస్తున్న వర్షాలకు దళితులు గిరిజనులు చేతివృత్తి దార్లు వ్యవసాయ కూలిలు పనులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు చింతల పూడిలో ప్రభుత్వం ఎర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో రాత్రి కరంటు సరఫరా లేక పోవడం క్రిందన పడు కోవాడాని తార్పాలు లేక పోవడం ఉదయం 10గంటల వరకు టిపున్లు పెట్టక పోవడంతో చిన్న పిల్లలుతో తీవ్ర ఇబ్బందులు పడ్డారని పేర్కొన్నారు ప్రభుత్వం మందుస్తుగా ప్రజలను అప్రమత్తం చేసినప్పటికి ప్రాణానష్టం జరగక పోయిన పంట నష్టం జరిందన్నారు అదికారులు నిసస్పక్ష పాతంగా ధర్యాప్తు జరిపి ప్రభుత్వానికి నివేదిక పంపించాలని డిమాండ్ చేసారు,నవంబరు నెల బియ్యం ముందుగా సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ అదేశాలు జారి చేసిన జిల్లాలో 99 శాతం అమలు కాలేదన్నారు ముఖ్యంగా చింతలపూడి పంచాయతీలో అస్సలు పంపిణీ జరగ లెదన్నారు ఇది పూర్తిగా అదికారులు నిర్లక్ష్యానికి నిదర్శన మన్నారు,మోంథా తుపాను వల్ల నాన్ షేడ్యూల్డ్ ఏరియాలో దేవరాపల్లి చీడికాడ వి మాడుగుల రావికమతం రోలుగుంట గోల్కొండ నాతవరం మండలాల్లో అత్యదిక మంది గిరిజనులు పేదలు వ్యవసాయకార్మికులు పనులు లేక తీవ్రంగా నష్ట పోయారని తెలిపారు ధళితులు పరిస్థితి మరి అద్వాన్నంగా ఉందని తెలిపారు వెంటనే ప్రభుత్వం ప్రతి ధళత గిరిజన చేతివృత్తి దార్లు వ్యవసాయ కూలిలకు బియ్యం పప్పు దుంపలు పంపిణీ చేయాలని కోరారు ఈకార్యక్రమంలో యం ఎర్రునాయుడుతో పాటు సిపిఎం శ్రేణులు పల్గోన్నవారు,

## తుఫాన్ ప్రభావిత ప్రాంతాలను సందర్శించి అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్

**అరకులోయ, అక్టోబర్29 ( మనసులో మాట)** :గత మూడు రోజులుగా కురుస్తున్న ముంథా తుఫాను ప్రాంతాలను బుధవారం బుధవారం అల్లూరి సీతారామ రాజు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ అమిత్ బర్దర్, అరకులోయ మండలంలోని సుంకరమెట్ట, గాలికొండ, బిసుపురం గ్రామాలను సందర్శించారు. ఇటీవల కురుస్తున్న ముంథా తుఫాన్ కారణంగా భారీ వర్షాలు, రోడ్లపై చెట్లు పడిపోవడం, రవాణా అంతరాయం వంటి పరిస్థితులు ఏర్పడిన నేపథ్యంలో ఎస్పీ అమిత్ బర్దర్ స్వయంగా పరిస్థితులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎస్పీ పోలీసు సిబ్బందికి రోడ్లపై పేరుకున్న చెత్త, చెట్లు మరియు ఇతర అడ్డంకులను తొలగించే వరకు అక్కడే ఉండాలని, ప్రజల రాకపోకలు సులభం అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భారీ వర్షాలు కొనసాగుతున్నా కూడా రోడ్లను పూర్తిగా శుభ్రం చేసి, నీటి ప్రవాహం సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎస్పీ ఫీల్డ్ సిబ్బంది కృషిని



అభినందిస్తూ, ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, కంట్రోల్ రూమ్‌తో నిరంతరం సంప్రదింపులు కొనసాగిస్తూ ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాడేరు డీఎస్పీ షేక్ షెహబాజ్ అహ్మద్, అరకు లోయ ఎల్.హిమగిరి, అరకులోయ ఎస్ఐ గోపాలరావు తదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మొంథా తుఫాను ముందస్తు చర్య
# తోకరాయి గ్రామస్తుల సురక్షిత ప్రాంతానికి తరలింపు

**జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఆదేశాలు**



**గూడెం/ సీలేరు అక్టోబర్ 29:(మనసులో మాట):**అల్లూరి సీతారామరాజు జిల్లా జీకే వీధి మండలం, దారకొండ పంచాయతీ పరిధిలోని తోకరాయి గ్రామంలోని గిరిజన ప్రజలను జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఆదేశాల మేరకు సురక్షిత ప్రాంతానికి తరలించారు. గతంలో సంభవించిన జల విపత్తు/తుఫాను కారణంగా తోకరాయి గ్రామంలో కొండచర్యలు విరిగిపడిన అనుభవాన్ని దృష్టిలో ఉంచుకుని, తాజాగా 'మొంథా తుఫాను కారణంగా ముందస్తు జాగ్రత్త చర్యగా ఈ తరలింపు ప్రక్రియను చేపట్టారు.కలెక్టర్ దినేష్ కుమార్ ఆదేశాల మేరకు, పోలీస్ శాఖ మరియు రెవెన్యూ శాఖ అధికారులు ఈ తరలింపు బాధ్యతను సమన్వయంతో నిర్వహించారు. పోలీస్ శాఖ: గిరిజన ప్రజల భద్రతకు భరోసా ఇస్తూ, వారిని తరలించే ప్రక్రియలో కీలక పాత్ర పోషించింది.రెవెన్యూ శాఖ: సురక్షిత ప్రాంతాన్ని గుర్తించి, అక్కడ అవసరమైన ఏర్పాట్లు చేసింది.మంగళవారం ఉదయం నుండే అధికారులు గ్రామస్తులను సురక్షిత మార్గమైన దారకొండకు తరలించారు. ప్రమాదకర ప్రాంతంలో నివసిస్తున్న గిరిజన ప్రజల ప్రాణాలను రక్షించడం, ఆస్తినష్టం జరగకుండా చూడడమే లక్ష్యంగా ఈ ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. గ్రామంలోని ప్రజలందరినీ క్షేమంగా తరలించి, వారికి తాత్కాలికంగా ఆశ్రయం కల్పించారు.ఇలాంటి విపత్తు సమయాల్లో జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండి, సకాలంలో చర్యలు తీసుకోవడంపై గ్రామస్తులు మరియు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# గర్భిణీ స్త్రీ మృతి గ్రామంలో విషాదం

**గొలుగొండ, (మనసులో మాట) అక్టోబర్ 29**:గొలుగొండ మండలం ఎటిగైరంపేట గ్రామానికి చెందిన మాకిరెడ్డి లోవ (27) అనే ఏడు నెలల గర్భిణీ స్త్రీ వైద్యం పొందుతూ మృతి చెందింది. తుఫాన్ నేపథ్యంలో హై రిస్క్ గర్భిణీలను ముందస్తు జాగ్రత్త చర్యగా అక్టోబర్ 25న నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించాలని వైద్యఅధికారులు ఆదేశాలు జారీ చేశారు.ఆ ప్రకారం వైద్య సిబ్బంది లోవను నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు పరిస్థితి విషమంగా ఉందని గుర్తించి, ఆమెను విశాఖ కేజీహెచ్ కు తరలించాలని కుటుంబ సభ్యులకు సూచించారు. అనంతరం ఆమెను విశాఖకు తరలించగా చికిత్స పొందుతూ మరణించింది. ఈ ఘటనతో ఎటిగైరంపేట గ్రామంలో తీవ్ర విషాదం అలుముకుంది





మల్కాపురం పరిధిలోని ఏకేసీ కాలనీ వద్ద డ్రైన్‌లో పూడిక తొలగింపు ప్రక్రియను పరిశీలించి... స్థానిక ప్రజలతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్., -విశాఖపట్నం (మనసులోమాట )




భీమిలి మండలం పెద నాగమయ్యపాలెంలో ముంపు బాధితులను ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు బోటులో వెళ్లి పరామర్శించారు. తుపాను రక్షణ కేంద్రంలో తలదాచుకుంటున్న 32 కుటుంబాలకు నిత్యావసరాలను అందజేశారు. బోటులో వెళ్లి పరామర్శించిన గంటా
-విశాఖపట్నం (మనసులోమాట )



ఫిషింగ్ హార్బర్ వద్ద బోటు మునిగిపోవటంతో అక్కడ పరిస్థితిని సమీక్షిస్తున్న దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్
-విశాఖపట్నం (మనసులోమాట )




మొంథా తుపాను ప్రభావంతో 92వ వార్డు గోపాలపట్నం రైతు బజార్ వద్ద అన్న క్యాంటీన్ గేట్ పై పడిన చెట్టును పరిశీలించి.. అధికారులకు సూచనలు చేస్తున్న ప్రభుత్వ విప్ గణబాబు.
-గోపాలపట్నం (మనసులోమాట )



జిల్లా పరిషత్ విజయ మెడికల్ సెంటర్ రోడ్డులో పడిపోయిన చెట్లను తొలగిస్తున్న సిబ్బంది
విశాఖపట్నం(మనసులోమాట )



టౌన్ కొత్తరోడ్డు ప్రాంతంలో విద్యుత్ తీగలపై పడిన చెట్టుకొమ్మలను తొలగించి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించిన సిబ్బంది
-టౌన్ కొత్తరోడ్డు (మనసులోమాట )



33 కేవీ పద్మనాభం రేవిడి లైన్‌లో 33 కేవీ పిన్ ఇన్సులేటర్ ఫ్లాష్ ఓవర్ సమస్యను పరిష్కరిస్తున్న ఏపీఈపిడిసిఎల్ సిబ్బంది.
పద్మనాభం (మనసులోమాట )

## తుఫాన్ ప్రభావిత రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలి



**హుకుంపేట అక్టోబర్ 29 (మనసులో మాట ):**మొంథా తుఫాన్ ప్రభావంతో పంట పొలాలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పి.అప్పలనరస డిమాండ్ చేశారు.బుధవారం ఆయన హుకుంపేట మండలం రంగశిల పంచాయతీ పరిధిలోని బోలోర్దా గ్రామంలో గిరిజన సంఘం నాయకులతో కలిసి తుఫాన్ ప్రభావిత ప్రాంతాలను పర్యటించారు. స్థానిక రైతు కిల్లో రామారావు వరి పొలంలో జరిగిన నష్టాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం చీడుపుట్టు వంతెనను పరిశీలించి ప్రభుత్వం నూతన వంతేన ఏర్పాటు చేసి ప్రజలకు రాకపోకలు ఇబ్బంది లేకుండా చూడాలని ఆయన ప్రభుత్వానికి కోరారు.ఈ సందర్భంగా పి.అప్పలనరస మాట్లాడుతూ"తుఫాన్ కారణంగా అనేక మంది రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొన్నారు. పంట పొలాలు ముంపుకు గురైన రైతులను ప్రభుత్వం గుర్తించి తక్షణమే నష్టపరిహారం చెల్లించాలి. పంటలపై జరిగిన నష్టాన్ని అధికారులు పూర్తిస్థాయిలో అంచనా వేయకుండా తూతూ మంత్రంగా వ్యవహరిస్తున్నారు. ఇది రైతులకు అన్యాయం," అని విమర్శించారు.అలాగే జోరెలా పక్కన ఉన్న భూముల్లో ఇంకా సాగు చేస్తున్న రైతులకు గ్రామ సభలు ఏర్పాటు చేసి వెంటనే పట్టాలు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం రైతులకు పట్టాలు ఇవ్వడంలో తీవ్రమైన జాప్యం చేస్తోందని ఆయన అభిప్రాయపడ్డారు. "ప్రతి సంవత్సరం తుఫాన్ వల్ల రైతులు నష్టపోతున్నారు, కానీ ప్రభుత్వం ఇచ్చే నష్టపరిహారంలో కోతలు విధించడం, ఆలస్యం చేయడం సర్వసాధారణంగా మారింది. ఇప్పటికైనా ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుని నష్టపోయిన ప్రతి రైతుకు పూర్తి స్థాయి నష్టపరిహారం చెల్లించాలి," అని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం మండల కార్యదర్శి టి.కృష్ణారావు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జీవన్ కృష్ణ, నాయకులు దాసు, ఆనంద్, స్థానిక రైతులు

### మొంథా తుపాను ప్రభావంతో 65హెక్టార్లు నీట మునిగిన వరి



**కశింకోట, అక్టోబర్ 29(మనసులో మాట):**మండలంలో కశింకోట, ఎన్.జీ.పాలెం, వై.తుని గ్రామాలలో వరి 65హెక్టార్లు నీట మునిగిందని మండల వ్యవసాయ శాఖ అధికారి స్వప్న తెలిపారు.బుధవారం సాయంత్రం వర్షం తగ్గిందని,గురువారం వర్షం లేకపోతే చాలా వరకు పంట నష్టం ఉండదన్నారు. నీట మునిగిన పంట ప్రాంతాన్ని పరిశీలించి రైతులకు పలు సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు.

## నాగులపల్లి గుండ్రపు కాలువలో పూడికలు తీయించిన దొడ్డి శ్రీనివాసరావు



**మునగపాక, అక్టోబర్ 29, మనసులో మాట:**ఎలమంచిలి నియోజకవర్గం మునగపాక మండలం నాగులపల్లి గ్రామంలో శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ ఆదేశాలతో నాగులపల్లి లో గుండ్రపు కాలవ అధిక వర్షాల కారణంగా కాలువ పొంగి నాగులపల్లి టీచర్స్ కాలనీ వీధులు నీటిలో మునిగాయి. యలమంచిలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు దొడ్డి శ్రీనివాసరావు జెసిపి లతో పూడికలు తొలగించి ఎవరికి ఎటువంటి ఇబ్బంది లేకుండా చేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాసరావు అందించిన సేవలను కాలనీ ప్రజలు కొనియాడారు. ఈ యొక్క పూడికలు తొలగింపు కార్యక్రమంలో ఎరిగేషన్,ఆర్డబ్ల్యూస్ పంచాయతీ కార్యదర్శి కే.టి రమణ, మునగపాక మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పోలవరశెట్టి నాగు, మాజీ నీటి సంఘం అధ్యక్షులు బిమిశెట్టి వెంకట సత్యనారాయణ, గ్రామ సర్పంచ్ కుమారుడు జామి రాజు,ఉప సర్పంచ్ గోసాల గోవింద్, నీటి సంఘం అధ్యక్షులు దొడ్డి వీర వెంకటరావు, పంచాయతీ వార్డు మెంబర్లుకోరుమిల్లి రాము, రాపేటి శ్రీను, పెంటకోట శివ, మల్ల కాళేశ్వరరావు, సన్నెల శ్రీను,దొడ్డి వెంకట అప్పారావు, అడపా నరేంద్ర, జువ్వాల హరిప్రసాద్, గోవాడ మురారి తదితరి కూటమి నాయకులు అందరు పాల్గొన్నారు.

## సబ్బవరం మండలంలో పంట పొలాలను పరిశీలించిన శాస్త్రవేత్త రమణమూర్తి ఏవో సత్యనారాయణ

**సబ్బవరం , అక్టోబర్ 29, (మనసులో మాట) :**ముంత తుఫాను ప్రభావంతో ముంపునకు గురైన పొలాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండి తగు చర్యలు చేపట్టాలని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్త కె.వి రమణమూర్తి తెలియజేశారు.అసకపల్లి, పైడివాడ అగ్రహారం వరి పంట పొలాలను పరిశీలించడమైనది.మండలంలో తుఫాను ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు 204 మిల్లీ మీటర్లు వర్షపాతం నమోదైనది ,ఈ పరిస్థితుల్లో ముంపునకు గురైన పొలాలలో నీటిని తక్షణం బయటికి తొలగించాలని తెలియజేశారు.మండలంలో చాలాచోట్ల వరి పంట పొట్ట దశలో ఉన్నందున నష్టం తక్కువగానే ఉంటుందని తెలియజేశారు వర్షం తగ్గిన వెంటనే తెగుళ్లు వ్యాపించే అవకాశం ఉన్నందున వరి పంట పై ప్రోపికోనజోల్ 200 మిల్లీ లీటరు ఒక ఎకరాకు చొప్పున పిచికారి చేయాలి లేదా కార్బన్డిజం రెండు గ్రాములు ఒక లీటర్ కు చొప్పున ఎకరాకు సరిపడా మందు ద్రావణం తయారుచేసుకొని పిచికారి చేయాలని సూచించడం జరిగింది.ముంపుకు గురైన పొలాల లో ఎకరాకు బూస్టర్ దోసగా 15 కేజీలు యూరియా 20 కేజీలు పొటాషి చొప్పున వేసుకోవాలని సూచించడం అయినది.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎన్ రాజకుమార్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ కొండంపూడి, పీవీ పద్మావతి శాస్త్రవేత్త ,అనకాపల్లి సబ్ డివిజన్ ఏడిఏ సిహెచ్ .సుబ్రహ్మణ్యం స్థానిక వ్యవసాయ అధికారి పోతల సత్యనారాయణ, ఏఈఓ బాలరాజు విఏఏ అలేఖ్య పలువురు రైతులు పాల్గొనడం అయినది



## రైతుల పక్షాన కూటమి ప్రభుత్వం నష్టపరిహారం చర్యలు వేగవంతం చేయాలి

**హుకుంపేట అక్టోబర్ 29 (మనసులో మాట) :**-రైతుల కోసం అండగా నిలిచిన కూటమి ప్రభుత్వం పంట నష్టపరిహారం చర్యలను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ తెలిపారు.

బుధవారం ఆయన హుకుంపేట మండలం కొట్నాపల్లి పంచాయతీ పరిధిలోని మాసాడ గ్రామాన్ని సందర్శించి, మొంథా తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న వరి పంటలను పరిశీలించారు. అనంతరం పంట నష్టపోయిన రైతులతో మాట్లాడి వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు.తదుపరి హుకుంపేట చీడిపుట్టు మార్గంలోని అడ్డుమండ వంతెనపై నుంచి ఉధృతంగా ప్రవహిస్తున్న వరదనీటిని కూడా పరిశీలించారు.ఈ సందర్భంగా కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ "మొంథా తుఫాన్ కారణంగా ప్రాణనష్టం జరగకుండా కూటమి ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకుంది. అయితే పంటలు దెబ్బతిన్న రైతులు ఇబ్బంది పడకుండా తక్షణ నష్టపరిహారం అందించేలా ప్రభుత్వం కట్టుబడి ఉంది. అధికారులు వెంటనే రైతుల వివరాలను సేకరించి నివేదికను సమర్పించాలని ఆదేశించాం," అన్నారు.కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తోందని, ప్రతి రైతు కుటుంబం భరోసా కలిగేలా చర్యలు తీసుకుంటుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ



అధికారి కె. సుధాకర్, తాసిల్దార్ శ్రీనివాస్, టీడీపీ మండల అధ్యక్షులు శతక బొంజు బాబు, బాకూరు సర్పంచ్ వెంకటరమణ రాజు, మాజీ జడ్పీటీసీ సాగర సుబ్బారావు, హుకుంపేట ఎంపీటీసీ కోమ్మ .రమ్మ దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, మండల ప్రధాన కార్యదర్శి సిర్గం సూర్యకాంతం, మాజీ సర్పంచ్ కొర్ర వాసుదేవరావు, మాజీ బ్యాంకు డైరెక్టర్ టమికె నూకరాజు, వార్డు సభ్యులు నాగరాజు, లక్ష్మణ్, మోహన్ రావు, క్లస్టర్ ఇంచార్జి త్రినాధ్, బూత్ ఇంచార్జి చిట్టిబాబు, అరకు అసెంబ్లీ కో-కన్వీనర్ గడుతుల మురారి, టీడీపీ యువ నాయకులు ఉబ్బిటి శివసాగర్, తాంగుల మహేష్, స్వామి రాజు తదితరులు పాల్గొన్నారు.

## మొంథా తుఫాన్ ఎఫెక్ట్‌పెడకొండ గ్రామం లో ఇళ్ళు నేలమట్టం



**గూడెం/సీలేరు అక్టోబర్ 29(మనసులో మాట):**ఇటీవల మొంథా తుఫాన్ ప్రభావంతో గూడెం మండలం వంచుల పంచాయతీ పెడకొండ గ్రామంలో బారి వర్షానికి ముర్ల గంగ భవాని వేంకటేశ్వర్లు ఇల్లు గోడలు పూర్తిగా పడిపోయింది ఈ విషయం తెలిసిన వెంటనే జనసేన పార్టీ నాయకులు గుండ్ల రఘువంశీ మరియు విఆర్వో అచ్చిబాబు , సచివాలయం సిబ్బందితో పెడకొండ గ్రామానికి వెళ్లి సందర్శించి ఇల్లు నష్టపోయిన కుటుంబానికి నష్టపరిహారం అందేవిధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని విఆర్వో భరోసా ఇచ్చారు.

## ముంపుకు గురైన వరి పొలాలను పరిశీలించిన వ్యవసాయ సిబ్బంది

**ఎస్ రాయవరం, అక్టోబర్ 29,( మనసులో మాట):**తుఫాన్ కారణంగా మండలంలో కురిసిన భారీ వర్షాలకు ముంపు గురైన వరి పొలాలను బుధవారం వ్యవసాయ సిబ్బంది పరిశీలించారు. మండలంలోని జేవీ పాలెం, సర్వసిద్ధి, సైతారు పేట, దార్లపూడి తదితర గ్రామాల్లో నీట మునిగిన వరి పొలాలను పరిశీలించారు. ప్రస్తుతం వరి పోలాలు పొట్టదశలో ఉన్నందున పెద్దగా నష్టం ఉండదని రైతులకు సూచించారు.తుఫాన్ ఉధృతి తగ్గిన తరువాత చీడపీడలు ఆశించే అవకాశం ఉన్నందున రైతులు, వ్యవసాయ సిబ్బంది ని సంప్రదించి తగిన మందులు పిచికారి చేసుకోవాలని



సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

### శారదా నది పరివాహక ప్రాంతాలను సందర్శించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్



**మునగపాక, అక్టోబర్ 29, మనసులో మాట:**అనకాపల్లి జిల్లా ఎలమంచిలి నియోజకవర్గం లో మునగపాక మండలంమెంథా తుఫాన్ కారణంగా గణపర్తి, చూచుకొండ శారద వద్ద ప్రధాన రహదారి జలమయం, పలు కాలవలు,నీరుఆ ప్రాంతాలను సందర్శించి ఎలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ రైతులకు పలు సూచనలు చేశారు. శారద గట్లు బలహీనంగా ఉండటం వల్ల పైనుంచి రిజర్వాయర్ నుండి నీరు విడుదల చేయడంతో శారద ఉధృతికి ప్రమాదాలు సంభవించే అవకాశం ఉంటుంది కాబట్టి రైతులంతా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. శారదా గొట్టు వెంబడి వెళ్లడానికి వీలు లేని సందర్భంలో స్వయంగా బురదగా ఉన్న రహదారిలోనే ప్రయాణం చేసి శారదా గుడ్లను పరిశీలించి రైతులకు భరోసా పలికారు. దీనివంట ఎలమంచిలి నియోజవర్గం తెలుగుదేశం నేత దొడ్డి శ్రీనివాసరావు, దాడి ముసలి నాయుడు, చూచుకొండ పాల సంఘం అధ్యక్షులు కాండ్రేగుల నాయుడు, గణపతి మాజీ సర్పంచ్ కర్రి రామనాగేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ మారిశెట్టి వెంకటరమణ, ఎంపీడీవో ఉషారాణి, తాసిల్దార్ సత్యనారాయణ, ఇరిగేషన్ అధికారులు కూటమి నేతలు పాల్గొన్నారు.


## ఘనంగా గౌరీ గ్రంధాలయ సహాయ కార్యదర్శి బుద్ధ జోగినాయుడు జన్మదిన వేడుకలు

**అనకాపల్లి, అక్టోబర్ 29 (మనసులో మాట):**అనకాపల్లి గవరపాలెం పార్క్ సెంటర్ లోని సోదర సంక్షేమ సమితి కార్యాలయ ప్రాంగణంలో బుధవారం శ్రీ గౌరీ గ్రంధాలయం సహాయ కార్యదర్శి, తెలుగుదేశం పార్టీ నాయకులు బుద్ధ జోగి నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి అభిమానులు స్వీట్ లు పంచుకొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.సంఘ పెద్దలు కొణతాల పూర్ణ చంద్రరావు, పెతకంశెట్టి జగన్ మోహన్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు. రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర మాట్లాడుతూ జోగినాయుడు నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవించాలని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కె. ఎం.



నాయుడు, శ్రీ జగన్నాధస్వామి దేవస్థాన చైర్మన్ దాడి బుజ్జి, కొణతాల అప్పలనాయుడు, కె. ఎన్.వి సత్యనారాయణ, బుద్ధ కిషోర్,పొలమరశెట్టి చందు,కొణతాల పాండు, కాండ్రేగుల నూకరాజు, అధిక సంఖ్యలో సోదర సంక్షేమ సమితి సభ్యులు

## కోనాం రిజర్వాయర్ నీరు విడుదల



**చీడికాడ, అక్టోబర్ 29, (మనసులో మాట):**మండలంలో కోనాం రిజర్వాయర్ నీటిని అధికారులు బుధవారం విడుదల చేశారు ముంథా తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు వర్షాలకు కోనాం రిజర్వా నీటిమట్టం పెరిగింది దీంతో అధికారులు 800 క్యూసెకుల నీటిని విడుదల చేశారు రిజర్వాయర్ లో నీటిమట్టం ప్రభావం తగ్గేవరకు నీటిని విడుదల చేయడం జరుగుతుందని ఇరిగేషన్ అధికారులు తెలిపారు

### శ్రీ సత్య సాయి బాబా సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు రెట్లు పంపిణీ

రొట్టెలు పంపిణీ చేస్తున్న మారిశెట్టి వెంకటరమణ, ట్రస్ట్ సభ్యులు




**మునగపాక, అక్టోబర్ 29, మనసులో మాట:**శ్రీ సత్య సాయి బాబా సేవ ట్రస్ట్ గణపర్తి గ్రామంలో, క్లస్టర్ ఇంచార్జ్ రామారావు ఆదేశాల మేరకు పేదలకు, తుఫాను బాధితులకు బ్రెడ్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మారిశెట్టి అప్పలరాజు, మాజీ ఎంపిటిసి మారిశెట్టి వెంకటరమణ, గిన్నె ప్రసాద్, ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



మొంథా తుపాన్ తో

# పెను ప్రమాదం తప్పింది

- ▸▸ జిల్లా రాష్ట్ర యంత్రాగం సమర్ధవంతంగా పనిచేశారు
- ▸▸ రాష్ట్రంలో తుఫాను బాధితులకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయలు నష్టపరిహారం అందజేస్తాం
- ▸▸ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



**అమలాపురం (మనసులో మాట) అక్టోబరు 29 :** మొంథా తుఫాన్ వలన పెను ప్రమాదం ఉంటుందని ముందుగానే రాష్ట్ర జిల్లా యంత్రాంగాన్ని సమర్ధవంతంగా ఎదుర్కోవడానికి చర్యలు తీసుకున్నామని పెను ప్రమాదం తప్పినా నష్టం మాత్రం తగ్గలేదని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏరియల్ సర్వే చేస్తూ అల్లవరం మండలం ఓడలరేవు కు హెలిప్యాడ్ లో చేరుకొని అక్కడ నుండి రోడ్డు మార్గాన బెండమూర్లంక, ఓడలరేవులో వర్షాలకు నీట మునిగిన వరి పంట పొలాలు పరిశీలించారు. తుఫాను ప్రభావం వలన దెబ్బతిన్న పంట నష్టంపై ఆరా తీశారు. ఈ సందర్భంగా రైతాంగంతో సీఎం చంద్రబాబు నాయుడు స్వయంగా పంట నష్టం వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం విలేకరుల తో మాట్లాడుతూ ఏరియల్ సర్వేలో నెల్లూరు ,బాపట్ల పరచూరి జిల్లాలో ఎక్కువగా పంట నీటమునికిం దన్నారు .కోనసీమలో ఎక్కువ ఈదురుగాళ్లు వీచాయని భారీ వర్షం లేదన్నారు. 1996 నవంబర్లో కోనసీమ ప్రాంతంలో హరికేను తుఫాన్ వలన తీవ్ర నష్టం జరిగిందని అదే రీతిలో ప్రమాదం ఉంటుందని ముందుగా జిల్లా, రాష్ట్ర అధికార యంత్రాంగాన్ని తోపాటు ప్రజాప్రతినిధులను సిద్దం చేసామని ఆయన అన్నారు. తుఫాన్ తీవ్రతను వీరంతా సమర్థవంతంగా ఎదుర్కొన్నారని హరికేన్ లాంటి తుఫాను వచ్చి ఉంటే కొన్ని లక్షల కొబ్బరి చెట్లు కోనసీమలో నేలమట్టం అయ్యేవని చంద్రబాబునాయుడు అన్నారు. టెక్నాలజీ సహాయంతో వారం రోజుల నుండి తుఫాన్ తీవ్రతను గుర్తించి చర్యలు చేపట్టమన్నారు.కోనసీమ జిల్లాలో కలెక్టర్ సమర్ధవంతంగా అధికారులను అప్రమత్తం చేసారన్నారు. తుఫాన్ వలన ఆస్తి ప్రాణనష్టం జరగకుండా చర్యలు చేపట్టామని అయినప్పటికీ ఇద్దరు మినహా ప్రాణ నష్టం జరగలేద న్నారు. ఆస్తి నష్టం పై నివేదిక నివేదిక వచ్చిన తర్వాత చర్యలు తీసుకుంటా మన్నారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల లో బాధితుల కోసం 2,200 క్యాంపులు సిద్ధం చేసి 1.80 లక్షల మందికి పునరావాసం కల్పించమన్నా రు. ప్రస్తుతం పరిస్థితి ఎలా ఉందోనని స్వయంగా కోనసీమ పర్యటనకు వచ్చానని చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. జిల్లాలో నాలుగు విద్యుత్తు సబ్ స్టేషన్లు తప్ప అన్ని సబ్ స్టేషన్ల లో విద్యుత్తు పునరుద్ధరించామన్నారు. కోనసీమలో తుఫాను ప్రభావంతో 70 నుండి 75 వేగంతో గాలులు వీచాయని ఈ క్రమంలోని పెను ప్రమాదం తప్పిందన్నారు. పునరావస కేంద్రంలో మూడు రోజులు పాటు ఉచిత భోజనం ఏర్పాటు చేశామని అలాగే కుటుంబంలో ఉన్న వారికి 3000 రూపాయలు ఆర్థిక సాయం అందించామన్నారు. అలాగే ఒక్కొక్కరికి 1000 రూపాయలు చెప్పినా నష్టపరిహారం అందిస్తామని చంద్రబాబునాయుడు పేర్కొన్నారు .మత్స్యకారులకు చేనేత కార్మికులకు నష్టం అధికంగా ఉండటం వల్ల వారికి 50 కేజీల బియ్యం నిత్యవసర వస్తువులు ఉచితంగా అందజేశామన్నారు. పంట నష్టపరిహారం కౌలు రైతులకే ఇస్తామని కేంద్రానికి పంట నష్టం పై నివేదిక త్వరలో అందజే స్తామన్నారు .ఈ తుఫాన్ జిల్లా రాష్ట్ర యంత్రాంగం తో పాటు ప్రజలు సమిష్టిగా పనిచేసి సమర్థవంతంగా ఎదుర్కొన్నారని చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.





## తుపాను ప్రభావంతో నష్టపోయిన
# వరి పొలాలు పరిశీలించిన ఎమ్మెల్యే ఎంపీ

**అమలాపురం (మనసులో మాట) అక్టోబరు 29 :** మొంథా తుఫాన్ ప్రభావంతో పి గన్నవరం నియోజవర్గంలో దెబ్బతిన్న వరి, అరటి పంటలు ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అమలాపురం ఎంపీ హరీష్ మాధుర్ లు పరిశీలించారు. బుధవారం అంబాజీపేట మండలం మొసలపల్లి గ్రామం లో దెబ్బతిన్న అరటి తోటలు,నీటిలో నానుతున్న వరి పొలాలు ఎమ్మెల్యే ఎంపీలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ తుఫాన్ వలన నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుంటుందని త్వరలో వ్యవసాయ అధికారులు ద్వారా పంట నష్టాన్ని అంచనా వేసి కలెక్టర్ కు నివేదిక అందజేస్తామని ఎవరు అధైర్య పడద్దని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. అలాగే తుఫాను వలన లోతట్టు ప్రాంతాలు వారు పునరావాస కేంద్రాల్లో తలదాచుకుంటున్న వారికి నిత్యవసర వస్తువులు తో పాటు 25 కేజీల బియ్యం కుటుంబంలో గరిష్టంగా 3000 ఒక్కక్కరికి 1000 రూపాయలు చొప్పున అందజేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. అదృష్టవశాత్తు మొమథా తుఫాన్ వలన పెను ప్రమాదం తప్పిందని లేదంటే భారీ నష్టమే జరిగి ఉండేదని అన్నారు. నియోజకవర్గంలో ఒక మనిషి మరణం తప్ప ఎక్కడ ప్రాణ ,ఆస్తి నష్టం జరగలేదని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోటమ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రమంగా బలహీనపడుతున్న
# 'మొంథా'

- తుపానుగా బలహీనపడ్డ తీవ్రతుపాన్
- రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడి

**కాకినాడ( మనసులో మాట) అక్టోబర్ 29..** రానున్న 6 గంటల్లో తీవ్ర వాయుగుండంగా బలహీన పడే అవకాశంఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ బుధవారం వెల్లడించింది. ఈ మేరకు ఆ సంస్థ తెలిపిన వివరాయలు ఎలా ఉన్నాయి. ఈ తుఫాన్ ప్రభావంతో నేడు రాష్ట్రంలో విస్తారంగా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. అలాగే కోస్తాంధ్రలో ఈదురు గాలులు ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. బుధవారం శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, అల్లూరి, విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో అక్కడక్కడ భారీవర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు ఉందని తెలిపారు. అలాగే ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో అక్కడక్కడ భారీవర్షాలు పడతాయన్నారు.

కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ప్రకాశం జిల్లాల్లో మోస్తరు నుంచి భారీవర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు.నెల్లూరు, కర్నూలు, నంద్యాల, అనంతపురం జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీవర్షాలు కురిసే అవకాశంఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చిరించారు.

## నిత్యావసర సరుకులు ఇవ్వడంతో పాటు
# నష్టాన్ని అంచనా వేయాలి



కాకినాడ (మనసులో మాట), అక్టోబర్ 29: మొంథా తుఫాను ప్రభావిత ప్రాంత ప్రజలు సకాలంలో నిత్యావసర సరుకుల పంపిణీ చేయడంతో పాటు నష్టం అంచనాల ప్రక్రియ ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి కాకినాడ తన క్యాంపు కార్యాలయం నుంచి రెవెన్యూ, వ్యవసాయం, మత్స్య, పౌరసరఫరాలు, చేనేత శాఖల అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. తుఫాను ప్రభావిత ప్రాంత ప్రజలకు నిత్యావసర సరుకుల పంపిణీ, పునరావాస కేంద్రాల్లోని కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేయడం, తుఫాను నష్ట గణన ప్రక్రియకు చేపట్టాల్సిన చర్యలపై ఆయన చర్చించి, అధికారులకు దిశా నిర్దేశనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ మాట్లాడుతూ తుఫాను బాధితులకు సకాలంలో నిత్యావసర సరుకుల పంపిణీ చేయాలన్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలో మొంథా తుఫాను ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలకు రోజువారీ నిత్యావసరాలను ఉచితంగా పంపిణీ చేసేందుకు అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పునరావాస కేంద్రాల్లోని ప్రతి కుటుంబానికి రూ. 3వేలు చొప్పున ఆర్థిక సహాయం అందజేయాలన్నారు. ప్రతి బాధిత కుటుంబానికి 25 కేజీల బియ్యం (మత్స్యకారులకు 50 కేజీల బియ్యం), 1కిలో పప్పు, 1లీటరు వంట నూనె, 1కిలో ఉల్లిపాయలు, 1కిలో బంగాళాదుంపలు, 1కిలో చక్కెర అందజేయాలని ఆయన తెలిపారు. అదేవిధంగా తుఫాను నష్ట గణన ప్రక్రియ చేపట్టాలన్నారు. ఇందుకు సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి నివేదికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను సూచించారు. మొంథా తుఫాను తీరం దాటినప్పటికీ బుధవారం దాని ప్రభావం ఉంటుందని ప్రజలు అప్రమత్తంగా ఇంటి వద్ద సురక్షితంగా ఉండాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. జూమ్ కాన్ఫరెన్స్లో డీఆర్వో వెంకటరావు, వ్యవసాయ, మత్స్య శాఖ అధికారులు ఎన్ విజయ్ కుమార్, పి కృష్ణారావు, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఎం దేవుల నాయక్, డీఎస్వో ప్రసాద్ రావు, కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు ఎస్ మల్లి బాబు, కె శ్రీరమణి, పాడా పీడీ చైత్ర వర్షిణి ఎస్పీ డీఎస్పీ సత్యనారాయణ, చేనేత శాఖ ఏడీ పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

# దుప్పట్లు, రగ్గులు, రొట్టెలు పంపిణీ

- తుపాను నిరాశ్రయులకు మాజీ ఎంపీ మార్గాని భరత్ ఆధ్వర్యంలో...



**రాజమహేంద్రవరం (మనసులో మాట),అక్టోబరు 29:** మొంథా తుపాను ప్రభావం వల్ల నిరాశ్రయులైన వారికి, నిరుపేదలకు మాజీ ఎంపీ, వైసీపీ జాతీయ అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ సహాయం అందించారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మార్గాని భారత్ రామ్ ఆధ్వర్యంలో స్థానిక రాజమండ్రి పుష్కర్ ఘాట్ వద్ద సుమారు 200 మంది పేద ప్రజలకు దుప్పట్లు, రగ్గులు, రొట్టెలు పంపిణీ చేశారు. వైసీపీ సిటీ యూత్ అధ్యక్షుడు బిల్డర్ చిన్న సమక్షంలో వీటిని పంపిణీచేశారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి రొక్కం త్రినాథ్, 24 వార్డు వైసీపీ నాయకులు కటకం చిన్న, బొర్రా కనక లింగేశ్వరరావు, గౌరీ శంకరరావు, సత్తిరాజు, ఉండ్రాజవరపు సూర్య, రమణ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులు అందరికీ ఇళ్ళు
# కేటాయిస్తాం

- డాక్టర్ రవి రామ్ కిరణ్



**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 29:** మొంథా తుపాన్ సహాయక చర్యలలో భాగంగా ఒడియాపేట టవర్ సెంటర్ క్రింద రేకుల షెడ్డులలో తలదాచుకుంటున్న కుటుంబాలను తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు, రాష్ట్ర ఆరోగ్య విభాగం ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోరంట్ల రవి రామ్ కిరణ్ పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవిరామ్ కిరణ్ మాట్లాడుతూ ఎవరు అధైర్యపడవద్దని, మీ సమస్య ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి దృష్టిలో ఉందని, అతి త్వరలోనే మీకు పరిష్కారం చూపేందుకు ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ విషయాన్ని మీకు తెలపమని తనని మీ దగ్గరకు పంపారని డాక్టర్ రవి రామ్ కిరణ్ చెప్పారు. ధైర్యంగా ఉండాలని, ఈ రెండు రోజులూ అధికారులు ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాల్లో ఉండాలని సూచించారు. ఎటువంటి ఇబ్బందీ లేకుండా అన్ని రకాల వసతులు అధికారులు ఏర్పాటు చేశారని డాక్టర్ గోరంట్ల రవి రామ్ కిరణ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రూరల్ మండల అధ్యక్షుడు మత్సేటి ప్రసాద్, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు దుద్దుపూడి రమేష్, కో క్లస్టర్ బొప్పన నానాజీ, గారపాటి నాగేశ్వరరావు, కొల్లి దుర్గాప్రసాద్, కటిక సాయి, వీరసింగ్, తిరుపతి రాము, ఇమ్మంది శివరామ్, ఇళ్ళ రాము, సేంద్రీ నాని, జనసేన పార్టీ కొత్తపల్లి శ్రీను, వెంకట్రావు, ప్రత్యేక అధికారి జ్యోతి, ఇన్చార్జి ఎంపీడీఓ సునీల్ ఆర్మ్ స్ట్రాంగ్, పంచాయతీ ఇన్చార్జి కార్యదర్శి కాశి, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## మొంథా తుపాన్ ప్రభావంతో నష్టపోయిన రైతులకు బాధితులకు
# రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుంది

- ముఖ్యమంత్రి చంద్రబాబు -



**అమలాపురం( మనసులో మాట) అల్లవరం, అక్టోబరు 29 :** మొంథా తుఫాను ప్రభా వంతో నష్టపోయిన రైతులకు బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచి ఆదుకుంటుందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భరోసాను ఇచ్చారు .బుధ వారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం పరిధిలోని ఓడలరేవు నందు బహుళ ప్రయోజనాల తుఫాన్ ఆశ్రయ భవనంలో ఆశ్రయం పొందు తున్న నిర్వాసితు లకు ఆర్థిక సహాయం పంపిణీ, 25 కేజీలు బియ్యం నిత్యా వసరాలు బేండమూర్లం క శివారు అరకట్లపాలెం ప్రాంతంలో వరి సాగు క్షేత్రాలలో నష్టపోయిన పంటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన తుఫాను ప్రభావంతో జరిగిన నష్టాలపై ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవడం జరుగుతుంద న్నారు. ఓడలరేవులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తుఫాన్ బాధి తులను పరామర్శిం చారు.బాధితులు ఎవరు భయాందోళనకు గురికా వాల్సిన అవసరం లేదని ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలిచి ఆదుకుం టుందని స్పష్టం చేశారు. ఆర్థిక సహాయం పంపిణీ కా ర్య క్ర మా న్ని స్థానికంగా ఆయన ప్రా రం భి ం చా రు. ప్ర బ ా వి త కు టు ం బా ల కు అవసరమైన నిత్యవసర సరుకులు, మత్స్యకార చేనేత రంగ కుటుంబాలు గత ఐదు రోజులుగా తుఫాన్ హెచ్చరికలతో ఉపాధిని కోల్పో యిన నేపథ్యంలో ఆయా కుటుంబాల జీవన భృతికి 50 కిలోలు బియ్యం ఉచి తంగా అందిస్తున్నా మన్నా రు. ఒక్కో బాధిత వ్యక్తికి రూ.1,000, కుటుంబానికి గరిష్టంగా రూ.3,000 తాత్కాలిక ఉపశమనంగా అందించడం జరుగుతుం దన్నారు .ఆరోగ్య సంరక్షణకై మొబైల్ క్లినిక్స్, నిర్వహిం చడం జరుగుతుందన్నారు .తుఫాన్ ప్రభావంతో నేలకొరిగిన కొబ్బరి, భారీ వృక్షాలను, విద్యుత్ పోల్స్ను తొలగించి రవాణా విద్యుత్ సరఫరా పునరుద్ధ రణ చర్యలు పూర్తి చేయ డం జరిగిందన్నారు. ఈ సందర్భంగా రైతులు ముఖ్యమంత్రివర్యులతో తమకు సాగునీరు ఆల స్యంగా విడుదలవు తుందని ముందుగానే విడుదల చేస్తే తమ పంటలను తుఫాన్ల బెడద నుండి కాపాడుకో గలుగు తామని అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా మురుగు కాలువల లో ఎ ్ ్రా డ ి క ్ ల ం తీయించడంతో తమ పొలాలు ముంపు బారిన పడవని ముక్తకంఠంతో కోరారు. తినే సన్న రకం వరి వంగడాలు వేయాలని సీఎం సూచించగా తమ ప్రాంతా నికి సన్న రకాలు పెద్దగా దిగుబడిని ఇవ్వమని స్థానిక భూసారాన్ని బట్టి స్వర్ణ రకమే మంచి దిగుబ డిని ఇస్తుందని రైతులు తెలుపగా, ముఖ్య మంత్రి వర్యులు శాస్త్రవేత్తలతో మాట్లాడుతూ సన్న రకాల వరి వంగడాలు సాగు చేసేందుకు గల అవ కాశాలపై అధ్యయనం చేసి సన్న రకాల ప్రోత్సహించా లని సూచించారు. పంట నష్టాలను, నష్ట వివరాలను అధి కారులు త్వరితంగా శాస్త్రీయంగా పారదర్శకంగా రూపొందించాలని అధికారు లను ఆదేశించారు. మొంథా తుఫాన్ ప్రభావంతో కోనసీమ జిల్లాలో నష్టం వాటిలినప్పటికీ కోనసీమ ప్రాంతం పెను ముప్పు నుం చి బయటపడిందన్నారు. కోనసీమ ప్రాంతవాసులు కొద్దిపాటి నష్టాలతో ఊపిరి పీల్చుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ ఉద్యాన సహకార మార్కెటింగ్ డైరీ డెవలప్మెంట్ మత్స్యశాఖల మంత్రివర్యులు కే అచ్చెన్న నాయుడు, స్థానిక పార్ల మెంట్ సభ్యులు జి హరీష్ మాధుర్ శాసనసభ్యులు ఏ ఆనందరావు, దాట్ల సుబ్బ రాజు, గిడ్డి సత్యనారాయణ ప్రత్యేక అధికారివి విజయరామరాజు, జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ జాయింట్ కలెక్టర్ నిశాంతి, డిఆర్ఓ కే మాధవి తది తరులు పాల్గొన్నారు.




# ఇక్కడెలా ఉంది?

## పునరావాస కేంద్రంలోని మత్స్యకార కుటుంబాలతో ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాటా మంతీ



**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 29:** 'ఏం అమ్మా..ఇక్కడ ఎలా ఉంది. మీకు కావాల్సిన అన్నీ సమకూరుస్తున్నారా?, నిన్న రాత్రి భోజనం ఎలా ఉంది?, టిఫిన్ చేశారా?..ఇబ్బంది పడవద్దు. మీకేమి కావాలన్నా ఏర్పాటు చేస్తారు'..అంటూ పునరావాస కేంద్రాలలో తలదాచుకున్న తుపాను బాధితులను సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పలకరించారు. ప్రతీ ఒక్కరి వద్దకూ వెళ్ళి అమ్మా, బాబాయ్, తమ్ముడూ అని సంభోదిస్తూ మంచీ చెడ్డా తెలుసుకున్నారు. మొంథా తుపాను కారణంగా గోదావరి లంకల్లో నుంచి తీసుకువచ్చి చందా సత్రంలో పునరావాసం కల్పించిన మత్స్యకారులను ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ బుధవారం ఉదయం పరామర్శించారు. ప్రభుత్వ పరంగా వారికి కల్పించాల్సిన సౌకర్యాలు అధికారులు కల్పిస్తున్నారా లేదో అడిగి తెలుసుకున్నారు. వారికి నాణ్యమైన ఆహార పదార్థాలు అందించాలని, అవసరమైన మెడిసిన్స్ అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. అలాగే నిత్యం వైద్య సిబ్బంది వారికి అందుబాటులో ఉండాలని ఆదేశించారు. తుపాను కారణంగా వేటకు వెళ్లని నేపథ్యంలో అలాగే పునరావాస కేంద్రంలో ఉన్న మత్స్యకారులకు ప్రభుత్వం 25 కేజీల బియ్యం, కిలో చొప్పున పంచదార, కందిపప్పు, ఆయిల్ తదితర నిత్యావసర వస్తువులను అందించనుందని, ఈ మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటన చేయడం జరిగిందని ఎమ్మెల్యే శ్రీనివాస్ తెలిపారు. అనంతరం పునరావాస కేంద్రంలోని మత్స్యకారులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## బ్లూ రైన్ ఉచిత వైద్య సహాయం పొందండి..

- ఫస్ట్ ఎయిడ్ శ్వాస అతిసారా ఆక్సిజన ఎమర్జెన్సీ అంబులెన్సు వంటీ సదుపాయాలు ఉంచాము
- డాక్టర్ శుభ శేఖర్ రెడ్డి వెల్లడి

**కాకినాడ మనసులో మాట అక్టోబర్ 29:** మొంధా తుఫాను సహాయక కార్యక్రమాలలో భాగంగా సామాజిక బాధ్యతగా మానవతా దృక్పథంతో ఉచిత వైద్య సలహాలు చికిత్స కాకినాడ దంటు వారి వీధిలో ఉన్న బ్లూ రైన్ హాస్పిటల్ అధినేత డాక్టర్ శుభ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో వైద్యుల బృందం అందించబడతాయని ఆసుపత్రి పరిపాలన విభాగ ప్రతినిధి దుర్గా ప్రసాద్ బుధవారం తెలిపారు.అందుబాటులో ఉండే సేవలను డాక్టర్ శుభ శేఖర్ రెడ్డి వివరించారు.ఫస్ట్ ఎయిడ్, టెలీ కన్సల్టేషన్ శ్వాస తీసుకోవడం లో ఇబ్బంది ,అతిసారం (డయేరియా),ప్రిస్క్రిప్షన్ రిఫిల్స్ ఆక్సిజన్ ,ఎమర్జెన్సీ అంబులెన్స్ సదుపాయం అందుబాటులో ఉంచామని ప్రజలు 9888734444 సెల్ నెంబర్ లో సంప్రదించవచ్చని డా.శుభ శేఖర్ రెడ్డి తెలిపారు. ఈ అంశాన్ని సహాయ పునరావాస కేంద్రాల్లో నివాసముంటున్న ప్రజలకు ఎల్లప్పుడు సేవలు అందుబాటులో ఉంటాయని అన్నారు.

## తుపాను నష్టాలపై సమగ్ర సర్వే: ఆర్డీఓ



**పెద్దాపురం, (మనసులో మాట) అక్టోబర్ 29:** మొంధ తుఫాన్ కారణంగా పెద్దాపురం డివిజన్ పరిధిలో జరిగిన నష్టాలపై అంచనాల రూపకల్పన చేపట్టినట్లు రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీరమణి తెలిపారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ డివిజన్ పరిధిలో సుమారు 20 ఇళ్లకు ప్రమాదం వాటిలినట్లు ప్రాథమిక కాంచన రూపొందించడం జరిగిందన్నారు. పెద్దాపురంలో పది ఇల్లు, కిర్లంపూడి మండలం లో నాలుగు ఇల్లు, తొండంగి మండలంలో రెండు ఇల్లు, కోటనందూరులో మూడు ఇల్లు ఒక ఇల్లు శిథిలమైనట్లు ఆయా మండలాల నుండి నివేదికలు వచ్చినట్లు శ్రీ రమణి తెలిపారు. ఇప్పటివరకు వచ్చిన వివరాలను జిల్లా కలెక్టర్ నివేదిస్తున్నట్లు ఆర్డీవో శ్రీ రమణి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ నిర్ణయాల మేరకు ఆయా ఇళ్ల పరిస్థితిపై చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆర్డిఓ తెలిపారు.

## అంతర్వేది ఆలయానికి పాదయాత్రగా జనసేన నేత ముత్యాల



**కాకినాడ (మనసులో మాట) అక్టోబర్ 29** కోనసీమ జిల్లా ప్రజలను భయభ్రాంతులకు గురి చేసిన మొంధా పెను తూఫాన్ అందరి ఆరాధ్య దైవం గా భావించే అంతర్వేది శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి కృప వల్ల ఏ విధమైన విపత్తు జరగకుండా తీరం దాటటం జరిగింది అందువల్ల స్వామి వారికి మొక్కుగా మేడిచర్లపాలెం గ్రామ జనసేన ఎంపీటీసీ ముత్యాల సాయిరాం స్వామి మరియు వారు పీఠం స్వాములు మేడిచర్లపాలెం గ్రామం నుండి అంతర్వేది స్వామి వారి ఆలయం వద్దకి పాదయాత్రగా బయలుదేరారు వెళ్లారు.

## మొంథా తుపాన్ వలన కోనసీమలో 300 విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి

- 80 శాతం పునరుద్ధరణ జరిగింది
- పునరావాస కేంద్రాల్లో ఉన్న కుటుంబాలకు 3000 ఆర్థిక సాయం
- జిల్లా ఇన్చార్జి మంత్రి అచ్చెం నాయుడు





**అమలాపురం (మనసులో మాట) అక్టోబరు 29:** మొంథా తుఫాన్ వలన ముందుగా ఊహించినంతగా తీవ్రత లేకపోయి నప్పటికీ విద్యుత్తు సరఫరా రోడ్డు రవాణా రాకపోకలకు ఇబ్బందిని కలిగించిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ, జిల్లా ఇన్చార్జి మంత్రి కె అచ్చెన్న నాయుడు తెలిపారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లాస్థాయి అధికారులు ప్రజాప్రతినిధులతో మొంథా తుఫాన్ సహాయక చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భం గా మంత్రి మాట్లాడుతూ తుఫాను ఈదురు గాలులు మూలంగా జిల్లా వ్యాప్తంగా సుమారు 300 విద్యుత్ స్తంభాలు నేలకొరి గాయని వాటి పునరుద్ధరణ పనులు 80 శాతం వరకు నిర్వహించడం జరిగిందని మిగిలిన 20 శాతం చెరవేగంతో పూర్తిచేసి ప్రతి ఇంటికి విద్యుత్ సరఫరాను అందిస్తామన్నారు. జిల్లావ్యాప్తంగా 54 సబ్ స్టేషన్ లపై మొంథా తుఫాన్ ప్రభావం పడిందని మొదటి ప్రాధాన్యతగా ప్రతి ఇంటికి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని ముఖ్యమంత్రి సూచించడం జరిగిందన్నారు. ఆ దిశగా పునరు ద్ధరణకు చర్యలు వేగవంతం అయ్యాయన్నారు. రామచంద్రపురం, రాజమహేంద్రవరం, ముమ్మిడివరం తదితర ప్రాంతాల నుండి మానవ వనరులను తరలించి విద్యుత్ పునరుద్ధరణ జరుగుతుందన్నారు. జిల్లావ్యాప్తంగా 134 కిలోమీటర్ల మేర రహదారులపై నేలకొరిగిన భారీ వృక్షాలను తొలగించి రహదారులపై రాకపోకలు పునరుద్ధరణ పూర్తయిందన్నారు. నేటి నుండి ఆర్టీసీ బస్సులు రాకపోకలు సాగించనున్న ట్లు తెలిపారు. మంగళవారం పునరావాస కేంద్రాలలో భోజన వసతి పొంది వారినీ బుధవారం సాయంత్రం వరకు పునరావాస కేంద్రాలలోని ఆశ్రయం కల్పిస్తూ రాత్రి భోజనం అనంతరం తిరిగి స్వగృహాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.3 వేల ఆర్థి క సహాయం అందించి పం పించాలని అధికారులు ఆదేశించారు. జిల్లా వ్యాప్తం గా 400 పునరావాస కేంద్రాలు నిర్వహించి 10,150 మందికి ఆశ్రయం కల్పించడం జరిగిందని తెలిపారు. వీరిలో కుటుంబాలకు రూ3 వేలు చొప్పున ఒంటరి సభ్యులకు రూ.1000చొప్పున ఆర్థిక సహాయం పంపిణీ చేయా లన్నారు. అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు గత ఐదు రోజులుగా సముద్రంపై వేటకు వెళ్లకుండా జీవనోపాధి కోల్పోయిన మత్స్యకారులకు చేనేత కార్మికుల కుటుంబానికి 50 కిలోలు చొప్పున ఉచితంగా బియ్యం పంపిణీ చేయాలని ఆదేశించామని మంత్రి స్పష్టం చేశారు .నేటి నుండే బియ్యం పంపిణీ ప్రక్రియను రేషన్ డీలర్ల ద్వారా సరఫరా చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషాంతిని ఆదే శించామన్నారు. జిల్లావ్యాప్తంగా సుమారు 20 వేల ఎకరాలు లో వరి పంట మొంథా తుఫాన్ ప్రభావం తో నష్టా నికి గురైందని ప్రాథ మికంగా అంచనా వేయడం జరిగిందని అలాగే ఉద్యాన పంటలైన అరటి తదితర పంటలకు తుఫాన్ ప్రభా వంతో నష్టం వాటిలినట్లు ఆయన తెలిపారు. వరి, ఉద్యాన పంటల నష్టానికి సంబంధించిన అంచనాల బృందాలు నియమించి పూర్తిస్థాయి నివేదికను గణించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా విశ్వవిద్యాల య శాస్త్రవేత్తల ద్వారా పంటల నష్టాలను తగ్గిం చడానికి కృషి చేస్తామని తెలిపారు. ఆర్థిక సహాయా న్ని పారదర్శకంగా అందించాలని సూచించారు. బియ్యం పంపిణీ ఆర్థిక సహాయం పంపిణీలో స్థానిక ప్రజాప్రతినిధులను భాగ స్వాములు చేయాలన్నారు. మామిడికుదురు మండలంలో చనిపోయిన మహిళకు పోస్టుమార్టం అనంతరం టిఆర్ 27 నష్టపరిహారం ఐదు లక్షలు స్థానిక శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ చేతుల మీదుగా పంపిణీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మొంథా తుఫాన్ సహాయక చర్యల ప్రత్యేక అధికారి వి విజయరామరాజు,జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ స్థానిక ఎంపీ జి హరీష్ మాధుర్, జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, జాయింట్ కలెక్టర్ టి నిశాంతి, శాసనస భ్యులు అయితాబత్తులు ఆనందరావు, నిమ్మకాయల చిన రాజప్ప అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, మెట్ల రమణబాబు డిఆర్ఓ కే మాధవి తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా బాడ్మింటన్ పోటీల్లో బ్రాంజ్ మెడల్ సాధించిన మోడరన్ విద్యార్థి అభిషేక్




**రామచంద్రపురం(మనసులో మాట) అక్టోబర్ 29:** యోనెక్స్ -సన్ రైజ్ ఆల్ ఇండియా జూనియర్ ర్యాంకింగ్ బాడ్మింటన్ టోర్నమెంట్ -2025 లో భాగంగా తమిళనాడు బాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మధురైలో జరిగిన బాడ్మింటన్ పోటీల్లో స్థానిక మోడరన్ జూనియర్ కాలేజీ విద్యార్థి బోను అభిషేక్ డబుల్స్ కేటగిరిలో ఆల్ ఇండియా అండర్ 19 విభాగంలో బ్రాంజ్ మెడల్ సాధించినట్లు మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి.వి. రావు తెలిపారు. ఈ సందర్భంగా జి. వి. రావు మాట్లాడుతూ పాల్గొన్న ప్రతీ టోర్నమెంట్ లో అభిషేక్ విజేతగా నిలుస్తుండటం మోడరన్ విద్యా సంస్థలకే కాక, రామచంద్రపురం పట్టణానికే గర్వకారణం అన్నారు. అభిషేక్ భవిష్యత్తులో మరింత రాణించి జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారుడిగా మంచి గుర్తింపు తెచ్చుకోవడం తధ్యమని రావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అభిషేక్ ను అకాడమిక్ డైరెక్టర్ కె. సాయిరాం చౌదరి, మోడరన్ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ సి. హెచ్ రాజేష్, వైస్ ప్రిన్సిపాల్ పి.ఎస్. ప్రకాష్, అకాడమిక్ అడ్వైజర్ సి. హెచ్. శ్రీనివాస్, మోడరన్ స్టాఫ్ అభినందించారు.

## పెదపూడి మండలంలో పంట పొలాలకు భారీ నష్టం



**పెదపూడి (మనసులో మాట) అక్టోబర్ 29 :** తుఫాన్ కారణంగా పెదపూడి మండలంలోని పలు గ్రామాల్లో పంట పొలాలకు భారీ నష్టం వాటిల్లినట్లు రైతులు వాపోతున్నారు. ఆరుగాలం రెక్కలు ముక్కలు చేసుకుని వేలాది రూపాయల పెట్టుబడితో సాగుచేసిన వరి పంట పొలాలు వర్షార్పణంగా మారినట్లు రైతులు వివరిస్తున్నారు. చేతికి వస్తున్న తరుణంలో ఈ పరిస్థితి ఏర్పడటం వల్ల తీవ్ర నష్టం వాటిల్లుతుందని రైతులు వివరించారు. సంపర గ్రామంలో సుమారు 2000 ఎకరాల్లో వరి పంటకు నష్టం వాటిల్లినట్లు జనసేన పార్టీ మండల శాఖ అధ్యక్షులు నాగిరెడ్డి వీరాస్వామి, తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు తిబిరిశెట్టి గణేష్, తెలుగుదేశం పార్టీ యూత్ నేత బండారు నాగు, పైన పిఏసిఎస్ చైర్మన్ తిబిరి శెట్టి ఆదినారాయణ తెలిపారు. పుట్టకొండ గ్రామంలో సుమారు 800 ఎకరాల్లో వరి పంటకు నష్టం వాటిలినట్లు కేత శ్రీనివాసరావు తెలిపారు. కరకుదురు గ్రామంలో ఒకపక్క వర్షాలు మరోపక్క పంచమేలేరు వరద కారణంగా పంట పొలాలకు అధిక నష్టం వాటిల్లినట్లు ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ సింగినీడి నాగ తిరుపతిరావు (కరకుదురు దత్తుడు) తెలిపారు. అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఇప్పటికే పంట పొలాల పరిస్థితిని పరిశీలించడం జరిగిందన్నారు. ప్రభుత్వం వెంటనే పంట నష్టాల పరిహారం అందించాలని, రైతులను ఆదుకోవాలని దత్తుడు కోరారు.

## బ్రెయిన్ స్ట్రోక్ కు తక్షణ చికిత్స అవసరం

**బ్రెయిన్ స్ట్రోక్ వచ్చిన రోగికి నాలుగున్నర గంటల్లో న్యూరాలజిస్ట్ని సంప్రదించాలి..**

**బ్రెయిన్ స్ట్రోక్ అంటే రక్త ప్రవాహం ఆగిపోవడం...**

**మెదడులోని కణాలు కొన్ని నిమిషాల్లోనే చనిపోవడం.... - డాక్టర్ బెజవాడ కామరాజు**



**కాకినాడ (మనసులో మాట( అక్టోబర్ 29** బ్రెయిన్ స్ట్రోక్ వచ్చిన రోగికి నాలుగున్నర గంటల్లోపు న్యూరాలజిస్ట్ ను సంప్రదించి వైద్య చికిత్స అందిస్తే త్వరగా కోలుకుంటారని ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ బెజవాడ కామరాజు పేర్కొన్నారు. స్థానిక సర్పవరం జంక్షన్ లో కాకినాడ ఐడిఏ అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రపంచ బ్రెయిన్ స్ట్రోక్ నివారణ దినోత్సవం పురస్కరించుకుని జరిగిన అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. బ్రెయిన్ స్ట్రోక్ అంటే రక్త ప్రవాహం ఆగిపోవడం లేదా మెదడులో రక్తస్రావం జరగడం అన్నారు. ఇలా జరిగినప్పుడు మెదడులోని కణాలు కొన్ని నిమిషాల్లోనే చనిపోవడం జరుగుతుందన్నారు. ఆ సమయంలో శరీరంలో ఒకవైపు పక్షవాతం రావడం, మాటలు తడబడటం ,చూపు మందగించడం జరుగుతుందన్నారు. అధిక రక్తపోటు, మధుమేహం, అధిక కొలెస్ట్రాల్, మానసిక ఒత్తిడి, మద్యపానం, ధూమపానం, శారీరక వ్యాయామం లోపించడం వంటి కారణాల వలన బ్రెయిన్ స్ట్రోక్ వస్తుందన్నారు. దీని నివారణకు రక్తపోటు, మధుమేహం, కొలెస్ట్రాల్ ను అదుపులో ఉంచాలన్నారు. మానసిక ఒత్తిడి ఉండరాద న్నారు. ఉప్పు , చక్కెర ను పరిమితంగా తీసుకోవాలన్నారు. పండ్లు, కూరగాయలు ఎక్కువగా తీసుకుంటూ రోజు శారీరక వ్యాయామం చేయాలని డాక్టర్ కామరాజు తెలిపారు. అనంతరం అడబాల రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో డాక్టర్ కామరాజును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అడ్డాల సత్యనారాయణ, నిమ్మకాయల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## 500 మంది తుపాను బాధితులకి బిర్యానీ ప్యాకెట్లు అందజేత

**తాళ్ళరేవు(మనసులో మాట), అక్టోబరు 29:** మొంథా తుఫాను నేపథ్యంలో నిరాశ్రయులైన సుమారు 500 మంది తుఫాను బాధితులకు వైయస్ఆర్సీపీ రాష్ట్ర కార్యదర్శి చింతలపాటి శ్రీనివాసరాజు ఆర్థిక సహాయంతో బిర్యాని ప్యాకెట్లను అందజేశారు. పిల్లంక గ్రామ పంచాయతీ పరిధిలోని లంక గ్రామమైన కొత్తలంక గ్రామానికి చెందిన బాధితులకు వీటిని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరాజు మాట్లాడుతూ తుఫాను బాధితులను ఆదుకోవాల్సిందిగా పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు దొమ్మేటి సామ్యూల్ సాగర్, పార్టీ మండల అధ్యక్షుడు కాదా గోవింద్ కుమార్, గ్రామ కమిటీ కన్వీనర్ కాకర్లపూడి కృష్ణంరాజు, నాయకులు కోరుకొండ చంటి, సాగి హరిబాబు, తోలేటి శ్రీనివాస్, పెంకే అర్జున్, కొపనాతి నాగరాజు, చిట్టూరి చలపతి, కూరాటి వాసు, కాశి శ్రీనివాసు, కాగిత రాజు, కట్ట శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం

- ఎముకల సాంద్రత పరీక్షలు
- కేఎస్ఆర్ హాస్పటల్, మానవతా స్వచ్ఛంద సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో...




**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 29:** మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ, కేఎస్ఆర్ హాస్పటల్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం ఉదయం కేఎస్ఆర్ హాస్పటల్ ఆవరణలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వృద్ధులకు, స్త్రీలకు ఉచితంగా ఎముకల సాంద్రత (బీఎండీ) పరీక్షలు చేసి మందులు అందజేశారు. ముఖ్య అతిథిగా మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ రీజనల్ చైర్మన్ సీపీ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొమ్మ శ్రీనివాసరావు, డాక్టర్ కొమ్మ సుస్మిత శిబిరంలో పాల్గొన్న సుమారు 100 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. 45 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరూ మెనోపాజ్ వచ్చిన స్త్రీలు పరీక్షలు చేయించుకోవాలని, దీని వల్ల ఎముకల దృఢత్వం తెలుస్తుందని వైద్యులు చెప్పారు. ఎముకలు గుళ్ళబారకుండా ఉండటానికి కాల్షియం అధికంగా ఉండే పాలు, ఆకుకూరలు, నువ్వులు, రాగులు తీసుకోవాలని సూచించారు. ప్రతిరోజు సూర్యరశ్మి తగిలేలా ఎండలో 15 నిముషాలు ఉండాలని వారు సూచించారు. కార్యక్రమంలో ధర్మారెడ్డి, గాంధీ మాస్టారు, కే రుద్రమదేవి, కే రాజ్యలక్ష్మి, ఎస్ విశ్వనాథ్, సబ్బిశెట్టి రాం బాబు, ఏ శ్రీనివాస్, యు శ్రీరామమూర్తి, కే రామ్మోహన్, పీ అప్పారావు, బీ అప్పారావు, సబ్బిశెట్టి లీలా సుందరి, భాగవతి శిరీష, శ్రీకాకోళపు ప్రియాంక, స్వాతి, మెహర్ మధు, తమ్మా రవి, కృష్ణప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. కేఎస్ఆర్ హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ కొమ్మ ఉజ్వల్ సహాయ సహకారాలు అందించారు.

**తుపాను కొద్దిపాటి గాలులతో మనసు మార్చుకుందంటే....**

## అది అంతా చేసింది అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి

**వారి దయతో మాత్రమే పెను తుఫాను నుండి రక్షించబడ్డాం...**

**కాకినాడ (మనసులో మాట) అక్టోబర్ 29:** బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాన్ తీరాన్ని తాకే సమయంలో పెనుగాలులు వీస్తాయి. అలాంటిది సఖినేటిపల్లి మండలం అంతర్వేదికర వద్ద తీరాన్ని తాకిన సందర్భంగా కేవలం కొద్దిపాటి గాలులు వీయడం ఆశ్చర్యకరం.మంగళవారం ఉదయం నుండి తుఫాన్ కోనసీమ వాసులను భయాందోళనకు గురించేసింది. మొదటి నుంచి అమలాపురం నుంచి కాకినాడ తీరంలో తీరం దాటుతుందని, భారీ నష్టం ఉంటుందని అధికారులు అంచనా వేశారు. కానీ అనూహ్యంగా అంతర్వేదికర వద్ద తీరాన్ని తాకింది.దీంతో రాజోలు ప్రాంత ప్రజలు తీవ్ర భయాందోళనకు గురై ఏం జరుగుతుందో అని అర్ధరాత్రి వరకూ కంటి మీద కునుకు లేకుండా ఉన్నారు. తుఫాన్ భారీ విధ్వంసం సృష్టిస్తుంది అని ప్రజలంతా భావించారు. అంతర్వేదికర వద్ద తీరాన్ని తాకినా కానీ, నరసాపురం వైపు దిశ మార్చుకుని చాలా ప్రశాంతంగా అటు వైపు వెళ్లిపోయింది.అంతర్వేదిలోని స్థానికుల మాటల్లో మాత్రం సముద్రం చెంతనే ఉన్నా గాని తామంతా సురక్షితంగా బయటపడ్డామని లక్ష్మీ నరసింహ స్వామి వారి దయ తో తమ ప్రాంతం పై ఎప్పటికీ ఉంటుందన్నారు.

**తుపాను పునరావాస కేంద్రాలను పర్యవేక్షించిన**

## జిల్లా పంచాయతీ అధికారి వీ రవికుమార్



**కాకినాడ (మనసులో మాట) అక్టోబర్ 29 :** కాకినాడ రూరల్ మండలం తూరంగి గ్రామంలో రాజుల తూరంగి జిల్లా పరిషత్ హైస్కూలు, పగడాలపేట జిల్లా పరిషత్ హైస్కూల్లో ఏర్పాటుచేసిన తుఫాను పునరావాస కేంద్రాలను బుధవారం కాకినాడ జిల్లా పంచాయితీ అధికారి వి. రవికుమార్ సందర్శించారు. సెంటర్లలో ఉన్న తుఫాను బాధితులకు ఉదయం టిఫిన్ 300 మందికి మధ్యాహ్నము, రాత్రి భోజనాలు, 700 మందికి వసతులు ఏర్పాటు చేయడం జరిగిందని, సెంటర్లో ఉన్న వారికి ఏ ఇబ్బందులు లేకుండా చూడాలని సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేశారు. తుఫాను ప్రభావం ఇంకా 24 గంటలు ఉంటుందని అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ పి.సతీష్, సత్యారెడ్డి,డిప్యూటీ ఎంపీడీవోలు శ్రీరామ్, ఐ. శ్రీనివాస్, ఆర్ డబ్ల్యూస్ జేఈ. మారుతి రామ్ , ఏపీవో ఎం .గణేష్ , పంచాయతీ కార్యదర్శులు నాగఫణి బాబు, టి. సత్యనారాయణ , ఎం. నాగేశ్వరరావు, ఎం. శివ , వీఆర్వో శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి పితాని వెంకట రాము తదితరులు పాల్గొన్నారు.



## మొంథా తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పంట నష్టాన్ని పరిశీలించిన కలెక్టర్ కీర్తి చేకూరి


**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 29:** తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి బుధవారం చాగల్లు మండలంలో మొంథా తుఫాను ప్రభావిత ప్రాంతాలను పర్యటించారు. కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత, వ్యవసాయ, రెవెన్యూ, సస్యరక్షణ తదితర శాఖల అధికారులతో కలసి ఆమె క్షేత్ర స్థాయిలో రైతులతో ముఖాముఖి మాట్లాడి పంటల పరిస్థితిని తెలుసుకున్నారు. జిల్లాలో మొత్తం 18 మండలాల్లో వరి పంట, 5 మండలాల్లో మినుము పంట సాగు విస్తీర్ణం ఉందన్నారు. చాగల్లు మండలంలో మొత్తం 1,941 హెక్టార్లలో వరి సాగు చేయగా, మొంథా తుఫాను ప్రభావంతో 124 హెక్టార్ల పంట పడిపోవడం, 3 హెక్టార్ల పంట నీట మునిగి నష్టం వాటిల్లిందని రైతులు తెలిపారు. కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ "మొంథా తుపాను కారణంగా జిల్లాలో ఇప్పటి వరకు 13,500 హెక్టార్లలో వరి పంట మునిగిపోగా, 2,050 హెక్టార్లలో పాక్షికంగా నీట మునిగిన పరిస్థితి నెలకొంది. తుపాను తగ్గిన తర్వాత వెంటనే రైతులు పంటల రక్షణ చర్యలు తీసుకోవాలి" అని సూచించారు. నీట మునిగిన పొలాల్లో పిల్ల కాల్వలు ఏర్పాటు చేసి నీరు తక్షణమే బయటకు వెళ్లేలా చూడాలి. పడిపోయిన కంకులను కట్టలుగా చేసి నిలబెట్టడం ద్వారా ధాన్యం నష్టాన్ని నివారించవచ్చు. మొలకలు రాకుండా ఉండేందుకు 5 శాతం ఉప్పు ద్రావణాన్ని కంకులపై పిచికారి చేయాలి. కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ "ప్రతి రైతు పంట నష్టం వివరాలు సరిగా నమోదు చేసి, ప్రభుత్వం అందించే సాయం పొందేలా అధికారులు చూసుకోవాలి" అని ఆదేశించారు. ఈ సందర్భంలో ఆర్డీవో రాణి సుస్మిత, వ్యవసాయ అధికారులు, చాగల్లు మండల అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## తుపాన్ సహాయ చర్యల్లో అధికారులు పాత్ర ప్రశంసనీయం చైర్ పర్సన్ రాణి



**మండపేట (మనసులో మాట) అక్టోబర్ 29 :** ముంతా తుఫాన్ సహాయ చర్యలు తీసుకోవడం లో అధికారులు కీలక పాత్ర పోషించారనీ వారి సేవలు ప్రశంసనీయమని చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గా రాణి పేర్కొన్నారు. మండపేట పుర పాలక సంఘం కౌన్సిల్ సాధారణ, అత్యవసర సమావేశాలు ఆమె అధ్యక్షతన బుదవారం జరిగాయి. ఎక్స్ అఫిషియో సభ్యులు గా రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా సమావేశం ఆరంభం కాగానే చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గా రాణి మాట్లాడుతూ మండపేట కమీషనర్ టివి రంగారావు అర్ధరాత్రి కూడా కార్యాలయం ఉండి ఉద్యోగులు, సిబ్బంది, సచివాలయ సిబ్బంది కి సూచనలు ఇచ్చారని కొనియాడారు.

## రైతన్నలను ఆదుకోవాలి ఎమ్మెల్యే వేగుళ్ళ



**మండపేట (మనసులో మాట) అక్టోబర్ 29 :** మండపేట మున్సిపల్ కౌన్సిల్ సమావేశం బుధవారం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు మాట్లాడుతూ తుఫాను ముప్పు నుండి బయటపడ్డామన్నారు. ఎటువంటి ప్రాణ నష్టం నష్టం జరగలేదన్నారు. కానీ మండపేట నియోజకవర్గం లో రైతన్నలు పూర్తిగా నష్టపోయారని పేర్కొన్నారు. వారిని ఆదుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. నియోజక వర్గ వ్యాప్తంగా 2 వేల మంది నీ సురక్షిత ప్రాంతం కు తరలించి వారికి పునరావాసం కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎప్పటికప్పుడు తుఫాన్ పై పర్యవేక్షించారని చెప్పారు. పంట నష్టం అంచనా వేసి రైతన్నలను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# అన్నదాతకు అండగా ఉంటాం

- ◆ నేలకొరిగిన పంట పొలాలను పరిశీలించిన మంత్రి
- ◆ ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తాం
- ◆ పంట నష్టాన్ని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తా
- ◆ రైతుల పక్షపాతి కూటమి ప్రభుత్వం
- ◆ సమగ్ర నివేదిక ఇవ్వాలని అధికారులకు ఆదేశాలు





**కాజులూరు (మనసులో మాట) అక్టోబర్ 29 :** అన్నదాతలను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ చిత్తశుద్ధితో ఉంటుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలు, గాలివానలు, తుఫాన్ కారణంగా రామచంద్ర పురం నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో నీట మునిగి, నేలమట్టమైన పంటలను గ్రామాల్లో కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులతో మంత్రి సుభాష్ కలిసి విస్తృతంగా పర్యటించారు. నియోజకవర్గంలోని ఓదూరు, చేదువాడ, తర్లంపూడి, శీల గ్రామాల్లో పంట పొలాలను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ రైతులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. నియోజకవర్గంలో సుమారు 51 వేల 800 ఎకరాల్లో ఖరీఫ్ సాగవుతుందని, భారీ వర్షాలు, తుఫాను తాకిడికి 80 శాతం మేర పంట పొలాలు నేలమట్టం అయ్యాయని అన్నారు. పంట నష్టం వివరాలను ఒక సమగ్ర నివేదిక అందజేయాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. అధైర్య పడవద్దనీ కూటమి ప్రభుత్వం మీకు అన్నివేళలా అండగా ఉంటుందని రైతులకు భరోసా ఇచ్చారు. అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రామచంద్రపురం, కె. గంగవరం, కాజులూరు మండలాల్లో మొత్తం 51 వేల 800 ఎకరాల్లో ఖరీఫ్ పంటలు సాగులో ఉన్నాయని, అందులో సుమారు 41 వేల ఎకరాల్లో పంటలు నేలమట్టం అయినట్టు గుర్తించామన్నారు. ప్రస్తుతం పంటలు గింజ గట్టిపడే దశ నుండి పాలు నిండే దశలో ఉన్నాయన్నారు. పంటలు చేతికొచ్చే దశలో తుఫాన్, అకాల వర్షాల కారణంగా పంటలు నేలకొరిగి రైతాంగం ఆందోళన చెందుతున్నారని అన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పంటల పరిశీలనలు చేసి నష్టపోయిన రైతులకు అవసరమైన సహాయక చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. అన్నదాతలు కలత చెందవద్దని, రైతులు నష్టపోకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. కూటమి పార్టీ నాయకులు వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల పక్షపాతిగా ఉండి అన్నివేళలా ఆదుకుంటుందని , అన్నదాతలు ఆందోళన చెందవద్దని అన్నారు. మంత్రి సుభాస్ పంట నష్టాలను సీఎం దృష్టికి తీసుకెళ్లి తగు న్యాయం జరిగేలా చూస్తారని పేర్కొన్నారు. మంత్రి సుభాష్ వెంట కాజులూరు తహసిల్దార్ ఠాగూర్, వ్యవసాయ శాఖ అధికారి వి అశోక్, ఆర్యవటం సహకార సంఘం అధ్యక్షులు కోట తాతబ్బాయి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష కార్యదర్శులు చవ్వాకుల నారాయణమూర్తి మేడిశెట్టి పెద్ద, శీల టీ మామిడాడ సర్పంచులు కోమలి వెంకటరమణ, యాళ్ల బులబ్బాయి చుండ్రు వీర్రాజు చౌదరి, చిక్కాల దొరబాబు , రెడ్డి శేషారావు, దడాల నాగార్జున పలువురు అధికారులు, కూటమి పార్టీ నాయకులు తదితరులున్నారు.

# పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి



**కాజులూరు (మనసులో మాట) అక్టోబర్ 29 :** తుఫాను, అధిక వర్షాలతో వరి పంట నష్టపోయిన రైతు, కౌలు రైతులకు ఎకరాకు 30 వేల రూపాయలు నష్ట పరిహారం ఇవ్వాలని జిల్లా కౌలు రైతు సంఘం అధ్యక్షులు ఎం రాజశేఖర్ డిమాండ్ చేశారు.

బుధవారంకాకినాడ జిల్లా లో అధిక వర్షాలు, తుఫాను వల్ల గత వారం రోజుల నుండి కురుస్తున్న వర్షాలతో వరి పంట పాలు పోసుకునే సమయంలో నేలనంటి, గింజలు పాడైయిపోయి పంట పనికి రాకుండా పోయిందని,రైతులు ఇప్పటికే ఎకరాకు 30 వేలు రూపాయలు పెట్టుబడి పెట్టారని వారిని ఆదు కోవాలనీ కోరారు. కాజులూరు మండలం గొల్లపాలెం, సెలపాక, దేగలపేట ,గ్రామాల్లో పడి పోయి, నేలనంటిన పంట పొలాలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా రైతులు, తమకు ప్రభుత్వ సహకారం, రుణాలు, ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వకపోయినా అప్పులు చేసి వ్యవసాయం చేస్తున్నామని కానీ ప్రకృతి వైపరీత్యం వల్ల పెట్టిన పెట్టుబడి నష్ట పోతుంటే, ప్రభుత్వం పంట పండించని వారికీ రుణాలు, నష్ట పరిహారం ఇవ్వడం సరికాదని ఆవేదన వ్యక్తం చేసారు. తుపాను పరిహారం కోసం పంట పండిస్తున్న కౌలు రైతులను గుర్తించలని రాజశేఖర్ డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమం లో రైతులు నూతలపాటి పెంటయ్య, దడాల రవికుమార్, పోతురాజు సత్తిబాబు, బుడితి రవి, కోదండ రామ్ తదితరులు పాల్గొన్నారు.

# పంట నష్టపోయిన ప్రతీ రైతునూ ప్రభుత్వం ఆదుకుంటుంది

**తుఫాను నష్టాన్ని తగ్గించడానికి కృషి చేసిన అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు..**

**క్షేత్రస్థాయి పర్యటనలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు..**



**ఆత్రేయపురం (మనసులో మాట) అక్టోబర్ 29 :** మొంథా తుఫాను వల్ల నష్టపోయిన ప్రతీ రైతునూ కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. బుధవారం ఆయన కొత్తపేట మండలం రామనూతిమెరక, రావులపాలెం, ఆత్రేయపురం, అలమూరు మండలం పెనికేరుల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి తుఫాను వల్ల దెబ్బతిన్న వరి పొలాలను, అరటి పంటను పరిశీలించారు. కొత్తపేట నియోజకవర్గంలో తుఫాను ప్రభావంతో పలు చోట్ల చెట్లు పడిపోవడం, విద్యుత్ స్తంభాలు నేలకొరగడం జరిగిందన్నారు. వెంటనే సహాయక చర్యలు చేపట్టి విద్యుత్ సరఫరా పునరుద్ధరించడం జరిగిందన్నారు. ప్రభుత్వం తీసుకున్న ముందస్తు చర్యల వల్ల ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముప్పు తప్పిందన్నారు. పునరావాస కేంద్రాల్లో తలదాచుకున్న కుటుంబాలకు రూ. 3వేల చొప్పున అందించడం జరుగుతుందన్నారు. వేగంగా వీచిన గాలుల ప్రభావంతో నియోజకవర్గంలో ఎక్కువగా వరి పొలాలు నేలకొరిగాయని, అరటి పంట దెబ్బతిందన్నారు. మరో 15 నుంచి నెల రోజుల్లో పంట చేతికొచ్చే దశలో తుఫాను రావడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వారిని ఆదుకుంటుందని తెలిపారు. వరి ఎకరానికి రూ. 8వేలు, అరటి పంటకు ఎకరానికి రూ. 14వేలు, కూరగాయల పంటలకు ఎకరాకు రూ. 10వేలు నష్ట పరిహారంగా ఇప్పటికే ప్రకటించడం జరిగిందన్నారు. ప్రభుత్వం ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవడంతో ప్రమాదం తప్పిందన్నారు. ఇందుకు విశేషంగా కృషిచేసిన ప్రభుత్వ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలకు ఆయన అభినందనలు తెలియజేశారు. విపత్తు నిర్వహణలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దార్శనికత, ముందుచూపు, విజన్ అక్కరకు వచ్చాయని కొనియాడారు. ఆయన తీసుకున్న చొరవతో, ముందస్తు జాగ్రత్త చర్యలతో నష్టం పెద్దగా లేకుండా బయటపడటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏడి,హార్టికల్చర్ అధికారులు, ఆకుల రామకృష్ణ,గుత్తుల రాంబాబు, కంఠంశెట్టి శ్రీనివాస్,ముత్యాల బాబ్జి,గనిశెట్టి వీరేష్,కొప్పిశెట్టి ప్రసాద్,యల్లమెల్లి జగన్మోహన్, యర్రంశెట్టి బుజ్జి,కాసా సాగర్,జక్కంపూడి బాలాజీ,చిన్నం శ్రీనివాసరెడ్డి,పెచ్చేటి చిన్నారావు గొడవర్తి బాబీ,కోన శ్రీనివాస్, గొడవర్తి భాస్కరరావు, వైట్ల రామారావు, శీలం వెంకటరమణ, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెను ప్రమాదం తప్పింది

**- యుద్ధ ప్రతిపదికన పనులు మొదలు పెట్టిన అధికారులు -**



**ముమ్మిడివరం (మనసులో మాట ) అక్టోబరు 29:** మొంథా తుఫాన్ ప్రభావం కారణం గా కురిసిన వర్షాలు, పెనుగాలులకు ముమ్మిడివరం మండల ప్రజలు తీవ్ర భయందోళనలు చెందారు. బుధవారం తెల్లవారు జాము వరకూ భయంకరమైన పెను గాలులు, వర్షం కురుస్తూనే ఉంది. వాతావరణ శాఖ కాకినాడ –యానాం మధ్య లో తీరం దాటుతుందని హెచ్చరిక లు జారీ చేయడం తో 1996 తుఫాన్ ను తలుచుకుని రాత్రి తెల్లవార్లూ భయందోళన చెందారు. అయితే అంతర్వేది పాలెం వద్ద తీరం దాటిందని తెలియడం తో పెను ప్రమాదం తప్పిందని ఊపిరి పీల్చుకున్నారు. మండలం 23.5 వర్ష పాతం నమోదయ్యింది. ముమ్మిడివరం మండలం లో 25 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చెయ్యగా సుమారు 19 పునరావాస కేంద్రాల్లో 1500 మంది తల దాచుకున్నారు. ఈ భారీ గాలులకు 6 తాటాకిల్లు, పెంకుటిల్లు, 58 కొబ్బరి చెట్లు, 25 కరెంట్ స్థంభాలు నేలకొరిగాయి. మండలం లో 5 వేల ఒక వంద ఎకరాలు వరి సాగు ఉంది. దీంట్లో 2 వేల 29ఎకరాలలో పంట నష్టం వాటిల్లిందని ప్రాథమిక అంచనా. ముమ్మిడివరం విధ్యుత్ సబ్ డివిజన్ కార్యాలయం పరిధిలో 25 కరెంటు స్థంభాలు,3 ట్రాన్స్ ఫార్మర్లు పాడై పోయాయి. విధ్యుత్ అధికారులు యుద్ధ ప్రాతిపదికిన పడిపోయిన కరెంటు స్థంబాలను నిలబెట్టి విధ్యుత్ సరఫరా చేసే ప్రయత్నం చేస్తున్నారు. చాలా వరకూ ముమ్మిడివరం లో బుధవారం సాయంత్రం కే పవర్ సప్లై అందించారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాలను ప్రత్యేక అధికారి బి. గౌతమ్, మండల తహసీల్దార్ టీ. సుభాష్, ఎంపీడీఓ దీక్షితులు పర్యటించి తగు చర్యలు తీసుకుంటున్నారు. ఆర్ అండ్ బీ సిబ్బంది రోడ్డు పై చెట్లు ను తొలగించారు



## వెంకన్న ఆలయానికి రూ 50 వేలు విరాళం

**ఆత్రేయపురం (మనసులో మాట) అక్టోబర్ 29 :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయానికి విరాళం. విజయవాడ వాస్తవ్యులు చిట్టూరి లిఖిత్ ఆదిత్య, చిట్టూరి రియాన్ష్ సాయి, కుటుంబ సభ్యులు రూ 50 వేలు116 శ్రీ వెంకటేశ్వర స్వామి నిత్యా అన్నప్రసాద ట్రస్ట్ కు అసిస్టెంట్ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు కు విరాళం అందజేశారు. దాతలకు ప్రత్యేక పూజలు చేయించి స్వామి వారి చిత్రపటానందు దాతలకు ప్రత్యేక పూజలు చేయించి స్వామి వారి చిత్రపటం అందజేశారు.

## పాలెంలో తుపాను ప్రభావానికి కూలిన ఇల్లు



**కిర్లంపూడి (మనసులోమాట) అక్టోబరు 29 :** కిర్లంపూడి మండలం తుఫాన్ ప్రభావంతో వీచిన గాలులకు కురిసిన వర్షాలకు పాలెం గ్రామంలో చిక్కిరెడ్డి సోమరాజ ఇల్లు కూలిపోయింది. అదే గ్రామంలో సమ్మిటి అనంతలక్ష్మిపెంకుటిల్లు పూర్తిగా కూలిపోయాయి. ఈ విషయాన్ని తెలుసుకున్న కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ సంఘటనా స్థలానికి చేరుకుని వారి కుటుంబాలను పరామర్శించారు . వారికి బియ్యం బస్తాలు నిత్యవసర సరుకులు ఆర్థిక సాయం అందించారు. క్లస్టర్ ఇంచార్జ్ పాఠం శెట్టి మురళీకృష్ణ, పాలెం గ్రామ టిడిపి నాయకులు ఆళ్ల రవి కిషోర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు అండగా ఉంటామన్నారు ఎవరు అదైర్య పడవద్దు అన్నారు. జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా కూలిపోయిన ఇంటికి రేకుల షెడ్డు నిర్మాణానికి మెటీరియల్ అందిస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అన్ని విధాల ఆదుకుంటారని ప్రభుత్వ సహకారం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోట రవి, కిర్లంపూడి మండల టిడిపి అధ్యక్షులు వీరం రెడ్డి కాశిబాబు, తోట గాంధీ ఏలేరు డిసి వైస్ చైర్మన్ నీలం శ్రీను, అడబాల కొండబాబు దాడి సుబ్బారావు పోతుల సత్యనారాయణ తాసిల్దార్ చిరంజీవి ఎంపీడీవో హరికృష్ణ వీఆర్వోలు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి**



**ఆత్రేయపురం (మనసులో మాట) అక్టోబర్ 29** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ఉచ్చిలి గ్రామం, ఆలమూరు మండలం చెముడులంక గ్రామంలో మొంథా తుఫాన్ కారణంగా నేలకొరిగిన వరి పంట, విరిగిన అరటి చెట్లను పరిశీలించిన జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి . ఉచ్చిలి గ్రామంలో అరటి చెట్లు విరిగి నేలకొరిగిన పరిస్థితి నెలకొంది. మండలం లో సుమారు 50 శాతం వరకు దెబ్బతిన్నాయి. జగ్గిరెడ్డి మాట్లాడుతూ నష్టపోయిన రైతులను వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు , ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమన్వయంతో తుపాను సహాయక చర్యలు

- ప్రాణనష్టాన్ని తగ్గించాం.. ప్రజలకు భరోసా కల్పించాం
- పునరావాస శిబిరాల్లో ఉన్నవారికి ఆర్థిక సహాయం, నిత్యవసరాలు
- మంత్రి వాసంశెట్టి సుభాష్



**రామచంద్రపురం (మనసులో మాట) అక్టోబర్ 29:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందుచూపు, వాతావరణ శాఖ హెచ్చరిక లు, అధికార యంత్రాంగం సమన్వయంతో మొంథా తుఫాన్‌ను సమర్థవంతంగా ఎదుర్కొన్నామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. ఓదూరు గ్రామంలో బుదవారం మంత్రి సుభాష్ తుఫానుకు నేలవారిన పంట పొలాలను పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. తుఫాను పట్ల వాతావరణ శాఖ ముందే హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో కూటమి ప్రభుత్వం అధికార యంత్రాంగాన్ని, ప్రజలను అప్రమత్తం చేయడం ద్వారా ప్రాణా నష్టం జరగకుండా కాపాడుకున్నాం అన్నారు. తుఫాను ముందస్తు చర్యలతో పాటు, 8 నెలలు దాటిన గర్భిణీ స్త్రీలను హాస్పిటల్స్ లో చేర్చడం, వృద్ధులు పిల్లలు పట్ల ప్రత్యేక శ్రద్ధ, లక్షల మందిని తుఫాను సహాయక శిబిరాల్లో చేర్చి వారికి అన్ని సదుపాయాలు కల్పించడం, 24/7 నిరంతరం సీఎం చంద్రబాబు, మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికార యంత్రాంగం అందరూ పరిస్థితులు సమీక్షిస్తూ జాగ్రత్తలు తీసుకోవడం వల్ల నష్టాన్ని తగ్గించ గలిగామన్నారు. ఇది ఖచ్చితంగా సీఎం చంద్రబాబు నాయుడు లాంటి అత్యంత సమర్థ నాయకుడు మైక్రో లెవెల్ మేనేజ్మెంట్ చేయగలగడం వల్లనే సాధ్యమైంది అన్నారు. అలాగే పునరావాస కేంద్రాల్లో తలదాచుకున్న వారికీ కూటమి ప్రభుత్వం ఒక్కొక్కరికి మూడు వేలు ఆర్థిక సహాయం, 25 కేజీల బియ్యం, కేజీ కందిపప్పు, కేజీ ఆయిల్, కేజీ పంచదార, కేజీ బంగాళదుంపలు, కేజీ ఉల్లిపాయలు వంటి నిత్యవసరాలు ఇచ్చేందుకు నిర్ణయించిందన్నారు. తుఫాను కారణంగా పనులు లేని కుటుంబాలకు ఆర్థిక సహాయం ఉపాయోగ కరంగా ఉంటుందన్నారు. అలాగే మత్స్యకారులకు, చేనేత కార్మికులకు 50 కేజీల బియ్యం ఇస్తామని మంత్రి సుభాష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## మొంథా తుపాన్ వల్ల పంటలకు తీవ్ర నష్టం

**జగ్గంపేట (మనసులోమాట) అక్టోబరు 29 :** మొంథా తుఫాను ప్రభావంతో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మరియు ఈదురు గాలులకు జగంపేట మండలంలో ఐదు గ్రామాల్లో వరి మరియు మొక్కజొన్న పంటలకు తీవ్ర నష్టం వాటిలినట్టు ప్రాథమికంగా అంచనా వేయడం జరిగింది. గ్రామ వ్యవసాయ మరియు ఉద్యాన సహాయ సహాయకుల ద్వారా వచ్చిన వివరాలను మండల వ్యవసాయ అధికారి ఎస్ నరసింహ గ్రామాల్లో పర్యటించి ప్రాథమిక అంచనాలను తయారు చేసి ప్రభుత్వానికి నివేదించడం జరిగింది. అదేవిధంగా ప్రభుత్వం కూడా అతి త్వరగా నష్టపోయిన రైతులకు సహాయం చేసే విధంగా గ్రామ వ్యవసాయ మరియు ఉద్యాన సహాయకులు నష్టపోయిన పంటలను పరిశీలించి వివరాలు సకాలంలో అందజేయాలని ఈ సందర్భంగా అయన ఆదేశించడం జరిగింది.

## కాట్రావులపల్లి నుండి జగ్గంపేట వెళ్లే రోడ్డు లో ఎలక్ట్రికల్ స్తంభాలు పునరుద్ధరణ



**కాకినాడ జిల్లా జగ్గంపేట అక్టోబర్ 29:** మొంథా తుఫాన్ ప్రభావం వల్ల కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గంలో కాట్రావులపల్లి నుంచి జగ్గంపేట వెళ్లే ప్రధాన రహదారిలో స్తంభాలు నెలరాలాయి. 10 ఎలక్ట్రికల్ స్తంబాలు పడిపోవడంతో ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ ఏ.ఈ, డి.ఈ లు త్వరితగతిన ఆ విద్యుత్ స్తంభాలను పునరిద్దరించడం జరిగింది. ఆ పనులను స్థానిక జనసేన నాయకులు కార్యకర్తల్లో కలిసి జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో కాట్రావులపల్లి జనసేన అధ్యక్షులు సుంకర శ్రీనివాస్, అడబాల వీరబాబు, నార్ల దినేష్, గొంప సురేష్, దాడి మణికంఠ, వనుం రాంబాబు, మాజీ ప్రెసిడెంట్ సుంకర సీతారామయ్య, మాదారపు వీరబాబు, రేవూరి శ్రీనివాస్, సూరిబాబు, జగ్గంపేట నియోజకవర్గం జనసేన నాయకులు పాల్గొన్నారు.


## తుఫాన్ పునరావాస కేంద్రాలకు అండగా వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయ అధికారులు



**ఆత్రేయపురం (మనసులో మాట) అక్టోబర్ 29..** ఆత్రేయపురం మండలంలోని వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన తుఫాన్ పునరావాస కేంద్రాల్లో ఉన్న వారికి వారికి డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ ఆదేశాల మేరకు ఆలయ అధికారులు ఉచితముగా ఈ నెల 27వ తేదీ నుండి మధ్యాహ్నం, రాత్రి భోజనాలను వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయ అన్నదాన కేంద్రం . పునరావాస కేంద్రాల్లో ఉంటున్న నిర్వాసితులకు భోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధర్ రావు తెలిపారు.

## నా జన్మదిన వేడుకలు రద్దు చేసుకున్నాను

### మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి



**అనపర్తి (మనసులో మాట), అక్టోబరు 29:** తుఫాను 'మొంథా' ప్రభావంతో అనపర్తి నియోజకవర్గంలో రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇలాంటి సందర్భంలో ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామ్యం కావడం, వారికి అండగా నిలబడడం ప్రతి నాయకుడి కర్తవ్యం. ఈ నేపథ్యంలో, అక్టోబర్ 31న జరగాల్సిన నా జన్మదిన వేడుకలను రద్దు చేస్తున్నాను. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో పార్టీ శ్రేణులు, అభిమానులు ప్రజలకు అండగా ఉండాలని కోరుతున్నాను. ప్రజలు ఇబ్బందుల్లో ఉన్న సందర్భంలో వేడుకలు జరుపుకోవడం సరికాదు అని భావిస్తూ, నా జన్మదిన వేడుకలను రద్దు చేస్తున్నాను. అందువల్ల నా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడానికి ఎవరూ అనపర్తికి విచ్చేయవద్దు. ఇది నాకు ఇచ్చే నిజమైన బహుమతి అని డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి మాజీ శాసనసభ్యులు, అనపర్తి నియోజకవర్గ వైయస్ఆర్‌సీపీ సమన్వయకర్త తెలియ చేశారు.

## రైతులకు నష్టపరిహారం ఇప్పించే విషయంలో ముఖ్యమంత్రితో మాట్లాడతానని హామీ

### పంట నష్టపోయిన రైతులను కూటమి ప్రభుత్వం ఆదుకొంటుంది : అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి





**అనపర్తి (మనసులో మాట) అక్టోబరు 29:** అనపర్తి మండలం మహేంద్రవాడలో మొంథా తుఫాను వలన కురిసిన భారీ వర్షాలకు, నేల కోరిగి మొలకెత్తిన వరి పంట పొలాలను పరిశీలించిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ సందర్భంగా అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ, మొంథా తుఫాన్ కారణంగా రైతాంగం తీవ్రంగా నష్టపోయింది. ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టిన కారణంగా అధికార యంత్రాంగం సన్నద్ధం అవ్వడం కారణంగా ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా కాపాడగలిగాం గానీ, ముఖ్యంగా వరి రైతులు అయితే తీవ్రంగా నష్టపోయారు, మరోపక్క మినుము రైతులు కూడా తీవ్రంగా నష్టపోయారు, మినుము అయితే సంపూర్ణంగా పాడైంది. ఇవాళ వరి పంట కూడా ఇంకొక 15 రోజుల్లో కోతలు ప్రారంభమయ్యే నేపథ్యంలో ఈరోజు ప్రకృతి వైపరీత్యం రావడం వల్ల మొత్తం పంట అంతా నేలకు ఒరిగింది. నేలకు ఒరగడమే కాకుండా మొలకలు రావడం ఉంది. ఈ రోజుకే ఈ విధంగా మొక్క ఉంది అంటే రేపు, ఎల్లుండి కల్లా తోడుకున్న గింజలు ఉన్నాయో అవన్నీ కూడా మొలిచిపోయే పరిస్థితి ఉంది. ఈ పరిస్థితిలో రైతాంగం దీనిని ఏ విధంగానూ అమ్ముకోలేని పరిస్థితి వస్తుంది. తప్పనిసరిగా ప్రభుత్వం పూర్తిస్థాయిలో ఆదుకోవాల్సిన పరిస్థితి ఉంది, ముఖ్యంగా ఏదైతే ప్రభుత్వ నిబంధనలు ప్రకృతి విపత్తులకు సంబంధించిన నిబంధనలలో పడిపోయిన పంట చేలకు నష్ట పరిహారం కన్నా నీట మునిగిన పంట చేలకు మాత్రమే నష్టపరిహారం ఇవ్వాలని నిబంధనలను ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రి చంద్రబాబు పెద్ద మనసు చేసుకుని రైతాంగానికి సహకారం అందించాలని కోరుతూ ఉన్నాం. ఇవాళ ఇంత తీవ్రమైన తుఫాను ఎటువంటి ఆస్తి నష్టం ప్రాణం నష్టం జరగకుండా ముందుకి వెళ్ళాము అంటే అది ముఖ్యమంత్రి చొరవే, అధికార యంత్రాంగాన్ని సంపూర్ణంగా సన్నద్ధం చేసి కూటమి నాయకులందరినీ సన్నద్ధం చేసి, అందరూ క్షేత్రస్థాయిలో ఉండటం వల్ల ఇబ్బందికరమైన పరిస్థితి నుంచి సురక్షితంగా బయటపడ్డాం. అయినప్పటికీ ప్రకృతి వైపరీత్యం వల్ల నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాల్సిన అవసరం ఉంది.

అనపర్తి మండలం మహేంద్రవాడ గ్రామంలో ఉన్నాం ఇక్కడ ఆయికట్టులో 90% ఈ విధమైన మొక్కలు మొలిచే పరిస్థితి ఉంది, అందువలన అధికారులను కూడా కోరుకునేది ఒకటే, జరిగిన వాస్తవాన్ని సమగ్రంగా ప్రభుత్వానికి నివేదించడంలో మీరు రైతు పక్షపాతిగా వ్యవహరించమని కోరుతా ఉన్నాం. రైతులకు సంపూర్ణ న్యాయం జరగడం కోసం క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులు సంపూర్ణంగా ప్రభుత్వానికి నివేదించమని కోరతా ఉన్నాం, తప్పనిసరిగా మేమందరం ముఖ్యమంత్రి దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి, రైతుకు న్యాయం జరిగే వరకు మేము అందరం ముఖ్యమంత్రి కి వినిపిస్తామని ఈ సందర్భంగా తెలియచేసిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో అధికారులు, అనపర్తి మండలం కూటమి నాయకులు, మహేంద్రవాడ గ్రామ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మొంథా తుపాన్‌తో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



**నిడదవోలు (మనసులో మాట) అక్టోబర్ 29..** సమిశ్రగూడెంలో నేలవాలిన వరిపొలాలను పరిశీలించిన వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే జి.శ్రీనివాస్ నాయుడు ఎర్రకాలువ, తుఫాన్, వరద బాధితులకు నాడు అండగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చరిత్రలోనే తొలిసారి ఎర్రకాలువ రైతులతో పాటు అరటి రైతులకు క్రాప్ ఇన్సూరెన్స్ అందించిన ఘనత మాదేనన్న శ్రీనివాస్‌నాయుడు మొంథా తుఫాన్ ప్రభావంతో నిడదవోలు నియోజకవర్గంలో నష్టపోయిన రైతులను కూటమి ప్రభుత్వం ఆదుకోవాలని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే జి.శ్రీనివాస్ నాయుడు డిమాండ్ చేశారు. నిడదవోలు మండలం సమిశ్రగూడెంలో తుఫాన్‌తో నేలవాలిన వరిపొలాలను శ్రీనివాస్‌నాయుడు , వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి గిరిజాల బాబు, బుధవారం పరిశీలించి రైతుల కష్టాలను తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వంలో రైతులు వద్ద ఉన్న ఖరీఫ్ తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంతో పాటు తుఫాన్, భారీ వర్షాలతో నష్టపోయిన బాధితులకు న్యాయం జరిగే వరకు వైఎస్సార్‌సీపీ అండగా ఉంటుందన్నారు. ఈసందర్భంగా జి.శ్రీనివాస్‌నాయుడు మాట్లాడుతూ..గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో వైఎస్ జగన్ రైతులకు వైఎస్సార్ రైతు భరోసా పథకం కింద పెట్టుబడి సాయాన్ని సీజన్ ముందే అందించేవారన్నారు. ఏటా 13,500 చొప్పున నియోజకవర్గంలోని నిడదవోలు, పెరవలి, ఉండ్రాజవరం మండలాల్లో 21,334 మంది రైతులకు రూ.115.20 కోట్లు రైతు భరోసా పథకం అందించామన్నారు. రైతు భరోసా పథకానికి కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ అంటూ పేరు మార్చి సరిపెట్టుకుంది. ఆ తరువాత అదిగో.. ఇదిగో అంటూ పెట్టుబడి సాయం ఊసు మాత్రం ఎత్తలేదని విమర్శించారు. రెండేళ్లలో రూ.5 వేలు మాత్రమే కొంతమంది రైతులకు అందించిందన్నారు. నిడదవోలు మండలంలోని రావిమెట్ల, కంసాలిపాలెం, సింగవరం, తాళ్లపాలెం, తాడిమళ్ల, తిమ్మరాజుపాలెం గ్రామాల్లో ఎర్రకాలువ ముంపుతో 2021 ఏడాదిలో రైతులంతా తీవ్రంగా నష్టపోవడంతో దీంతో చరిత్రలో మొదటిసారిగా నిడదవోలు మండలంలో 5,836 మంది రైతులకు రూ.18.26 కోట్లు క్రాప్ ఇన్సూరెన్స్ అందించామన్నారు. ఆకాల వర్షాలకు, గోదావరి వరదల ఉధృతంగా నష్టపోయిన రైతులకు రూ.7.65 కోట్లు ప్రభుత్వ సాయం అందించి నాడు రైతులకు అండగా నిలిచామన్నారు.

గోదావరి ఉధృతితో పాటు తుఫాన్‌లతో అరటితోటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. దీంతో నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ దృష్టికి నేను స్వయంగా వెళ్లి మాట్లాడటంతో నిడదవోలు నియోజకవర్గంలోని పెరవలి, ఉండ్రాజవరం, నిడదవోలు మండలాల రైతులతో పాటు జిల్లా వ్యాప్తంగా రూ.27 కోట్లు అరటి రైతులకు నష్టపరిహారం అందించేందుకు తన వంతు కృషిచేశానని శ్రీనివాస్‌నాయుడు తెలిపారు. వైఎస్ఆర్పిపి నాయకులు గజ్జరపు శ్రీ రమేష్, కస్తూరి సాగర్, కొత్తపల్లి సత్యనారాయణ, రైతులు పాల్గొన్నారు.

## పెరిగిన ధరలకు అనుగుణంగా జీతాలు పెంచాలి

### జిజిహెచ్ శానిటేషన్ వర్కర్స్ యూనియన్ డిమాండ్ - 31 వ తేదీ లోపు వేతన ఒప్పందం చేసుకోవాలి

### లేనిపక్షంలో నవంబర్ 3 నుండి ఎమర్జెన్సీలు మినహాయించి విధులు బహిష్కరిస్తామని సూపరింటెండెంట్, కాంట్రాక్టర్ లకు వినతి



**కాకినాడ(మనసులో మాట), అక్టోబర్ 29:** కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో శానిటేషన్ వర్కర్స్ కు పెరిగిన ధరలకు అనుగుణంగా జీతాలు పెంచాలని డిమాండ్ చేస్తున్నారు. 2025 అక్టోబర్ ఒకటో తేదీ నుంచి జిజిహెచ్ లో శానిటేషన్ నిర్వహణ కాంట్రాక్ట్ క్రిస్టల్ ఇంటిగ్రేటెడ్ సర్వీసెస్ లిమిటెడ్ అనే సంస్థ పొందిన విషయం తెలిసిందే. సెప్టెంబర్ 22వ తేదీనే సిఐటియు ఆధ్వర్యంలో శానిటేషన్ వర్కర్స్ రాబోవు కాంట్రాక్టర్ ప్రతినిధులకు డిమాండ్ నోటీసు ఇవ్వడం జరిగింది. వర్కర్స్ యూనియన్ తో చర్చించడానికి గడువు కావాలని కాంట్రాక్ట్ సంస్థ వారు రాతపూర్వకంగా కోరారు. రోగులకు ఇబ్బంది కలగరాదని, ఆసుపత్రి పరిపాలనకు ఆటంకం లేకుండా చూడాలని ఉద్దేశంతో జీతం ఎంత ఇస్తారో తేలకపోయినా, విధులు నిర్వహిస్తూ వస్తున్నామని కార్మికులు తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐటియు నగర కోకన్వీనర్ వీరబాబు మాట్లాడుతూ సూపరింటెండెంట్ వారికి గతంలో వినతి పత్రం ఇచ్చిన నేపథ్యంలో ఏజెన్సీ వారే కార్మికులతో చర్చించి సమస్య పరిష్కరించుకోవాలని తెలియజేశారన్నారు. ఐదు దఫాలు చర్చలు జరిగినా వేతనాల విషయంలో కాంట్రాక్ట్ సంస్థ ప్రతిపాదనకు , కార్మికులకు అంగీకారం కుదరలేదన్నారు. ఈ నేపథ్యంలో ఆందోళన చేపట్టాలని నిర్ణయించినా వాతావరణ పరిస్థితుల వల్ల, ప్రభుత్వ యంత్రాంగానికి, ఆసుపత్రి నిర్వహణకు ఇబ్బంది కలగరాదని వాయిదా వేశామన్నారు. అందువల్ల డిమాండ్స్ బ్యాడ్జీలు ధరించి కార్మికులు విధులకు హాజరవుతున్నారని తెలిపారు. బ్యాడ్జీలు ధరించిన సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజకుమార్ మాట్లాడుతూ కాంట్రాక్ట్ సంస్థ కార్మికులతో సానుకూలంగా చర్చించి డిమాండ్స్ పరిష్కరించాలని కోరుతున్నామన్నారు. అవసరమైన సందర్భంలో ఆసుపత్రి యాజమాన్యం జోక్యం చేసుకొని కార్మికుల న్యాయమైన డిమాండ్స్ పరిష్కారానికి తోడ్పడాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. లేనిపక్షంలో కార్మికులు ఆందోళన చేయడం తప్ప మరో మార్గం లేదన్నారు. జి.జి .హెచ్. శానిటేషన్ వర్కర్స్ ఉద్యమం చేపడితే సిఐటియు అనుబంధ సంఘాలన్నీ అండగా నిలుస్తామని తెలిపారు. బుధవారం మధ్యాహ్నం మరోసారి కాంట్రాక్ట్ సంస్థ ప్రతినిధి బి. గంగరాజు కి నోటీసు సమర్పించారు. సూపరింటెండెంట్ వారికి కూడా రాతపూర్వకంగా అందించారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడు సిహెచ్. విజయ్ కుమార్ మాట్లాడుతూ అక్టోబర్ 31వ తేదీ లోపు కార్మిక యూనియన్ తో కాంట్రాక్టర్ చర్చలు పూర్తిచేసి, రాతపూర్వక ఒప్పందం చేసుకోవాలని కోరుతున్నామన్నారు. లేనిపక్షంలో నవంబర్ 3 వ తేదీ ఉదయం నుండి ఎమర్జెన్సీ లు మినహాయించి మిగిలిన విభాగాలలో విధులు బహిష్కరించి ఆందోళన తీవ్రతరం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర కన్వీనర్ మలక వెంకటరమణ, జిల్లా కమిటీ సభ్యుడు మేడిశెట్టి వెంకట రమణ లతోపాటు యూనియన్ నాయకులు జె. శేషు, ఆర్.రమేష్ , ఎస్ .వాసు వివియన్ కుమార్, డి. దుర్గాప్రసాద్ , బి. మంగతాయారు, ఎం కుమారి, బి. రమణమ్మ ,ఆర్. తలుపులమ్మ, బి కృష్ణవేణి, ఎం రవి, ఎం. ఏసు, తదితరులు పాల్గొన్నారు.



## తుపాన్ బాధితులకు నష్ట పరిహారం అందించాలి

### యానాం ఎమ్మెల్యే గొల్లపల్లి వినతి

**యానాం(మనసులో మాట), అక్టోబరు 29:** మొంథా తుఫాన్ కారణంగా నష్టపోయిన బాధితులకు ప్రతి రేషన్ కార్డు కి రూ. 5 వేలు నుండి రూ.10 వేలు అందించాలని, అదేవిధంగా పంట నష్టపోయిన రైతులకు రూ.20 వేలు నష్టపరిహారం అందించాలని యానాం ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ కోరారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆయా డిమాండ్లతో పుదుచ్చేరి లెఫ్టెనెంట్ గవర్నర్ కైలాష్ నాథన్, రాష్ట్ర ముఖ్యమంత్రి రంగస్వామి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. శరత్ సోహాన్ లకు నివేదిక పంపడం జరిగిందన్నారు. బాధితులకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని ఎమ్మెల్యే అశోక్ కోరారు.

## ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి



నిడదవోలు/ పెరవలి (మనసులో మాట) అక్టోబర్ 29 మొంథా తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న నిడదవోలు నియోజకవర్గం పెరవలి మండలం ముక్కామల గ్రామంలోని అరటి తోటలను స్వయంగా పరిశీలించి రైతాంగం ఎదుర్కొంటున్న పరిస్థితులను తెలుసుకుని, అధికారులకు ఎన్యుమరేషన్ జాగ్రత్తగా, పారదర్శకంగా నిర్వహించాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ సూచించారు. అనంతరం తుఫాన్ ధాటికి దెబ్బతిన్న ఇళ్లను, నేలకొరిగిన చెట్లను, స్తంభాలను పరిశీలించి, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా తక్షణమే వాటిని తొలగించేలా అధికారులకు సూచనలు అందించారు. తుఫాన్ ప్రభావం తగ్గే వరకూ అధికారులంతా ప్రజలకు అందుబాటులో ఉండాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మండలాల పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## పందలపాకలో తుపాను కారణంగా వరిచేన్లకు భారీ నష్టం

- పరిశీలించిన మాజీ మంత్రి చెల్లుబోయిన వేణు
  మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి
- బిక్కవోలు మండలం పందలపాక గ్రామంలో తుఫాను ప్రభావంతో వరిచేన్లు నేలమట్టం అయ్యాయి



**అనపర్తి, (మనసులో మాట) అక్టోబరు 29..** సుమారు 80 శాతం వరిచేన్లు పూర్తిగా దెబ్బతిన్నాయి, ప్రభుత్వం వెంటనే కౌలు రైతులను ఆదుకోవాలని చెల్లుబోయిన శ్రీనివాస వేణు గోపాలకృష్ణ, డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి డిమాండ్ చేశారు. అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం పందలపాక గ్రామంలో 'మొంథా' తుఫాను ప్రభావంతో వరిచేన్లు నేలమట్టం అయ్యాయి. రైతులు భారీ నష్టాన్ని చవిచూశారు. ముఖ్యంగా కౌలు రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. గత వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి, నాయకత్వంలో అమలైన 'రైతు భరోసా' కార్యక్రమం ద్వారా ప్రభుత్వం పంట నష్టాన్ని భరిస్తూ, ఇన్సూరెన్స్ రిజిస్ట్రేషన్ (క్రాప్ బుకింగ్)ను సక్రమంగా నిర్వహించేది. పంటల నష్టం కారణంగా అప్పుల ఊబిలో పడిన రైతులు కూడా ఉన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి, కౌలు రైతుల పంట నష్టానికి తగిన పరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలి. రైతులకు భరోసా కల్పించడం, ఇన్సూరెన్స్ సాయం సమర్థవంతంగా అందించడం తక్షణ అవసరం. ఈ కార్యక్రమంలో సబ్బెళ్ళ కృష్ణారెడ్డి (అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, తూర్పుగోదావరి జిల్లా వైయస్ఆర్‌సీపీ అధికార ప్రతినిధి), సత్తి హరిప్రసాద్ రెడ్డి(గ్రామ శాఖ అధ్యక్షులు), పోతుల వరప్రసాద్ రెడ్డి (బుజ్జి)(బిక్కవోలు మండల వైయస్ఆర్‌సీపీ కన్వీనర్), బొడ్డు ముత్యాలరావు (వైయస్ఆర్‌సీపీ రాష్ట్ర బూత్ కమిటీ సెక్రటరీ), రొంగల అప్పాజీ(అనపర్తి నియోజకవర్గ వైయస్ఆర్‌సీపీ ప్రచార కమిటీ అధ్యక్షులు), లపతి సత్యనారాయణ(మాజీ జడ్పీటీసీ), పాలచర్ల అబ్బు, గండి వాసు, గొలుగూరి సత్యనారాయణ రెడ్డి, మచ్చ బుజ్జి, కర్రి ఇస్రారెడ్డి, పడాల వీర రాఘవ రెడ్డి, గోరపల్లి సీతారామయ్య, వంక శీను, నల్లమిల్లి సుబ్బారెడ్డి, మల్లిడి తాత కాపు, గొరపల్లి మల్లేష్, వెంకటేష్ మాడెం(పంచాయతీ 14వ వార్డు సభ్యులు), వీర్రాజు కోసూరి, శ్రీను ఇల్లపు, పెంటకోటి శ్రీను, పడాల దుర్గారెడ్డి, కర్రి మణికంఠ తదితర వైయస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో పునరావస కేంద్రాలలో భోజన, వసతి ఏర్పాట్లు పరిశీలన



**కిర్లంపూడి (మనసులో మాట) అక్టోబర్ 29..** ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గం మొంధా తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో గత మూడు రోజులుగా విస్తృతంగా పర్యటించి సహాయ కార్యక్రమాలను తుమ్మలపల్లి రమేష్ పర్యవేక్షిచారు. శృంగారాయుని పాలెం, ఎస్.తిమ్మాపురం గ్రామాలలో ఏర్పాటుచేసిన తుఫాను పునరావస కేంద్రాలను సందర్శించి ప్రభుత్వం బాధితులకు పునరావస కేంద్రాలను అందిస్తున్న ఆహారాన్ని పరిశీలించడంతోపాటు సౌకర్యాలు కల్పనలో అలసత్వం లేకుండా అధికారులతో మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పట్టు చంటిబాబు, ఎంపీటీసీ గరగా గోవింద్ జగ్గంపేట నియోజకవర్గ ఐటీ కోఆర్డినేటర్ అరినే రాజేష్, కుంచె,రాజు,వీరవరం సొసైటీ డైరెక్ట్ మడుగుల బాబ్జి, కరణం పెద్దకపు, అడపా గంగాధర్, బొజ్జపు శ్రీను,పుణ్యమాంతుల శ్రీను,గొడే బాల, గౌతు వీరబాబు, అలుమల్ల నాగు,అలమల్ల పెద్ద వెంకన్న,ఎక్స్ ఎంపీటీసీ, బొజ్జపు నాగేశ్వరావు, శృంగారాయుని పాలెం సచివాలయం స్టాప్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## జగ్గంపేట నియోజకవర్గంలో ఘనంగా ఎమ్మెల్సీ నాగబాబు జన్మదిన వేడుకలు

**జగ్గంపేట (మనసులోమాట) అక్టోబరు 29..** జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి సభ్యులు మెగా బ్రదర్ కొణిదల నాగబాబు జన్మదిన వేడుకలు జగ్గంపేట నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. నాగబాబు జన్మదిన సందర్భంగా జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలో బాధితులకు భోజనాలు ఏర్పాట్లు,వృద్ధులకు దుప్పట్లు అందించడం జరిగింది. అలాగే గండేపల్లి మండలంలో జెడ్ రాగంపేట గ్రామంలో ఉన్న జగ్గంపేట హెల్త్ కమ్యూనిటీ జగ్గంపేట హెల్త్ కమ్యూనిటీ సెంటర్లో మరియు జగ్గంపేటలో ఉన్న జయా నర్సింగ్ హోమ్ లో ఉన్న రోగులకు భోజనాలు పంపిణీ చేసి, దుప్పట్లు, ఫ్రూట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గ జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మట్టి ఖర్చులకు 5 వేల రూపాయలు ఆర్థిక సాయం చేసిన జనసైనికులు



**పల్నాడు, అక్టోబర్ 29,(మనసులో మాట):** ముత్యాల పాటి నాయబ్ రసూల్ అనారోగ్య కారణంగా చనిపోవడంతో మట్టి ఖర్చులకు జనసైనికులు 5 వేల రూపాయలు ఆర్థిక సాయం చేసారు. బెల్లంకొండలో నాయబ్ రసూల్ బుధవారం అకాల మృతి చెందినట్లు మాచాయపాలెం జనసేన గ్రామ పార్టీ అధ్యక్షుడు బైసు వెంకటరావు, స్థానిక జనసేన నాయకులు పగడాల కన్స్ట్రక్షన్స్ అధినేత పగడాల శ్రీనివాసరావు దృష్టికి తీసుకువెళ్లగా ఆయన స్పందించి 5 వేల రూపాయలు మట్టి ఖర్చులకు ఆర్థిక సహాయం చేసి, 25 కిలోల బియ్యం అందజేశారు..ఈ కార్యక్రమంలో జనసేన కార్యకర్తలు ముల్లా శ్రీను, సైపుల్ల, సుభాని పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది



**కాకినాడ (మనసులో మాట), అక్టోబర్ 29:** తుఫాన్ కారణంగా నష్టపోయిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ భరోసానిచ్చారు. బుధవారం కరప మండలం ఆరట్లకట్ట గ్రామం లో మొంధా తుఫాన్ కారణంగా మునిగిపోయిన వరిపొలాలను వ్యవసాయ, రెవెన్యూ అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి పంట నష్ట నివారణను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అన్నివిధాలుగా రైతులను ఆదుకుటుందని, అధైర్యపడవద్దన్నారు.

## వాగు నీటిలో స్కూటీతో పడిన వ్యక్తిని కాపాడిన పోలీసులు



**పల్నాడు, అక్టోబర్ 29,(మనసులో మాట):** చప్ట పై ప్రవహిస్తున్న నీటి లో స్కూటీ టైర్ జారి వాగు నీటిలో పడిన వ్యక్తిని సత్తెనపల్లి రూరల్ సి.ఐ, సిబ్బంది కాపాడారు. మోంథా తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలో పల్నాడు జిల్లా ఎస్పీ కృష్ణారావు ఆదేశాల మేరకు ప్రజల ప్రాణ రక్షణ, సమాజ శ్రేయస్సును ప్రధాన ధ్యేయంగా తీసుకొని జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు సిబ్బంది క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తున్నారు. మోంథా తుఫాన్ కారణంగా గత రాత్రి కురిసిన వర్షానికి రాజుపాలెం మండలం అనుపాలెం గ్రామం వద్ద గుంటూరు నుండి మాచర్ల కు వెళ్ళు హైవే రోడ్ లో ఎర్రవాగు నీటి ప్రవాహానికి చప్ట పై వరద నీరు ప్రవహిస్తుండటంతో కొండమోడు గ్రామం నుండి సత్తెనపల్లి వైపు స్కూటీ పై బూసిరాజు శ్రీనివాసరావు(52) ఆర్ అండ్ ఆర్ ప్లాట్స్, కొండమోడు గ్రామానికి చెందిన వ్యక్తి వాగు దాటుతుండగా స్కూటీ టైర్స్ అదుపుతప్పి ప్రవహిస్తున్న వరద నీటిలో పడిపోవడంతో,అదే సమయంలో అక్కడే విధులు నిర్వహిస్తున్న సత్తెనపల్లి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. కిరణ్ గమనించి సిబ్బంది సహాయంతో అతడిని కాలువలో నుండి రక్షించి స్కూటీ ని ఒడ్డుకు చేర్చారు. ప్రజలందరూ తమ తమ ఇళ్లల్లో సురక్షితంగా ఉండాలని, అవసరం అయితే కానీ బయటకు రావద్దని పోలీసులకు సహకరించాలని తెలిపారు.

### మనసులో మాట కథనానికి స్పందన..

# ప్రమాదకర హోర్డింగుల తొలగింపు..

**పిఠాపురం, (మనసులో మాట) అక్టోబరు 29 :** పిఠాపురం పట్టణంలో అక్రమ ప్రచార బోర్డులు హోర్డింగులపై ఇటీవల మనసులో మాట పత్రిక ప్రచురించిన కథనానికి అధికారులు స్పందించారు, ప్రజల భద్రతకు ముప్పుగా మారిన ప్రచార హోర్డింగులను మున్సిపల్ పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు బుధవారం తొలగించారు. అక్టోబరు 17వ తేదీన మనసులో మాట పత్రికలో పిఠాపురంలో ప్రమాదకరంగా ప్రచార బోర్డులు అనే శీర్షికతో కథనం ప్రచురితమైంది, నిత్యం ప్రజలు సంచరించే ప్రాంతాలలో ఉన్న ప్రచార బోర్డులను తొలగించాలని, రహదారులు మరియు విభాగినిలపై ఏర్పాటుచేసిన ఫ్లెక్సీల వల్ల వాహనదారులకు ఇబ్బంది కలుగుతున్నాయన్న అంశాలను కథనంలో పేర్కొనడం జరిగింది, కథనానికి స్పందిస్తూ మున్సిపల్ కమిషనర్ రాజు ఆదేశాల మేరకు పట్టణ ప్రణాళిక విభాగం అధికారిని వల్లి ప్రియ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో ఫ్లెక్సీలు అన్నిటిని తొలగించారు, బైపాస్ రోడ్డు పాదగయ జంక్షన్ వద్ద గల బోర్డులు సహా ప్రభుత్వాసుపత్రి వద్ద, ఉప్పాడ బస్టాండ్ ,మార్కెట్ తదితర ప్రాంతాల్లో గల ప్రచార బోర్డులన్నింటిని అధికారులు తొలగించడం పట్ల పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు, గతంలో సురక్షితం కానీ ప్రదేశాలలో హోర్డింగులు ప్రమాదకరంగా ఉండేవని తెలిపారు, మరల ఎటువంటి సురక్షితంకాన్ని ప్రదేశాలలో ప్రచార బోర్డులు ఏర్పాటు చేయకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.




మాట 2025-10-18 https://www.manasulomata.in/

పిఠాపురంలో ప్రమాదకరంగా ప్రచార బోర్డులు

# రైతులకు కన్నీరు మిగిల్చిన 'మొంథా'

### తుపాన్ దెబ్బకు పంటలు విలాపం - రైతులను పరామర్శించిన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్



**గొల్లప్రోలు (మనసులో మాట) అక్టోబరు 29 :** మొంథా తుఫాన్ సృష్టించిన భీభత్సవం కారణంగా గొల్లప్రోలు మండల పరిధి దుర్గాడ గ్రామంలో దెబ్బతిన్న పంట పొలాలను కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్, కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు తుమ్మల రామస్వామి, మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు లతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామం లో తుపాను కారణంగా దెబ్బతిన్న ప్రత్తి, బొప్పాయి, వరి, అరటి, దొండ వంటి అన్ని పంటలను రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. తమ పంటల ఎన్నో వేల రూపాయలు పెట్టుబడులు పెట్టి తీరా పంట చేతికొచ్చే సమయంలో ఇలాంటి తుఫాన్లు వచ్చి మమ్మల్ని తీవ్ర ఇబ్బందులు గురిచేస్తున్నాయని అంతేకాకుండా పెట్టుబడులను ఎంతో కష్టపడి ప్రైవేట్ ఫైనాన్స్ వడ్డీ లు, బ్యాంకు రుణాలు, బంగారం తాకట్టు పెట్టి పెట్టుబడులు పెడుతున్నామని వాపోయారు. తీరా పంట చేతికి వచ్చే సమయంలో ఇలాంటి తుఫాను వల్ల తీవ్రంగా నష్టపోతున్నామని తెలిపారు, అంతేకాకుండా ప్రభుత్వాలు తమను ఆదుకోవాలని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తో మొరపెట్టుకున్నారు. ప్రభుత్వాలు మమ్మల్ని ఆదుకోకపోతే ఆత్మహత్యలే శరణ్యమని వాపోయారు. అంతేకాకుండా కౌలు రైతులకు కూడా నష్టపరిహారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాసు మాట్లాడుతూ... అధికారుల ద్వారా అంచనా పూర్తయ్యిన తర్వాత ప్రభుత్వానికి నివేదిస్తాం అని రైతులకు పూర్తి స్థాయిలో నష్టపరిహారం అందేలా కృషి చేస్తాను అని హామీ ఇచ్చారు. వెంటనే పంటలు నష్టపోయిన రైతులను గుర్తించి నివేదిక తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి జ్యోతుల శ్రీనివాస్, పిఠాపురం నియోజకవర్గం జనసేన నాయకులు, దుర్గాడ జనసేన గ్రామ నాయకులు,కార్యకర్తలు, రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా జొన్నపల్లి సూర్యారావు జన్మదిన వేడుక



**మండపేట (మనసులో మాట) అక్టోబరు 29 :** తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు జొన్నపల్లి సూర్యారావు జన్మదిన వేడుక పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు సూర్యారావు ను దుశ్శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగుళ్ళ మాట్లాడుతూ తన తండ్రి వేగుళ్ళ వీర్రాజు మున్సిపల్ చైర్మన్ గా పనిచేసిన కాలంలోను, తాను మున్సిపల్ చైర్మన్ గా పనిచేసిన కాలంలోను సూర్యారావు కౌన్సిలర్ గా పనిచేశారన్నారు. అనంతరం మున్సిపల్ కో ఆప్షన్ సభ్యునిగా 10 సంవత్సరాలు, టౌన్ ప్రెసిడెంట్ గా 16 సంవత్సరాలు పనిచేశారని ఈ సంధర్భంగా గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మండపేట మార్కెట్ కమిటీ చైర్మన్ చింతపల్లి రామకృష్ణ, అల్లక శ్రీను, మేడింటి సూర్యప్రకాష్, పాలచర్ల శిరీష్, తీగిరెడ్డి ప్రశాంత్, కె.ఎస్.ఎన్ తదితర్లు పాల్గొన్నారు.

### ప్రతి కుటుంబాన్ని ఆదుకోవడమే

# కూటమి ప్రభుత్వ లక్ష్యం

### - శాసనసభ్యులు వనమాడి కొండబాబు -



**కాకినాడ(మనసులో మాట) అక్టోబర్ 29:** ప్రతి కుటుంబాన్ని ఆదుకోవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, వైద్య చికిత్స నిమిత్తం ఆర్థిక ఇబ్బందులతో సతమవుతమవుతున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆదుకోవడం జరుగుతుందని శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు.వైద్య చికిత్స నిమిత్తం మంజూరి అయిన 10 లక్షల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్ ను బుధవారం బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ వైద్య చికిత్స నిమిత్తం ఆర్థిక ఇబ్బందులతో సతమవుతమవుతున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆదుకోవడం జరుగుతుందని నేడు దుమ్ములపేట ప్రాంతానికి చెందిన మోసా దేవరాజు లివర్ వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రివర్యులు దృష్టికి తీసుకువెళ్లగానే వెంటనే 10 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని ఇప్పటివరకు కాకినాడ నగరంలో కూటమి ప్రభుత్వం వైద్య చికిత్స నిమిత్తం సుమారు 5.5 కోట్ల రూపాయలు బాధిత కుటుంబాలకు అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మల రమేష్, చోడిపిల్లి సతీష్, ఏరిపిల్లి రాము, మోస పేతురు, మూగు రాజు, తిరిగి ఎల్లయమ్మ, సీరం చిన్న, అర్జిల్లా దాసు, నూకరాజు, మోస విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# మొంథా తుపాను ప్రభావం

### - కడియం మండలంలో అధికారులు పరిశీలన

**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 29:** మొంథా తుపాను ప్రభావంతో కడియం మండలంలోని కడియం గ్రామ పరిధిలో సర్వే నెంబరు 455 నుంచి 695 వరకు ఉన్న ఆవ ల్యాండ్లు నీటమునిగిన ప్రాంతాలను రాజమహేంద్రవరం ఆర్డీఓ ఆర్ కృష్ణ నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ మాధవరావు సంయుక్తంగా బుధవారం పరిశీలించారు. తుపాను తగ్గిన వెంటనే రైతులు తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు. చేలో నిల్వ ఉన్న నీటిని పిల్ల కాల్వలు ఏర్పాటు చేసి బయటకు పంపేలా చూడాలని, పూర్తిగా పడిపోయిన కంకులను కట్టలుగా కట్టి నిలబెట్టడం ద్వారా ధాన్యం నష్టాన్ని తగ్గించవచ్చని తెలిపారు. అదే విధంగా మొలక రాకుండా ఉండేందుకు 5 శాతం ఉప్పు ద్రావణాన్ని కంకులపై పిచికారీ చేయాలని రైతులకు సూచించారు. వ్యవసాయ శాఖ సాంకేతిక సిబ్బంది క్షేత్ర స్థాయిలో రైతులకు మార్గదర్శకత్వం అందించాలని జిల్లా వ్యవసాయ అధికారి ఆదేశించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## ఏలేరు వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటనకు ఎంపీ సతీష్ తో నవీన్ పయనం



**జగ్గంపేట (మనసులోమాట) అక్టోబరు 29..** స్థానిక రావులమ్మ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి రాజ్యసభ సభ్యులు సానా సతీష్ చేరుకుని కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్, జగ్గంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులతో కలిసి ఏలేరు వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించేందుకు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా జగ్గంపేట పార్టీ కార్యాలయంలో జగ్గంపేట నియోజకవర్గంలో వరదల వల్ల నష్టపోయిన రైతులు, ప్రజల వివరాలు తెలుసుకుని ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం అందించే విధంగా చర్యలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్ అప్పలరాజు, ఏలేరు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు, తోట గాంధీ, జీనుమణి బాబు, కొత్త కొండబాబు, వీరం రెడ్డి కాశిబాబు, పైడిపాల సూరిబాబు, జాస్తి వసంత్, భూపాలపట్నం ప్రసాద్, అనుకుల శ్రీకాంత్, తోట గాంధీ, కొంద్రుతూ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

### కాకినాడ కుంభబిషేకం రేవులో గల్లంతయిన మత్యకారుని కోసం

# ప్రత్యేక బృందాలతో గాలింపు

### రెస్క్యూ ఆపరేషన్ లో పాల్గొన్న శాసన సభ్యుడు వనమాడి కొండబాబు



**కాకినాడ (మనసులో మాట), అక్టోబర్ 29:** తుఫాన్ ప్రభావత కారణంగా కాకినాడ కుంభబిషేకం రేవు లో ఎన్డిఆర్ఎఫ్ గల్లంతయిన మత్స్యకారుడు గద్దేపల్లి సాయిరాం కోసం ఎన్డిఆర్ఎఫ్ ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టడం జరుగుతుందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. ఎన్డీఆర్ఎఫ్ బృందాలు చేపడుతున్న రెస్క్యూ ఆపరేషన్లో కొండబాబు పాల్గొని గాలింపు చర్యలు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ కాకినాడ నగరం దుమ్ములపేటకు చెందిన గద్దేపల్లి సాయిరామ్ అనే యువకుడు కుంభాభిషేకం రేవు వద్ద బోటు నిలుపుదల వద్ద బోట్లను తాళ్లతో కట్టేందుకు వెళ్లిన తరుణంలో సముద్రపు అలల తాకిడికి సముద్రంలో పడి యువకుడు గల్లంతవ్వడం జరిగిందని, గల్లంతయిన యువకుడి ఆచూకీ కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టడం జరుగుతుందని, బోట్లపై వెళ్లి సముద్రంలో వలలు వేసి గాలింపు చర్యలు ముమ్మరం చేయడం జరిగిందని, గల్లంతయిన మత్స్యకారుడు గద్దేపల్లి సాయిరాం కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో జితేంద్ర, పోర్ట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సునీల్, తుమ్మల రమేష్, ఏరుపిల్లి రాము, మూగు రాజు, చొడుపిల్లి సతీష్, తిరిది ఎల్లాయమ్మ, అర్జిల్లా దాసు, మోసా పేతురు, హాలోలియా, సీరం చిన్న, నూకరాజు, ఏరుపిల్లి అబ్బాయి, తదితరులు పాల్గొన్నారు.

### ఐదు రోజుల క్రితం అదృశ్యమైన అమలాపురం వాసి

# బుధవారం గోదావరిలో మృతదేహం లభ్యం


### శోకసముద్రంలో కుటుంబ సభ్యులు



**అమలాపురం (మనసులో మాట) అక్టోబరు 29:** అమలాపురం పట్టణం కొంకాపల్లి కి చెందిన కంచిపల్లి శ్రీను (47) గత శనివారం ఇంటి నుండి వెళ్లి అదృశ్యమయ్యాడు. దీంతో కుటుంబ సభ్యులు అమలాపురం పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. శ్రీను అదృశ్యమై ఐదు రోజులైనప్పటికీ పోలీసులు నుండి ఎటువంటి పురోగతి లేకపోవడంతో బుధవారం ఉదయం అమలాపురం పట్టణ పోలీస్ స్టేషన్కు శ్రీను కుటుంబ సభ్యులు వెళ్లి పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళన చేశారు. తమ కుమారుడు శ్రీను అదృశ్యమై ఐదు రోజులైనప్పటికీ పోలీసులు ఎందుకు పట్టించుకోవట్లేదు అని వారు నిలదీశారు. మాకు ఐదుగురు వ్యక్తులపై అనుమానం ఉందని కుటుంబ సభ్యులు పోలీసులకు మీడియాకు వివరించారు .వారి పేర్లను పోలీసులకు అందజేశారు.వారిలో ఒకరైన అప్పన్న కుటుంబ సభ్యులను పోలీసులు పిలిచి విచారించారు. ఇదిలా ఉండగా పి గన్నవరం మండలం ఆర్ ఏనుగుపల్లి గోదావరి లో గుర్తుతెలియని మృతదేహం దేహాన్ని బుధవారం మధ్యాహ్నం స్థానికులు గుర్తించారు. విషయం తెలుసుకున్న శ్రీను తమ్ముడు అంజి ఆ మృతదేహం వద్దకు వెళ్లి పరీక్షించగా ఆ మృతదేహం తన సోదరుడు శ్రీని దేనని గుర్తుపట్టాడు. దీంతో శ్రీను కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరవుతున్నారు. శ్రీను మరణం అమలాపురం పట్టణ పోలీసులకు సవాల్ గా మారింది. దీనిపై పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి సమగ్ర దర్యాప్తు చేపట్టారు.



# విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి



**రామచంద్రపురం (మనసులో మాట) అక్టోబర్29 :** రామచంద్రపురం పట్టణంలోని కాకినాడ రోడ్డులో ఒక ఇంట్లో జరిగిన సంఘటనలో ఒక వ్యక్తి విద్యుత్ షాక్‌తో మృతి చెందాడు. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ముచ్చుమిల్లి రాజీవ్ గృహకల్పకు చెందిన బూర్ల చైతన్య(25) ఎలక్ట్రికల్ పనిచేస్తుంటాడు. కాగా కాకినాడ రోడ్డులో బుధవారం పనిచేస్తుండగా ప్రమాద వశాత్తు విద్యుత్ షాక్‌నకు గురయ్యాడు. స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. కాగా చైతన్య అయ్యప్ప మాలధారణ దీక్షలో ఉన్నాడు. చైతన్యకు తల్లి తండ్రి ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# తుపానులో తీవ్రంగా దెబ్బతిన్నది రైతులే

- ఆదుకోకుంటే కౌలురైతుకు అండగా ఉండి ఉద్యమిస్తాం - కూటమి ప్రభుత్వం రైతాంగ సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించింది
- తుపాను ప్రభావిత ప్రాంతాలలో పర్యటించిన వైసీపీ జిల్లా అధ్యక్షుడు చెల్లుబోయిన



**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 29:** మొంథా తుపాను కారణంగా ఎక్కువగా నష్టపోయింది రైతులేనని, అందులో కౌలు రైతుల కష్టాలు నష్టాలు అంతా ఇంతా కాదని మాజీ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెల్లుబోయిన శ్రీనివాస్ వేణుగోపాల కృష్ణ అన్నారు. బుధవారం తూర్పు గోదావరి జిల్లాలో తుపాను ప్రభావిత ప్రాంతాలలో ఆయన పర్యటించారు. నీట మునిగిన పంట పొలాలను పరిశీలించారు. బాధిత రైతులను పరామర్శించారు. ప్రభుత్వం నుండి పూర్తి స్థాయిలో నష్టపరిహారం అందే వరకూ మీకు బదులుగా తమ వైసీపీ ఉద్యమిస్తామని రైతులకు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా చెల్లుబోయిన మీడియాతో మాట్లాడుతూ.. అన్ని విధాలా కౌలురైతు నష్టపోతున్నాడని అన్నారు. ఎకరాకు ఒక పంటగా 30 బస్తాలు కిస్తు యజమానికి చెల్లించాలని, మరో వైపు అప్పుచేసి పెట్టుబడి..పంట చేతికందే సమయంలో ఇలా ప్రకృతి వైపరీత్యాలకు అత్యంత దారుణంగా నష్టపోతున్నాడని అన్నారు. తమ వైసీపీ ప్రభుత్వంలో సీఎం జగన్మోహన్ రెడ్డి రైతాంగ సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని చెల్లుబోయిన గుర్తు చేశారు. ఎన్నికల ప్రచారంలో జగన్ కన్నా రైతులకు ఏటా ఎక్కువ ఇస్తామని చెప్పి రైతులకు ఆశ చూపి, తీరా అధికారంలోకి వచ్చాక ఇప్పటి వరకూ కేవలం రూ.5 వేలు మాత్రమే ఈ కూటమి ప్రభుత్వం అందజేసిందన్నారు. ఇది అన్యాయం, మోసం కాదా అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం తుపాను బాధిత రైతాంగానికి సత్వరమే నష్టపరిహారం, అలాగే బీమా పరిహారం అందజేయాలని డిమాండు చేశారు. కష్టాల్లో ఉన్న రైతాంగాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని అన్నారు. కౌలురైతులకు న్యాయం చేసే వరకూ వైసీపీ విశ్రమించదని చెల్లుబోయిన స్పష్టం చేశారు. ఈయన వెంట వైసీపీ నాయకులు మాజీ ఎమ్మెల్యే జీ శ్రీనివాస్ నాయుడు, గిరజాల బాబు, యాదాల స్టాలిన్ తదితరులు ఉన్నారు.

# ప్రతి ఎకరాకు రూ.30 వేలు నష్టపరిహారం అందించాలి

## నీట మునిగి పాడైపోయిన వరిచేలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే పొన్నాడ



**తాళ్లరేవు (మనసులో మాట), అక్టోబరు 29:** మొంథా తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని, పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 30 వేలు చొప్పున నష్టపరిహారం అందించాలని ముమ్మిడివరం మాజీ ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్ కుమార్, వైసిపి రాష్ట్ర కార్యదర్శి పితాని బాలకృష్ణ లు డిమాండ్ చేశారు. బుధవారం తాళ్లరేవు మండల పరిధిలోని లచ్చిపాలెం, ఉప్పంగల, ఇంజరం గ్రామ పంచాయతీల పరిధిలో నీట మునిగిన వరి చేలును స్థానిక నాయకులతో కలిసి వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లోని రైతులు తుఫాన్ వల్ల ఏర్పడిన పంట నష్టాన్ని నాయకులు దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా పొన్నాడ మాట్లాడుతూ గత వైయస్ఆర్సీపీ ప్రభుత్వంలో పంట క్రాప్ ఇన్సూరెన్స్ ప్రభుత్వమే చెల్లించేది అన్నారు. అదేవిధంగా వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఏ పంట ఎప్పుడు వెయ్యాలనేది సూచించే వారన్నారు. అయితే ప్రస్తుత కూటమి ప్రభుత్వం అమరావతిలో భవనాల పై పెట్టిన శ్రద్ధ రైతులపై చూపించడం లేదన్నారు. రైతు బాగుంటేనే సమాజం బాగుంటుందని, రైతు కంటనీరు రాష్ట్రానికి మంచిది కాదన్నారు. తక్షణమే నష్టాన్ని గుర్తించి పరిహారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు దొమ్మేటి శామ్యూల్ సాగర్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కాదా గోవింద్ కుమార్, కాశి బాల ముని కుమారి, నేల కిషోర్, సర్పంచులు ముద్దన వెంకట శివరాం ప్రసాద్, శాఖ శంకరుడు, వెంటపల్లి నూకరాజు, ఇంజరం ఎంపిటిసి సభ్యురాలు కోరుకొండ కిరణ్ కుమారి, చంటి, లచ్చిపాలెం గ్రామ కమిటీ కన్వీనర్ అనిశెట్టి శ్రీనివాసరెడ్డి, ఉప్పంగల గ్రామ కమిటీ కన్వీనర్ దవులూరి శ్రీరామమూర్తి, కొపనాతి నాగరాజు, కాలా వెంకటరమణ, దడాల జగదీశ్వరరావు, కాశి లక్ష్మణ స్వామి, చిట్టురు చలపతి, బొంతు మోహన్, పెయ్యల కొండబాబు, కోరుకొండ అప్పారావు, పెట్ల సూర్యనారాయణ రాజు, రెడ్డి నాగేశ్వరరావు, పేర్ని ఆదినారాయణ మూర్తి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మొంధా తుపాన్ బాధిత కుటుంబాలకు నవంబర్ నెల కి

# డ్వాక్రా అప్పు నెల వాయిదా మినహాయింపు ఇవ్వాలి

## అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం( ఐద్వా ) డిమాండ్



**కాకినాడ (మనసులో మాట) అక్టోబర్ 29..** మొంథ తుఫాన్ బాధిత కుటుంబాలకు నవంబర్ నెల డ్వాక్రా అప్పు వాయిదా మినహాయింపు ఇవ్వాలని. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. పగడాల పేట ఉప్పలంక బాధిత కుటుంబాలను ఐద్వా బృందం బుధవారం పరామర్శించింది. ఈ సందర్భంగా రాష్ట్ర సహాయ కార్యదర్శి సిహెచ్ రమణి, జిల్లా అధ్యక్షురాలు జి భూలక్ష్మి మాట్లాడుతూ ఈ తుఫాను నష్టం ఎక్కువగా మత్స్యకార కుటుంబాల్లో రైతు, వ్యవసాయ కూలీ కుటుంబాల్లో ఉంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వం వారికి నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. నవంబర్ నెల డ్వాక్రా అప్పు చెల్లించలేరని మినహాయింపు ఇవ్వాలని కోరారు. డ్వాక్రా మహిళలతో మాట్లాడిన సందర్భంలో కనీసం మేము దాచుకున్న పొదుపు డబ్బులు నుండి కూడా తీసుకోవడానికి బ్యాంకు అధికారులు అభ్యంతరం చెబుతున్నా రని. అందుకే బయట అప్పులు చేస్తున్నావని తెలిపారని ఇది చాలా బాధాకర మనీ అన్నారు. బ్యాంక్ అధికారులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలిపారు. తక్షణం వడ్డీ రాయితీ డబ్బులు డ్వాక్రా గ్రూపులకు వేయాలని కోరారు. తుఫాను మరియు వర్షాలు ఉన్న ప్రాంతాల్లో ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉండవచ్చని ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టి పరిశుభ్రం చేసే చర్యలు పట్టాలని, మెడికల్ క్యాంపులు నిర్వహించాలని, మంచినీటి సౌకర్యం కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యవతి, వెంకటలక్ష్మి ఉమా పాల్గొన్నారు.

# తుపాన్ దెబ్బకు రైతుల ఆవేదన - పంట పొలాలు నేలమట్టం

## మొంధా తుఫాన్ ప్రభావ తీవ్రత - 300 హెక్టార్లకు పైగా పంటలు నష్టపోయినట్టు అంచనా

## పిఠాపురం సహాయ వ్యవసాయ సంచకులు స్వాతి



**గొల్లప్రోలు (మనసులో మాట) అక్టోబరు 29:** మొంధా తుఫాన్ కారణంగా గొల్లప్రోలు మండలంలో వీచిన తీవ్ర గాలులు, వర్షాల వల్ల విస్తారంగా పంట నష్టం సంభవించింది అన్ని పిఠాపురం సహాయ వ్యవసాయ సంచుకులు పి స్వాతి తెలియజేశారు. గొల్లప్రోలు మండల పరిధి పంటలు నష్టం లో భాగంగా ప్రత్తి 190 హెక్టార్లు, వరి 72 హెక్టార్లు, మొక్కజొన్న 32 హెక్టార్లు, అపరాలు 18 హెక్టార్లలో పంటలు దెబ్బ తిన్నాయని ప్రాథమిక అంచనా తెలియజేశారు. అందులో భాగంగానే గొల్లప్రోలు మండల పరిధి దుర్గాడ గ్రామంలో పంట నష్టాలను పరిశీలించారు. పిఠాపురం సహాయ వ్యవసాయ సంచకులు స్వాతి మాట్లాడుతూ.. రైతులు ముఖ్యంగా వరి పాలు పోసుకునే దశ నుండి గింజ గట్టిపడే దశలో ఉండటంతో నష్టం మరింతగా నమోదైందని రైతులు తక్షణమే సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. వరి పంటకు వర్షం తగ్గిన తర్వాత ఎకరాకు 400 మిల్లీలీటర్లు హెక్సాకోనజోల్ లేదా 200 మిల్లీలీటర్లు ప్రోపికోనజోల్ ను 200 లీటర్ల నీటిలో కలిపి, చేను మొదటి తడి సేటట్లు పిచికారి చేయాలని సూచించారు. ఇది మాను పండు లేదా పొడ తెగులు నివారణకు ఉపయోగపడుతుందని తెలిపారు. మొక్కజొన్నకు కంకి పక్వ దశకు చేరిన పంటలను వెంటనే కోసి బయటకు తరలించాలని సూచించారు. అపరాలు, లేత తోటలకు నత్రజని 15 కిలోలు, పొటాష్ 15 కిలోల మిశ్రమాన్ని బూస్టర్ డోసుగా వాడాలని రైతులకు సలహా ఇచ్చారు. ఈ ఈ కార్యక్రమంలో పిఠాపురం సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీమతి పి. స్వాతి, మండల వ్యవసాయ అధికారి కె.వి.వి. సత్యనారాయణ, రైతు సేవా కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# అమలాపురం టు రాజమండ్రి ఎక్స్ప్రెస్ బస్సుల సమయంలో స్వల్ప మార్పు




**అమలాపురం (మనసులో మాట) అక్టోబరు 29:** అమలాపురం ఆర్టీసీ డిపో నుండి రాజమండ్రి వెళ్లే ఎక్స్ ప్రెస్ బస్సు సమయంలో స్వల్ప మార్పు చేసినట్లు జిల్లా ప్రజా రవాణా అధికారి ఎస్టిపి రాఘవ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో రాజమండ్రి నుండి అమలాపురం వైపు ఉదయం 6:15 ,6-45,715,7-45 కు బస్సు వచ్చేదని ప్రస్తుతం ఉదయం 5:15, 5-45 , 6-15 700- 7-30 కి మార్చినట్లు ఆయన ఆ ప్రకటనలో తెలిపారు. రాజమండ్రి నుండి అమలాపురం వైపు వచ్చే రైల్వే ప్రయాణికులు దృష్టిలో పెట్టుకుని ఈ మార్పులు చేసినట్లు ఆయన తెలిపారు ఈ మార్పులు ఈనెల 31 నుండి అమలులోకి వస్తాయని రాఘవ కుమార్ స్పష్టం చేశారు.



## రౌతులపూడి మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా

**రౌతులపూడి (మనసులో మాట) అక్టోబర్ 29 :** ముంధా తుఫాను నేపథ్యంలో రౌతులపూడి మండలంలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రత్తిపాడు శాసనసభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా ప్రత్తిపాడు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త మేడిశెట్టి సూర్యకిరంతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా బంగారయ్యపేట శివారు ఉన్న వై ఆర్ సి కాలువను వరుపుల సత్యప్రభ పరిశీలించారు. అనంతరం రౌతులపూడి శివారు ఉన్న బ్రిడ్జి ను పరిశీలించారు తరువాత మల్లంపేట వై ఆర్ సి కాలువను, ములగపూడి లో వరద ప్రభావంతో పడిపోయిన ఇల్లును సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ తుఫాను కారణంగా గ్రామాల్లో ఉన్న ప్రజలు ఎవరూ ఇబ్బంది పడకుండా పటిష్ట చర్యలు అధికారులు చేపడుతున్నారని ఎవరికీ ఎటువంటి ఇబ్బంది లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కత్తిపూడి బుచ్చి సీతయ్యమ్మ సత్రం చైర్మన్ సోమా రౌతు చంద్రమౌళి, ప్రత్తిపాడు ఏఎంసీ చైర్మన్ బద్ది మణి రామారావు, రౌతులపూడి మండల తెలుగుదేశం నాయకులు పైల వేణుగోపాల్, ఇట్టంశెట్టిఅశోక్, తుని జోన్ ఆత్మ కమిటీ వైస్ చైర్మన్ కరణం సుబ్రహ్మణ్యం శంకవరం మండల జనసేన పార్టీ అధ్యక్షులు గాబు సుభాష్, రౌతులపూడి మండలం జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ సలీమ్, రౌతులపూడి జనసేన నాయకులు ఎన్. నాగు కె. నాగు, టీ. జయగంట, మల్లంపేట తెలుగుదేశం నాయకులు శ్రీరం రెడ్డి శ్రీనివాస్, బంగారు సోమినాయుడు, రౌతులపూడి పాల్గొన్నారు.

# కృష్ణానది లో చిక్కుకున్న వ్యక్తిని చాకచక్యంగా రక్షించిన రెవిన్యూ పోలీస్ శాఖ



**పల్నాడు అక్టోబర్ 29,(మనసులో మాట):** మొంథా తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పల్నాడు జిల్లా ఎస్పీ బి. కృష్ణారావు ఆదేశాల మేరకు, ప్రజల ప్రాణరక్షణ సమాజ శ్రేయస్సును ప్రధాన ధ్యేయంగా తీసుకుని జిల్లా వ్యాప్తంగా పోలీస్ అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తున్నారు.దీనిలో బాగంగా మంగళవారం కృష్ణా నదిలో చేపలు పట్టుకోడానికి పరసగాని శ్రీను,శ్రీరామ్ నగర్ కాలనీ, మేళ్లచెరువు మండలం, సూర్యాపేట జిల్లా, తెలంగాణ రాష్ట్రానికి చెందిన అతను మిషన్ బోటు వేసుకొని తోటి జాలర్లతో కలసి కృష్ణా నదిలోకి వెళ్ళడం జరిగింది. రాత్రి చేపల వేట ముగించుకొని తిరుగు ప్రయాణం లో తన బోటు మిషన్ చెడిపోవడం వలన దగ్గరలో ఉన్న చిన్న ఒడ్డు ప్రాంతానికి చేరుకున్నట్లు, తుఫాను తీవ్రత కారణంగా ఎటూ వెళ్లలేక దిక్కుతోచని స్థితిలో ఉన్నట్లు సమాచారం అందటంతో బుధవారం ఉదయం రెవిన్యూ పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాలతో బెల్లంకొండ ఎస్సై డి.ప్రవీణ్ కుమార్ కి రాబడిన సమాచారం మేరకు సత్తెనపల్లి డిఎస్పీ ఎం.హనుమంత రావు, పెదకూరపాడు సర్కిల్ సీఐ పి.సురేష్ పర్యవేక్షణలో వారి సిబ్బందితో కృష్ణానది నీటి ప్రవాహంలో చిక్కుకున్న వ్యక్తిని స్థానిక జాలర్ల సహాయంతో పరసగాని.శ్రీనును చాకచక్యంగా రక్షించి, తాసిల్దార్ డి.ప్రవీణ్ ,సమక్షంలో అతనిని సురక్షితంగా వారి బంధువులకు అప్పగించడం జరిగిందని ఎస్సై తెలిపారు. తుఫాను వంటి విపత్తు పరిస్థితుల్లో ప్రజల ప్రాణ రక్షణ కోసం పోలీసు సిబ్బంది చూపిన ధైర్యసాహసాలు ప్రశంసనీయమని పల్నాడు జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు పేర్కొన్నారు.

## బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే చర్యలు తప్పవు - ఎస్.ఐ రఘునాధరావు



**జగ్గంపేట (మనసులోమాట) అక్టోబరు 29..** బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని జగ్గంపేట ఎస్సై టి. రఘునాథరావు హెచ్చరించారు. బుధవారం రాత్రి ఎస్ఐ తన సిబ్బందితో జగ్గంపేట చైతన్య స్కూల్ సమీపంలోని గ్రౌండ్, డిగ్రీ కళాశాల,కాపు కళ్యాణ మండపం పరిసరాలలో ఖాళీ ప్రదేశాలలో బహిరంగ మద్యం సేవిస్తున్న పలువురుని అదుపులోకి తీసుకున్నారు.వీరిపై కేసుల నమోదు చేశారు. వీరిని రేపు ఉదయం కోర్టుకు హాజరు పరుస్తామన్నారు. బహిరంగ ప్రదేశాలలో నిషేధిత మత్తు పదార్థాలు,మద్యం వంటివి సేవిస్తే చట్ట ప్రకారం కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.



# స్కౌట్ మాస్టర్స్ ట్రైనింగ్ విజయవంతం

**కాకినాడ (మనసులో మాట), అక్టోబర్ 29:** పిఆర్ గవర్నమెంట్ కాలేజీ స్కౌట్ స్టూడెంట్స్ మాస్టర్స్ ట్రైనింగ్ క్యాంప్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సామాజిక సేవా స్పృహ, నాయకత్వ నైపుణ్యాల పెంపుదల లక్ష్యంగా ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న స్మార్ట్ మార్నింగ్ ట్రైనింగ్ ప్రోగ్రామ్లో భాగంగా కాకినాడలో ఈ శిక్షణ శిబిరం జరిగింది. విద్యార్థులకు సేవాతత్పరత, సమన్వయం, నాయకత్వం, పర్యావరణ పరిరక్షణ, ట్రాఫిక్ నియమాలు, శానిటేషన్ వంటి అంశాలపై ప్రాక్టికల్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ సెక్రటరీ ఎంవివి సత్యనారాయణ అన్నారు – "విద్యార్థులు సమాజంలో చైతన్యవంతులుగా మారి, సేవా భావంతో ముందుకు సాగితేనే దేశ అభివృద్ధి సాధ్యమవుతుంది" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్రాధికారి భాను మూర్తి , జిల్లా విద్యాశాఖాధికారి పి రమేష్, పలువురు ఉపాధ్యాయులు, విద్యావేత్తలు పాల్గొన్నారు. శిబిరం విజయవంతం కావడానికి విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్స్ ఆధ్వర్యంలో

# ఆహార కిట్‌లు పంపిణీ




**కాకినాడ (మనసులో మాట ), అక్టోబర్29:** మొంథా తుఫాను కారణంగా రోజువారీ పనులకు వెళ్లలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాల కోసం లయన్స్ క్లబ్స్ కాకినాడ, కాకినాడ ఎలైట్, కాకినాడ విజన్, కాకినాడ సఖి, కాకినాడ మైత్రి, కాకినాడ స్టార్స్, కాకినాడ ఫ్రెండ్స్, కాకినాడ మనం, కాకినాడ గోల్డెన్ జూబ్లీ, కాకినాడ స్పందన, పిఠాపురం సంయుక్తంగా 1 లక్ష రూపాయల విలువ చేసే 3,000 ఆహార కిట్లను తయారు చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథులుగా డాక్టర్ బాదం బాలకృష్ణ, ముంజులూరి విశ్వేశ్వరరావులు ప్రారంభించారు. ఒక్కో కిట్‌లో బిస్కెట్ ప్యాకెట్, బన్, జామ్, 500 మి.లీ. వాటర్ బాటిల్‌ను కలిపి సిద్ధం చేశారు. ఈ కిట్‌లను కాకినాడలోని ఏటిమొగ, పర్లోపేట, దుమ్ములపేట ప్రాంతాల్లో అందించారు. ఈ సందర్భంగా బాదం బాలకృష్ణ మాట్లాడుతూ "ప్రకృతి వైపరీత్యాల సమయంలో లయన్స్ క్లబ్బులు ఎల్లప్పుడూ ముందుంటాయని ఈ సేవా కార్యక్రమంలో భాగస్వామ్యమైన ప్రతి లయన్ సభ్యునికి నా హృదయపూర్వక అభినందనలు," అని అన్నారు. ఈ కార్యక్రమంలో రీజియన్ చైర్మన్ దేవత పుత్రరావు, అలాగే వివిధ క్లబ్బుల అధ్యక్షులు ఎస్ పాపారావు, శ్రీదేవి రెడ్డి, ధారా సునీత, ఆర్ వీణ, డి జ్యోతి, గ్రంధి సతీష్, డి వీరభద్రరావు, ఎంఎస్ఆర్వీ సత్యనారాయణ, జీవిఎల్ జగన్నాథరావు తదితరులు పాల్గొన్నారు.

## యానాంలో పర్యటించిన ఫైనాన్స్ సెక్రటరీ కృష్ణమోహన్



**యానాం(మనసులో మాట), అక్టోబరు 29:** పుదుచ్చేరి ఫైనాన్స్ సెక్రటరీ కృష్ణమోహన్ బుధవారం యానాం నియోజకవర్గం లో పర్యటించారు. మొంథా తుఫాన్ వల్ల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలను ఆయన స్థానిక ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్, సైక్లోన్ స్పెషలాఫీసర్ అమన్ శర్మ, పరిపాలన అధికారి అంకిత్ కుమార్ ఐఏఎస్ తో కలిసి పరిశీలించారు. కనకాల పేట, మెట్టకురు, దరియాలతిప్పలో పంట పొలాలను నీటి మునిగి ఉన్న వరి చేలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. స్థానిక ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ పుదుచ్చేరి నుండి విచ్చేసిన ఫైనాన్స్ సెక్రటరీకి రైతులు పడుతున్న ఇబ్బందుల గురించి వివరించారు. యానాం నియోజకవర్గంలో 50 శాతం పంట పొలాలు పడిపోయి, నీట మునిగి ఉండటాన్ని పరిశీలించారు. అగ్రికల్చర్ ఆఫీసర్ సి జోగిరాజు, ఖాన్ వ్యవసాయ పరిస్థితుల గురించి ఫైనాన్స్ సెక్రటరీకి వివరించారు. అనంతరం గిరియంపేట, సావిత్రి నగర్ ఫిషింగ్ హార్బర్ ప్రాంతాల్లో ఉన్న మత్స్యకారులతో మాట్లాడారు.బి ఈ సందర్భంగా మత్స్యకారులు తుఫాను వల్ల జీవనోపాధి కోల్పోయామని ఫైనాన్స్ సెక్రటరీకి విన్నవించారు. ఓల్డ్ రాజీవ్ నగర్ ,నది పరివాహక ప్రాంతలను పెర్రీ రోడ్డుని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ డిప్యూటీ తాసిల్దార్ జ్యోతి వెంకటేశ్వరరావు, ఎస్పీ వరదరాజన్, ఎస్సై పునీత్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులకు ఫ్రూట్స్ బ్రెడ్ అందజేసిన గుంజ గంగారావు



**పల్నాడు (మనసులో మాట) అక్టోబర్ 29 :** వృద్ధులకు ఫ్రూట్స్ బ్రెడ్ ను టిడిపి బెల్లంకొండ మండల బీసీ సెల్ అధ్యక్షుడు గుంజ గంగారావు అందజేశారు. బెల్లంకొండ మండలంలోని చంద్రాజుపాలెం గ్రామంలో పెదకూరపాడు శాసన సభ్యులు భాష్యం ప్రవీణ్ ఆదేశాల మేరకు మొంథా తుఫాన్ తో నిస్సహాయ స్థితిలో ఉన్న వృద్ధులకు ఫ్రూట్స్ బ్రెడ్ ను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొంథా తుఫాను రాష్ట్రాన్ని అతలాకుతలం చేయడంతో సముద్ర తీర పరివాహ ప్రాంతాల్లో తీవ్ర ఆస్తి నష్టం కలగజేసిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలతో అధికార యంత్రాంగం తో 24 గంటలు పని చేయించి ఎలాంటి ప్రాణహాని జరగకుండా చర్యలు చేపట్టడం ఎంతో గర్వకారణం అన్నారు. తుఫాను కారణంగా నిస్సహాయ స్థితిలో ఉన్న వృద్ధులకు నా వంతు సహాయాన్ని అందించడం నా పూర్వజన్మ సుకృతం అన్నారు.

# జిల్లాను కుదిపేసిన తుపాను

- ఉప్పాడ తీర ప్రాంతం లో ఇళ్లల్లోకి వచ్చిన సముద్రపు నీరు
- 17 వేల హెక్టార్ లో వరి నష్టం అంచనా వేసిన అధికారులు
- 686 హెక్టర్ లో అరటి, బొప్పాయి, కూరగాయలు నష్టం వాటిల్లినట్లు అంచనా వేసిన అధికారులు.
- నేటి నుంచి ఎదవిధిగా తీచుకొనున్న పాఠశాలలు
- ఆస్థి, ప్రాణ నష్టాలపై కొద్ది రోజుల్లో పూర్తి నివేదిక

**కాకినాడ (మనసులో మాట) అక్టోబర్ 29 :** తుఫాను తీరం దాటింది.. జిల్లా యంత్రాంగం ఊపిరి పీల్చుకుంది. గత రెండు రోజులుగా కంటిమీద కునుకు లేకుండా చేసింది. మంగళవారం ఒకరోజు వాతావరణంలో జరిగిన మార్పులు పెను నష్టాన్ని మిగిల్చాయి. ప్రాణ, ఆస్థి నష్టాల నివేదికలు రావడానికి మరి కొద్ది పట్టే అవకాశం ఉన్న సమయం లో మరో ప్రక్కన ఇతర శాఖధికారులు తమ పరిధి లో ఏర్పడిన నష్టాన్ని ఇప్పటికే అంచనా వేశారు. ఉప్పాడ సముద్రం 100 మీటర్ల మేరకు బయటకు వచ్చింది. సముద్రం అనుకుని ఉన్న ఇళ్ళు కొన్ని కూలిపోగా మరికొన్ని ఇళ్ళు నివసించేందుకు వీలు లేకుండా తయారయ్యాయి. సముద్రపు నీరు బీచ్ రోడ్ ను తాకడంతో బీచ్ రోడ్డు పూర్తిగా ధ్వంసం అయింది. ఇళ్లల్లోకి నీరు చొచ్చుకు రావడంతో ఉప్పాడ, సుబ్బంపేట, మాయ పట్నం, ఉప్పాడ సమీపంలోని పలు గ్రామాలు తీవ్ర నష్టాన్ని చవిచూశాయి. ముందుగానే అధి కారులు పునరావాస కేంద్రాలకు మత్స్యకా రులను తరలించినప్పటికీ, ఇళ్లలో ఉన్న సామగ్రి ఉప్పునీరికి పాడయింది. కెరటాలు ఉవ్వెత్తును ఎగిసిపడడంతో బీచ్ రోడ్డుఉవ్వెత్తున ఎగిసి పడుతున్న కెరటాలు రాకుండా స్థానిక యువత రాళ్లు అడ్డుపెట్టి గ్రామాలలోకి నీరు రాకుండా చేసే ప్రయత్నాలు ఫలించలేదు. పెనుగాలు లకు ఎక్కడికక్కడ చెట్లు నేల కూలి తీవ్ర నష్టం ఏర్పడింది. మరో ప్రక్కన ఈదురు గాలులకు జిల్లాలో 19వేల హెక్టర్ లకు పైగా వరి పంట నెలకొరగగా, మరో ప్రక్కన 680 హెక్టర్ లో అరటి, బొప్పాయి, కూరగాయల నష్టాన్ని అంచనా వేసినట్లు అధికారులు తెలిపారు. మరో ప్రక్కన విధ్యుత్ శాఖ, రహదారుల, నష్టాన్ని అంచనా నీవేదిక మరి కొద్ది రోజుల్లో పూర్తి స్థాయిలో అంచనా వేసే అవకాశం ఉందన్నారు. నేటి నుంచి తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో నివాసం ఉండే ప్రజలకు ప్రభుత్వం నుంచి నిత్యావసర సరుకులు అందజేయనున్నారు. నేటి నుంచి ఎదవిధిగా పాఠశాలలు తెరుచుకొనున్నాయి.





## బిజెపి ఆధ్వర్యంలో ఎస్టి కాలనీలో నిర్వాసితులకు పౌష్టికాహార పంపిణీ

**పల్నాడు, అక్టోబర్ 29,(మనసులో మాట):** మొంథా తుఫానుతో జిడ్డు కాలనీ శాంతినగర్ కాలనీవాసులను స్థానిక ఎస్టీ కాలనీలో ఉన్న మున్సిపల్ హైస్కూలు పునరావాస కేంద్రంలో ఉన్న నిర్వాసితులకు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల పౌష్టిక ఆహార పంపిణీ చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల, చిలకలూరిపేట మున్సిపల్ కమిషనర్ పి శ్రీహరి బాబు, స్థానిక మండల రెవెన్యూ అధికారి షేక్ మహమ్మద్ హుస్సేన్ స్థానిక ప్రభుత్వ అధికారుల సమక్షంలో కాలనీవాసులకు పౌష్టిక ఆహారం పంపిణీ చేశారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆపత్కాల సమయంలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించి కాలనీవాసులకు చేదోడుగా ఉండటం మంచి పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు పల్నాడు జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు నెల్లూరి ఈశ్వర్ రంజిత్, పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల శివ నాగేశ్వరరావు, బిజెపి యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పులిగుజ్జు మహేష్, చిలకలూరిపేట పట్టణ అధ్యక్షులు కోటా పవన్ కుమార్ గాంధీ, పట్టణ ప్రధాన కార్యదర్శి సింగిరేసు పోలయ్య, యువ మోర్చా నాయకులు మందడి ఫణి, ఏనుగంటి నరేష్ మద్దిరాల, బిజెపి నాయకులు షేక్ చినబాబు, సుభాని, చిలకలూరిపేట మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ సుభాని, పిరమలై కల్లార్, రాష్ట్ర సహాయ కార్యదర్శి నటరాజన్, వెంకటేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఢిల్లీ సైన్స్ టూర్ కి ఎంపికైన ఇద్దరు విద్యార్థులు

**నవంబరు 6 నుంచి 8వ తేదీ వరకు ఢిల్లీ టూర్**



కందుల జెస్సీ



గంటా యశస్విని

**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 29:** ఏపీ సైన్స్ సిటీ సహకారంతో సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు నిర్వహిస్తున్న ఢిల్లీ 'సైన్స్ ఎక్స్పోజర్, ఎడ్యుకేషనల్ టూర్' కు జిల్లా నుండి ఇద్దరు విద్యార్థినులు ఎంపికైనట్టు జిల్లా సైన్స్ ఆఫీసర్ జీ శ్రీనివాస నెహ్రూ తెలిపారు. నవంబరు 6 నుంచి 8వ తేదీ వరకు ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. కొవ్వూరు మండలం ఐ పంగిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని గంటా యశస్విని, ధవళేశ్వరం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని కందుల జెస్సీ ఈ దిల్లీ టూర్ కి ఎంపిక అయ్యారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాకు ఇద్దరు చొప్పున మొత్తం 52 మంది విద్యార్థులు ఈ టూర్ లో పాల్గొంటారని నెహ్రూ తెలిపారు. విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆవిష్కరణలను పెంపొందించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు, ఈ టూర్లో విద్యార్థులు రష్యన్ సెంటర్ ఆఫ్ సైన్స్, కల్చర్, నేషనల్ సైన్స్ మ్యూజియం, నెహ్రూ ప్లానిటోరియం లాంటి ప్రఖ్యాత సైన్స్ సంస్థలను సందర్శిస్తారని నెహ్రూ తెలిపారు. ఎంపికైన ఈ ఇద్దరు విద్యార్థినులను జిల్లా విద్యాశాఖాధికారి కంది వాసుదేవరావు, సమగ్ర శిక్ష ఎడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఎస్ సుభాషిణి అభినందించారు.

## సమర్థవంతంగా విపత్తును ఎదుర్కొన్నాం

- సమన్వయంతో తుపాను సహాయ పునరావాస చర్యలు చేపట్టాం
- కూటమి నాయకులకు, అధికారులకు అభినందనలు - వైసీపీ నాయకులు చిల్లర చేష్టలు మానుకోవాలి
- గతంలో జగన్ పాలనలో అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకు పోయింది
- కోటిలింగాలపేటలోని మత్స్యకారులకు భవానీ ఛారిటబుల్ ట్రస్టు ద్వారా సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ వితరణ




**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 29:** మొంథా తుపాను వల్ల ప్రజలకు ఇబ్బంది కలగకుండా సహాయ పునరావాస చర్యలు సకాలంలో చేపట్టడంతో పాటు ప్రాణ నష్టం, ఆస్తి నష్టం లేకుండా చూడగలిగామని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) చెప్పారు. దీని కోసం గత 36 గంటలుగా తనతో పాటు కష్టపడి తిరుగుతున్న టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి కుటుంబ సభ్యులకు అభినందనలు తెలియజేస్తున్నానని, అలాగే సమన్వయంతో పనిచేసి ఎప్పటికప్పుడు సహాయ చర్యలు చేపట్టిన అన్ని శాఖల అధికార యంత్రాంగానికి ఎమ్మెల్యే వాసు అభినందనలు తెలిపారు. బుధవారం కోటిలింగాల పేటలోని 100 మత్స్యకార కుటుంబాలకు భవానీ ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో పది కిలోల బియ్యం, కిలో కందిపప్పు, పంచదార, లీటర్ పామాయిల్ ప్యాకెట్లను ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసు మీడియాతో మాట్లాడుతూ తుపాను తాకిడికి నగరంలో కూలిన చెట్లను ఎప్పటికప్పుడు తొలగించి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చేయగలిగామని చెప్పారు. ఎంతో దూరదృష్టితో, అవగాహనతో కూటమి నాయకులు సమర్థవంతంగా పనిచేశారని చెప్పారు. తాను సుమారు 10 గంటలపాటు కమాండ్ కంట్రోలు రూములో ఉండి పరిస్థితిని పర్యవేక్షించినట్లు ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చెప్పారు. అధికారులు పది టీములుగా ఎంతో సమన్వయంతో పని చేశారని కొనియాడారు. ఎక్కడా ప్రజలు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చేయగలిగామని అన్నారు. తాము ఇంత కష్టపడి పని చేస్తుంటే వైసీపీ నాయకులు చిల్లర రాజకీయాలు చేస్తున్నారని, రాజమండ్రిలో ఒక చెట్టు ఊగడంలేదని, ఆకు కదలడం లేదని ఇక్కడ తుపాను ప్రభావం లేదని సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారని ఆయన మండిపడ్డారు. 2021 నవంబరు 19న తుపాను వస్తే అప్పుడు నాటి సీఎం జగన్, జలవనరుల శాఖ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ ఎలాంటి ముందస్తు చర్యలు తీసుకోకుండా తడిగుడ్డ వేసుకుని ఇంట్లో పడుకున్నారని దాంతో కడప జిల్లాలోని అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకు పోయిందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ గుర్తు చేశారు. అలాంటి నాయకుడు నడిపే పార్టీలో ముందు చూపులేని ఇలాంటి చిల్లర చేష్టలు చేసే నాయకులు ఉన్నారని ఆయన విమర్శించారు. కోవిడ్ సమయంలో కూడా జగన్ పారాసిటమాల్ టాబ్లెట్ వేసుకుంటే సరిపోతుందని బాధ్యత లేకుండా మాట్లాడారని, నాడు ఎంతోమంది కరోనాతో ప్రాణాలు కోల్పోయారని, కుటుంబ పెద్దలను పోగొట్టుకుని ఎంతోమంది అల్లాడారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు వివరించారు. అదే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉంటే ముందస్తు జాగ్రత్తలు తీసుకునేవారని అన్నారు. చంద్రబాబు ఎప్పుడూ పక్కా ప్రణాళికతో ముందు జాగ్రత్తలు తీసుకునేవారని, ఇప్పుడు మొంథా తుపాను వల్ల ముందస్తు సహాయ పునరావాస చర్యలు చేపట్టారని, ఎమ్మెల్యేలు, మంత్రులు, కూటమి నాయకులు కూడా ఎక్కడికక్కడ సహాయ పునరావాస కార్యక్రమాలు చేపట్టారని ఆయన చెప్పారు. నాయకుడంటే ఇలా ఉండాలి, పాలన అంటే ఇదని అన్నారు.

ప్రతిపక్ష హోదా కావాలని గగ్గోలు పెట్టడం కాదు. చంద్రబాబు నాయుడిలా ప్రకృతి వైపరీత్యాలు, విపత్కర పరిస్థితులు నెలకొన్నప్పుడు ప్రజల ప్రాణాలకు, ఆస్తికి నష్టం కలగకుండా చేయగలగాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ హితవు పలికారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## నిండుకుండలా ఏలేరు జలాశయం

**ఏలేరు జలాశయాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే సత్యప్రభతో కలిసి రాజ్యసభ ఎంపీ సానా సతీష్**



**ఏలేశ్వరం మనసులో మాట అక్టోబర్ 29..** మొంథా తుఫాను ప్రభావంతో నిండుకుండలా మారిన కాకినాడ జిల్లా ఏలేశ్వరంలో ఉన్న ఏలేరు రిజర్వాయర్ ప్రాజెక్ట్ ని ,అప్పన్నపాలెం బ్రిడ్జిని రాజ్యసభ ఎంపీ సానా సతీష్ బాబు స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్, ఏలేరు ప్రాజెక్ట్ చైర్మన్ బస్వా వీరబాబు,మాజీ జడ్పీ ప్రతిపక్ష నేత తోట నవీన్,సంబంధిత అధికారులతో కలిసిబుధవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన ఎంపీ సానా సతీష్ మీడియాతో మాట్లాడుతూ ఏలేరు జలాశయం దిగువన ఉన్న ముంపు ప్రాంతాలకు శాశ్వత పరిష్కారం దిశగా కృషి చేస్తామని అన్నారు. తుఫాన్ సందర్భంగా సహాయక చర్యలు చేపట్టి సమర్థవంతంగా పని చేసిన అధికారులని,సిబ్బందిని ఎంపీ సానా సతీష్ అభినందించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకెళ్ళి ఏలేరు ఆధునీకరణ పరిష్కారం దిశగా పనిచేస్తామని అన్నారు. అలాగే అప్పన్నపాలెం బ్రిడ్జి కూలిపోవటం వల్ల అప్పనపాలెం, జగ్గంపేట, ఇర్రిపాక, మామిడాడ తదితర గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయని స్థానికులు తెలియజేయడంతో పంచాయతీ రాజ్ శాఖ రూ.14 కోట్ల అంచనా వ్యయంతో వంతెన పునరుద్ధరణ ప్రతిపాదనలను సిద్ధం చేసిందని,ప్రభుత్వం నుండి త్వరితగతిన అనుమతులు రప్పించి బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా శివ,జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి బాబీ,మండల పార్టీ అధ్యక్షుడు జ్యోతుల పెదబాబు,నగర పంచాయతీ చైర్మన్ అలమండ సత్యవతి చలమయ్య, సీనియర్ నాయకుడు పర్వత సురేష్, కిర్లంపూడి ఎంపీపీ తోట రవి,కౌన్సిలర్లు బొద్దిరెడ్డి గోపి,మూది నారాయణస్వామి,కోణాల వెంకటరమణ,ఎండగుడి నాగబాబు,కూటమి నాయకులు భూపాలపట్నం ప్రసాద్,అంబటి బుజ్జి,వెలుగుల నాని,చిక్కాల లక్ష్మణరావు,కరణం సుబ్రహ్మణ్యం, జిగటాపు సూరిబాబు నూకతాటి ఈశ్వరుడు,పలివెల శ్రీనివాస్,సూతి ప్రభాకర్,రుచి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సమాచార సాధనలో ఇంటర్నెట్ కీలకం

**విశ్రాంతి ఉపాధ్యాయుడు నిమ్మకాయల వెంకటేశ్వరరావు**



**కాకినాడ (మనసులో మాట) అక్టోబర్ 29..** మానవ చరిత్రలో కీలకమైన ఆవిష్కరణగా గుర్తింపు పొందిన ఇంటర్నెట్ సమాచారాన్ని పంచుకోవడంలో ముఖ్యమైన సాధనంగా పరిణామం చెందిందని విశ్రాంతి ఉపాధ్యాయులు నిమ్మకాయల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఇంటర్నెట్ దినోత్సవం పురస్కరించుకుని జరిగిన అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. 1969 అక్టోబర్ 29న మొదటి ఎలక్ట్రానిక్ సందేశం ఒక కంప్యూటర్ నుండి మరొక కంప్యూటర్ కు బదిలీ కావడంతో దాని గుర్తుగా ప్రతి ఏటా అక్టోబర్ 29న అంతర్జాతీయ ఇంటర్నెట్ దినోత్సవంగా జరుపుకుంటామన్నారు. ఇంటర్నెట్ చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రజలందరినీ కలిపిందన్నారు. ఎటువంటి సమాచారాన్ని అయినా తక్షణమే అందుకునేలా చేసిందన్నారు. వివిధ రంగాలలో ఎన్నో ఆవిష్కరణలకు నాంది పలికిందన్నారు. గ్లోబల్ నెట్వర్క్ అభివృద్ధికి ఇంటర్నెట్ పునాది వేసిందని వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అడ్డాల సత్యనారాయణ, అడబాల రత్న ప్రసాద్, సత్యనారాయణ చౌదరి తదితరులు పాల్గొన్నారు.


## ఎంపీ తీరుతో రోడ్డుపై బైఠాయించిన మత్స్యకారులు

**సమస్యలు చెప్పుకోవడానికి ఆగమంటే నమస్కారం పెట్టుకుంటూ వెళ్లిపోయారని ఆవేదన వ్యక్తం చేసిన మత్స్యకారులు..**



**పిఠాపురం (మనసులో మాట) అక్టోబరు 29:** జనసేన ఎంపీ తంగేళ్ల ఉదయ శ్రీనివాస్ తీరుపై మత్స్యకారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు, తుఫాను సహాయక పరిస్థితుల నేపథ్యంలో ఎంపీ తంగేళ్ల ఉదయ శ్రీనివాస్ బుధవారం ఉప్పాడ లో పర్యటించారు, ఉప్పాడలో పర్యటన చేపడుతున్న జనసేన ఎంపీ ఉదయ శ్రీనివాస్ ను కలిసి తమ సమస్యలను చెప్పుకునేందుకు ప్రయత్నించగా ఆగకుండా వెళ్లిపోయారని మత్స్యకారులంతా రోడ్డుపై బైఠాయించారు, నమస్కారం పెట్టుకుంటూ వెళ్లిపోయారని ఉప్పాడ గ్రామంలోని నాయకర్ కాలనీకి చెందిన మత్స్యకారులు ఎంపి తీరును నిరసిస్తూ రోడ్డుపై బైఠాయించి నిరసన తెలియజేశారు, ఎంపీ ఉదయ శ్రీనివాస్ కారు ఆపకుండా వెళ్లిపోవడంపై మత్స్యకారులు మండిపడుతూ ఓట్లు అవసరం ఉన్నప్పుడు మాత్రమే మేము కావాలా, కష్ట సమయంలో మాకు అండగా ఉండాల్సిన నాయకులు కనీసం వ ట్టిం చు కో కుం డా వె ళ్ళి పో తు న్నా రం టూ మత్స్యకారులు అసహనం వ్యక్తం చేశారు, పలువురు మహిళలు మాట్లాడుతూ ఎంపీ ఉదయ శ్రీనివాస్ వచ్చారని తమ సమస్యలు చెప్పుకునేందుకు చాలా సమయం వేచి చూసామని కనీసం పట్టించుకోకుండా వెళ్లిపోయారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. తామంతా ఏ పార్టీకి చెందిన వారిని కాదన్నారు, తుఫాను వల్ల తమ కాలనీ లో పరిస్థితి అద్వానంగా మారిందని సహాయక చర్యలు కోసం ఎంపీని కోరేందుకు వచ్చామని మత్స్యకారులు తెలిపారు,

## ముమ్మిడివరం విద్యుత్ కార్యాలయాన్ని పరిశీలించిన సీఎండీ పృథ్వీ తేజ్




**ముమ్మిడివరం (మనసులో మాట ) అక్టోబరు 29:** తుఫాన్ కారణం గా ఏర్పడిన విద్యుత్ అంతరాయాన్ని యుద్ధ ప్రాతి పదికన పునరుద్ధరణ చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్టు విద్యుత్ శాఖ సీఎండీ పృథ్వీ తేజ్ తెలిపారు. బుధవారం ముమ్మిడివరం విద్యుత్ సబ్ డివిజన్ కార్యాలయాన్ని పరిశీలించారు. క్రాప చింతలపూడి లో విరిగిన విద్యుత్ స్థంబాలను పరిశీలించి తక్షణమే వాటి స్థానం లో కొత్త స్థంబాలను ఏర్పాటు చేసి వెంటనే విద్యుత్ ను పునరుద్ధరించాలని అధికారులకు ఆదేశించారు. మండలం లో ఎన్ని విద్యుత్ స్థంభాలు, ట్రాన్స్ ఫార్మర్లు కు నష్టం జరిగింది. ఎన్ని చోట్ల విద్యుత్ కీ అంతరాయం ఏర్పడింది అనే విషయాలను ముమ్మిడివరం ఏడిఈ శ్రీనివాస్ ని అడిగి తెలుసుకున్నారు. కర్నూల్ నుండి వొచ్చిన విద్యుత్ సిబ్బందితో త్వరితగతిన పనులు పూర్తి చేసి విద్యుత్ సరఫరా త్వరగా ఇవ్వాలని సూచించారు. ఈయన వెంటనే కర్నూల్ టౌన్ ఏడిఈ కే. నాగప్రసాద్, ముమ్మిడివరం జె ఈ శివశంకర్ లతో పాటు సిబ్బంది ఉన్నారు

## దుర్గాడలో రైతులను పరామర్శించిన వంగా గీతా

**బాధిత రైతులకు తక్షణ నష్టపరిహారం అందించాలంటూ అధికారులకు విజ్ఞప్తి**



**గొల్లప్రోలు(మనసులో మాట)అక్టోబరు 29:** మొందా తుఫాన్ కారణంగా పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు మండలం పరిధి దుర్గాడ గ్రామంలో తుఫాన్ తీవ్రతకు తీవ్రంగా నష్టపోయిన బొప్పాయి, అరటి, కూరగాయ పంటలు, బంతి తోటల మరియు పత్తి పంటలు మరియు ఇతర రైతులను పిఠాపురం వైఎస్ఆర్సీపీ ఇన్చార్జ్ వంగా గీతా విశ్వనాథ్ పరామర్శించి, పంటల నష్టం పై సమాచారం అడిగి తెలుసుకున్నారు. వైస్సార్సీపీ ఇంచార్జ్ వంగా గీతా విశ్వనాద్ మాట్లాడుతూ.... భాధిత రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం గుర్తించి, తక్షణమే నష్టపరిహారం అందజేయాలి అని అధికారులకు విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా రైతులు దేశానికి వెన్నుముక అన్ని వారిని నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే ఆర్థిక సహాయం చేసి వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ రైతులు పాల్గొన్నారు.





# ఉప్పాడ లో తుపాను విలయం కకావికలమైన జనావాసాలు

- తుఫాను బీభత్సంతో అల్లకల్లోలమైన జనజీవనం
- భారీ అలల తాకిడికి కోనపాపపేట తీరంలో రెండు ముక్కలైన బోటు
- నేల కూలిన భారీ వృక్షాలు, విద్యుత్ స్తంభాలు.






**పిఠాపురం (మనసులో మాట) అక్టోబరు 29:** పిఠాపురం నియోజకవర్గం యు కొత్తపల్లి మండలం వ్యాప్తంగా గత మూడు రోజులుగా మొంథా తుఫాను సృష్టించిన బీభత్సానికి జనజీవనం స్తంభించింది, మంగళవారం రాత్రి తుఫాను తీరం దాటే సమయంలో వీచిన భారీ ఈదురు గాలులకు పలుచోట్ల వృక్షాలు నేలకోరిగాయి, ఉప్పాడ సముద్ర తీర ప్రాంతంలో భారీ అలలు ఎగసిపడటంతో సముద్ర కోతకు గురై పలు నివాసాలు పాక్షికంగా ధ్వంసం అయ్యాయి, ఉప్పాడ మూలపేట గ్రామాలలో చెట్లు కూలి విద్యుత్ స్తంభాలపై పడడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది, ఉప్పాడ పెరమాళ్లపురం మార్గంలో మూలపేట అమీనాబాద్ రహదారులపై భారీ వృక్షాలు రోడ్లపై పడడంతో బుధవారం ట్రాఫిక్ కి తీవ్ర అంతరాయం ఏర్పడింది, కాకినాడ ఉప్పాడ బీచ్ రోడ్ లో అలల తాకిడికి సముద్ర తీర రక్షణకు ఏర్పాటుచేసిన రాళ్లు ఎగిరి పడడంతో రహదారి చిత్రమైంది, తీరం దాటే సమయంలో భారీ అలల దాటికి ఒక బోటు రెండు ముక్కలైందని మత్స్యకారులు తెలియజేశారు, ఉప్పాడ, మూలపేట, అమీనాబాద్ కోనపాపపేట , తదితర ప్రాంతాల ప్రజలంతా రెండు రోజుల నుండి విద్యుత్ సరఫరా లేకపోవడం వలన అనేక ఇబ్బందులు పడుతున్నారు, తుఫాను హెచ్చరికల నేపథ్యంలో సోమవారం నుండి పునరావస కేంద్రాలలో తలదాచుకున్న ప్రజలంతా తిరిగి వారి ఇళ్లకు బుధవారం చేరుకున్నారు , తుఫాను ప్రభావంతో పలువురు గృహాలు పాక్షికంగా దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు, రోడ్లపై పడిన భారీ వృక్షాలను అధికారులు తరలిస్తున్నారు, అనేకచోట్ల విరిగిపోయిన విద్యుత్ స్తంభాల స్థానంలో కొత్త వాటిని ఏర్పాటు చేస్తున్నారు, పోలీస్, రెవెన్యూ విద్యుత్ అగ్నిమాపక శాఖల అధికారులు అంతా తుఫాను సహాయక చర్యల్లో బుధవారం కూడా చురుగ్గా పాల్గొన్నారు, తుఫాను తీరం దాటడంతో అలల ఉధృతి తగ్గి సముద్రం సాధారణ స్థాయికి వచ్చేంతవరకు అక్కడ సహాయక చర్యలు కొనసాగుతాయని అలాగే ప్రభుత్వం నుండి తుఫాను బాధితులకు అవసరమైన అన్ని సహాయాలను ఉన్నామని అధికారులు తెలియజేశారు.



# మహాసంస్థానంలో సప్తనది జలాభిషేక మహోత్సవములు





**పిఠాపురం, (మనసులో మాట) అక్టోబరు 29..** పిఠాపురం పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీపాద శ్రీ వల్లభ మహా సంస్థానం నందు శ్రీపాద శ్రీ వల్లభ స్వామి వారి పాధికులకు సప్తనది జలాభిషేకం మహోత్సవములు ఘనంగా జరుగుతున్నవి, పూజ గురువులు శ్రీశ్రీశ్రీ సజ్జనగడ రామస్వామి 101వ జయంతి మహోత్సవాలను పురస్కరించుకుని ఈ ఉత్సవాలు చేస్తున్నట్లు ఆలయ ఈవో ఆర్ సౌజన్య ప్రభాకరన్ తెలిపారు , ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అక్టోబర్ 29వ తేదీ నుండి మూడు రోజులపాటు ఉత్సవాలు జరుగుతాయని భక్తులంతా పాల్గొని దత్తాత్రేయ స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరుతున్నట్లు తెలిపారు, బుధవారం మొదటి రోజు ఉత్సవాలలో భాగంగా మహాగణపతి పూజ పుణ్యాహావచనము, ఋత్విక్ వరణ శ్రీపాద శ్రీ వల్లభ స్వామివారికి శ్రీ దత్తాత్రేయ మూల మంత్ర పాశుపతాభిషేకం మరియు పూజనీరాజన మంత్రపుష్పం అగ్ని ప్రతిష్టాపన,శ్రీ లక్ష్మీ గణపతి రుద్రహోమము, శ్రీ దత్త మూలమంత్ర హోమము, నీరాజనం మంత్రపుష్పము మరియు చతుర్వేద స్వస్తి వంటి హోమాలు, కైంకర్యాలు నిర్వహించినట్లు ఆలయ వేద పండితులు తెలియజేశారు. ఈ కార్యక్రమాలలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## తుపాన్ ధాటికి విరిగిన చెట్లు, విద్యుత్ స్తంభాలు

# యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టిన విద్యుత్ శాఖ అధికారులు



**గొల్లప్రోలు (మనసులో మాట) అక్టోబరు 29:** మొందా తుఫాన్ ప్రభావంతో గొల్లప్రోలు మండల పరిధిలోని పలు గ్రామాలు తీవ్రమైన గాలులు, వర్షాల బీభత్సానికి గురయ్యాయి. తీవ్ర మైన గాలుల ధాటికి చెట్లు కూలిపోవడం, విద్యుత్ స్తంభాలు విరగడం, తారలు తెగిపోవడం వలన అనేక ప్రాంతాల్లో మంగళవారం నుంచి విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడింది.స్థానిక విద్యుత్ శాఖ అధికారులు తక్షణమే యుద్ధ ప్రాతిపదికన చర్యలు ప్రారంభించారు. బలమైన గాలుల మధ్యనే సిబ్బంది తీవ్ర శ్రమతో రాత్రింబవళ్లు పని చేసి, చెట్లు తొలగించి విద్యుత్ లైన్లను పునరుద్ధరించే పనులు చేపట్టారు.గొల్లప్రోలు మండలం లోని గొల్లప్రోలు, చేబ్రోలు, మల్లవరం,తాడిపర్తి,చిన్న జగ్గంపేట తదితర గ్రామాల్లో పలు చోట్ల లైన్లు తెగిపోవడంతో వెంటనే మరమ్మత్తు బృందాలను పంపినట్లు ఎలక్ట్రికల్ ఎఇ రామచంద్రరావు తెలిపారు. విద్యుత్ శాఖ సిబ్బందికి స్థానిక ప్రజలు, గ్రామ పంచాయతీ సిబ్బంది సహకరించారని తెలిపారు. ప్రమాదాల నివారణకు జాగ్రత్త చర్యలు తీసుకుంటూ, పూర్తిగా విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు కృషి చేశామని తెలిపారు. తుఫాన్ ప్రభావం కారణంగా భారీ నష్టం సంభవించినా, విద్యుత్ సరఫరాను వీలైనంత త్వరగా పునరుద్ధరించేందుకు రాత్రింబవళ్లు శ్రమించామని తెలిపారు. ప్రజలు సహనంతో వ్యవహరించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ ఏఈ రామచంద్ర రావు, ఎల్ ఐ విశ్వేశ్వరరావు, లైన్ మెన్ ఎన్. శివ, ఎస్పీడీసీఎల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పొలాల్లో వరద నీళ్లతో.. రైతులకు కన్నీళ్లు..





**పిఠాపురం (మనసులో మాట) అక్టోబరు 29..** మొంథా తుఫాను కారణంగా పిఠాపురం నియోజకవర్గంలో వీచిన అధిక గాలుల వలన వరి పంట తీవ్రంగా ధ్వంసం అయ్యింది, ఏపుగా ఎదిగిన వరి కంకులు ఈదురు గాలులు దాటికి నేల వారాయి, పలుచోట్ల వరి పంట పొలాల్లోకి నీరు చేరి పాక్షికంగా మునిగిన వైనం, పిఠాపురం మండలం లో సుమారు 700 ఎకరాలు యు కొత్తపల్లి మండలం లో 1200 ఎకరాలలో వరి పంట నేలకొరగడం మరియు నీట మునగడం వల్ల తీవ్ర నష్టం కలిగినట్లు పిఠాపురం సహాయ వ్యవసాయ సంచాలకులు పి స్వాతి తెలియజేశారు. బుధవారం వ్యవసాయ శాఖ అధికారులు దెబ్బతిన్న పంటలను పరిశీలించి,పంట నష్ట తీవ్రత తగ్గించుకునేందుకు రైతులకు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా వరి పొలాలు పాలు పోసుకునే దశ నుండి గింజ గట్టిపడే దశ వరకు ఉన్నదిని సస్యరక్షణ చర్యలు తీసుకొనవలెను. మాను పండు తెగులు లేదా పొడ తెగులు రాకుండా వర్షం తగ్గిన తర్వాత ఎకరాకు 400 మిల్లీలీటర్లు హెక్సాకోనజోల్ లేదా 200 మిల్లీ లీటర్ల ప్రోఫికోనజోల్ 200 లీటర్లు నీటిలో కలిపి చేను మొదటి తడిసేటట్లు పిచికారి చేసుకోవాలని సూచించారు. మొక్కజోన్న కంకి పక్వానికి వచ్చిన వాటిని వెంటనే పంట కోసి బయటికి పంపించవలెను. లేత తోటలకు , అపరాలు పంటకు నత్రజని ఎరువును 15 కేజీలు మరియు పోటాస్ 15 కేజీలు కలిపి బూస్టర్ డోసుగా వేసుకోవాలని సూచించారు.

# ప్రమాదం అంచులలో విద్యుత్ స్తంభం

- తుపాన్ ప్రభావంతో ప్రమాదం జరగవచ్చు
- విద్యుత్ శాఖ స్పందించాలి
- ఆర్టిఐ జిల్లా కన్వీనర్ హరినాథ్



**ఎటపాక, ( మనసులో మాట) అక్టోబరు 29:** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం లక్ష్మీపురం పంచాయతీ పరిధి లోని పట్టుచీర గ్రామంలో రహదారి పక్కన విద్యుత్ స్తంభం పూర్తిగా శిథిలవస్థకు చేరింది. అల్లూరి సీతారామరాజు జిల్లా ఆర్టిఐ కన్వీనర్ దేగల హరినాథ్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామస్తుడు మడమి జోగయ్య ఇంటి వద్ద కరెంటు ఇనప స్తంభం శిథిలవస్థకు చేరుకుందని ఏ నిమిషమైనా మెంత తుఫాను గాలులకు విరిగిపడి పోయే అవకాశం ఉందని అలాగే చుట్టుపక్కల ఇల్లులు ఉన్నాయని ఏదైనా ప్రమాదం జరిగి ప్రాణనష్టం జరిగే అవకాశం ఉందని తక్షణమే సంబంధిత విద్యుత్ శాఖ సిబ్బంది ఇనుప స్తంభాన్ని తొలగించి కొత్త స్తంభాన్ని ఏర్పాటు చేయాలని చింతూరు విద్యుత్ శాఖ ఏ డి ఏ తక్షణమే స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని అల్లూరి సీతారామరాజు జిల్లా ఆర్టిఐ కన్వీనర్ దేగల హరినాథ్ తెలిపారు.

## మున్సిపల్ మేనేజర్ తీరుపై

# మండిపడ్డ కౌన్సిల్ సభ్యులు

- మున్సిపల్ మేనేజర్ సచివాలయ ఉద్యోగులను వేధిస్తున్నాడని ఆరోపణ..
- మున్సిపల్ కార్యాలయంలో వాస్తు పేరుతో తలుపులు మూసేస్తున్నాడని మేనేజర్ పై కౌన్సిల్ సభ్యులు మండిపాటు.
- సచివాలయ ఉద్యోగులపై నియంత లా వ్యవహరిస్తున్న మేనేజర్ పై చర్యలకు డిమాండ్.





**పిఠాపురం మనసులో మాట అక్టోబరు 29..** పిఠాపురం పట్టణ మున్సిపల్ కార్యాలయంలో బుధవారం కౌన్సిల్ సాధారణ సమావేశం మున్సిపల్ చైర్ పర్సన్ గండేపల్లి సూర్యవతి అధ్యక్షతన జరిగింది, కౌన్సిల్ సమావేశం ప్రారంభమైన కొద్ది నిమిషాలకే పట్టణంలో పారిశుద్ధ్యం నిర్వహణ తీరుపై మండిపడుతూ రెండవ వార్డ్ కౌన్సిలర్ సామరౌతు లలితాదేవి అధికారులను నిలదీశారు, పట్టణంలో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉందని కనీసం చర్యలు లేవని మున్సిపాలిటీ పనితీరు పై విమర్శిస్తూ అపరిశుభ్ర వాతావరణం వలన ప్రజలంతా అనారోగ్యం బారిన పడి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కోఆప్షన్ సభ్యుడు గండేపల్లి రామారావు మాట్లాడుతూ మున్సిపల్ కార్యాలయంలో మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న కడియం దుర్గా హరి మోహన్ పలుమార్లు సచివాలయ ఉద్యోగులను వేధిస్తున్నారని, వాస్తుల పేరుతో మున్సిపల్ కార్యాలయం నందు పలు గదులకు తాళాలు వేస్తున్న మేనేజర్ తీరును విమర్శించారు, అలాగే సచివాలయ ఉద్యోగులను వేధిస్తున్న, మున్సిపల్ మేనేజర్ పై చర్యలు తీసుకోవాలని మెజారిటీ కౌన్సిల్ సభ్యులు ఇంచార్జ్ కమిషనర్ రాజును డిమాండ్ చేశారు. పట్టణంలో పారిశుధ్య నిర్వహణ తీరు పై కౌన్సిల్ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కౌన్సిల్ సభ్యులు అల్లవరపు నగేష్ మాట్లాడుతు పట్టణంలో పారిశుద్ధ్యం నిర్వహించేందుకు తోపుడు బండ్లు,ట్రాక్టర్లు చార్జింగ్ ఆటోలు, పనిచేయటం లేదని దీంతో శానిటేషన్ అద్వానంగా తయారయిందని, పట్టణమంతా ఒక మురికి కుపంగా పుర ప్రజలకు, దర్శనమిస్తుంది అన్నారు. మరొక కౌన్సిలర్ బోనాసులు శివ మాట్లాడుతూ ఇటీవల కురిసిన తుఫాన్ వల్ల పట్టణంలో పడిన చెట్లు విద్యుత్ స్తంభాలు త్వరగా మున్సిపల్ సిబ్బంది తొలగించడం అభినందనీయమన్నారు.

డ్రైవర్స్ కాలనీ సమీపంలో ఎనిమిదవ వార్డు నందు ఆక్రమణలు అధికంగా ఉండడం వల్ల వర్షపు నీరు రోడ్డుపై ప్రవహించి రహదారులపై ప్రయాణికులకు ఇబ్బంది కలుగుతుందని వెంటనే ఆక్రమణలు తొలగించాలని ఇంచార్జ్ కమిషనర్ రాజును కోరారు. కౌన్సిల్ సభ్యురాలు బొజ్జ జగదీశ్వరి దేవి మాట్లాడుతూ మున్సిపల్ కార్యాలయంలో వాస్తు పేరుతో కార్యాలయాన్ని తలుపులు వేస్తున్న మున్సిపల్ మేనేజర్ కడియం దుర్గా హరి మోహన్ పై చర్యలు తీసుకోవాలని, కార్యాలయానికి వచ్చే కౌన్సిల్ సభ్యులపై నిఘా పెట్టడం ,కార్యాలయానికి ఎందుకు వస్తున్నారు అని ఆరా తీయడం. కౌన్సిల్ సభ్యులు ఎవరు వచ్చినా ఇతర ప్రజా ప్రతినిధులు, పౌరులు ఎవరైనా కార్యాలయానికి వస్తే వారు రావడానికి వీల్లేదని మేనేజర్ ఆంక్షలు విధించడం పలువురికి ఇబ్బంది కలుగుతుందని అలాగే కార్యాలయానికి తలుపులు వేయడం సరికాదని హెచ్చరించారు. కో ఆప్షన్ సభ్యులు గండేపల్లి రామారావు (బాబి) మాట్లాడుతూ సచివాలయ సెక్రటరీ లను మున్సిపల్ మేనేజర్ వేధిస్తున్నారని ఉదయం 6 గంటల నుండి విధులు నిర్వహించి లొకేషన్ షేర్ చేసి పనులు చేయాలని, లేనిపోని ఆంక్షలు పెట్టడం దారుణమని మేనేజర్ తీరితో సచివాలయ ఉద్యోగస్తులంతా విస్తుపోతున్నారంటూ ఆరోపించారు. సాక్షాత్తు మేనేజర్ ని పిలిచి నేను చెప్పినప్పటికీ సచివాలయ ఉద్యోగి పై మరింత వేధింపులు ఎక్కువైనట్లు మహిళలను కించపరుస్తూ సచివాలయ ఉద్యోగులను అగౌరపరుస్తూ వారిని వేధిస్తున్నట్లు ఆరోపించారు. డబల్ అసెస్మెంట్ లు పై మేనేజర్ హరి మోహన్ సమయం వృధా చేయడంపై అల్లవరపు నగేష్ కౌన్సిలర్ పని చేయకపోతే ఎక్కడి నుంచి వెళ్లిపోండి, అని మహిళా ఉద్యోగులను వేధిస్తున్న మేనేజర్ పై తక్షణం చర్యలు తీసుకోవాలని కమిషనర్ ను డిమాండ్ చేశారు. కౌన్సిలర్ బోను దేవా మాట్లాడుతూ సురవరపు దివాణం అనే కాంట్రాక్టర్ ను కౌన్సిల్ సభ్యులంతా బ్లాక్ లిస్టులో పెడితే అతనకు పనులు ఎలా అప్పగిస్తున్నారని ఆయన్ని కార్యాలయంలోకి ఎందుకు రాణిస్తున్నారని 2022,23 ,24 సంవత్సరంలో చేసిన కాంట్రాక్టర్లు బిల్లులు చెల్లించకుండా తీవ్ర జాప్యం చేయడంతో గుత్తేదారులు పనులు చేసేందుకు ముందుకు రావడం లేదని అధికారులే అభివృద్ధికి ఆటంకంగా మారుతున్నారని ఎద్దేవా చేశారు ,అలానే కౌన్సిల్ అజెండాలో సభ్యులు ఆమోదించిన అభివృద్ధి పనులు టెండర్లు పిలిచి త్వరితగతన పనులు పూర్తి చేయాలని గతంలో పనిచేసిన వర్కుల కాంట్రాక్టర్ల బిల్లులు చెల్లించాలని కోరారు. 226 పనులకు 76 లక్షలు బిల్స్ కు బిల్లులు ఎందుకు చెల్లించడం కౌన్సిల్ సభ్యులు గండేపల్లి బాబి అధికారులు నిలదీయగా దీనిపై అకౌంటెంట్ పద్మజ్యోతి మాట్లాడుతూ ప్రభుత్వం ఓబి 1పద్దుల కింద 6 కోట్లు ఓబి 2 పద్దుల కింద పది కోట్లు జనరల్ ఫండ్ ప్రభుత్వం బ్లాక్ చేసినట్లు ఆమె వెల్లడించారు. అలానే గతంలో చేసిన అభివృద్ధి పనులు బిల్లులు సి ఎఫ్ ఎం ఎస్ చేసినప్పటికీ ప్రభుత్వం వాటిని రద్దుచేసి మళ్ళీ అప్లోడ్ చేయమన్నట్లు వివరించారు. ఇది కాకుండా రెవెన్యూ ఆదాయాన్ని పెట్టి అభివృద్ధి పనులు కు నిధులు ఖర్చు చేయాలని ప్రభుత్వం సూచించింది అన్నారు. దీనిపై తలిశెట్టి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మన డబ్బులు గవర్నమెంట్ వాడుకుని చేసిన పనులకు బిల్లులు ఎవరు చెల్లిస్తారని నిలదీశారు. మన నిధులు ప్రభుత్వం లాక్ చేయడం సరికాదని దుయ్యబెట్టారు. అజెండాలో గల 30 అంశాలకు గాను 29 అంశాలను కౌన్సిల్ సభ్యులంతా ఏకగ్రీవంగా ఆమోదించారు, 28వ అంశం అయినా 206 అసెస్మెంట్ లుక్ గాను 88,27,55 రూపాయలు డబుల్ అసెస్మెంట్ లు డిమాండ్ రద్దుచేస్తూ అధికారులు అజెండాకు తీసుకురావడం పై కౌన్సిలర్ బొజ్జ జగదీశ్వరి దేవి మాట్లాడుతూ ఇది గత 20 సంవత్సరాల నుండి అజెండాకు తీసుకొస్తూ ఉన్నారని 206 మీరు పూర్తిగా పరిశీలించారా అని ఆర్వో ని నిలదీశారు. ఈ అంశం వాయిదా వేసి వార్డుల వారీగా అసెస్మెంట్ లు లిస్టు పొందుపరచాలని పేరుతో కార్యాలయానికి చెల్లించవలసిన సొమ్ము చెల్లించకుండా రద్దు చేయడం కుదరదని డిమాండ్ చేశారు. తలిశెట్టి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ 14 వ వార్డు వేలంపేట సచివాలయం పరిధిలో 60గజలలో గల గృహానికి 5500 సంవత్సరానికి పన్ను విధించడం చాలా దారుణం అన్నారు. పన్నులు లేని ఇల్లుకు పన్నులు వేయాలి తప్ప బడుగు బలహీన వర్గాల వారు హౌసింగ్ రుణంతో ఇల్లు నిర్మించుకుంటే పెద్ద మొత్తంలో పన్ను వేయడం తగదన్నారు. చిన్నమాంబ పార్కు చుట్టూ ఆక్రమణలు అధికమయ్యాయని కౌన్సిల్ సభ్యులు అల్లవరపు నగేష్ మాట్లాడుతూ ప్రైవేటు వ్యక్తులు రోజువారి దందా చేస్తూ పార్క్ చుట్టూ గల మున్సిపల్ స్థలంలో వ్యాపార కార్యకలాపాలకు కొందరు అద్దెకు రోజువారి 500 వసూలు చేస్తున్నట్లు కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
రాయలసీమ
కర్నూలు | అనంతపురం
చిత్తూరు | కడప



# డైరీ వ్యర్థలతో కలుషితమైన చెరువులు

**రసాయనాల దెబ్బతో మృతి చెందిన చేపలు,పాములు**
**ఆందోళనలో పసుపత్తూరు పంచాయతీ వాసులు**
**తక్షణం స్పందించి చెరువులను పరిశీలించిన ఎమ్మెల్యే అమర్**
**వెంటనే సమస్య పరిష్కారం కావాడమే గాక బాధ్యులపై చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు**





**పలమనేరు అక్టోబర్ 29 ( మనసులో మాట):**గంగవరం మండలంలోని ఒక ప్రైవేటు డైరీ కారణంగా పలు చెరువులు కలుషితంగా మారాయి. ఆ డైరీ నుంచి వెలువడే రసాయనలతో కూడిన కలుషిత నీరు చెరువులకు చేరడంతో చేపలు, పాములు మృతి చెందాయి. దీంతో విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి తక్షణమే స్పందించి బుధవారం గంగవరం మండలం పసుపత్తూరు పంచాయతీలోని చెరువులను మండల నాయకులు, అధికారులతో కలసి పరిశీలించారు. ఇక్కడ ఇండస్ట్రియల్ ప్రాంతంలోని ఫామ్ గెట్ డైరీ వ్యర్థాల కారణంగా వనపకుంట,తూముగుంట,కమ్మ వాళ్ళ కుంట చెరువులలో నీరు కలుషితమై చేపలు మృతి చెందినట్లు ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. దీంతో అధికారుల అలసత్వంపై తీవ్ర అగ్రహానికి గురైన ఆయన వారిని అప్రమత్తం చేసి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చెరువులలో కలుషితమైన నీటిని ప్రజలు వినియోగించకుండా చూడాలని అదేవిధంగా పశువులు ఇతర జంతువులు నీటిని తాగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా చెరువులలో నీరు కలుషితం కావడానికి కారణమైన బాధ్యులపై వెంటనే చర్యలు తీసుకోవాలని పొల్యూషన్ కంట్రోల్,ఫిషరీస్ రెవిన్యూ,ఇరిగేషన్ అధికారులకు ఆదేశించారు. మరోవైపు ఇప్పటిదాకా జరిగిన నష్టాన్ని అంచనా వేసి బాధ్యుల నుంచి రాబట్టాలని అధికారులకు తెలిపారు. భవిష్యత్తులో తిరిగి ఇలాంటివి జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మరో వైపు చెరువు కట్టలు,సప్లై ఛానల్ కు సంబంధించి వివరాలను గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. సమస్యను అధికారులు త్వరగా పరిష్కరిస్తారని అంతవరకు పంచాయతీ వాసులు కలుషితమైన నీటిని వాడకుండా అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా ఆయన వారిని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రాజన్న, తహసిల్దార్ రేఖా రెడ్డి, ఇరిగేషన్ డిఈ చొక్లా నాయక్,ఏఈ లక్ష్మీనారాయణ,సర్వేయర్ రవి, అసిస్టెంట్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫిషరీష్ పయనిలతో పాటు గంగవరం మండలనాయకులు విష్ణువర్ధన్ రెడ్డి,సోమశేఖర్ గౌడ్, ప్రతాప్ రెడ్డి, ప్రసాద్ నాయుడు,భాస్కర్ రెడ్డి,గిరిధర్ గోపాల్,సోము, శేఖర్,రెడ్డప్ప,శీన,హేమగిరి తదితరులు పాల్గొన్నారు.

## మద్యం దుకాణాలపై దాడులు.. నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేసిన ఎక్సైజ్ పోలీసులు



**ధర్మవరం అక్టోబర్ 29 (మనసులో మాట):** జిల్లా డిపిఈఓ ఆదేశాల మేరకు ధర్మవరం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల వివిధ గ్రామాలలో అనధికార మద్యం దుకాణాలపై దాడులు నిర్వహించి నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి, వారి నుండి ఒక్కొక్క దగ్గర 10 మద్యం పార్టీలను స్వాధీనం చేసుకున్నామని ఎక్సైజ్ సీఐ చంద్రమణి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అరెస్టు చేయబడిన వ్యక్తులను కోర్టుకు తరలించగా జడ్జి రిమాండ్కు పంపడం జరిగిందన్నారు. ఎవరైనా మద్యం షాపుల నుండి గొలుసు దుకాణాలకు మద్యం విక్రయిస్తే అలాంటి షాపులపైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. లైసెన్స్ దారులపై చట్టపరమైన చర్యలు తీసుకోబడుతుందని వారు హెచ్చరించారు. కావున ప్రతి షాపు నుండి ఎక్సైజ్ సురక్ష యాప్ ద్వారా మద్యమును విక్రయించవలనని తెలిపారు. ఈ విషయాన్ని కొనుగోలు దారులు అందరూ తెలుసుకొని సురక్ష యాప్ ద్వారా వినియోగదారులు పరిశీలించుకొని మద్యమును సేవించవలెనని తెలిపారు. ఎటువంటి అనుమానం మద్యం ప్రియులకు వచ్చినయెడల ఎక్సైజ్ సీఐ. చంద్రమణి సెల్ నెంబర్ 9440902562 కు తెలియజేయాలని తెలిపారు.

## గొట్లూరు గ్రామంలో ఎన్ ఎస్ ఎస్ ప్రత్యేక శిబిరం ప్రారంభం

**ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ బి. గోపాల్ నాయక్**



**ధర్మవరం అక్టోబర్ 29 (మనసులో మాట):** పట్టణంలోని స్థానిక కే.హెచ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని విద్యార్థులతో ఎన్.ఎస్.ఎస్. యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. బి. గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో గొట్లూరు గ్రామంలోని సచివాలయంలో ఎన్. ఎస్. ఎస్. ప్రత్యేక శిబిరం మొదటి రోజు ప్రారంభ కార్యక్రమము నిర్వహించామని ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్. బి. గోపాల్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమం 29 అక్టోబర్ నుండి 04నవంబర్ వరకు నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్, డా. కె ప్రభాకర్ రెడ్డి అధ్యక్షత వహించారు అని తెలిపారు. ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ జాతీయ సేవ పథకం లో భాగంగా అర్థాంతరంగా చదువు మానేసిన విద్యార్థులను గుర్తించి వారికి చదువు పట్ల అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ పి.నరసమ్మ పంచాయతీ కార్యదర్శి పి. గణేష్ కుమార్, గ్రామ మత్స్య సహాయాధికారి జీ.రామాంజనేయులు , గ్రామ ఉద్యానవన సహాయాధికారి సి. ఆశాజ్యోతి పాల్గొన్నారు. పలువురు వక్తలు ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామంలో ఉ ఉన్నతువంటి సమస్యపై ప్రతి విద్యార్థికి అవగాన ఉండాలని భవిష్యత్తు లో మంచి పౌరులు గా ఎదగడానికి సేవచేసే గుణం అలవర్చుకోవాలన్నారు. అంతే గాక విద్య పై అవగాహన, నిరక్షరాస్యత నిర్మూలన, పరిశుభ్రత, ఆరోగ్య అంశాలపై అవగాహన కల్పించి గొట్లూరు గ్రామంలో విద్యార్థులచే ర్యాలీ నిర్వహించడం శుభదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో ఎ. కిరణ్ కుమార్, డా. ఎస్. షమీఉల్లా, ఎస్.పావని, యం. భువనేశ్వరి, ఎం. పుష్పవతి, బి. ఆనంద్ తదితర అధ్యాపకులు, ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రత్యామ్నయంగా పాఠశాల నిర్వాహణ



దుంబ్రిగుడ, (మనసులో మాట) అక్టోబర్ 29,:వంతార్డ గ్రామంలో పాఠశాల భవనం నేలమట్టమైందని, ప్రత్యామ్నయంగా తరగతుల నిర్వాహణకు కొనసాగించేందుకు ఏర్పాట్లు చేయడం జరిగిందని మండల విద్యాశాఖ అధికారి-2 జి గెన్ను తెలిపారు. మొంథా తుపాను ప్రభావంతో బుధవారం ఉదయం పాఠశాల భవనం నేలమట్టమైన ఘటనను ఆయన పరిశీలించారు. ఆ గ్రామస్థులతో మాట్లాడ్లారు. చిన్నారుల విద్యా ప్రగతికి ప్రత్యామ్నయంగా తరగతుల నిర్వాహణకు సిద్ధం చేయడం జరిగిందన్నారు. నూతన పాఠశాల భవనాన్ని కేటాయించాలని జిల్లా విద్యాశాఖ అధికారికి నివేదికను అందించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.

## టిడిపి మండల అధ్యక్షుడు చించలపు పద్దు



**పాయకరావుపేట అక్టోబర్ 29 మనసులో మాట:**మొంథా తుఫాను నేపథ్యంలో రైతులు పశుగ్రాసం కోసం ఇబ్బంది పడకూడదని రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత ఆదేశాలతో టిడిపి మండల అధ్యక్షుడు చించలపు పద్దు ఆధ్వర్యంలో రైతులకు సబ్సిడీ పై పశుగ్రాసాన్ని పంపిణీ చేశారు. పెద రామభద్రపురం రైతు సేవా కేంద్రంలో తీర ప్రాంత గ్రామాలు పెంటకోట,పాల్మాన్ పేట, వెంకటనగరం,రాజవరం,పెద్దూరు రైతులకు ఈ పశు గ్రాసాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య అధికారులు,రైతులు,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఆదుకోవాలి ఎంపీపీ ఈశ్వరి



**దుంబ్రిగుడ,( మనసులో మాట) అక్టోబర్ 29,:** మొంథా తుపాను ప్రభావంతో నిరాశ్రయులైన గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ఆదుకోవాలని ఎంపీపీ ఈశ్వరి డిమాండ్ చేశారు. తుపాను ప్రభావంతో మండల వ్యాప్తంగా గిరిజన కుటుంబాల నివాస గృహలు నేలమట్టమయ్యాన్నారు. గృహలను మంజూరు చేసి బాధిత కుటుంబాలకు సొంతింటి సకారం చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాలతో పంటలు దెబ్బతిని గిరిజనులు నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి నష్ట పరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.

### ఏరియా ఆసుపత్రిని తనిఖీ చేసిన అడిషనల్ డి ఎం అండ్ హెచ్



**పలమనేరు అక్టోబర్ 29 ( మనసులో మాట) :** ఏరియా ఆసుపత్రిని అడిషనల్ డి,ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ వెంకటప్రసాద్ బుధవారం పలమనేరు ఏరియా హాస్పిటల్ విజిట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఏ ఆర్ టి( హెచ్ఐవి) టీబి (క్షయ) వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని క్షయనీ సమూలంగా నిర్మూలించాలని సిబ్బందికి పలు సూచనలు చేశారు. అన్ని రకముల రికార్డ్స్ పరీక్షా కేంద్రాలు క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ఏం.విజయ్ కుమార్, ఎస్ టి ఎల్ ఎస్ వి, గౌతమి ఎస్ టి ఎస్,జగదీశ్వరి డిఆర్టి సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

అభివద్ధి పనులు

## పక్కగా అమలయ్యేలా ప్లాన్ చేయిండి

**అభివద్ధి పనులు పక్కగా అమలయ్యేలా**
**ప్లాన్ చేయిండి శిధిల వ్యవస్థ పాఠశాలలను నెల రోజుల్లో కూల్చేయండి**
**జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్**



**దుంబ్రిగుడ, (మనసులో మాట) అక్టోబర్ 29,** :మండల కేంద్రం దుంబ్రిగుడలో అభివృద్ధి పనులు పక్కగా అమలయ్యేలా నివేదికను తయారు చేయాలని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఆదేశించారు. దుంబ్రిగుడలో పర్యటించిన ఆయన తుపాను ప్రభావంతో దెబ్బతిన్న నివాస గృహలను పరిశీలించారు. డ్రైనేజీ నిర్మాణాల్లో గృహ లబ్దిదారులతో మాట్లాడి ప్రక్రియను చేపట్టాలన్నారు. ఎకో టూరిజం ద్వారా అభివృద్ధి చెందిన చాపరాయి జలవిహారికి ఆదాయంలో పంచాయతీ 20 శాతం కేటాయించి అభివృద్ధికి సహకరించాలని ఎంపీటీసీ సభ్యురాలు గీత, సర్పంచి వెంకటరావు విన్నవించారు. చాపరాయిలో పార్కింగ్ అభివృద్ధికి ఐటీడీఏ యంత్రాంగం చూసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురికాకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని తహసీల్దార్ త్రివేణికి ఆదేశించారు. మార్గ మధ్యలోని లివిటిపుట్టులో ఆ గ్రామస్థులు చేరుకుని పాఠశాల భవనాన్ని పూర్తి చేయాలని వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం తుపాను ప్రభావంతో వంతార్డలో నేలమట్టమయిన పాఠశాల భవనాన్ని పరిశీలించారు. ప్రమాదకరంగా మారి శిథిలావస్థకు చేరిన పాఠశాల భవనాలతోపాటు, అంగన్వాడీ కేంద్రాల భవనాల తొలగింపుకు నెల రోజుల్లో చేపట్టాలని అధికారులను ఆదేశించారు. తుపాను నష్ట నివేదికను త్వరతిగతిన అందజేయాలని ఆయన అధికారులకు ఆదేశించారు. తెదేపా మండల అధ్యక్షుడు ఆనందరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు సుబ్బారావు, టీఎన్టీయూ ప్రధాన కార్యదర్శి స్వామి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తుఫాను వల్ల చాలా

## చోట్ల గుడిసెలు, కొన్ని తీవ్ర నష్టం



**అచ్చుతాపురం అక్టోబర్ 29 మనసులో మాట:**తుఫాను కారణంగా మండలంలోని అచ్చుతాపురం పంచాయతీ పరిధిలో ఒక పూరిల్ల లో ఉంటున్న సారి పిల్లి పైడమ్మ పూరిళ్ళలో నివసిస్తుంది. తుఫాను కారణంగా మట్టి గోడలు పడిపోవడంతో భయాందోళన చెందింది వెంటనే స్థానిక జనసేన రాష్ట్ర రోడ్ల డెవలప్మెంట్ డైరెక్టర్ బొందల శ్యామ్ ని ఆశ్రయించింది. వెంటనే వెంటనే ఆయా అధికారులను పిలిచి ఆమెకు పక్కనే ఉన్న స్టేజి దిమ్మలో బస్సు ఏర్పాటు చేయడం జరిగినదని శ్యామ్ గారు తెలిపారు. అలాగే ఎర్రవరంలో మొందా తుఫాన్ కారణంగా ఒక పెంకుటిల్లు కమ్మలు కూలిపోయింది ఈ తుఫాను వల్ల చాలా చోట్ల గుడిసెలు, కొన్ని తీవ్ర నష్టం వాటిల్లింది.

## ఒక నిర్లక్ష్యపు ఆలోచన యాక్సిడెంట్లకు కారణం



**ధర్మవరం అక్టోబర్ 29 (మనసులో మాట):** ఒక నిర్లక్ష్యపు ఆలోచన యాక్సిడెంట్లకు కారణమవుతుందని నేషనల్ హ్యూమన్ రైట్స్ లీగల్ సేల్ , సభ్యులు న్యాయవాది సుమలత అన్నారు. ఈ సందర్భంగా నేషనల్ హ్యూమన్ రైస్ ప్రొటెక్షన్ కమిషన్ లీగల్ సబ్యులు, న్యాయవాది సుమలత మాట్లాడుతూ ధర్మవరం పట్టణంలోకి ఎప్పుడు పడితే అప్పుడు అధిక లోడు కలిగిన లారీలు టిప్పర్లు పంపడం జరుగుతుందని దీనివల్ల రద్దీగా ఉన్న గాంధీనగర్ సర్కిల్, ఎన్టీఆర్ సర్కిల్, కళాజ్యోతి సర్కిల్, కాలేజీ సర్కిల్ ,ఆర్టీసీ బస్టాండ్, తదితర ప్రాంతాల్లో వాహనదారులు, పాదచారులు, తోపుడు బండ్లు వ్యాపారులు, ఎక్కడబడితే అక్కడ తిరుగుతూ ఉంటారని దానికి తోడు స్కూలు బస్సులు సాయంత్రం వేళలో పిల్లలు తీసుకుని వెళ్లడంలో బస్సులు వస్తూ పోతూ ఉంటాయి అని, ఆ సమయంలో అధికలోడుతో ఉన్న వాహనాలు పట్టణంలోకి పంపడం వల్ల ఆక్సిడెంట్లకు కారణమవుతున్నాయని, దీనిని పోలీస్ శాఖ నిర్లక్ష్యం చేయకుండా తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు, ఈ విషయం పైన స్థానిక ఎస్డిపిఓ అధికారికి, మరియు ఎస్పీకి ఫిర్యాదు చేస్తామని కూడా తెలిపారు. పట్టణంలో ట్రాఫిక్ అధికంగా ఉండడం వల్ల ఎప్పుడు పడితే అప్పుడు అధిక లోడుతో ఉన్న వాహనాలు పంపకూడదు అని, ఉదయం తొమ్మిది లోపల, సాయంత్రం 8 తరువాత పట్టణములోకి అధికలోడుతో ఉన్న వాహనాలను పంపించే విధంగా పోలీస్ శాఖ తగిలి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ సభ్యులు ప్రభాకర్, దామోదర్ ,నరేష్, మున్ని,

## అప్పుల బాధ తాళలేక కారు డ్రైవర్ ఊరి వేసుకొని ఆత్మహత్య



**ధర్మవరం అక్టోబర్ 29 (మనసులో మాట):** పట్టణంలోని సిద్ధయ్యగుట్ట, నెహ్రూ నగర్ కు చెందిన ఉర్లకుంట శ్రీనివాసులు (48) అప్పుల బాధ తాళలేక పక్కనే గల ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో నైలాన్ తాడుతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అనంతరం వన్టౌన్ సీఐ నాగేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ మృతుడు శ్రీనివాసులు ఫైనాన్స్ దగ్గర, ఇతరుల వద్ద అప్పులు చేసి కారును కొనుగోలు చేశాడని, కారు బాడిగలు సరిగా రాలేకపోవడం, కుటుంబ పరిస్థితులు సరిగా లేకపోవడం, ఈ మదనతో బుధవారం తెల్లవారుజామున ఉరివేసుకోవడం జరిగిందని వారు తెలిపారు. స్థానికులు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి ఎస్సై కేతన్న చేరుకొని మృతికి గల కారణాలను కుటుంబ సభ్యుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. అనంతరం భార్య అరుణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని వారు తెలిపారు. మృతునకు భార్య అరుణతో పాటు హేమంత్ బీటెక్ ఫస్టియర్, తన్విష్ అను కుమారులు కలరు. మొత్తం మీద ఈ ఘటన అందరినీ కలిచి వేసింది.

### జాతీయ ఐక్యతా దినోత్సవం సందర్భంగా

## ధర్మవరం పట్టణంలో ఘనంగా ఐక్యతా ర్యాలీ

**ధర్మవరం పట్టణంలో అక్టోబర్ 31న ఘనంగా జాతీయ ఐక్యతా దినోత్సవం**
**మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ధర్మవరం పట్టణంలో ఐక్యతా ర్యాలీ**



**ధర్మవరం, అక్టోబర్ 29 (మనసులో మాట)** :భారతదేశపు ఉక్కుమనిషి, జాతి సమైక్యతకు ప్రతీక అయిన సర్దార్ వల్లభభాయ్ పటేల్ గారి 150వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని, ఈ నెల అక్టోబర్ 31వ తేదీన దేశవ్యాప్తంగా జాతీయ ఐక్యతా దినోత్సవం ఘనంగా నిర్వహించబడనుంది. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపు మేరకు దేశవ్యాప్తంగా జరుగుతున్న జాతీయ ఐక్యతా ర్యాలీల లో భాగంగా, సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణంలో కూడా ఈ కార్యక్రమం వైభవంగా జరగనుంది. ఈ సందర్భంగా ధర్మవరం పట్టణంలో జాతీయ ఐక్యతా ర్యాలీని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆధ్వర్యంలో అక్టోబర్ 31వ తేదీ ఉదయం ఘనంగా నిర్వహించనున్నట్లు మంత్రి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ హరీష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి సత్యకుమార్ యాదవ్ హాజరుకానున్నారని అన్నారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ . సర్దార్ వల్లభభాయ్ పటేల్ భారతదేశాన్ని ఏకం చేసిన మహానేత. ఆయన దేశ సమైక్యత, ఐక్యత, అఖండతకు అంకితమైన జీవితం మనందరికీ స్ఫూర్తిదాయకం. ఆయన స్ఫూర్తితో నడవాలని ప్రధాని నరేంద్ర మోడీ పిలుపునిచ్చారు. ధర్మవరం ప్రజలంతా ఈ ర్యాలీలో చురుకుగా పాల్గొని జాతీయ ఐక్యతకు తమ మద్దతు తెలియజేయాలి, అని తెలిపారు...దేశ సమైక్యతకు ప్రతీకగా నిలిచిన పటేల్ జయంతి సందర్భంగా జరగబోయే ఈ ఐక్యతా యాత్రలో మన యువతరం దేశభక్తి, ఐక్యతా భావాలను మరింతగా బలపరుచుకోవాలి. రాజకీయాలకు అతీతంగా నిర్వహించబడుతున్న ఈ జాతీయ ఐక్యతా కార్యక్రమంలో ధర్మవరం ప్రజలందరూ, విద్యార్థులు, వ్యాపారవేత్తలు, పుర ప్రముఖులు, సామాజిక సేవకులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ మహోత్సవాన్ని విజయవంతం చేయాలని హరీష్ బాబు పిలుపునిచ్చారు.

## వాడ్రా పల్లిలో మునిగిన పంట పొలాలను పరిశీలించిన వ్యవసాయ శాస్త్రవేత్తలు



**మునగపాక, అక్టోబర్ 29, మనసులో మాట:**మండలంలో గల వాడ్రాపల్లిలో తుఫాను కారణంగా నీట మునిగిన వరి పొలాలను పరిశీలించేందుకు అనకాపల్లి వ్యవసాయ డివిజనల్ అధికారి సుబ్రహ్మణ్యం , మునగపాక మండల వ్యవసాయ అధికారిని జోష్న, సైంటిస్టులు వరి పొలాలను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా రైతులకు సూచనలు చెప్పారు. రైతులకు వ్యవసాయ శాస్త్రవేత్తలు పనులు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి మల్లవరహానరసింగరావు, మల్ల కనుమ నాయుడు, పెతకం శెట్టి శివాజీ, మల్ల మహాలక్ష్మి నాయుడు, ఆడారి పాలు శివ, ఆడారి బాలాజీ, మల్ల శంకర్ పలు రైతులు పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# మొంథ' తుఫాన్ సహాయక చర్యలు అభినందనీయం

**నర్సీపట్నం ,అక్టోబర్ 29 (మనసులో మాట ):**మొంథ' తుఫాన్ సహాయక చర్యలు అభినందనీయంలి ఇళ్ల మరమ్మతులకు ఆర్థిక సహాయం, పశుదాణాపై 50% సబ్సిడీ: స్పీకర్ అయ్యన్నపాత్రుడు 'మొంథ' తుఫాను నష్టం భగవంతుని దయవల్ల తక్కువతో బయటపడ్డామని ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మీడియా సమావేశంలో అన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ముందుగానే తీవ్రతను అంచనా వేసి ప్రభుత్వ యంత్రాంగాన్ని, ప్రజలను అప్రమత్తం చేయడం వల్లే నష్టం తగ్గిందని ప్రశంసించారు.ప్రభుత్వ ఆదేశాలతో అధికారులు తక్షణం స్పందించి, లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించడం, వారికి భోజన ఏర్పాట్లు



చేయడం అభినందనీయమన్నారు. పార్టీలకు అతీతంగా నాయకులు, క్షేత్రస్థాయి సిబ్బంది నుంచి ఉన్నతాధికారులు, స్వీపర్ల వరకు ప్రతి ఒక్కరూ సమష్టిగా పనిచేసి ప్రాణనష్టాన్ని నివారించగలిగారని కొనియాడారు.రోడ్లపై చెట్లను తొలగించి రవాణాకు అంతరాయం కలగకుండా చూసిన అధికారుల పనితీరు అద్భుతమన్నారు.ఈ సందర్భంగా, వర్షాలకు ఇళ్లు కూలినా లేదా పాక్షికంగా దెబ్బతిన్నా, బాధితులు వెంటనే తమ మండల ఎమ్మార్వో కార్యాలయంలో వివరాలు తెలియజేయాలని స్పీకర్ సూచించారు. ఆ ఇళ్ల మరమ్మతుల కోసం ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు.అదేవిధంగా, పశువుల గడ్డి తడిసిపోయి మేతకు ఇబ్బంది పడుతున్న రైతులను ఆదుకునేందుకు, 50% సబ్సిడీపై పశువుల దాణాను, పచ్చి గడ్డిని ప్రభుత్వం సరఫరా చేస్తుందని ప్రకటించారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## సబ్బవరం, గుల్లేపల్లి రోడ్డు ను పరిశీలించిన ఎమ్మెల్యే పంచకర్ల రమేష్



**సబ్బవరం, అక్టోబర్ 29,(మనసులో మాట)** :పెందుర్తి నియోజకవర్గంలో సబ్బవరం మండలంలోని మొంథా తుఫాను ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు నియోజకవర్గంలో గల సబ్బవరం మండలం లో సబ్బవరం, గుల్లేపల్లి రోడ్డు ఆదిరెడ్డిపాలెం వద్ద బ్రిడ్జి పై నీరు ఎక్కువగా ప్రవహించడంతో రాకపోకలు ఆగిపోవడంతో సమాచారం అందుకున్న నియోజకవర్గ ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు తక్షణమే అధికారులతో అక్కడకి చేరుకిని పరిశీలించిన ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో అన్ని విధాలుగా ఎవరికైనా ఆస్కాంతం జరిగిన పంట పొలం మీద పైన ఏ విధమైన నష్టపోకుండా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు, స్పెషలాఫీసర్ మంజులవాని తహశీల్దార్ బి. చిన్నికృష్ణ, ఎంపీడీవో బి పద్మజ, సర్కిల్ ఇన్స్పెక్టర్ రామచంద్రరావు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## గుమ్మసిర్గంపుట్టు సరియా పుట్టు గ్రామల అభివృద్ధికి రూ.15లక్షలు

**ముంచింగి పుట్టు అక్టోబర్ 29, (మనసులో మాట):** మండలంలోని కించాయిపుట్టు పంచాయితీ సరియాపుట్టు,గుమ్మసిర్గంపుట్టు గ్రామల అభివృద్ధికి జెడ్పి నుంచి రూ.15లక్షలు కేటాయిస్తామని ఉమ్మడి విశాఖ జెడ్పి చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర అన్నారు. కించాయిపుట్టు పంచాయితీ,సరియా పుట్టు గ్రామంలో 10లక్షలతో 200 మీటర్లు,గుమ్మ సిర్గంపుట్టు గ్రామ సమీపం బరడ వెళ్లే మార్గంలో 100 మీటర్లు 5లక్షలతో సీసీ రోడ్ల పనులకు బుధవారం టెంకాయ కొట్టి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజన గ్రామాల్లో మౌలిక వసతులు కల్పనకు తొలి ప్రాధాన్యం ఇస్తున్నామని ముఖ్యంగా సీసీ రోడ్లు డ్రైనేజీలు త్రాగునీరు కల్పనకు కృషిచేస్తున్నామన్నారు.కించాయిపుట్టు పంచాయితీలోని



గ్రామాల్లో అభివృద్ధి పనుల నిమిత్తం 15లక్షలు జెడ్పి నుంచి మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో సర్పంచి సుభాష్,వైసీపీ మండల అధ్యక్షులు పద్మారావు, వైసిపి నాయకులు జగబంధు, ఎంపీటీసీలు, సర్పంచులు వైసీపీ నేతలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నాయకులకు నమస్కారము



**గూడెం/సీలేరు అక్టోబర్ 29 (మనసులో మాట):**సార్ మీరు మా కోసం ముందస్తు తుపాను హెచ్చరికలు తెలుపు తున్నందుకు మీకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపు తున్నాము .అయ్యా: నాయకుల్లారా మీరు తుపాను హెచ్చరికలు తెలియ జేసి నంత స్పీడుగా మా రహదార్లు, మా ఇండ్లు, మా స్కూలు, వంతెనలు, విద్యా, వైద్యం, కరెంటు గురించి ప్రభుత్వం దృష్టికి ఎందుకు తెలియ జేయడం లేదు.నాయకులు అంటే ఎవరు నాయకులు అంటే సర్పంచ్, ఎంపీపీ, జడ్పీటీసీ, మార్కెట్, చైర్మన్ లు, గ్రామ పంచాయతీ వార్డు మెంబర్లు ఇందులో మాజీలు, రూలింగులు మనమంతా నాయకులే కదా! మీరు మీ పార్టీ నాయకులుకోసం, మీ పార్టీ జెండాకోసం కోసం, ఈ మూడు రోజుల ముందా తుపాను కోసం మీరు వాతావరణ శాఖ అధి కారులకు మించి ప్రకటనలు చేస్తున్నారే మరి మనకు ఓట్లు వేసి గెలిపించిన మరియు రాబోయేస్థానిక ఎన్నికల లో మనకు గెలిపించ బోయేప్రజలకోసం మనం ఎందుకు అంతగా పట్టించు కోవడం లేదు. మన ప్రాంతంలో చింతపల్లి నియోజక వర్గం తో పాటు ప్రభుత్వ రంగ సంస్థలు డెయిరీ పామ్ , సెరికల్చర్, సిల్కు ఫామ్ , హార్టికల్చర్ ఫారం అన్ని గత తుపానులో కొట్టు కొని పోయాయి . ఇలా నిన్నటి దాకా మన ప్రాంతంలో నిరుద్యోగులకు గుండె కాయ లాంటి జిఓ 3 కొట్టు కొని పోయింది ఈ రోజు గిరిజనులకు ప్రధాన ఆదాయ వనరుగా గిరిజనుల తల రాతలు మార్చే కాఫీ ప్రోసెసింగ్ యూనిట్ కు తుపాను పొంచి వుంది రేపు 1/70 చట్టం గిరిజనులు ప్రాణవాయువు లాంటి గిరిజనుల భూమినీ ఒక్క ఇంచికూడా గిరిజనేతరుడు దాటకుండ రాజ్యాంగం కల్పించిన చట్టం దీనిని పెద్దపెద్ద రంధ్రాలు చేసి గిరిజ నేతరుల పెద్దపెద్ద భవంతులు కడుతుంటే దీనికి మీరు తుపానులా ఎందుకు చూడకూడదు ఇవన్నీ మీకు తుపాను లా అనిపించలేదా? వీటి కోసం నాయకులు ఆలోసించండి ఓటు వేసిన ప్రజల సమస్యలు కోసం ఆలోసించడం మానేసి పార్టీ నాయకులుకోసం ఆలోచించిన వాడు మళ్లీ ఎలక్షన్ లో డబ్బు పెట్టీ పదవి పొందవచ్చు కాని ప్రజలకు ప్రాంతానికి మంచి చెయ్యలేదు.నాయకులకు ప్రజలకు ప్రణామాలు.

## ప్రజాసేవలో పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ సేవా తపనకు అభినందనలు

**హుకుంపేట అక్టోబర్ 29 (మనసులో మాట ) :**మొంథా తుఫాన్ ప్రభావంతో హుకుంపేట మండలంలో వర్షాలు ముమ్మరంగా కురుస్తున్న వేళ, ప్రజలకు ఇబ్బంది కలగకుండా పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ ముందుండి సేవా కార్యక్రమాలు బుధవారం నిర్వహించారు. మండల ప్రధాన కేంద్రంలో రోడ్లపై చెత్త, డ్రైనేజ్ నీరు నిల్వ ఉండకుండా సిబ్బందితో కలిసి ఉదయం నుంచి శ్రమించి పరిశుభ్రత చర్యలు చేపట్టారు. రోడ్లపై చెత్త పేరుకుపోకుండా డ్రైనేజ్‌లను స్వయంగా పర్యవేక్షిస్తూ శుభ్రపరచడం ఆయన ప్రత్యేకతగా నిలిచింది.ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ "తుఫాన్ కారణంగా రోడ్లపై నీరు నిలిచిపోవడం, చెత్త రాకపోకలకు అడ్డంకిగా మారే అవకాశం ఉంది. ప్రజలకు ఇబ్బంది కలగకుండా, అత్యవసర సేవలకు అంతరాయం విఘాతం లేకుండా పరిశుభ్రత కార్యక్రమాలను వేగవంతం చేయడం అయిందని ఆయన



అన్నారు.. ప్రతి వీధిలో అప్రమత్తత అవసరం అని తెలిపారు.అలాగే ఆయన హ్యాండ్ మైక్ ద్వారా ప్రజలకు జాగ్రత్త సూచనలు చేస్తూ, చెట్లు దగ్గరగా ఉన్న ఇళ్లలో నివసించే వారు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. సమాజ సేవ పట్ల ఆయన చూపిన కృషి, బాధ్యతాయుత వైఖరిని గుర్తించి స్థానిక ప్రజలు, నాయకులు సత్యనారాయణకు అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో సిబ్బంది రాజేష్ తదితరులు పాల్గొన్నారు

## టెట్ ఎగ్జామ్ అర్హతను ప్రాస్పెక్టివ్ గా అమలు చేయాలి

**ఎస్. రాయవరం, అక్టోబర్ 29,(మనసులో మాట):**సినీయర్ ఉపాధ్యాయులు కు టెట్ ఎగ్జామ్ కంపాల్సరీ చేస్తూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు మేరకు రాష్ట్రం లో టెట్ ఎగ్జామ్ అర్హతను ప్రాస్పెక్టివ్ గా అమలు చేయాలని, రెట్రాస్పెక్టివ్ గా అమలు చేయరాదంటూ ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎంఎల్సీ గాదెశ్రీనివాసులు నాయుడు ముఖ్యమంత్రి చంద్రబాబుకు వ్రాసిన లేఖలో కోరారు. రాష్ట్రం లో 2011 నుండి టెట్ పరీక్ష వ్రాసి అర్హత సాధించిన వారికి డిఎస్సీ రాయడానికి అవకాశం కల్పిస్తున్నారని, టెట్ పరీక్ష అర్హత సాధించాలని నిబంధన రాక ముందు ఉద్యోగాల్లో చేరిన



సినీయర్ ఉపాధ్యాయులకు టెట్ కంపల్సరీ చేస్తూ సుప్రీంకోర్టు తీర్పునిచ్చిందన్నారు. దీనిపై దేశవ్యాప్తంగా ఉపాధ్యాయులు అందోళన చెందుతున్నారన్నారు గతంలో ఎస్ జిటి ఉద్యోగానికి బి ఇడి సరిపోయెదని, ఇప్పుడు డి ఇడీ అర్హత గా ఉందని, అప్పటి నిర్ణయాలు, ఇప్పటి నిర్ణయాలు వేరువేరుగా ఉన్నట్లు ఆయన తెలిపారు. ఉపాధ్యాయులు పక్షాన ప్రభుత్వం తరుపున కేంద్రానికి సుప్రీంకోర్టులో ప్రాస్పెక్టివ్ గా అమలు చేస్తామని రిట్ ఫైల్ చేసేందుకుకోరాలని, యాక్టులో పార్లమెంట్ ద్వారా సవరణ చేయడం అనే అంశాన్ని ముందుకుతీసుకువెళ్ళాలని ఆయన సి ఎం కురాసిన లేఖలోకోరారు.

## అయ్యప్ప స్వాములకు అన్న దానం చేసిన పరశురాం



**మునగపాక, అక్టోబర్ 29, మనసులో మాట:** మండల కేంద్రం మునగపాక మెయిన్ రోడ్ లో గల అయ్యప్ప స్వామి గుడి దగ్గర అన్నదానం 200 మందికి అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మునగపాక మండల జనసేన పార్టీ మండల అధ్యక్షులు టెక్కలి పరశురాం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి భక్తులతో పాటు జనసేన పార్టీ నేతలు సూరిశెట్టి అప్పలనాయుడు, కోరుకొండ కాశి, రవి పాల్గొన్నారు

## 85వార్డు లో ఎమ్మెల్యే పర్యటన



**గాజువాక (మనసులోమాట )అక్టోబర్ 30:** గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు 85 వార్డు లో సుడిగాలి పర్యటన చేసారు. మెంతో తుఫాన్ వల్ల జరిగిన నష్టం పై వార్డులో తిరిగి చూసారు.కార్పొరేటర్ ఇంచార్జ్ ఇల్లప్ప ప్రసాద్,85 వార్డు టిడిపి అధ్యక్షులు కర్రి దశేంద్ర,ఏడిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ,రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు కత్తి ముత్యాలు, జెడ్ సి బి శేషాద్రి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం అప్పారావు, కూటమి నాయకులు తెలుగు మహిళ నాయకులు పాల్గొన్నారు.

## బూరువలసలో రైతు బోడన్న ఇంటి గోడ కూలి కుటుంబం భయాందోళన



**హుకుంపేట అక్టోబర్ 29 (మనసులో మాట):**మొంథా తుఫాన్ ప్రభావంతో హుకుంపేట మండలంలోని పట్టం పంచాయతీ బూరువలస గ్రామానికి చెందిన రైతు సింగరపు బోడన్న ఇంటి గోడ బుధవారం తెల్లవారుజామున అకస్మాత్తుగా కూలిపోయింది.ఆ సమయానికి ఇంట్లో బోడన్న కుటుంబ సభ్యులు, చిన్నపిల్లలు నిద్రలో ఉండడంతో ఒక్కసారిగా గోడ కూలిపోవడంతో అందరూ తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ప్రమాదం తృటిలో తప్పించుకున్నారు. భయంతో కుటుంబ సభ్యులు పక్కింటికి పరుగులు తీశారు.తుఫాన్ ఉధృతి కారణంగా ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయని, గోడలు చెదిరిపో తున్నాయని స్థానికులు తెలిపారు.ప్రభుత్వ అధికారులు సంఘటన స్థలాన్ని గుర్తించి మాకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలి అని బాధితుడు బోడన్న కుటుంబం విజ్ఞప్తి చేసింది.గ్రామస్థులు కూడా ఈ ఘటనపై విచారం వ్యక్తం చేస్తూ, తుఫాన్ ప్రభావిత కుటుంబాలకు ప్రభుత్వం తక్షణ సాయం అందించాలని కోరారు.

## తుపాన్ బాధితులకు దుప్పట్లు,అల్పాహారం అందించిన75 వ వార్డు కార్పొరేటర్ దంపతులు



**గాజువాక (మనసులోమాట)అక్టోబర్ 30:** మొథా తుపాన్ కారణంగా నిరాశ్రయులైన బాధితులకు నిన్న రాత్రి పెద గంట్యాడ సీడీబ్ల్యూసి భవనంలో పునరావాసం కల్పించారు.ఈ విషయం తెలిసిన వెంటనే 75 వ వార్డు కార్పొరేటర్ దంపతులు పులి లక్ష్మిబాయి వెంకట రమణా రెడ్డి హుటాహుటీన అక్కడకు చేరుకొని తమ సొంత నిధులతో బాధితులకు అవసరం అయిన అల్పాహారం,మంచి నీరు, దోమల నివారణ చక్రాలు, దుప్పట్లు అందించడం జరిగింది.ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ ముంపు ప్రాంతాల ప్రజలు ఇబ్బంది పడకుండా షెల్టర్ లలో తల దాచుకోవాలని, వారికి కావలసిన అన్ని సదుపాయాలు కల్పించడం జరుగుతుంది అని, మీకు సహాయం చేయడం కోసం మేము ,ప్రభుత్వ అధికారులు 24 గంటలు అందుబాటులో ఉంటామని, ఎవరూ అధైర్యపడోద్దు అని అన్నారు.

## తుఫాన్ సమయంలో వెలుగు కార్యాలయం తాళాలు



**హుకుంపేట అక్టోబర్ 29(మనసులో మాట)** :మొంథా తుఫాన్ ప్రభావంతో జిల్లాలో అధికారులు ప్రజలకు అండగా నిలుస్తూ సహాయక చర్యలు చేపడుతుంటే, హుకుంపేట మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయం మాత్రం తాళం వేసి మూతపడింది!బుధవారం తుఫాన్ ఉధృతంగా కొనసాగుతున్న సమయంలో ప్రజలకు అండగా ఉండాల్సిన వెలుగు శాఖ కార్యాలయం తాళాలతో మూసివేయబడడం స్థానికులను తీవ్రంగా ఆశ్చర్యానికి గురి చేసింది. ఉన్నతాధికారులు తుఫాన్ నేపథ్యంలో నిరంతరం పర్యటిస్తూ, ప్రజలకు భరోసా కల్పించే ప్రయత్నాలు చేస్తుంటే ం హుకుంపేట వెలుగు కార్యాలయం మాత్రం ఆదేశాలను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించింది.మండల కేంద్రంలో ఏపీఎం సిబ్బంది లేకపోవడం, కార్యాలయం మూసివేసి ఉండడం పట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు."ప్రజల సంక్షేమానికి అంకితంగా ఉండాల్సిన వెలుగు అధికారులు తుఫాన్ సమయంలో కార్యాలయానికి తాళం వేయడం బాధాకరం. ఇది ప్రభుత్వానికి, ఉన్నతాధికారులకు అవమానకరం" అని రైతులు, ప్రజా సంఘ నాయకులు మండిపడ్డారు.తుఫాన్ కారణంగా ప్రజల సమస్యలు పెరిగిన సమయంలో కార్యాలయం మూసివేయడం ద్వారా అధికారులు తమ బాధ్యతను నిర్వర్తించడంలో విఫలమయ్యారని విమర్శించారు.ఈ ఘటనపై ఉన్నతాధికారులు ఏ చర్యలు తీసుకుంటారో చూడాల్సి ఉంది.ప్రజలు, నాయకులు ఈ నిర్లక్ష్య వైఖరిని తప్పుపడుతూ, వెలుగు శాఖలో క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## శ్రీరాంనగర్ అంజియ్యకాలనీ వాసులను పునరావాస కేంద్రాలకు

**అనకాపల్లి, అక్టోబర్ 29 (మనసులో మాట):**మొంథా తుఫాన్ కారణంగా కురుస్తున్న వర్షాలు వల్ల లోతట్టు ప్రాంతాల్లో నివశిస్తున్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించమని అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆదేశాలను కూటమి నాయకులు బుధవారం 82 వ వార్డు శారదా నది ఒడ్డున అనుకొని ఉన్న శ్రీరాంనగర్, అంజయ్యకాలనీ లను సందర్శించారు. శారదానది పక్కనున్న కుటుంబాల్ని సురక్షితమైన ప్రాంతాలకి వెళ్లడానికి అవగాహన కల్పించి అక్కడ ఏర్పాట్లు వివరించి తరలించడం జరిగిందని ఎన్టీఆర్ ఏరియా ఆసుపత్రి డైరెక్టర్ ఆళ్ల రామచంద్రరావు తెలియజేశారు. రైవాడ జలాశయం నుంచి భారీగా నీరు చేరి శారదా నదిలో ప్రవాహం పెరగడంతో లోతట్టు ప్రాంతాల్లో ముందు జాగ్రత్త చర్యగా అంజయ్య కాలనీ, శ్రీరామనగర్ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుబ్బలక్ష్మి, అనకాపల్లి డిఎస్పి శ్రావణి,అనకాపల్లి జోనల్



కమిషనర్ చక్రవర్తి,తహసిల్దార్ శాంతిభూషణ్ తదితరులు ఈ ప్రాంతాలను సందర్శించి ప్రజలకు తుఫాను వల్ల ఏర్పడిన ఇబ్బందులు వివరించి అక్కడ నివాసం ఉన్న వారందరిని పునరావాస కేంద్రాలకు తరలించడం జరిగిందని రామచంద్రరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు అప్పికొండ గణేష్, బర్నికాను రాము, కసిరెడ్డి వాసు, ఆరుగుళ్ళ అర్జున్, ఈతలపాక మంగరాజు, పెద్దాడ దుర్గారావు, ముప్పిడి మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## ఎలాంటి విపత్తునైనా ఎదుర్కొనే సత్తా ఒక్క చంద్రబాబుకే ఉంది

**శ్రీకాళహస్తి దేవస్థానం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ బిలా స్రవంతి**



**మునగపాక, అక్టోబర్ 29, మనసులో మాట:**రాష్ట్రంలో ఎలాంటి విపత్కర పరిస్థితి ఏర్పడిన ఎదుర్కొనే సత్తా ఒక ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే ఉందని, ప్రజల ప్రాణాలకు ముప్పు ఏర్పడకుండా ముందస్తుగా దుబాయ్ పర్యట్లో ఉన్నప్పటినుండి రాష్ట్రంలోని ఉన్నతాధికారులకు, కూటమిన్ నేతలకు తగు ఆదేశాలు జారీ చేస్తూ మోన్దా తుఫాన్ ను ఎదుర్కోవడంలో సక్సెస్ అయ్యారని శ్రీకాళహస్తి దేవస్థానం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ బేల స్రవంతి కొనియాడారు. ఎక్కడకక్కడే అన్ని శాఖలు అధికారులకు తగు ఆదేశాలు జారీ చేస్తూ తీరప్రాంత వాసులకు సెంటర్లు ఏర్పాటు చేసి వారికి సక్రమమైన రుచికరమైన భోజనం ఏర్పాటు చేసి, గర్భిణీ స్త్రీలను ముందస్తుగా ఆయా ప్రాంతాలకు ఒక దగ్గరకు చేర్చి వారికి సరైన వైద్య సౌకర్యం కల్పించడం, తుఫానులోను కూడా దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించడం, రైతులకు నేను అండగా ఉన్నానని భరోసా పలుకుతూ ముందుకు సాగడం, తుఫానుకు దెబ్బతిన్న జిల్లాలను వెంటనే హెలికాప్టర్లో ఏరియల్ సర్వే నిర్వహించడం అయన దురదృష్టికి నిదర్శనమని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లాంటి నాయకుడు నాయకత్వంలో పనిచేయడం ఒక పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని స్రవంతి చంద్రబాబు సేవలను కొనియాడారు.

## చట్రాపల్లి ,తోక రాయిలో ఐటీడీఏ పీవో పర్యటన

**గూడెం/సీలేరు అక్టోబర్ 29 (మనసులో మాట):**అల్లూరి సీతారామరాజు జిల్లా ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ మరియు జాయింట్ కలెక్టర్ శ్రీమతి పూజ, జీకే వీధి మండలం దారకొండ పంచాయతీలోని తోక రాయి గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె గ్రామ ప్రజలకు తోక రాయి గ్రామంలోని ప్రతి కుటుంబానికి ఆహార సామగ్రిని అందజేయనున్నట్లు జాయింట్ కలెక్టర్ శ్రీమతి పూజ తెలిపారు:బియ్యం: 25 కేజీలుపామాయిల్: 1 కేజీ షుగర్ (చక్కెర): 1 కేజీ కంది పప్పు: 1 కేజీ బంగాళాదుంపలు: 1 కేజీఉల్లిపాయలు: 1 కేజీప్రతి కుటుంబంలోని లబ్ధిదారుల సంఖ్యను బట్టి నగదును వారి వారి ఖాతాల్లో నేరుగా జమ చేయనున్నట్లు జాయింట్ కలెక్టర్ శ్రీమతి పూజ వెల్లడించారు. ఒక లబ్ధిదారుడు ఉంటే: 1,000 ఇద్దరు లబ్ధిదారులు ఉంటే: 2,000ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ లబ్ధిదారులు ఉంటే: 3,000జీకే వీధి మండల తాసిల్దార్ అన్నాజి రావు



పర్యవేక్షణలో దారకొండ పునరావాస కేంద్రంలో ఆశ్రయం పొందుతున్న తోక రాయి గ్రామస్తులకు కల్పిస్తున్న భోజన సదుపాయాలను జేసీ శ్రీమతి పూజ దగ్గరుండి పరిశీలించారు.కార్యక్రమంలో ఎంపీడీవో రమణ బాబు, ఏపీవో రాంప్రసాద్, దుమంత్ సత్యనారాయణ, దారకొండ వీఆర్వో ముర్ల సత్యనారాయణ, సచివాలయం సెక్రటరీ రాజ్యలక్ష్మి, సచివాలయం సిబ్బంది, మరియు స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

## గంభీరం కాలనీలో పర్యటించిన గంటా రవితేజ



**మధురవాడ(మనసులో మాట )అక్టోబర్ 29:** మొంథా తుపాను కారణంగా సమస్యలు ఎదుర్కొంటున్న జీవీఎంసీ 5 వ వార్డు గంభీరం జె.ఎన్.యు.ఆర్.ఎం. కాలనీలో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తనయుడు, టీడీపీ యువ నాయకుడు గంటా రవితేజ బుధవారం పర్యటించారు. తాగునీరు, డ్రైనేజ్ సౌకర్యాల పునరుద్ధరణకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. తుపాను తీవ్రత వల్ల ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టాలు సంభవించకుండా అధికార యంత్రాంగం అప్రమత్తమైందని పేర్కొన్నారు. అస్తవ్యస్త డ్రైనేజ్ వ్యవస్థ కారణంగా వ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. స్థానిక కార్పొరేటర్ మొల్లి హేమలత, వై.జీవన్ కుమార్, బమ్మిడి తారక్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## సబ్బవరం మండలంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్

**సబ్బవరం, అక్టోబర్ 29,(మనసులో మాట)** :సబ్బవరం మండలంలోని మొంథా తుఫాను ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు నియోజకవర్గంలో గల సబ్బవరం మండలం లో నేషనల్ హైవే మరియు సబ్బవరం, గుల్లేపల్లి రోడ్డు ఆదిరెడ్డిపాలెం వద్ద బ్రిడ్జి పై నీరు ఎక్కువగా ప్రవహించడంతో రాకపోకలు ఆగిపోవడంతో తక్షణమే కలెక్టర్ విజయ్ కృష్ణన్ అధికారులతో అక్కడకి చేరుకిని పరిశీలించి తక్షణమే ఇరిగేషన్ వారు చర్యలు తీసుకొని ప్రజలకు ఇబ్బంది లేకుండా చేయాలని సూచించారు



కార్యక్రమంలో అధికారులు, స్పెషలాఫీసర్ మంజులవాని తహశీల్దార్ బి. చిన్నికృష్ణ, ఎంపీడీవో బి పద్మజ, సర్కిల్ ఇన్స్పెక్టర్ రామచంద్రరావు లు పాల్గొన్నారు

## తుఫాన్ నష్టం పై సూచనలిస్తున్న ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్

గునుపూడి సచివాలయంలో**అక్టోబర్ 29,(మనసులో మాట)** తుఫాను నష్టాన్ని ఎలా గుర్తించాలో సిబ్బందికి సూచనలు ఇస్తున్న కార్యదర్శి.బత్తుల రమేష్,ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కొంద్రు మరిడయ్య గ్రామంలో తుఫాను కారణంగా పడిపోయిన లేక కూలిపోయిన ఇళ్ళను గుర్తించి వాటిలో నివాసం ఉన్నవారిని.సురక్షిత ప్రాంతాలకు తరలించాలి అలాగే పునరావాసం దగ్గర ఆహారం,నీరు అందుబాటులో ఉండేలా చూడాలని.కార్పొరేషన్ డైరెక్టర్ మరిడయ్య సూచించారు కాలువల్లో చెత్త అడ్డుగా ఉంటే పంచాయతీ సిబ్బంది వాటిని తొలగించే ప్రయత్నం.చేయండి చెత్త బలంగా ఉంటే జెసిపి సహాయంతో తొలగించాలని సూచించారు,గునుపూడి గ్రామంలో కొన్ని ఇల్లు పాక్షింగా దెబ్బ తిన్నట్లుగా అధికారు గుర్తించి వాటిపై పూర్తి విచారణ చేస్తున్నారు దెబ్బతిన్న ఇళ్లు ,అదే ఇంట్లో నివాసం ఉన్న వారి పేరున ఇంటిపన్నూ ఉంటే వాటికి పునరావాస పథకంలో ప్రభుత్వం నుండి నష్ట పరిహారం అందేలా చూస్తామని చెప్పారు కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వేముల సూర్యనారాయణ,సచివాలయం,అంగన్వాడీ,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక

తెలంగాణ

| | | | | |
|---|---|---|---|---|
| హైదరాబాద్ | రంగారెడ్డి | మహబూబ్ నగర్ | మెదక్ | నల్గొండ |
| నిజామాబాద్ | ఆదిలాబాద్ | కరీంనగర్ | వరంగల్ | ఖమ్మం |

గురువారం 30 అక్టోబర్ 2025




# హైదరాబాద్‌లో పలుచోట్ల భారీ వర్షం

- అప్రమత్తంగా ఉండాలని అధికారుల హెచ్చరిక

**హైదరాబాద్, అక్టోబర్ 29 (మనసులో మాట):**

హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో తెల్లవారుజాము నుంచి భారీ వర్షం కురిసింది. మొంథా తుఫాన్ ప్రభావంతో నగరం ముసురేసింది. పలుచోట్ల గట్టిగానే కురిసింది. ఈ నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి ఆదేశించారు. నగరంలో కురుస్తున్న వర్షం వల్ల ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని రకాల ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. తరచూ.. సీవరేజీ ఓవర్ ఫ్లో అయ్యే మ్యాన్ హోల్స్ గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని తెలిపారు. ముంపునకు గురైన ప్రాంతాల్లో మ్యాన్‌హోల్స్ దగ్గర హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. డీప్ మ్యాన్‌హోల్స్ దగ్గర సీవరేజి సూపర్‌వైజర్లు ఉండేలా ఆదేశాలు జారీ చేశారు. నగర ప్రజలు ఎలాంటి పరిస్థితుల్లోనూ మ్యాన్‌హోల్స్ మూతలను తెరవకూడదని అశోక్ రెడ్డి సూచించారు. ఎమర్జెన్సీ కోసం జలమండలి హెల్ప్ లైన్ 155313కి కాల్ చేయాలని ఆయన కోరారు. జంట జలాశయాల గేట్లు ఎత్తిన నేపథ్యంలో జలమండలి అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. కాగా, మొంథా తుఫాన్ ప్రభావం కారణంగా తెలంగాణలోని పలు చోట్ల భారీ వర్షాలు కురుస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే నగరంలో గత కొన్ని రోజులుగా వర్షాలు పడుతున్నాయి.



హైదరాబాద్ నగరంలో కురుస్తున్న భారీ వర్షాలతో ప్రజలు అతలాకుతలం అవుతున్నారు. వర్షాలతో రోడ్లన్నీ చెరువులను తలపిస్తున్నాయి. మ్యాన్‌హోల్స్ పొంగిపొర్లుతున్నాయి. పలు కాలనీలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. ట్రాఫిక్ నిలిచిపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.

# నష్టం జరగకుండా అప్రమత్తంగా ఉండండి

## మొంథా తుపాన్ నేపథ్యంలో అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు

**హైదరాబాద్, అక్టోబర్ 29 (మనసులో మాట):**

రాష్ట్రంలో మొంథా తుఫాన్ ప్రభావంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నత స్థాయి అధికారులను అప్రమత్తం చేశారు. వరి కోతలు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నేపథ్యంలో రైతులకు ఎటువంటి నష్టం వాటిల్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు, పారిశుద్ధ్యం, వైద్య సేవలు, మరియు రహదారుల పర్యవేక్షణపై ముఖ్యమంత్రి పలు శాఖలకు స్పష్టమైన మార్గదర్శకాలను జారీ చేశారు.

### తుపాన్ ప్రభావం అధికంగా ఉండే జిల్లాలు

ఉమ్మడి ఖమ్మం, ఉమ్మడి వరంగల్, ఉమ్మడి నల్గొండ జిల్లాల్లో మొంథా తుఫాన్ ప్రభావం అధికంగా ఉండగా, హైదరాబాద్ సహా ఇతర జిల్లాల్లోనూ భారీ వర్షాలు కురుస్తుండడంతో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. వరి కోతల సమయం కావడంతో పాటు పలు చోట్ల కళ్లాల్లో ధాన్యం ఆరబోసిన నేపథ్యంలో రైతులకు ఎటువంటి నష్టం వాటిల్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాల్లోనూ తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ జంక్షన్‌లో గోల్కొండ ఎక్స్ ప్రెస్, గుండ్రాతిమడుగు స్టేషన్‌లో కోణార్క్ ఎక్స్‌ప్రెస్ నిలిచిపోవడంతో పలు రైళ్లను దక్షిణ మధ్య రైల్వే అధికారులు దారిమళ్లించారు. ఈ నేపథ్యంలో ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి చెప్పారు.



### సహాయక చర్యలు, నీటిపారుదల పర్యవేక్షణ

తుపాన్ ప్రభావం అధికంగా ఉన్న జిల్లాల్లో ఎస్‌డీఆర్ఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు సమన్వయంతో పనిచేయాలని, జిల్లా కలెక్టర్లు ఆయా బృందాలకు తగిన మార్గదర్శకత్వం వహించాలని సూచించారు. వాగులు, వంకలు పొంగే ప్రమాదం ఉన్నందున జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండి, లోతట్టు ప్రాంతాల కుటుంబాలను సహాయక శిబిరాలకు తరలించాలన్నారు. నీటి పారుదల శాఖ అధికారులు రిజర్వాయర్లు, చెరువులు, కుంటల నీటి మట్టాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, నీటి విడుదలపై ముందుగానే కలెక్టర్లకు మరియు క్షేత్రస్థాయి సిబ్బందికి సమాచారం ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పూర్తిగా నిండిన చెరువులు, రిజర్వాయర్ల వద్ద ఇసుక బస్తాలను ముందుగానే సిద్ధంగా ఉంచాలన్నారు. రోడ్లపై నీరు నిలిచిన ప్రాంతాల్లో, లో లెవల్ బ్రిడ్జీలు, కాజ్‌వేలపై నుంచి రాకపోకలను పూర్తిగా నిషేధించాలని, పోలీసులు, రెవెన్యూ అధికారులు వాటి సమీపంలో బారికేడ్లు ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.

### పారిశుధ్య, వైద్య సేవలు

తుపాన్ ప్రభావంతో వర్షపు నీరు నిలువ ఉండి దోమలు, ఇతర క్రిమికీటకాలు విజృంభించే అవకాశం ఉన్నందున నగర, పురపాలక, గ్రామ పారిశుద్ధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని ముఖ్యమంత్రి చెప్పారు. వైద్యారోగ్య శాఖ తగినంత మందులు అందుబాటులో ఉంచుకోవాలని, అవసరమైన చోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రాణనష్టం, ఆస్తినష్టం, పశునష్టం చోటుచేసుకోకుండా అన్ని శాఖలు జాగ్రత్తలు వహించాలన్నారు. రెవెన్యూ, విద్యుత్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, వైద్యారోగ్య, పోలీస్, అగ్నిమాపక శాఖలు, ఎస్‌డీఆర్ఎఫ్ సిబ్బంది సమన్వయంతో పని చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. హైదరాబాద్ నగరంలో ప్రజల నుంచి వచ్చే వినతులకు జీహెచ్ఎంసీ, హైడ్రా, ఎస్‌డీఆర్ఎఫ్, అగ్నిమాపక శాఖ సిబ్బంది తక్షణమే స్పందించాలని ఆదేశించారు.

### ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా

# చర్యలు తీసుకోండి

## రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, అక్టోబర్ 28 (మనసులో మాట):**

"మొంథా" తుపాను ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలతో జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. రైతులకు నష్టం వాటిల్లకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని వ్యవసాయ, మార్కెటింగ్, రెవిన్యూ, డిఆర్డీఓ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.



కొనుగోలు కేంద్రాలకు రైతులు తరలించిన వరి ధాన్యం నిల్వలతో పాటు ఆయా ప్రాంతాల్లో ఆరబెట్టిన పంట ధాన్యం వర్షానికి తడిసి నష్టపోకుండా రైతులకు టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలని సూచించారు. తుపాను ప్రభావం గురించి రైతులకు తెలియజేస్తూ, అప్రమత్తం చేయాలని తెలిపారు.. తుఫాన్ ప్రభావం తగ్గే వరకు వరి కోతలు జరపకుండా రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు ధాన్యం పంపిన వెంటనే దిగుమతి చేసుకునేలా అధికారులు పర్యవేక్షణ జరపాలని, వెంటవెంటనే ట్రక్ షీట్లు తెప్పించుకుని ట్యాబ్ ఎంట్రీలు చేయించాలని అధికారులను ఆదేశించారు. తడిసిన ధాన్యం పాడవకుండా రైతులు వ్యవసాయ అధికారులు సూచించే పద్ధతులు పాటించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# కేంద్ర నిధులను దారి మళ్లించొద్దు

- 'కరీంనగర్'కు అధిక నిధులు మంజూరు చేస్తున్నాం
- 15వేల మంది విద్యార్థులకు ఉచిత సైకిళ్లు
- అంగన్వాడీ టీచర్లకు ఉచితంగా ట్యాబ్స్
- ప్రభుత్వాసుపత్రుల్లో మందులకూ నిధులు ఇస్తాం
- పార్టీలకు అతీతంగా అభివృద్ధి పనులు
- మంజూరైన పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, దిశ కమిటీ చైర్మన్ బండి సంజయ్ కుమార్




**కరీంనగర్, అక్టోబర్ 29 (మనసులో మాట)**

కేంద్ర ప్రభుత్వ పథకాల కింద విడుదలైన నిధులను ఇతర కార్యక్రమాలకు దారి మళ్లించవద్దని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, దిశ (జిల్లా అభివృద్ధి, కోఆర్డినేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ) చైర్మన్ బండి సంజయ్ కుమార్ అధికారులను హెచ్చరించారు. ముఖ్యంగా, పీఎం శ్రీ నిధులను మళ్లించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో బుధవారం జరిగిన కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల దిశ సమావేశంలో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. పార్టీలకు అతీతంగా అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, రాష్ట్రంలో అత్యధికంగా కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గానికే కేంద్ర నిధులు తీసుకువచ్చామని బండి సంజయ్ కుమార్ తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతోనే అభివృద్ధి సాధ్యమని వెల్లడించారు. కరీంనగర్ అభివృద్ధికి 851 కోట్ల రూపాయల ఎంపీ నిధులను కేటాయించామని అన్నారు.

ఎంపీ నిధుల ద్వారా మంజూరైన పనులన్నింటినీ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గన్నేరువరం బ్రిడ్జి, కేంద్రం 'సేతు బంధన్' పథకం ద్వారా మంజూరు చేసిన కరీంనగర్ ఆర్‌ఓబీ నిర్మాణం తదితర పనులన్నీ వేగవంతం చేయాలని ఆదేశించారు.

### విద్య, వైద్య రంగాల్లో ప్రోత్సాహం

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఇప్పటికే 15,000 సైకిళ్లు ఉచితంగా అందజేశామని, మరో 5,000 సైకిళ్లు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని మంత్రి ప్రకటించారు. అలాగే, కరీంనగర్ సిరిసిల్ల జిల్లాలోని అంగన్వాడీ టీచర్లకు రోజువారి నివేదికల సమర్పణ కోసం ఉచితంగా ట్యాబ్‌లు అందజేస్తామని వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలల్లో టాయిలెట్స్, మౌలిక సదుపాయాలు అవసరమైతే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.

### ప్రభుత్వాసుపత్రుల్లో మందులకు నిధులు

ప్రభుత్వాసుపత్రుల్లో ఆధునిక సౌకర్యాలు కల్పించాలన్న ఉద్దేశంతో హుజురాబాద్, హుస్నాబాద్, జమ్మికుంట, సిరిసిల్ల ఆసుపత్రులకు అవసరమైన పరికరాలు ఏర్పాటు చేయిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. రానున్న నాలుగు సంవత్సరాల కాలానికి సరిపడా మందుల ఇండెంట్ తనకు సమర్పించాలని, నిధులు సమకూరుస్తానని వెల్లడించారు. ఆయుష్మాన్ భారత్ రిజిస్ట్రేషన్లు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు.సోలార్ పవర్ వినియోగం పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ పథకాల గురించి ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని మంత్రి అధికారులకు సూచించారు.

### మౌలిక సదుపాయాలు కల్పించాలి

ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ మల్కా కొమరయ్య మాట్లాడుతూ పాఠశాలల్లో మరుగుదొడ్లు, విద్యుత్ తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. తన క్షేత్రస్థాయి పర్యటనలో అనేక పాఠశాలల్లో కనీస సౌకర్యాలు లేవని వెల్లడించారు. కస్తూరిబా పాఠశాలల్లో సిబ్బంది వేతనాలు పెంచాలని, మోడల్ స్కూల్ సిబ్బందికి ప్రతినెలా క్రమం తప్పకుండా వేతనాలు చెల్లించాలని సూచించారు. మధ్యలో చదువు ఆపేసిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి వారిని తిరిగి పాఠశాలలో చేర్పించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు. విద్య, వైద్యం తదితర రంగాల్లో కేంద్రం అనేక నిధులు వెచ్చించి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని అన్నారు. ప్రజలు ఈ పథకాలను సద్వినియోగం చేసుకునేలా వారికి గ్రామస్థాయిలో అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారుల్లో ఉందని అన్నారు. ఈ సమావేశంలో కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి పాల్గొన్నారు.

# కేబినెట్‌లోకి అజారుద్దీన్?

**హైదరాబాద్, అక్టోబర్ 29 (మనసులో మాట):**

తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో మరో ముఖ్యమైన ఘట్టం ఆవిష్కృతం కానుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర మంత్రివర్గాన్ని త్వరలోనే విస్తరించనున్నట్లు తెలుస్తోంది. ఈ విస్తరణలో భారత క్రికెట్ మాజీ కెప్టెన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహ్మద్ అజారుద్దీన్‌కు మంత్రిగా అవకాశం కల్పించనున్నట్లు విశ్వసనీయ వర్గాలు సమాచారం అందిస్తున్నాయి.

### ఎల్లుండి ప్రమాణస్వీకారం?

రాష్ట్ర మంత్రివర్గంలో అజారుద్దీన్‌ను చేర్చడానికి ఏఐసీసీ నుంచి ఇప్పటికే గ్రీన్ సిగ్నల్ లభించినట్లు సమాచారం. అందుతున్న వివరాల ప్రకారం, ఎల్లుండి ఆయన మంత్రిగా ప్రమాణస్వీకారం చేయనున్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీలో అజారుద్దీన్ చురుకైన పాత్ర పోషిస్తున్నారు. అజారుద్దీన్‌కు మంత్రివర్గంలో చోటు కల్పించడం ద్వారా, హైదరాబాద్ నగరంతో పాటు రాష్ట్ర రాజకీయాలపై కాంగ్రెస్ తమ పట్టును మరింత బలోపేతం చేసుకోవాలని యోచిస్తున్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రస్తుతం తెలంగాణ కేబినెట్‌లో సభ్యుల సంఖ్య, మరియు అజారుద్దీన్‌కు ఏ కీలక శాఖ కేటాయించబడుతుందనే దానిపై ఉత్కంఠ నెలకొంది. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడగానే పూర్తి వివరాలు తెలిసే అవకాశం ఉంది.



# హై అలర్ట్‌గా ఉండాలి

- ఆర్ అండ్ బి అధికారులకు మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి సూచన



**హైదరాబాద్, అక్టోబర్ 29 (మనసులో మాట):**

'మొంథా' తుపాను కారణంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఆర్ అండ్ బి శాఖ అధికారులను అప్రమత్తం చేశారు. బుధవారం నాడు ఆర్ అండ్ బి ఈఎన్సీలు, సీఈలు, ఎస్ఈలతో మంత్రి ఫోన్‌లో మాట్లాడారు. ఆర్ అండ్ బి అధికారులు ప్రతి ఒక్కరు ఫీల్డ్ లెవెల్లో హై అలర్ట్‌గా ఉండాలని సూచించారు. అత్యవసరం అయితే తప్పా ఎవరూ సెలవుపై వెళ్లొద్దు అని మంత్రి స్పష్టం చేశారు. లో కాజ్‌వేలు, కల్వర్టుల వద్ద ప్రమాద హెచ్చరికలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలను అప్రమత్తం చేయడానికి పోలీస్, రెవెన్యూ, విద్యుత్, ఇరిగేషన్, పీఆర్ శాఖలతో సమన్వయం చేసుకోవాలన్నారు. ఆర్ అండ్ బి ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ సెంటర్‌ను అన్ని జిల్లాలతో అనుసంధానం చేసి, ఆర్ అండ్ బి సర్కిల్ వారీగా అన్ని జిల్లాల్లోని పరిస్థితులను ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలన్నారు. ఎమర్జెన్సీ ప్రజా రవాణాకు ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ మార్గాలు చూపాలనీ, అందుకు తగ్గ చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. మాన్సూన్ సీజన్‌లో ఇంజనీర్లు క్షేత్ర స్థాయిలో చేపట్టిన జాగ్రత్త చర్యలు ప్రశంసనీయమని, అదే స్ఫూర్తిని ఈ సమయంలో కూడా కొనసాగించాలని మంత్రి కోరారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అత్యవసరమైతేనే ప్రజలు రోడ్ల పైకి రావాలనీ, అధికారులు సూచించే జాగ్రత్తలు పాటించాలని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# ఈవీఎంల రెండో విడత రాండమైజేషన్ పూర్తి

**హైదరాబాద్, అక్టోబర్ 29 (మనసులో మాట):**

జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నిక ఏర్పాట్లలో భాగంగా, బుధవారం కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో రెండో విడత ఈవీఎంల రాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎన్నికల సంఘం నియమించిన జనరల్ అబ్జర్వర్ రంజిత్ కుమార్, పోలీస్ అబ్జర్వర్ ఓం ప్రకాశ్ త్రిపాఠీ, వ్యయ పరిశీలకుడు సంజీవ్ కుమార్ లాల్, రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థుల ఏజెంట్లు సమక్షంలో ఈసీఐ మార్గదర్శకాల మేరకు పారదర్శకంగా నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి , జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్, అదనపు కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, రిటర్నింగ్ ఆఫీసర్ పి. సాయి రామ్ తదితర ఎన్నికల అధికారులు హాజరయ్యారు. ఈ రాండమైజేషన్ ద్వారా పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలను నిష్పక్షపాతంగా కేటాయించడం జరుగుతుంది.



మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

## నిత్యావసర కిట్ల అందజేత



**నిర్మల్, అక్టోబర్ 29 (మనసులో మాట):**

భారీ వర్షాలు, వరదల కారణంగా నష్టపోయిన ప్రజలకు సాయంగా నిత్యావసర సరుకులతో కూడిన కిట్లను నెస్లే సంస్థ తరఫున జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ కు బుధవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్లో అందజేశారు. జిల్లాలో వరదల వలన ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద ప్రజలకు సాయం అందించాలనే ఉద్దేశంతో నెస్లే సంస్థ మొత్తం 600 నిత్యావసర సరుకుల కిట్లను అందజేసిందని కలెక్టర్ తెలిపారు. ఈ కిట్లు ప్రభావిత కుటుంబాలకు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని కలెక్టర్ అన్నారు. సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చిన నెస్లే సంస్థ ప్రతినిధులను కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో నెస్లే సంస్థ మేనేజర్ వసీం అహ్మద్, బోస్కో నెట్ ప్రతినిధి సత్యనారాయణ, ధపాస్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## కౌజు పిట్టల యూనిట్ల గ్రౌండింగ్



**కొత్తగూడెం, అక్టోబర్ 29 (మనసులో మాట):**

జీవనోపాధుల అభివృద్ధి కార్యక్రమాల కింద జిల్లాలో ఎక్కువ సంఖ్యలో కౌజు పిట్టల యూనిట్లను గ్రౌండింగ్ చేయాలనే లక్ష్యంతో చర్యలు చేపట్టినట్టు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ రోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలం రేగళ్ల గ్రామంలో కౌజు పిట్టలు మరియు పోటేళ్ల పెంపకం యూనిట్లను గ్రౌండింగ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రాజెక్టు మేనేజర్ సుమక్క, అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ వెంకయ్య, మండల ఏపీఎం వరంకటేశ్వరరావు మరియు సీసీలు పాల్గొన్నారు.

## 8వ వేతన సవరణ సంఘం గొప్ప నిర్ణయం

### కేబినేట్ నిర్ణయంపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి హర్షం



**హైదరాబాద్, అక్టోబర్ 29 (మనసులో మాట):**

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల వేతన సవరణ దిశగా కేంద్ర కేబినెట్ తీసుకున్న కీలక నిర్ణయంపై కేంద్రమంత్రి జీ. కిషన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. 8వ వేతన సవరణ సంఘం విధివిధానాలను ఆమోదించినందుకు కేంద్ర కేబినెట్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ ఆయన స్పందించారు. కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. 'సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్' అనే ప్రధానమంత్రి నరేంద్రమోదీ నినాదం ఆధారంగా దేశంలోని ప్రతివర్గం సమగ్రాభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కృషికి సరైన గుర్తింపు ఇవ్వడమే కాకుండా, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో ఈ నిర్ణయం కీలక మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. వేతన సవరణతో ఉద్యోగుల్లో ఉత్సాహం పెరగడంతో పాటు, కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో ఉత్పాదకత పెరిగి ప్రజా సేవల నాణ్యత మరింత మెరుగవుతుందన్నారు. ఉద్యోగుల ఆర్థిక స్థితి మెరుగుపడటం ద్వారా దేశీయ వినియోగం పెరిగి, ఆర్థిక వృద్ధికి కూడా ఊతమిస్తుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో ప్రభుత్వం ప్రజల సంక్షేమం, ఉద్యోగుల ప్రయోజనాల కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తోందని కిషన్ రెడ్డి తెలిపారు. ఆయన పేర్కొంటూ మోదీ గారు నాయకత్వం వహించిన తర్వాత 2016లో 7వ వేతన సవరణ కమిషన్ ద్వారా ఉద్యోగులకు అనుకూలమైన సంస్కరణలు తీసుకువచ్చారు. 2006లో జరిగిన 6వ పీఆర్సీలో కనీస వేతనం రూ.7 వేలుగా ఉండగా, 7వ పీఆర్సీలో దాన్ని రెండున్నర రెట్లు పెంచి రూ.18 వేలుగా నిర్ణయించారు. అంతేకాకుండా, కనీసం 3 శాతం ఇంక్రిమెంట్ తప్పనిసరిగా ఇవ్వాలనే నిర్ణయం కూడా మోదీ ప్రభుత్వంలోనే తీసుకున్నారని గుర్తుచేశారు. ఇప్పుడు 8వ పీఆర్సీ ద్వారా కేంద్ర ప్రభుత్వం మరిన్ని మార్పులు తీసుకువచ్చిందని, ఈ నిర్ణయం ద్వారా 50 లక్షలకు పైగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, 65 లక్షలకు పైగా పెన్షనర్లు లబ్ది పొందనున్నారని కిషన్ రెడ్డి తెలిపారు. ఈ నిర్ణయం దేశవ్యాప్తంగా ఉద్యోగుల సంక్షేమానికి, ఆర్థికాభివృద్ధికి ద్విగుణీకృత ఉత్సాహాన్ని నింపుతుందన్నారు.

## ఫీజు బకాయిలను వెంటనే చెల్లించండి: కృష్ణయ్య

**హైదరాబాద్, అక్టోబర్ 29 (మనసులో మాట):**

స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం త్వరలో బీసీ రథయాత్ర చేపట్టనున్నట్లు తెలంగాణ బీసీ సంఘాల జేఏసీ చైర్మన్, ఎంపీ ఆర్.కృష్ణయ్య తెలిపారు. బీసీ రిజర్వేషన్ల అమలును రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పూర్తి చేయకపోతే నవంబరు రెండవ వారంలో రథయాత్ర ప్రారంభించి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపడతామన్నారు. పెండింగ్‌లో ఉన్న ఇంజనీరింగ్, పీజీ, డిగ్రీ కాలేజీ విద్యార్థుల ఫీజు బకాయిలను విడుదల చేయాలని ఎంపీ ఆర్. కృష్ణయ్య మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు. ఈ సందర్భంగా విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఫీజు బకాయిలను విడుదల చేయకపోవడం తగదన్నారు.

# తెలంగాణలో పడకేసిన పాలన

- బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ సర్కార్
- జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాల్సిన సమయం వచ్చింది
- అప్పుడే వారిచ్చిన హామీలు అమలవుతాయి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్, అక్టోబర్ 29 (మనసులో మాట):**

రాష్ట్రంలో పాలన పడకేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. బుధవారం తెలంగాణ భవన్‌లో జరిగిన మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఆయన ప్రభుత్వం, మంత్రుల తీరు పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఏ ఒక్కరూ సంతోషంగా లేరని ఆయన ఫైరయ్యారు. రైతులు పండించిన ధాన్యం, పత్తి కొనుగోలు చేసే పరిస్థితే లేదని చెప్పారు. అన్నదాతలకు బోనస్, పెట్టుబడి సాయం, విత్తనాలు, ఎరువులు కూడా అందట్లేదని అన్నారు. ఎరువుల కోసం లైన్‌లో నిలబడి రైతు చనిపోయిన దుస్థితి రాష్ట్రంలో నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. రూ.73వేల కోట్లు రైతుబంధు రూపంలో రైతుల అకౌంట్లు వేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదైతే.. ఆ రైతుల గోస పట్టించుకోని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని ఆగ్రహం వ్యక్తం చేశారు కేటీఆర్.

### ఉద్యోగాల పేరుతో మోసం

రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులను కూడా రేవంత్ రెడ్డి మోసం చేశారని మండిపడ్డారు కేటీఆర్ పేర్కొన్నారు. మొత్తం మీద ఇప్పటి వరకు ఇచ్చినవి ఆరు, ఏడు వేల ఉద్యోగాలు కూడా లేవని ఎద్దేవా చేశారు. దీనిపై మంత్రులు అబద్ధాలు చెబుతున్నారని.. కానీ వారు కూడా ఒకరికి ఒకరు పొంతన లేని నెంబర్లు చెబుతున్నారంటూ సెటైర్లు వేశారు. యువతులకు స్కూటీ, మహిళలకు నెలకు రూ.2500, తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ మాట తప్పిందంటూ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫ్రీ బస్ పేరు చెప్పి.. ఆ డబ్బులు పురుషుల నుంచి లాక్కుంటున్నారని గుర్తుచేశారు. పదే పదే ఇందిరమ్మ రాజ్యం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్.. ఆ ఇందిరమ్మ రాజ్యంలో ఒక్క ఇల్లు కూడా కట్టకపోగా.. వేలాది ఇళ్లను నేలమట్టం చేసిందని ఆయన మండిపడ్డారు. పెద్దల ఇండ్ల జోలికి వెళ్లిన హైడ్రా.. పేదల ఇల్లు కనిపిస్తే కూల్చివేస్తోందంటూ మండిపడ్డారు. మంత్రులు జూబ్లీహిల్స్‌లో గల్లీ లీడర్లలా తిరుగుతూ.. పాలనను పక్కన పెట్టేశారని ఫైరయ్యారు.

### బీఆర్ఎస్ హయాంలోనే కాపులకు సముచిత గౌరవం

మున్నూరు కాపులకు కేసీఆర్ ఎంతో చేశారని గుర్తు చేశారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మున్నూరు కాపులకు సముచిత గౌరవం, సముచిత ప్రాధాన్యం ఇచ్చిన ఘనత కేసీఆర్‌దేనని అన్నారు. 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామంటూ బీసీలను కాంగ్రెస్ సర్కార్ మోసం చేస్తోందని ఫైరయ్యారు. పార్లమెంట్‌లో రాజ్యాంగ సవరణ చేస్తేనే ఇది జరుగుతుందని తాము ముందే చెప్పినా.. ఈ ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని మండిపడ్డారు. కనీసం.. ఎన్నికలకు ముందు బీసీలకు ఇచ్చిన హామీలనైనా అమలు చేయాలని ఆయన హితవు పలికారు. బీసీలకు ఏడాదికి రూ.20వేల కోట్ల చొప్పున ఐదేళ్లలో లక్ష కోట్ల బడ్జెట్ ఇస్తామని చెప్పి.. ఇప్పుడెందుకు ఇవ్వట్లేదో చెప్పాలని నిలదీశారు. బీసీలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాల్సిందేనని డిమాండ్ చేశారు కేటీఆర్.

### జూబ్లీహిల్స్ లో బుద్ధి చెప్పాలి

ఈ ప్రభుత్వానికి బుద్ధి చెబితేనే వారిచ్చిన హామీలు అమలవుతాయని కేటీఆర్ పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్‌ను గెలిపించి కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ మోసపూరిత మాటలను నమ్మవద్దని హితవుపలికారు. రెండేళ్ల కిందట ఇలాంటి హామీలనే నమ్మి ప్రజలు మోసపోయారని గుర్తు చేశారు. ఇప్పుడు కూడా ప్రజలకు డబ్బులు ఇచ్చి ఓట్లు కొనుగోలు చేసేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందన్నారు కేటీఆర్. అయితే.. పైసలు ఇస్తే తీసుకొని.. ఓటు మాత్రం బీఆర్ఎస్‌కు వేయాలని చెప్పారు. వారిచ్చే రెండు వేలు తీసుకొని.. మిగితా 58వేలు ఎప్పుడిస్తారని ప్రశ్నించాలంటూ ప్రజలకు సూచించారు. మరోవైపు.. దొంగ ఓట్లతో అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు కేటీఆర్. ఇప్పటికే కాంగ్రెస్ 12, 13వేల దొంగ ఓట్లు సృష్టించినట్లు తెలుస్తోందని.. ప్రజలు స్వయంగా బూత్‌లకు వెళ్లి ఓటు వేసి.. వాళ్లకు బుద్ధి చెప్పాలని అన్నారు. ఇది కారుకు, బుల్డోజర్‌కు మధ్య జరుగుతున్న ఎన్నికలన్న ఆయన.. బీఆర్ఎస్‌ను గెలిపించి.. బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

# నవీన్ యాదవ్ బెదిరింపులు సహించేది లేదు

- బీఆర్ఎస్ నేత ప్రవీణ్ కుమార్ హెచ్చరిక



**హైదరాబాద్, అక్టోబర్ 29 (మనసులో మాట):**

జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ బెదిరింపు వ్యాఖ్యలపై బీఆర్ఎస్ సీనియర్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్రంగా స్పందించారు. నవీన్ యాదవ్ గల్లీ కూడా దాటనియ్యను అంటున్నాడు.. జూబ్లీహిల్స్ నీ అయ్యా జాగీరా? అని నవీన్ యాదవ్‌ను ఆర్ఎస్పీ ప్రశ్నించారు. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత తరపున ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మీడియాతో మాట్లాడారు. నేను తలచుకుంటే జూబ్లీహిల్స్ దాటనియ్యను అంటున్నాడు నవీన్ యాదవ్. నేను ఓపెన్‌గా అడుగుతున్నా.. జూబ్లీహిల్స్ నీ అయ్యా జాగీరా..? పోలీసులు ఎక్కడ పోయారు. సుమోటో కేసులు ఎందుకు నమోదు చేయడం లేదు. నవీన్ యాదవ్‌పై క్రిమినల్ కేసు నమోదు చేయాలన్నారు. పోలీసులు నవీన్ యాదవ్‌కు సపోర్టు చేస్తున్నారని ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. ఎన్నికలకు ముందు, అసెంబ్లీకి పోకముందే ఇంత రౌడీయిజం చేస్తున్నారు. వీళ్ల పహిల్వాన్‌లు బస్తీల్లోకి వచ్చి అరాచకం చేస్తారు. ఇక్కడ సీసీ కెమెరాలు పెట్టండి.. గుండాయిజం పెరుగుతుందని ఓ మహిళ ఆందోళన వ్యక్తం చేసింది. కేసీఆర్ అధికారంలో నుంచి పోయినప్పటి నుంచి బస్తీల్లో గుండాయిజం పెరిగిందని ఆమె చెప్పారు. మరి ముఖ్యంగా మహిళలు అభద్రతాభావంతో ఉన్నారు. గుండాగిరి, దౌర్జన్యం పోవాలంటే కారు గుర్తుకు ఓటేయాలి అని ఆర్ఎస్పీ పిలుపునిచ్చారు. మాజీ కార్పొరేటర్ బాబా ఫసీయుద్దీన్ ఓ వ్యక్తికి ఫోన్ చేసి మీ ఇంట్లో గంజాయి పెట్టి ఉల్టా కేసులు నమోదు చేయిస్తామని బెదిరింపులకు గురి చేస్తున్నారు. ఇలా ధమ్కీలు ఇవ్వడం ఎంత వరకు కరెక్ట్. వీళ్లందరు రేపు మన ఇండ్లలో తిండి కాదు పెట్టేది గంజాయి. కేసీఆర్ అందరికి తిండి పెడితే.. వీళ్లు అందరి ఇంట్లో గంజాయి పెట్టి కేసులు పెడతామని బెదిరిస్తున్నారు. జూబ్లీహిల్స్ ప్రజలంతా నవంబర్ 11వ తేదీన కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పేందుకు వేచి చూస్తున్నారు అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు.

# ఎఫ్ఏక్యూ నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోళ్లు

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ




**భూపాలపల్లి, అక్టోబర్ 29 (మనసులో మాట):**

రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, ప్రభుత్వ మార్గదర్శకాలు మరియు ఎఫ్ఏక్యూ నిబంధనలకు అనుసరించి ధాన్యం కొనుగోలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. బుధవారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో ఖరీఫ్ ధాన్యం కొనుగోలుపై రెవెన్యూ, పౌర సరఫరాలు, పౌర సరఫరాల సంస్థ, వ్యవసాయ, సహకార, రవాణా, గ్రామీణాభివృద్ధి శాఖాధికారులు, రైస్ మిల్లర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సీజన్‌లో మొత్తం 44,396 హెక్టార్లలో వరి పంట సాగు జరిగిందని, దాదాపు 1.52 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు చేరే అవకాశం ఉన్నందున, గత సంవత్సరం అనుభవాలను దృష్టిలో ఉంచుకుని పకడ్బందీగా కొనుగోలు ప్రక్రియ నిర్వహించాలని అధికారులకు, మిల్లర్లకు సూచించారు. జిల్లాలో సహకార సంఘాలు, డిఆర్డీఏ ద్వారా 204 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. నవంబర్ మొదటి వారం నుండి కోతలు ప్రారంభం అవుతున్నందున నిర్దేశించిన ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాలు ఎత్తైన ప్రదేశంలో ఏర్పాటు చేసి కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రతి కేంద్రాన్ని పరిశీలించి ఏర్పాట్లుపై ధ్రువీకరణ నివేదికలు ఇవ్వాలని పేర్కొన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వేగంగా మిల్లులకు తరలించేలా తగిన సంఖ్యలో లారీలు అందుబాటులో ఉంచాలని సూచించారు. కొనుగోలు తదుపరి తక్షణమే ఆన్లైన్ ప్రక్రియ పూర్తి చేయాలని స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో సరిపడ గన్నిసంచులు, టర్పాలిన్‌లు,ఎలక్ట్రానిక్ కాంటాలు, ఎఫ్.ఏ.క్యూ నిబంధనలు, కనీస మద్దతు ధర వివరాలతో రెండు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ధాన్యంలో రాళ్లు, మట్టి గుల్లలు లేకుండా ప్యాడి క్లీనింగ్ మిషన్లతో శుభ్రపరిచే చర్యలు తీసుకోవాలన్నారు. కొనుగోలు జరిగిన వెంటనే ఏపీఎంలు, సహకార సంఘాల సీసీలు రైతుల వివరాలను ట్యాబ్‌లో నమోదు చేయాలని, గరిష్టంగా 48 గంటల్లో రైతుల బ్యాంక్ ఖాతాల్లోకి నగదు జమయ్యేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి అవకతవకలు చోటు చేసుకున్నా కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. అధికారులు సమన్వయం పాటిస్తూ ధాన్యం కొనుగోళ్లను పారదర్శకంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం ధాన్యం కొనుగోలు ప్రక్రియపై పవర్ పాయింట్ ద్వారా అవగహన కల్పించారు. సమావేశంలో రెవెన్యూ ఆదనపు కలెక్టర్ అశోక్ కుమార్, పౌరసరఫరాల అధికారి కిరణ్ కుమార్, డిఎం రాములు, సహకార అధికారి వాలియానాయక్, వ్యవసాయ అధికారి బాబురావు, డి ఆర్ డి ఓ బాలకృష్ణ, మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలకు సెలవులు : కలెక్టర్ రాహుల్ శర్మ

**భూపాలపల్లి, అక్టోబర్ 29 (మనసులో మాట):**

మొంథా తుఫాను ప్రభావం దృష్ట్యా భద్రతా చర్యలలో భాగంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్యాల పాఠశాలలతో పాటు అంగన్‌వాడీ కేంద్రాలకు 30వ తేదీ గురువారం సెలవు ప్రకటించినట్లు భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. వాతావరణ శాఖ హెచ్చరికలను పరిగణనలోకి తీసుకొని విద్యార్థులు, చిన్నారుల భద్రతా చర్యలపై జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరిస్తోందని ఆయన పేర్కొన్నారు. అన్ని మండలాల విద్యాశాఖాధికారులు, ప్రధానోపాధ్యాయులు, మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది తమ పరిధిలోని పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలకు ఈ సమాచారాన్ని తక్షణమే తెలియజేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. తుఫాను పరిస్థితులపై జిల్లా నియంత్రణ కేంద్రం నిరంతరం పర్యవేక్షణ చేస్తోందని, అత్యవసర సందర్భాల్లో వెంటనే సమాచారం అందించాలనివిజ్ఞప్తి చేశారు.

# కనుల పండుగగా ఉద్దాల మహోత్సవం

- మార్మోగిన గోవిందా నామస్మరణ
- ఉత్సవానికి పోటెత్తిన భక్తజనం
- స్వామివారికి పాదుకులకు తాకేందుకు బారులు తీరిన భక్తులు

**చిన్న చింతకుంట, అక్టోబర్ 29 (మనసులో మాట):**

తిరుమల తిరుపతి వేంకటేశ్వరస్వామి ప్రతి రూపమైన మహబూబ్‌నగర్ జిల్లా చిన్నచింతకుంట మండలం అమ్మాపూర్ కొండల్లోని కాంచనగుహలో స్వయంభూగా వెలసి పేదల తిరుపతిగా పేరుగాంచిన కురుమూర్తి స్వామి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ప్రధాన ఘట్టమైన ఉద్దాల మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. వడ్డేమాన్ లోని ఉద్దాల కర్మాగారంలో దళితులు నియమనిష్ఠలతో కురు మర్తి స్వామి, పద్మావతి అమ్మవార్ల పాదుకలను తయారు చేశారు. పల్లమర్రి లోని మేదరులు తయారు చేసిన చాట ఉద్దాల మండపానికి రాగానే స్వామివారి పాదుకలను చాటలో ఉంచి ఉద్దాల మండపం ముందు ఉంచారు. అక్కడ నెల్లి వంశీయులు తొలి పూజ చేయగానే స్థానిక ఎమ్మెల్యే జి మధు-సూదన్ రెడ్డి, బాలల హక్కుల పరిరక్షణ రాష్ట్ర చైర్ పర్సన్ సీత దయాకర్ రెడ్డి, రాష్ట్ర పశు సంవర్ధక,డైరీ అభివృద్ధి ,మత్స్య,క్రీడలు,యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి సతీమణి వాకిటి లలితమ్మ, దేవస్థానం చైర్మన్ గౌని గోవర్ధన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి పాదుకలు ఉన్న చాటను తలపై ఉంచుకునేందుకు ఒకరినొకరు పోటీపడ్డారు. అక్కడ వేలాదిగా తరలి వచ్చినభక్తులు సమక్షంలో ఉద్దాల మండపం నుంచి సమీపంలోని ఊక చెట్టు వాగు లోకి తీసుకెళ్లారు. అక్కడ వేలాదిగా తరలివచ్చిన భక్తజనం స్వామివారి పాదుకలను తాకేందుకు పోటీపడ్డారు. పోలీసులు పాదుకలు ఉన్న చాటను భక్తుల తలపై మీదుగా తీసుకెళ్లారు. అక్కడ తిరునాళ్లు తలపించింది. అక్కడి నుంచి అప్పంపల్లి గ్రామ సమీపంలోని చిల్లబాట వెంబడి పాదుకులను తీసుకెళ్లారు. తిరుమలాపూర్ గ్రామానికి చేరగానే భక్తులు ఘన స్వాగతం పలికారు. స్థానిక ఆంజనేయ స్వామి దేవాలయంలో స్వామి వారి పాదుకలను ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడి నుంచి అందంగా అలంకరించిన ట్రాక్టర్ పై స్వామి వార్ల పాదుకలను ఉంచి ఊరేంపుగా ఉద్దాల గుండుకు చేర్చారు. అక్కడ వేలాదిగా తరలివచ్చిన భక్తజనం శివసతుల నాట్యాలు, భక్తుల గోవింద నామస్మరణతో కురుమతి గిరులు పులకరించాయి. కొండ దిగువన జాతర మైదానంలో స్వామివారి పాదుకలను ఉంచిన ట్రాక్టర్ మూడు ప్రదక్షిణలు నిర్వహించారు. అనంతరం కొండపై గల స్వామివారి ఆలయానికి చేర్చారు. అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఉద్దాల మండపంలో స్వామివారి పాదుకలను ఉంచి భక్తులకు దర్శనం ఇచ్చారు.స్థానిక శాసన సభ్యులు దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర పశు సంవర్ధక,డైరీ అభివృద్ధి ,మత్స్య,క్రీడలు,యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి సతీమణి వాకిటి లలితమ్మ,లు పాల్గొన్నారు.ఎస్.పి.డి.జానకి బందోబస్తు పర్యవేక్షించారు.

## చెరువులో చేపపిల్లల విడుదల

**చిన్న చింతకుంట, అక్టోబర్ 29 (మనసులో మాట):**

దేవరకద్ర మండలం బొల్లారం గ్రామం లో కోయిల్ సాగర్ ప్రాజెక్టులో ఉచిత చేప పిల్లలను రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య, డైరీ అబివృద్ధి, క్రీడలు, యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి వదిలారు. కార్యక్రమంలో దేవరకద్ర శాసన సభ్యులు జి.మధుసూదన్ రెడ్డి,జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.



# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

- - మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్

**పటాన్ చెరు, అక్టోబర్ 29 (మనసులో మాట):**



రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మాత్రమే ధన్యాన్ని విక్రయించాలని జిన్నారం మండలం మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ అన్నారు.జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని జిన్నారం, ఊట్ల గ్రామాల్లో ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వానాకాలం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏపీఎం సతీష్ , స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మాజీ ఎంపీపీ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేస్తోందని తెలిపారు.రైతుల ప్రయోజనార్థం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. రైతులు తప్పనిసరిగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలని విజ్ఞప్తి చేశారు. దళారులను ఆశ్రయిస్తే నష్టపోతారని హెచ్చరించారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ సువర్ణ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి సాధించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిన్నారం వైస్ ఎంపీపీ గంగు రమేష్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు వద్దే కృష్ణ, ఉపాధ్యక్షులు కలాలీ రాజు గౌడ్, ఊట్ల మాజీ సర్పంచ్ శివరాజు, ఉప సర్పంచ్ జింకల రవి, వీరభద్రస్వామి ఆలయ డైరెక్టర్ పూజారి కృష్ణ, మహేందర్ రెడ్డి, జాంగిరీ రెడ్డి, మోత్త కృష్ణ, పట్నం శ్రీనివాస్, నాగరాజు, పల్నాటి భాస్కర్, నరేందర్, మహేష్, గంగు రాజు, సీతారాం, శంకరయ్య, శ్రీనివాస్, వెంకటేష్, వీరందర్, నర్సిమా, దుర్గేష్, ప్రవీణ్, బాలేష్, కృష్ణమూర్తి, బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఐకెపి సెంటర్ సిబ్బంది సమన్వయంతో నిర్వహించారు.

# అభివృద్ధి పనుల్లో వేగం పెంచండి

- మిషన్ భగీరథ మంచినీటి పంపిణీ వ్యవస్థలో ఆటంకాలు తొలగించండి
- సింగూర్ డ్యాం మరమ్మతు సమయంలో ప్రతి గ్రామానికి మంచినీరు అందించేలా ప్రత్యేక ప్రణాళిక
- త్వరలో తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- పటాన్ చెరు, గుమ్మడిదల మండలాల పరిధిలోని గ్రామపంచాయతీలలో నూతన అభివృద్ధి పనులకు ప్రణాళిక
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు, అక్టోబర్ 29 (మనసులో మాట):**

పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని, నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని క్యాంపు కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో పలు అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.పటాన్ చేరు డివిజన్ పరిధిలోని సాకి చెరువు, బండ్లగూడ పరిధిలోని దోషం చెరువులలోకి మురుగనీరు చేరకుండా చేపడుతున్న ప్రత్యేక పైప్ లైన్ పనుల పురోగతిపై చర్చించారు. క్షేత్రస్థాయిలో పైపులైన్ నిర్మాణ పనులు నెమ్మదిగా కొనసాగుతున్నాయని.. త్వరితగతిన పూర్తిచేసేలా సంబంధిత కాంట్రాక్ట్ ఏజెన్సీలను ఆదేశించాలని జిహెచ్ఎంసి ఇరిగేషన్ విభాగం ఈఈ మల్లేష్ ను ఆదేశించారు. పటాన్చెరు సాకి చెరువు, రామచంద్రాపురం రాయసముద్రం చెరువుల సుందరీకరణ పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు. నిధుల అంశంలో ఇబ్బందులు తలెత్తితే తన దృష్టికి తీసుకొని రావాలని.. ఉన్నతాధికారులతో చర్చించి నిధులు మంజూరు చేయిస్తానని అధికారులకు సూచించారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని పోచారం రెవిన్యూ పరిధిలో పాలిటెక్నిక్ కళాశాల, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవనాలకు త్వరలోనే భూమి కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయబోతుందని తెలిపారు. భవనాల నిర్మాణాలకు సైతం నిధులు కొరత లేకుండా చూస్తున్నామని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలు, మున్సిపాలిటీల పరిధిలో మిషన్ భగీరథ ద్వారా అందిస్తున్న మంచినీటి పంపిణీ అంశంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని..ప్రజల నుండి ఫిర్యాదులు అందుతున్నాయని సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జాతీయ రహదారి విభాగం అధికారులతో సమన్వయం చేసుకుంటూ మంచినీటి పంపిణీ అంశంలో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని మిషన్ భగీరథ ఎస్ ఈ రఘువీర్ ను ఆదేశించారు. పరిశ్రమలకు మంచినీరు అందించడం ఎంత ముఖ్యమో.. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా మంచినీటి అందించడం అంతకంటే ప్రాధాన్యత అంశమని తెలిపారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఏర్పాటు అవుతున్న కాలనీలకు సైతం మంచినీటిని అందించేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. మంచినీటి పంపిణీ అంశంలో అలసత్వం వహిస్తే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అధికారులను హెచ్చరించారు. వచ్చేనెల 10వ తేదీ లోపు పంపిణీ అంశంలో గల ఇబ్బందులు పూర్తిస్థాయిలో తొలగిస్తామని సంబంధిత అధికారులు ఎమ్మెల్యే జిఎంఆర్ కు తెలిపారు. డిసెంబర్ నెల నుండి సింగూర్ డ్యాం మరమ్మత్తులు చేపడుతున్న సందర్భంగా సంవత్సరం పాటు మంచినీటి పంపిణీ ఆపివేయడం జరుగుతుందని సంబంధిత అధికారులు ఎమ్మెల్యే జిఎంఆర్ దృష్టికి తీసుకెళ్లారు. సింగూరు ద్వారా పంపిణీ జరుగుతున్న గ్రామాలు, పట్టణాలు, డివిజన్ల పరిధిలో మంచినీటి ఇబ్బందులు తలెత్తకుండా కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా అందించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. త్వరలోనే సంబంధిత ఉన్నత అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పటాన్ చెరు మండల పరిధిలోని భానూరు, క్యాసారం, నందిగామ, గుమ్మడిదల మండల పరిధిలోని అనంతారం, కానుకుంట, కొత్తపల్లి, మంబాపూర్, నాగిరెడ్డిగూడెం, నల్లవల్లి, రామిరెడ్డి బావి, వీరారెడ్డిపల్లి, తదితర గ్రామాల పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులను సంబంధిత ఎంపీడీవోలు, కార్యదర్శులతో చర్చించారు. గ్రామ పంచాయతీల పరిధిలో నిధులు కొరత మూలంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని సంబంధిత కార్యదర్శులు ఎమ్మెల్యే జిఎంఆర్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వం అందించే నిధులతోపాటు సి ఎస్ ఆర్ నిధులను అభివృద్ధి పనులకు కేటాయించనున్నట్లు తెలిపారు. ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా మంజూరైన నిధులను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేయాలని కోరారు. గుమ్మడిదల నుండి కానుకుంట మీదుగా నూతనకల్ వరకు రహదారి నిర్మాణ పనులను అతి త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని కర్దనూరు, ఘనాపూర్, వెలిమెల, కొల్లూరు, తెల్లాపూర్, ఉస్మాన్ నగర్ పరిధిలో 6 కోట్ల 80 లక్షల రూపాయలతో చేపట్టబోయే అభివృద్ధి పనులకు వచ్చే వారంలో శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు.

## రైతులు నష్టపోకుండా చూడాలి

-కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగాం, అక్టోబర్ 29 (మనసులో మాట):**

వాతావరణ శాఖ జిల్లాకు ఆరెంజ్ అలర్ట్ చేసిన నేపథ్యంలో... క్షేత్ర స్థాయి లో అధికారులు అప్రమత్తం గా ఉండాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. తుపాను ప్రభావంతో కురుస్తున్న వర్షాల వల్ల... రైతులకు నష్టం వాటిల్లకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ వ్యవసాయ, మార్కెటింగ్, రెవిన్యూ, డి ఆర్డీ ఓ సంబందిత శాఖల అధికారులను బుధవారం ఉదయం టెలి కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు తరలించిన వరి ధాన్యం నిల్వలతో పాటు ఆయా ప్రాంతాల్లో ఆరబెట్టిన పంట ధాన్యం వర్షానికి తడిసి నష్టపోకుండా రైతులకు టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలని అన్నారు. తుపాను ప్రభావం గురించి రైతులకు తెలియజేస్తూ, అప్రమత్తం చేయాలని కలెక్టర్ సూచించారు. రానున్న మూడు రోజుల పాటు అవసరమైతే వరి కోతలు జరపకుండా రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు ధాన్యం పంపిన వెంటనే దిగుమతి చేసుకునేలా పర్యవేక్షణ జరపాలని, వెంటవెంటనే ట్రక్ షీట్లు తెప్పించుకుని ట్యాబ్ ఎంట్రీలు చేయించాలని ఆదేశించారు.

## నవంబర్ 3న నారాయణపేటలో ‘డయల్ యువర్ ఎస్పీ’ కార్యక్రమం

**నారాయణపేట జిల్లా, అక్టోబర్ 29 (మనసులో మాట):**



నారాయణపేట జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి “డయల్ యువర్ ఎస్పీ” కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమం నవంబర్ 03, ఉదయం 11 నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు జరుగుతుంది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ స్వయంగా ప్రజల నుండి ఫిర్యాదులు, సూచనలు, అభ్యంతరాలు స్వీకరించి, వాటికి తక్షణ పరిష్కార మార్గాలను సూచిస్తారు. జిల్లా ప్రజలు తమ సమస్యలను నేరుగా ఎస్పీతో పంచుకోవడానికి ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమం నవంబర్ 03వ తేదీన ఉదయం 11:00 నుండి మధ్యాహ్నం 12:00 వరకు జరుగుతుంది. ప్రజలు సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 0850 6281182. ప్రజల సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ తెలిపారు.

## దుస్తుల షోరూమ్‌లో అగ్నిప్రమాదం

కాలిబూడిదయిన సరుకు



**కరీంనగర్, అక్టోబర్ 29 (మనసులో మాట):**

కరీంనగర్ జిల్లా కేంద్రంలోని టవర్ సర్కిల్ వద్ద బుధవారం ఉదయం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. కపిల డ్రస్సెస్ షోరూమ్‌లో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి. దీంతో క్షణాల్లోనే పక్కనున్న షాపులకు కూడా మంటలు వ్యాపించాయి. ఈ మంటల్లో బట్టల దుకాణంతో పాటు వినాయక ఎంటర్‌ప్రైజెస్, ఫొటోగ్రఫి షాపు, కెనాన్ ఫొటోగ్రఫి దుకాణాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని మంటలను అదుపు చేసింది. మంటలను ఆర్పేందుకు అగ్నిమాపక సిబ్బంది రెండు గంటల పాటు శ్రమించాల్సి వచ్చింది. ఈ ప్రమాదం కారణంగా కపిల దుకాణం యాజమాన్యానికి భారీగా ఆస్తి నష్టం సంభవించింది.

## డోర్నకల్‌లో పట్టాలపై నిలిచిన నీరు



పలు రైళ్ల రాకపోకలకు అంతరాయం

**మహబూబాబాద్, అక్టోబర్ 29 (మనసులో మాట):**

మొంథా తుపాన్ కారణంగా తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. పలు జిల్లాల్లో భారీ వర్షం కురుస్తోంది. మహబూబాబాద్ జిల్లాలో భారీ వర్షానికి రోడ్లు చెరువులను తలపిస్తున్నాయి. రైలు పట్టాలపైకి వరద నీరు చేరింది. డోర్నకల్ స్టేషన్‌లో వరద నీరు పట్టాలను ముంచెత్తింది. దీంతో రైళ్ల రాకపోకలు నిలిచిపోయాయి. డోర్నకల్ రైల్వేస్టేషన్‌లో గోల్కొండ ఎక్స్‌ప్రెస్, మహబూబాబాద్‌లో కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లను భద్రతా కారణాలరీత్యా రైల్వే అధికారులు నిలిపివేశారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# రిమ్స్ ఆదిలాబాద్‌లో కొత్త పారా మెడికల్ కోర్సులు

### ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులకు దరఖాస్తుల ఆహ్వానం




**ఆదిలాబాద్: అక్టోబర్ 28 (మనసులో మాట):**

ఆదిలాబాద్‌లోని రిమ్స్ సంచాలకుల కార్యాలయం కీలక ప్రకటన చేసింది. తెలంగాణ పారామెడికల్ బోర్డు హైదరాబాద్ వారు కొత్తగా మంజూరు చేసిన రెండు డిప్లమా కోర్సుల ప్రవేశం కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. డిప్లొమా ఇన్ ఆప్తల్మిక్ అసిస్టెంట్, డిప్లొమా ఇన్ మెడికల్ ఇమేజింగ్ టెక్నాలజీ రెండేళ్ల వ్యవధి గల కోర్సులకు దరఖాస్తులు చేసుకోవాలని రిమ్స్ డైరెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఈ కోర్సులకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. మొదటి ప్రాధాన్యత సైన్స్ గ్రూప్ విద్యార్థులకు ఇవ్వబడుతుంది. దరఖాస్తులను సమర్పించడానికి గడువును నవంబర్ 27 వరకు వరకు పొడిగించడం జరిగింది. అభ్యర్థులు తమ దరఖాస్తులను 27.11.2025 రోజున సాయంత్రం 5:00 గంటలలోపు రిమ్స్ మెడికల్ కాలేజీ ఆఫీసులో సమర్పించవలసి ఉంటుంది. దరఖాస్తు ఫారము మరియు ఇతర పూర్తి వివరాల కోసం అభ్యర్థులు వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు. వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న దరఖాస్తు ఫారంలో పూర్తి వివరాలు నింపి, దానిని డౌన్‌లోడ్ చేసుకున్న తరువాత, తమ చదువుకు సంబంధించిన అన్ని సర్టిఫికెట్లను జతపరచి రిమ్స్ కార్యాలయంలో సమర్పించాలి.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### వికారాబాద్ ఎస్పీ కే. నారాయణ రెడ్డి



**వికారాబాద్, అక్టోబర్29 (మనసులో మాట)**

జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు మరియు వాటి కారణంగా ఏర్పడిన వరద నీటి ప్రవాహ పరిస్థితిని జిల్లా ఎస్పీ కే. నారాయణ రెడ్డి బుధవారం క్షుణ్ణంగా సమీక్షించారు. రాబోయే రోజుల్లో కూడా మరింతగా భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో, జిల్లా ప్రజలు ఎంతో అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ ఈ సందర్భంగా సూచించారు. పోలీస్ అధికారులు వెంటనే తమతమ పోలీస్ స్టేషన్ల పరిధిలోని వాగులు, కుంటలు, చెరువులలోని వరద నీటి ప్రవాహంపై నిరంతరం దృష్టి పెట్టాలని ఆదేశించారు. మరింత పటిష్టంగా బందోబస్త్ నిర్వహించాలని, ముందస్తు జాగ్రత్త చర్యలను పటిష్టం చేయాలని సూచించారు. ముఖ్యంగా, రాకపోకలకు ఆటంకం కలిగించేలా పొంగిపొర్లుతున్న వాగులు మరియు నాళాల దగ్గర రోడ్డులను బ్లాక్ చేయాలని ఆదేశించారు. ఎక్కడ కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, పోలీస్ అధికారులు ఇతర శాఖల అధికారులు మరియు గ్రామాల పెద్దలతో కలసి సమన్వయంతో పని చేయాలని కోరారు. బందోబస్త్ విధులలో పాల్గొనే సిబ్బంది మరియు అధికారులు తప్పకుండా రెయిన్ కోట్లను వినియోగించి, తగు జాగ్రత్తలు పాటించాలని ఎస్పీ తెలిపారు. అనంతరం ఎస్పీ జిల్లా ప్రజలకు కొన్ని కీలకమైన సూచనలు చేశారు. ప్రజలు ఎవ్వరూ కూడా నీటి ప్రవాహం వేగంగా వెళ్తున్న వాగులను, కాలువలను, రోడ్డులను దాటే ప్రయత్నం చేయవద్దని, సంయమనం పాటించి, సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని పేర్కొన్నారు. పాతబడిన ఇండ్లు మరియు శిథిలావస్థలో ఉన్న భవనాలలో ఎవ్వరూ కూడా ఉండొద్దని, ప్రమాదాలు జరగకుండా తక్షణమే సురక్షిత ప్రదేశాలకు తరలివెళ్లాలన్నారు. వర్షాకాలానికి సంబంధించిన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుని, ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలన్నారు. ఎవరికైనా ఏదైనా అత్యవసరం ఉండి, పోలీస్ సహాయం అవసరమైతే, వెంటనే ఆయా పోలీస్ స్టేషన్స్ అధికారులకు గాని, డయల్ 100 కు గాని, లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712670056 కు గాని కాల్ చేయాలని జిల్లా ఎస్పీ తెలియజేశారు. ప్రజలందరూ సహకరించి, సురక్షితంగా ఉండాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలను అప్రమత్తం చేయండి

### వరద ప్రాంతాల్లో వెళ్లవద్దని కోరిన జిల్లా కలెక్టర్



**భూపాలపల్లి, అక్టోబర్ 29 (మనసులో మాట):**

జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం టెలి కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్షలో రెవెన్యూ, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి, భూపాలపల్లి మరియు మహదేవ్‌పూర్ %–% 1, 2 డివిజన్‌ల ఇరిగేషన్ అధికారులు, వ్యవసాయ శాఖ, జిల్లా వైద్యాధికారి, ఆసుపత్రుల సమన్వయ అధికారి, విద్యుత్, విద్యా, ప్రణాళిక, సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు. జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలు, నదులు%–%వాగుల్లో పెరుగుతున్న ప్రవాహాల దృష్ట్యా అత్యవసర చర్యలు, సహాయక చర్యలు, ప్రమాద నివారణ చర్యలపై సూచనలు జారీ చేశారు. జిల్లాలోని వాగులు, వంతెనలు, లోతట్టు ప్రాంతాలు, ప్రమాద సూచన కేంద్రాలపై నిరంతర నిఘా పెట్టాలని ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు, పునరావాస ఏర్పాట్లు చేయాలని సూచించారు. వాతావరణ శాఖ హెచ్చరికలను వెంటనే రైతులకు, ప్రజలకు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అత్యవసర సేవల సిబ్బంది 24ఐ7 అప్రమత్తంగా ఉండాలని, విద్యుత్, రోడ్లు, త్రాగునీరు, వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. రానున్న రెండు రోజులు మొంథా తుఫాను ప్రభావంతో భారీవర్షాలు కురిసే అవకాశముండడంతో ప్రజలు అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ గారు సూచించారు. ఇంటి నుండి చాలా అవసరమైతే తప్ప బయటకు వెళ్లకూడదని, పొంగుతున్న వాగులు, నదులు, చెరువులను దర్శించడానికి వెళ్లొద్దని, చెరువుల బండల పరిరక్షణకు స్థానిక శాఖలు చర్యలు తీసుకోవాలని, రహదారులపై నీరు ప్రవహించే ప్రాంతాల్లో బారికేడింగ్ ఏర్పాటు చేసి రాకపోకలు నియంత్రించాలని, శిథిలావస్థలో ఉన్న పాఠశాలలు, భవనాలలోని ప్రజలు, విద్యార్థులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు శ్రీ అశోక్ కుమార్, శ్రీమతి విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, విద్య, వైద్య, ప్రణాళిక, వ్యవసాయ, సంక్షేమ శాఖల అధికారులు, ఇరిగేషన్, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి శాఖ ఇంజినీర్లు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ రాజర్షి షా



ఆదిలాబాద్, అక్టోబర్ 29 (మనసులో మాట):

ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించేందుకు రహదారి నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. బుధవారం భీంపూర్ మండలంలోని గొల్లఘాట్ గ్రామంలో పీఎం–జన్మన్ పథకం ద్వారా మంజూరైన రహదారి పనులను కలెక్టర్ పరిశీలించారు. పనులు తక్షణమే ప్రారంభించి, నిర్ణీత గడువులో పూర్తిచేయాలని కాంట్రాక్టర్‌తో పాటు పంచాయతీ రాజ్ విభాగం ఈఈ శివరాంను ఆదేశించారు. గ్రామీణ రహదారులు పూర్తి అయితే ప్రజలకు రాకపోకలు సులభమవుతాయని కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామ ప్రజలు తాగునీటి సరఫరా లోపం గురించి తెలియజేయగా, కలెక్టర్ వెంటనే స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భీంపూర్ మండలం జెడ్‌పీ రోడ్డునుంచి గొల్లఘాట్ వరకు 5 కిలోమీటర్ల రహదారి పనికి రూ. 448.00 లక్షలు, అదేవిధంగా ఆదిలాబాద్ రూరల్ మండలం జెడ్‌పీ రోడ్డునుంచి బుర్కి వరకు 7 కిలోమీటర్ల రహదారి పనికి రూ. 614.00 లక్షలు అంచనా వ్యయంతో పీఎం–జన్మన్ నిధులు మంజూరయ్యాయని కలెక్టర్ తెలిపారు. అనంతరం పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, శానిటేషన్ కార్యక్రమాలు, ప్రజా సేవల అమలుపై సమీక్ష నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి సతీష్ సంబంధిత వివరాలను అందించారు. అదే విధంగా గ్రామంలోని ఎంపీపీ పాఠశాలను సందర్శించిన కలెక్టర్, విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం వడ్డించాలని సూచిస్తూ, విద్యార్థులకు స్వయంగా భోజనం వడ్డించారు. భోజన స్టాక్, విద్యార్థుల హాజరును పరిశీలించారు. గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం అత్యవసరమని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న పథకాల ప్రయోజనం ప్రతి కుటుంబానికి చేరేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. ఆదిలాబాదు గ్రామీణ మండలం అశోదబుర్కి గ్రామానికి పంచాయతీ రాజ్ శాఖ ద్వారా చేపడుతున్న పీఎం జన్మన్ రోడ్డు పనులను పరిశీలించి ఇంజనీరింగ్ అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఈఈ శివరాం, తహసీల్దార్ నలంద ప్రియ, ఉపాధ్యాయుడు లక్ష్మీకాంత్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# తుపాను ప్రభావంతో రైతులు నష్టపోకుండా చూడాలి

- అన్ని కొనుగోలు కేంద్రాలకు టార్పాలిన్స్ అందుబాటులో ఉంచుకోవాలి
- కలెక్టర్ రాహుల్ రాజ్



**చేగుంట, అక్టోబర్ 29 (మనసులో మాట):**

మొంథా తుఫాను నేపథ్యంలో క్షేత్ర స్థాయి లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అన్నారు. బుధవారం చేగుంట మండలంలోని కర్నాల్ పల్లి గ్రామంలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ...తుపాను ప్రభావంతో కురుస్తున్న వర్షాల వల్ల రైతులకు నష్టం వాటిల్లకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు తరలించిన వరి ధాన్యం నిల్వలతో పాటు ఆయా ప్రాంతాల్లో ఆరబెట్టిన పంట ధాన్యం వర్షానికి తడిసి నష్టపోకుండా రైతులకు టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలని అన్నారు. తుపాను ప్రభావం గురించి రైతులకు తెలియజేస్తూ, అప్రమత్తం చేయాలని కలెక్టర్ సూచించారు. రానున్న మూడు రోజుల పాటు అవసరమైతే వరి కోతలు జరపకుండా రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు ధాన్యం పంపిన వెంటనే దిగుమతి చేసుకునేలా పర్యవేక్షణ జరపాలని, వెంటవెంటనే ట్రక్ షీట్లు తెప్పించుకుని ట్యాబ్ ఎంట్రీలు చేయించాలని ఆదేశించారు.

# ఆయిల్ పామ్ సాగుకు ముందుకు రావాలి



### కలెక్టర్ పి. ప్రావీణ్య

**సంగారెడ్డి, అక్టోబర్ 29 (మనసులో మాట):**

ఆయిల్ పామ్ పంట ఆర్థికంగా లాభదాయమని, నీటి వనరులు ఉన్న ప్రాంతాల్లో ఈ పంట విస్తరణకు రైతులు ముందుకు రావాలని కలెక్టర్ పి ప్రావీణ్య కోరారు. ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో బుధవారం సంగారెడ్డి జిల్లాలో "ఆయిల్ పామ్ పంట అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ, ప్రోత్సాహక పథకాలు రైతులకు ఎంతో మేలు చేస్తాయి అని పేర్కొన్నారు. ఉద్యాన శాఖ అధికారులు ప్రతి మండలంలో ఆయిల్ పామ్ సాగుకు అనుకూలమైన భూభాగాలను గుర్తించాలి. రైతులకు తగిన శిక్షణ, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. పి. ఎ. సి. ఎస్. సెక్రటరీ లు గ్రామస్థాయిలో రైతులను చైతన్యపరచడం లో కీలకపాత్ర పోషించాలని సూచించారు. ఈ సందర్భంగా ఉద్యాన శాఖ అధికారి, పట్టు పరిశ్రమ శాఖ అధికారి, సహకార సంఘాల ప్రతినిధులు, రైతులు, పి. ఎ. సి. ఎస్. సెక్రటరీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మాస్టర్‌ప్లాన్ రూపకల్పన సమర్థవంతంగా చేపట్టాలి

- -జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, అక్టోబర్ 29 (మనసులో మాట):**

అమృత్ 2.0 పథకం క్రింద జిఐఎస్ ఆధారిత మాస్టర్ ప్లాన్ రూపకల్పన సమర్థవంతంగా చేపట్టాలని, ఇందు కొరకు అవసరమైన వివరాలను సంబంధిత శాఖల అధికారులు అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశం మందిరంలో డి. టి. సి. పి. సంయుక్త సంచాలకులు, అమృత్ 2.0 నోడల్ అధికారి అశ్విని, మంచిర్యాల డి. టి. సి. పి. ఓ. సంపత్ లతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో మాస్టర్ ప్లాన్ రూపకల్పన అంశంపై మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్, మందమర్రి మున్సిపల్ అధికారులకు మొదటి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జి ఐ ఎస్ ఆధారిత మాస్టర్ ప్లాన్ రూపకల్పన సమర్థవంతంగా చేపట్టాలని తెలిపారు. నగరం ప్రస్తుత స్థితిని అర్థం చేసుకోవడానికి, 20 సంవత్సరాల వరకు భవిష్యత్తు అవసరాలు అంచనా వేయడానికి ప్రాదేశిక వివరాలను సేకరించాలని తెలిపారు. డిజిటల్ మ్యాపింగ్ లో డ్రోన్ టెక్నాలజీని ఉపయోగించి భూ వినియోగ మ్యాప్‌లు రూపొందించవచ్చని, నూతన డేటాను ప్రతిబింబించేలా జి ఐ ఎస్ ఆధారిత ప్లాన్‌లను నవీకరించవచ్చని, తద్వారా అభివృద్ధి చెందుతున్న అవసరాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవచ్చని తెలిపారు. సమగ్ర ప్రణాళిక ద్వారా భవిష్యత్తు అభివృద్ధికి భూ వినియోగం, భవన నిర్మాణం, రవాణా, వివిధ రంగాల అభివృద్ధికి తోడ్పడతాయని తెలిపారు. 2051 సంవత్సరం నాటికి జనాభా మరింత పెరిగే అవకాశం ఉందని, తరగతుల వారీగా జనాభా ప్రాతిపదికన ప్రజలకు అవసరమైన ఇండ్లు, త్రాగునీరు, రహదారులు, ఇతర ప్రజాసేవలు ప్రణాళికాబద్ధంగా అందించేందుకు అనుగుణంగా మాస్టర్ ప్లాన్ రూపొందించాలని తెలిపారు. ప్రతి ఇంటికి త్రాగునీటి సరఫరా, ఉద్యానవనాలు, పచ్చదనం అభివృద్ధి చేయడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలను పెంపొందించడం, వాతావరణ కాలుష్యాన్ని నియంత్రించడంలో భాగంగా ప్రజా రవాణా వ్యవస్థను ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 37.67 కిలోమీటర్ల ఏరియాలో, మందమర్రి మున్సిపల్ పరిధిలో 38.98 కిలోమీటర్ల ఏరియాలో డ్రోన్, సోషియో ఎకనామిక్ సర్వే పూర్తి చేయడం జరిగిందని, ముసాయిదా మాస్టర్ ప్లాన్ రూపొందించడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ కమిషనర్లు క్షేత్రస్థాయి సర్వే, గ్రౌండ్ ట్రూతింగ్ కార్యకలాపాల సమయంలో అవసరమైన మద్దతును అందించాలని, సిబ్బంది అందరికీ గుర్తింపు కార్డులు జారీ చేయాలని, కార్యక్రమ నిర్వహణ కొరకు టిపిబివోలు, వార్డు ఆఫీసర్ లను సహాయకులుగా నియమించి బృందాన్ని ఏర్పాటు చేయాలని తెలిపారు. సంబంధిత కార్యకలాపాల నిర్వహణలో మున్సిపాలిటీలో పబ్లిక్ నోటీస్ జారీ చేయాలని, సర్వే కార్యకలాపాల సమయంలో కన్సల్టెంట్ లకు అవసరమైన సహాయం అందించాలని తెలిపారు. మున్సిపాలిటీల పరిధిలో రూపొందించే జి ఐ ఎస్ ఆధారిత మాస్టర్ ప్లాన్ భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా సమర్థవంతంగా తయారు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

# లొంగిపోయిన మావోయిస్టులకు రివార్డు అందజేత

- చెక్కులు అందజేసిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 29 (మనసులో మాట):**

నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీలో పనిచేస్తూ ఇటీవల కాలంలో జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోయిన ముగ్గురు సభ్యులకు ప్రభుత్వం నుండి మంజూరైన రివార్డు నగదును భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఈ రోజు అందజేశారు. ఎస్పీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో మొత్తం 9,50,000/- (తొమ్మిది లక్షల యాభై వేల రూపాయల) నగదును చెక్కుల రూపంలో లొంగిపోయిన వారికి అందజేశారు. రామ్ సింగ్ కొడే ఏ నరోటి మనీష్ ఏ లోకేష్ ఏ ఆకాష్ (40 సంవత్సరాలు), నివాసి: దేవ్ గావ్ గ్రామం, ఏడ్కా పీఎస్, కాంకేర్, నారాయణపూర్ జిల్లా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం. ఈయనకు 5,00,000/- (ఐదు లక్షల రూపాయలు) రివార్డుగా లభించింది. ముచ్చికి సోందాల్ ఏ నరేష్ (30 సంవత్సరాలు), నివాసి: రాంపూర్ గ్రామం, ఉసూర్ పీఎస్, బీజాపూర్ జిల్లా. ఈయనకు 3,75,000/- (మూడు లక్షల డెబ్బై ఐదు వేల రూపాయలు) రివార్డుగా అందించారు. సోడి భీమే, డీ/ఓ. దేవా (30 సంవత్సరాలు), నివాసి: దులెడ్ గ్రామం, చింతగుప్ప పీఎస్, సుక్మా జిల్లా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం. ఈమెకు 75,000/- (డెబ్బై ఐదు వేల రూపాయలు) రివార్డు లభించింది. ఈ సందర్భంగా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ, లొంగిపోయిన వారి పునరావాసం కోసం తెలంగాణ ప్రభుత్వం నుండి మంజూరైన రివార్డు నగదులను అందజేయడం జరిగిందని తెలియజేశారు. కాలం చెల్లిన సిద్ధాంతాలతో స్వార్థ ప్రయోజనాల కోసం మావోయిస్టు పార్టీ నాయకులు అమాయకులైన ఆదివాసీలను బలవంతంగా తమ పార్టీలోకి చేర్చుకుని వారిచేత చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేయిస్తున్నారని ఆయన తెలిపారు. లొంగిపోయిన నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ సభ్యులకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీకి చెందిన మిగిలిన నాయకులు మరియు సభ్యులు ఆయుధాలను వీడి ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజల హక్కుల తరుపున పోరాడాలని ఎస్పీ కోరారు. లొంగిపోయి సాధారణ జీవనం గడపాలనుకునేవారు తమ బంధుమిత్రుల ద్వారా గానీ, స్థానిక పోలీస్ అధికారుల ద్వారా గానీ లేదా స్వయంగా జిల్లా ఎస్పీ గారి ఎదుట గాని లొంగిపోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. లొంగిపోయిన వారికి ప్రభుత్వం తరఫున అందవలసిన అన్ని రకాల ప్రతిఫలాలను త్వరితగతిన అందేలా పోలీస్ శాఖ తరపున చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్ మరియు ఆర్ఐ ఆపరేషన్స్ రవి లు పాల్గొన్నారు.

# ప్రజలు, అధికారులు అలర్ట్‌గా ఉండాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం, అక్టోబర్ 29 (మనసులో మాట):**

ఎగువ ప్రాంతాల నుండి వచ్చే వరదతో మున్నేరు వరద ప్రవాహం పెరుగుతున్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మొంథా తూఫాను ప్రభావంతో మున్నేరు నది పరివాహక ప్రాంతాలలో ముందస్తు జాగ్రత్తల కోసం బుధవారం ఖమ్మం నగరంలోని కాల్వొడ్డు, మున్నేరు ఘాట్, గణేష్ నిమజ్జన ఘాట్, బొక్కలగడ్డ, ఖమ్మం రూరల్ మండలంలోని జలగంనగర్, కేబీఆర్ నగర్, గ్రీన్ కాకతీయనగర్ తదితర ప్రాంతాలలో జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమీషనర్ అభిషేక్ ఆగస్త్య తో కలిసి పర్యటించారు. మున్నేరు బ్రిడ్జి వద్ద వరద ప్రవాహాన్ని, నీటిమట్టం స్థాయిని కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మున్నేరు పరిసర ప్రాంతాలు బొక్కలగడ్డలో స్థానిక ప్రజలతో కలెక్టర్ ముచ్చటిస్తూ, భారీ వర్షాలతో ఎగువ జిల్లాల నుండి మున్నేరు వరద పెరుగుతున్నందున అందరూ జాగ్రత్తగా ఉండాలని, అధికారులకు సహకరించాలని, వరద ఎప్పటికప్పుడు గమనించుకోవాలని సూచించారు. మున్నేరు వరద ముంపు ప్రాంతాల్లో నీటి మట్టం పెరుగుతున్న దృష్ట్యా అక్కడి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు, అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని సంబంధిత విభాగాల అధికారులు, సిబ్బంది సిద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మొంథా తూఫాను ప్రభావంతో ఎగువ ప్రాంతంలో వర్షాలు కురుస్తుండటంతో మున్నేరుకి వరద ముప్పు పెరుగుతుందని, ప్రస్తుతం ఖమ్మం వద్ద మున్నేరు 17 అడుగుల మేర ప్రవహిస్తోందని మరో రెండు అడుగులు పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నామని తెలిపారు. అధికార యంత్రాంగం అంతా అప్రమత్తంగా ఉన్నామని, ఎలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తిన వెంటనే స్పందించేలా ఏర్పాట్లు చేశామని అన్నారు. ప్రజలు అనవసరంగా ముంపు ప్రాంతాల్లో తిరగవద్దని కోరారు. వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లాలోని అన్ని శాఖల అధికారులతో పూర్తి సంసిద్ధతతో స్థానికంగా ఉంటూ మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. నీటిపారుదల, రెవెన్యూ, పంచాయతీ, మున్సిపల్, పోలీస్ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు నీటిమట్టం అంచనా వేస్తూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. వరద పెరిగే అవకాశం ఉన్నందున మున్నేరు నది, బ్రిడ్జి ల పైకి ప్రజలు అనవసరంగా రావద్దని, ఎప్పటికప్పుడు లోతట్టు ప్రాంతాల ప్రజలందరూ జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస రెడ్డి, ఖమ్మం నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ అనిల్ కుమార్, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సైదులు, రూరల్ తహసీల్దార్ రాంప్రసాద్, మున్సిపల్, పోలీస్, ఇరిగేషన్ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వ్యాధులు ప్రబలకుండా చర్యలు

- నవంబర్ 1 నుంచి నవంబర్ 7 వరకు ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి, అక్టోబర్ 29 (మనసులో మాట):

గ్రామాలను పరిశుభ్రంగా తయారు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పంచాయతీ శాఖ పని తీరు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, గ్రామాల్లో అనుమతి లేకుండా ఎలాంటి నిర్మాణాలు చేయరాదని. అక్రమ నిర్మాణాల చేసిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని, నవంబర్ 1నుంచి నవంబర్ 7 వరకు పెద్దపల్లి జిల్లాలోని ప్రతి గ్రామంలో ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ చేపట్టాలని , గ్రామాలలో ప్లాస్టిక్ ఎక్కడ ఉండడానికి వీలు లేదని, చిన్న కవర్ కూడా ఉండవద్దని, ఆ రితీలో పారిశుధ్య పనులు చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామీణ ప్రాంతాలలో ఖాళీ స్థలాలు ఎక్కడ చెత్త ఉండకుండా చూసుకోవాలని, ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరణకు నిర్దిష్ట షెడ్యూలు ఫాలో కావాలని, ప్రజలు ఎవరు బయట చెత్త వేయడానికి వీలు లేదని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామాలలో ఉన్న పిచ్చి మొక్కలను, పోదలను పూర్తి స్థాయిలో తొలగించాలని , కాల్వల పక్కన ఉన్న చెత్త శుభ్రం చేయాలని, ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులు, పంచాయతీ భవనం, ప్రభుత్వ కార్యాలయాల పరిధిలో పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని, గ్రామాలలో అందుబాటులో ఉన్న ట్రాక్టర్లను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలలో స్పష్టమైన మార్పు కనిపించేలాగా పారిశుధ్య నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాలలో పన్ను వసూలు చాలా తక్కువగా ఉందని , నవంబర్ 7 నాటికి కనీసం నిర్దేశించుకున్న లక్ష్యంలో 60% పన్ను వసూలు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా సేకరించడం పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామాలలో త్రాగునీటి సరఫరా వ్యవస్థను చెక్ చేసుకోవాలని ఎక్కడైనా చిన్న చిన్న ఇబ్బందులు ఏర్పడితే వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, ప్రతి ఇంటికి శుద్ధమైన త్రాగునీరు సరఫరా చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి పాల్గొన్నారు.

# అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు: కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి, అక్టోబర్29 (మనసులో మాట):**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం సంబంధించి ఎటువంటి అక్రమాలకు పాల్పడిన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్పష్టం చేశారు. బుధవారం కమాన్ పూర్ మండలం రొంపికుంట గ్రామం జూనియర్ పంచాయతీ కార్యదర్శి ఎం. తిరుపతి విధుల నుంచి తొలగిస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఉత్తర్వులు జారీ చేశారు. వారధి సొసైటీ ఔట్ సోర్సింగ్ విధానం ద్వారా కమాన్ పూర్ మండలం రొంపికుంట గ్రామానికి జూనియర్ పంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వహిస్తున్న ఎం.తిరుపతి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నట్లు వచ్చిన ఆరోపణల పై విచారణ చేసిన కలెక్టర్, అక్రమాలకు పాల్పడినట్లు తేలడంతో వెంటనే సంబంధిత ఔట్ సోర్సింగ్ ఉద్యోగ సేవలను టర్మినేట్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు చేస్తుందని, ఈ పథకం అమలులో ఎటువంటి అక్రమాలకు పాల్పడినా అత్యంత కఠిన చర్యలు ఉంటాయని కలెక్టర్ స్పష్టం చేశారు.

## చింతల్ ట్రాఫిక్ జాం
# సమస్యను పరిష్కరించాలి

- ప్రత్యామ్నాయ రోడ్డు వేయాలి ●కాంగ్రెస్ నేత ప్రతాప్ డిమాండ్



**కుత్బుల్లాపూర్: అక్టోబర్ 29 (మనసులో మాట):**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని చింతల్ ప్రాంతంలో తీవ్రమైన ట్రాఫిక్ సమస్యపై కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, రంగారెడ్డి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షుడు కె.ఎం. ప్రతాప్ స్పందించారు. ట్రాఫిక్ జాంను నివారించడానికి తక్షణమే ప్రత్యామ్నాయ రోడ్డును ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. 'చింతల్‌లోని మెయిన్ రోడ్డు (పాత గ్రీన్ హోటల్ భవనం నుంచి ఎల్లమ్మ గుడి, సహారా హోటల్ మీదుగా అంబేద్కర్ నగర్ వైపు వెళ్లే మార్గం) నిత్యం ట్రాఫిక్ జామై వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందికరంగా మారింది. ఈ మార్గంలో రోజుకు సుమారు రెండు లక్షల మంది ప్రజలు ప్రయాణిస్తుంటారు. ట్రాఫిక్ జామ్ కారణంగా అంబులెన్స్ లు కూడా ముందుకు పోలేని పరిస్థితి నెలకొంది' అని ప్రతాప్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఒక్క రోడ్డుకు ప్రత్యామ్నాయంగా మరో రోడ్డును యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ విషయమై కుత్బుల్లాపూర్ సర్కిల్ 25 డిప్యూటీ కమిషనర్ (డీసీ)ని మున్సిపల్ కార్యాలయంలో కలిసి రోడ్డు పనులు చేపట్టాలని కోరారు.

**విమానపురి కాలనీలో సెల్ టవర్ తొలగించాలని విజ్ఞప్తి**

విమానపురి కాలనీవాసులు ఎదుర్కొంటున్న మరో సమస్యపై కూడా కె.ఎం. ప్రతాప్ డీసీ దృష్టికి తీసుకెళ్లారు. కాలనీలో ఏర్పాటు చేస్తున్న సెల్ టవర్‌ను తక్షణమే నిలిపివేయాలని కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు ప్రతాప్‌ను కోరారు. సెల్ టవర్ వల్ల తమ ఆరోగ్యాలు పాడవుతాయని కాలనీవాసులు ఆందోళన చెందుతున్నారని, సెల్ టవర్ ఏర్పాటు చేస్తున్న భవనానికి ఫైర్ ఎన్.ఓ.సి. గాని, ఆక్యుపెన్సీ గాని లేదని ప్రతాప్ డీసీ దృష్టికి తీసుకెళ్లారు. కాలనీవాసులతో చర్చించకుండా, వారి అంగీకారం తీసుకోకుండా ఏర్పాటు చేస్తున్న సెల్ టవర్‌ను తక్షణమే తొలగించాలని ఆయన కోరారు. కార్యక్రమాలలో విమానపురి కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# బీజేపీ అభ్యర్థి విజయం కోసం కృషి చేస్తున్నాం

పార్టీ సీనియర్ నాయకురాలు కొత్తపల్లి పద్మ



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 29 (మనసులో మాట):**

జూబ్లీహిల్స్ ఎన్నికలలో భాగంగా బిజెపి అభ్యర్థి లంకల దీపక్ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తున్నామని బిజెపి సీనియర్ నాయకురాలు కొత్తపల్లి పద్మ తెలిపారు. రాజేంద్రనగర్ పరిధిలోని అంబేద్కర్ కాలనీలో ప్రచారం నిర్వహించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ బిజెపి అభ్యర్థి అత్యధిక మెజారిటీతో గెలుపొందుతాడని భీమా వ్యక్తం చేశారు. భారతీయ జనతా పార్టీకి ఒక ఎజెండా ఉన్నదని దానికంటే ఒదానికంటే ఒకే సిద్ధాంతంతో పార్టీని బలోపేతం చేస్తూ దేశ అభివృద్ధి కోసం బిజెపి సీనియర్ నేతలు కార్యకర్తలు అభిమానులు కృషి చేస్తున్నారని సీనియర్ నాయకురాలు కొత్తపల్లి పద్మ పేర్కొన్నారు, ప్రస్తుత టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ప్రజల పైన పెను భారం మోపి అధిక ధరలు, నిరుపేదలకు డబుల్ బెడ్ రూములు ఇండ్లు ఇవ్వడం లేదని, భారత ప్రధానమంత్రి మోడీజీ అర్హులైన పేదల కోసం యువజన పథకాలను ప్రవేశపెట్టాడని తెలిపారు, ఆనాటి నుండి నేటి వరకు ఓకే ఎజెండా ఓకే పనితీరుతో భారతీయ జనతా పార్టీ ముందుకు సాగుతుందని దీనికోసం ప్రత్యేకమైన శ్రద్ధతో అభ్యర్థుల గెలుపు కోసం శాశక్తుల కృషి చేస్తున్నామన్నారు, ఎండ. వానను సైతం లెక్కచేయకుండా కృషి చేస్తున్నామని స్పష్టం చేశారు. ఈ ప్రచారంలో భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు. భారీ సంఖ్యలో బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే టీఆర్ఆర్ ను కలిసిన ఎంపీడీవో



**పరిగి, అక్టోబర్ 29 (మనసులో మాట):**

వికారాబాద్ జిల్లా పరిగి మండల నూతన ఎంపీడీవో గా హరిప్రియ రెడ్డి భాద్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా బుధవారం హైదరాబాద్‌లో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ని పరిగి నూతన ఎంపీడీవో హరిప్రియ రెడ్డి పుష్పగుచ్ఛం అందించి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఎమ్మెల్యే టిఆర్ఆర్ హరిప్రియ రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతూ, పరిగి మండల అభివృద్ధి కోసం సమష్టిగా కృషి చేయాలని సూచించారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# త్వరలో భారత్‌తో బిగ్ ట్రేడ్ డీల్

- మోదీ అంటే ఎంతో గౌరవం
- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్

**బిజినెస్, అక్టోబర్ 27 (మనసులో మాట):**

అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత ప్రధాని నరేంద్రమోదీ పై మరోసారి ప్రశంసల జల్లు కురిపించారు. అంతేకాక, భారత్-అమెరికా మధ్య సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న వాణిజ్య ఒప్పందం అతి త్వరలోనే కుదరనుందని ట్రంప్ (%ణశీఱుశ్రీం% స్పష్టం చేశారు. దక్షిణ కొరియా పర్యటనలో భాగంగా ఆసియా పసిఫిక్ ఎకనామిక్ కార్పొరేషన్ (అపెక్) సదస్సులో పాల్గొన్న సందర్భంగా ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.

### మోదీపై ట్రంప్ ప్రశంసల వర్షం

భారత ప్రధాని మోదీ అంటే తనకు చాలా గౌరవం ఉందని ట్రంప్ తెలిపారు. ఆయన గురించి మాట్లాడుతూ, “భారత ప్రధాని నరేంద్రమోదీ అంటే నాకు చాలా గౌరవం. ఆయన మంచి వ్యక్తి. ఆయన లాంటి తండ్రి ఉండాలని చాలామంది కోరుకుంటారు. అయితే ఆయన సంక్లిష్టమైన వ్యక్తి. బలమైన నేత” అని అభివర్ణించారు.

### భారత్-పాక్ యుద్ధాన్ని ఆపింది నేనే!

మోదీపై ప్రశంసలు కురిపించిన సందర్భంలో, భారత్-పాక్ మధ్య అణ్వాయుధ సామర్థ్యం ఉన్న దేశాల మధ్య యుద్ధాన్ని తాను ఆపిన విషయాన్ని ట్రంప్ మరోసారి ప్రస్తావించారు. భారత్-పాక్ ఉద్రిక్తతల సమయంలో, మోదీని ఉద్దేశిస్తూ, “పాక్‌తో యుద్ధం కొనసాగిస్తామని అన్నారు. అలా జరిగితే భారత్‌పై టారిఫ్‌లు భారీగా పెంచుతానని హెచ్చరించా. అటు పాక్‌ను కూడా బెదిరించా. దీంతో వారు యుద్ధాన్ని ఆపారు” అంటూ ట్రంప్ వ్యాఖ్యానించారు. ఈ ఉద్రిక్తతల సమయంలోనూ టారిఫ్‌లతో బెదిరిస్తూనే మోదీపై ప్రశంసలు కురిపించడం గమనార్హం.



### ట్రేడ్ డీల్‌తో భారత్‌కు భారీ ఊరట!

**భారత్-అమెరికా వాణిజ్య చర్చలు తుది దశకు చేరుకున్న నేపథ్యంలో, ట్రంప్ ఈ ప్రకటన చేయడం ద్వైపాక్షిక వాణిజ్య సంబంధాలకు అత్యంత ముఖ్యమైన పరిణామంగా నిపుణులు భావిస్తున్నారు. ఈ ట్రేడ్ డీల్ కుదిరితే, ప్రస్తుతం భారత్‌పై అమలులో ఉన్న 50% టారిఫ్‌లు భారీగా దిగివచ్చి, 15-16 శాతం శ్రేణికి తగ్గే అవకాశం ఉందని ఇటీవల పలు అంతర్జాతీయ నివేదికలు పేర్కొన్నాయి. ఇది భారతీయ ఎగుమతిదారులకు పెద్ద ఊరట కలిగించనుంది. అంతేకాక, ఈ వాణిజ్య ఒప్పందంలో భాగంగా, రష్యా నుంచి చమురు దిగుమతులు తగ్గించుకునేందుకు భారత్ అంగీకరించినట్లు కూడా కొన్ని కథనాలు వెల్లడించాయి. మొత్తంమీద, బలమైన రాజకీయ బంధాలు, ప్రశంసల మధ్య కుదరబోతున్న ఈ వాణిజ్య ఒప్పందం భారత్-అమెరికా ఆర్థిక సంబంధాలను కొత్త శిఖరాలకు చేర్చే అవకాశం ఉంది.**

## మళ్లీ పెరిగిన బంగారం ధరలు

### 24 క్యారెట్లపై 760 పెరుగుదల

**హైదరాబాద్,అక్టోబర్ 27 (మనసులో మాట):**

గత మూడు రోజులుగా కొండదిగుతూ వస్తున్న బంగారం ధరలు ఇవాళ స్వల్పంగా పెరిగాయి. బుధవారం ఉదయం ట్రేడింగ్‌లో తులంపై గరిష్ఠంగా రూ.700 పెరిగింది. దీంతో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల స్వచ్ఛమైన పది గ్రాముల ధర రూ.760 పెరిగి రూ.1,21,580కి చేరింది. 22 క్యారెట్ల పది గ్రాముల పసిడి ధర రూ.700 పెరిగి రూ.1,11,450గా నమోదైంది. ఇక దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,21,730గా, 22 క్యారెట్ల పది గ్రాముల పుత్తడి ధర రూ.1,11,600గా ఉంది. హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ.1.60 లక్షల వద్ద కొనసాగుతోంది.



కాగా, గ్లోబల్ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర 4 వేల డాలర్ల దిగువకు పడిపోవడంతోపాటు అమెరికా-చైనా దేశాల మధ్య వాణిజ్య ఉద్రిక్త పరిస్థితులు తగ్గుముఖం పట్టడంతో దేశీయంగా ధరలు భారీగా తగ్గిన విషయం తెలిసిందే. మంగళవారం దేశీయంగా తులం బంగారంపై ఏకంగా రూ.4వేలు తగ్గింది. గత రెండు రోజుల్లో గ్లోబల్ మార్కెట్లో ఔన్స్ ధర 200 డాలర్లకు పైగా తగ్గడంతో 3,887 డాలర్లకు పడిపోయింది. అమెరికా ఫెడరల్ రిజర్వు వడ్డీరేట్లను తగ్గించే అవకాశాలుండటం కూడా పసిడి ధరలు తగ్గడానికి ప్రధాన కారణమని విశ్లేషకులు చెబుతున్నారు. ఏడాది సెప్టెంబర్ ఆఖరునాటికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) దగ్గరున్న బంగారం నిల్వలు 880 మెట్రిక్ టన్నులకు చేరాయి. గడిచిన ఏడాది కాలంలో 25.45 మెట్రిక్ టన్నులు పెరిగినట్టు మంగళవారం 2025 ఏప్రిల్-సెప్టెంబర్ విదేశీ మారకపు నిల్వల నిర్వహణపై విడుదలైన ఆర్బీఐ అర్ధ వార్షిక నివేదిక తెలియజేసింది. గత ఏడాది సెప్టెంబర్ ఆఖర్లో ఆర్బీఐ వద్ద 854.73 మెట్రిక్ టన్నులుగా ఉన్న పసిడి నిల్వలు.. ఈ ఏడాది సెప్టెంబర్ చివరినాటికి 880.18 మెట్రిక్ టన్నులకు పెరిగాయి. ఇందులో 575.82 మెట్రిక్ టన్నులు దేశీయంగానే ఉండగా, మిగతా వాటిని విదేశాల్లో ఆర్బీఐ నిల్వ చేసింది. బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్, బ్యాంక్ ఫర్ ఇంటర్నేషనల్ సెటిల్మెంట్స్ వద్ద 290.37 మెట్రిక్ టన్నులుండగా, 13.99 మెట్రిక్ టన్నులు గోల్డ్ డిపాజిట్ల రూపంలో ఉన్నాయి. ఈ సెప్టెంబర్ 30 నాటికి ఆర్బీఐ ఫారెక్స్ నిల్వల్లో బంగారం వాటా 13.92 శాతంగా ఉన్నది.

# భారత్ పై ‘అమెజాన్’ లేఆఫ్స్ ప్రభావం

- వెయ్యి మంది వరకు ఉద్యోగాలు కోల్పోతున్న టెకీలు

**బిజినెస్, అక్టోబర్ 29 (మనసులో మాట):**

ప్రపంచంలోనే అతిపెద్ద ఇ-కామర్స్ సంస్థల్లో ఒకటైన అమెజాన్ తీసుకున్న కీలక నిర్ణయం భారతీయ కార్పొరేట్ ఉద్యోగులను తీవ్ర ఆందోళనలోకి నెట్టింది. సంస్థ ప్రకటించిన గ్లోబల్ లేఆఫ్‌లలో, భారత్‌లోని ఉద్యోగుల పైనా భారీ ప్రభావం పడనున్నట్లు స్పష్టమవుతోంది. అమెజాన్ ప్రపంచవ్యాప్తంగా తన కార్పొరేట్ విభాగంలో 14,000 మందిని తొలగిస్తున్నట్లు ప్రకటించగా, ఇందులో భాగంగా భారతదేశంలో 800 నుంచి 1,000 మంది ఉద్యోగులు తమ ఉద్యోగాలను కోల్పోయే అవకాశం ఉంది. భారతదేశంలోని టెక్ మరియు కార్పొరేట్ విభాగాలలో ఈ తొలగింపులు జరుగుతుండటంతో, స్థానిక ఉద్యోగుల భవిష్యత్తుపై తీవ్ర అనిశ్చితి నెలకొంది. ముఖ్యంగా ఫైనాన్స్, మార్కెటింగ్, మానవ వనరులు, మరియు టెక్ విభాగాలలో ఈ తొలగింపులు ఉండొచ్చని సమాచారం. గ్లోబల్ లేఆఫ్ సంఖ్య 14,000లో, భారతదేశం వాటా 800-1000 మంది ఉండటం అనేది దేశీయంగా టెక్ ఉద్యోగాలపై పెను ప్రభావం చూపుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అమెజాన్ సీఈఓగా ఆండీ జస్సీ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి సంస్థలో లేఆఫ్‌ల పర్వం కొనసాగుతోంది. భవిష్యత్తులో జనరేటివ్ ఏఐ కారణంగా కార్పొరేట్ సిబ్బంది సంఖ్య తగ్గే అవకాశం ఉందని ఆయనే గతంలో సూచనప్రాయంగా వెల్లడించారు.

### ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వైపు దృష్టి:

కంపెనీ ఈ భారీ తొలగింపు నిర్ణయం తీసుకోవడానికి ప్రధాన కారణం, తమ పెట్టుబడులను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పరిశోధన మరియు అభివృద్ధి వైపు వేగవంతం చేయడమే. ఉద్యోగులపై చేసే వ్యయాన్ని తగ్గించుకుని, వంటి అత్యాధునిక సాంకేతికతలకు నిధులు మళ్లించే ఉద్దేశంతో అమెజాన్ ఈ నిర్ణయం తీసుకుంది. కార్పొరేట్ విభాగంలోని మొత్తం 3,50,000 మంది ఉద్యోగులలో సుమారు 4% మందిని తొలగించడానికి తాజాగా అమెజాన్ నిర్ణయించింది.




### ప్యాకేజీ కాస్త ఉపశమనం

తొలగించిన ఉద్యోగులకు అమెజాన్ అందించే సహాయ ప్యాకేజీ కొంత ఉపశమనం కలిగించే అంశం. తొలగింపునకు గురైన ఉద్యోగులకు కంపెనీలోనే కొత్త ఉద్యోగావకాశాన్ని వెతుక్కునేందుకు 90 రోజుల సమయం ఇస్తారు. ఈ గడువులోపు కొత్త ఉద్యోగాన్ని వెతుక్కోలేని వారికి లేదా ఈ సౌలభ్యాన్ని వాడుకోవడం ఇష్టం లేని వారికి సెవరెన్స్ పే, అవుట్‌ప్లేస్‌మెంట్ సేవలు, మరియు ఆరోగ్య బీమా ప్రయోజనాలు రూపంలో కంపెనీ నుంచి సహాయం లభిస్తుంది.

### గతంలోనూ భారీ తొలగింపులు

2023లో రెండు విడతలుగా (మార్చిలో 9,000 మంది, ఆ తర్వాత 18,000 మందితో కలిపి) మొత్తంగా 27,000 మందిని అమెజాన్ ఉద్యోగాల నుంచి తప్పించింది. 2023లో భారత్ నుంచి 500 మంది: 2023లో చేపట్టిన 9 వేల మంది తొలగింపులో భాగంగా, భారతదేశం నుంచి సుమారు 500 మంది ఉద్యోగాలు కోల్పోయిన చరిత్ర ఉంది. మొత్తం మీద, అమెజాన్ తీసుకున్న ఈ తాజా నిర్ణయం భారతీయ టెక్ పరిశ్రమలో ఆందోళనకర వాతావరణాన్ని సృష్టిస్తోంది.

# ఉబర్‌లో భారీ ఆటోమేషన్!

## టెక్నాలజీ ప్రపంచంలో విప్లవం

**బిజినెస్, అక్టోబర్ 27 (మనసులో మాట):**

క్యాబ్ అగ్రిగేటర్ దిగ్గజం ఉబర్, ప్రయాణ సేవల్లో పెను మార్పులు తీసుకురావడానికి కీలక నిర్ణయం తీసుకుంది. భవిష్యత్తు సవాళ్లను దృష్టిలో ఉంచుకుని, భారీ స్థాయిలో ఆటోమేషన్ వైపు వేగంగా అడుగులు వేయడానికి ఈ సంస్థ ప్రణాళికలు రచిస్తోంది. 2027 నాటికి 1,00,000 సెల్ఫ్-డ్రైవింగ్ కార్లు ఉబర్ యొక్క ఈ భారీ ప్రణాళికలో భాగంగా, 2027 నాటికి అమెరికాలో 1,00,000 సెల్ఫ్-డ్రైవింగ్ కార్లతో కూడిన ఫ్లీట్‌ను సిద్ధం చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ వాహనాలు పూర్తిగా రోబోటాక్సీలుగా పనిచేయనున్నాయి.

### ఎన్విడియాతో మెగా డీల్

ఈ సెల్ఫ్-డ్రైవింగ్ కార్ల ఫ్లీట్‌ను తయారుచేయడానికి, అమెరికాకు చెందిన సెమీకండక్టర్ దిగ్గజం ఎన్విడియా తో ఉబర్ వ్యూహాత్మక ఒప్పందం కుదుర్చుకున్నట్లు సమాచారం. ఎన్విడియా నిర్వహించిన ఓ సమావేశంలో ఈ డీల్‌కు సంబంధించిన వివరాలు వెల్లడయ్యాయి. ఉబర్ రోబోటాక్సీలకు అవసరమైన అధునాతన ఏఐ స్వీయ-డ్రైవింగ్ టెక్నాలజీ, అత్యాధునిక హార్డ్‌వేర్, సెన్సార్‌లు, మరియు సాఫ్ట్‌వేర్‌లను ఎన్విడియా అందించనుంది. సిస్టమ్స్ ఇంటిగ్రేషన్‌లో ప్రముఖ సంస్థ ఫాక్స్ కాన్ కూడా ఉబర్‌కు సహకారం అందించనుంది.

### ఉబర్ నిర్వహణ బాధ్యత

సెల్ఫ్-డ్రైవింగ్ టెక్నాలజీ కార్లలో ఉన్నప్పటికీ, ఈ వాహనాలకు కావాల్సిన కీలక నిర్వహణ అంశాలను ఉబర్ పర్యవేక్షిస్తుంది. వీటిలో రిమోట్ అసిస్టెన్స్, ఛార్జింగ్, క్లీనింగ్, నిర్వహణ, మరియు కస్టమర్ సర్వీస్ వంటివి ఉన్నాయి. ఈ సెల్ఫ్-డ్రైవింగ్ ఫ్లీట్‌ను రూపొందించడానికి అవసరమైన పైలట్ ప్రోగ్రామ్‌లు, మరియు టెస్టింగ్ త్వరలో ప్రారంభం కానున్నట్లు సమాచారం. అలాగే, ఈ సాంకేతికతకు మద్దతుగా ‘రోబోటాక్సీ డేటా ఫ్యాక్టరీ’ని కూడా నిర్మించాలని ఉబర్ యోచిస్తోంది.

### డ్రైవర్ల ఉద్యోగాలపై ప్రభావం

ప్రస్తుతం ఉబర్, ప్రయాణికులకు సేవలు అందించడానికి మిలియన్ల సంఖ్యలో గిగ్ వర్కర్లను (డ్రైవర్లను) నియమించుకుంటోంది. అయితే, సెల్ఫ్-డ్రైవింగ్ కార్లను పెద్దఎత్తున ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తే, సమీప భవిష్యత్తులో ఈ డ్రైవర్ ఉద్యోగాలపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది. అమెరికాలోని కొన్ని ప్రాంతాల్లో ఉబర్ ఇప్పటికే పరిమిత సంఖ్యలో సెల్ఫ్-డ్రైవింగ్ కార్లను వినియోగదారులకు అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ భారీ ఆటోమేషన్ ప్రక్రియ, భవిష్యత్తులో ప్రయాణ సేవలు పూర్తిగా సాంకేతిక ఆధారితంగా మారనున్నాయనే వాస్తవాన్ని స్పష్టం చేస్తోంది.




# హెూండా నుంచి ‘జీరో’ సిరీస్

- భారత్‌కు రానున్న తొలి ఎలక్ట్రిక్ కారు!

**బిజినెస్, అక్టోబర్ 27 (మనసులో మాట):**

జపాన్‌కు చెందిన ప్రముఖ ఆటోమొబైల్ దిగ్గజం హెూండా మోటార్ ఎలక్ట్రిక్ వాహన మార్కెట్‌లోకి దూకుడుగా అడుగుపెట్టేందుకు సిద్ధమైంది. కంపెనీ తన నెక్స్ట్ జనరేషన్ ఎలక్ట్రిక్ వాహనం ‘హెూండా 0 ఏ (ఆల్ఫా)’ను తాజాగా ఆవిష్కరించింది. జపాన్ మొబిలిటీ షో-2025లో ఈ కొత్త కాన్సెప్ట్ మోడల్‌ను ప్రదర్శించిన హెూండా, దీనిని 2027 నాటికి ప్రపంచవ్యాప్తంగా అందుబాటులోకి తీసుకురానుంది. ముఖ్యంగా జపాన్ మరియు భారత్‌లో ఈ మోడల్‌ను విడుదల చేసేందుకు హెూండా సన్నాహాలు చేస్తోంది. హెూండా 0 ఏ, భారత మార్కెట్లో ఈ కంపెనీ విడుదల చేయనున్న తొలి బ్యాటరీ ఆధారిత ఎలక్ట్రిక్ వాహనం కానుంది. ఇది దేశీయ ఈవీ విభాగంలో పోటీని మరింత పెంచే అవకాశం ఉంది.

### 2050 కార్బన్ న్యూట్రాలిటీ లక్ష్యం:

హెూండా మోటార్ కో లిమిటెడ్ డైరెక్టర్, ప్రెసిడెంట్, మరియు ప్రతినిధి తోషిహిరో మిబే మాట్లాడుతూ.. 2050 నాటికి తమ ఉత్పత్తులు మరియు సంస్థ కార్యకలాపాలన్నీ కార్బన్ న్యూట్రల్గా మార్చడమే తమ లక్ష్యమని తెలిపారు. ఎలక్ట్రిక్ రంగంలో మార్కెట్ పరిస్థితులు కొంత అనిశ్చితంగా ఉన్నప్పటికీ, దీర్ఘకాలంలో ఎలక్ట్రిక్ వాహనాల దిశగా తప్పనిసరిగా మార్పు చోటుచేసుకుంటుంది. రాబోయే ఎలక్ట్రిఫైడ్ యుగానికి అనుగుణంగా ఆకర్షణీయమైన ఎలక్ట్రిక్ వాహనాలను అందించేందుకు మేము సిద్ధమవుతున్నాం,” అని మిబే పేర్కొన్నారు.

### ‘హెూండా 0’ సిరీస్ విస్తరణ:

ఈ ఏడాది జనవరిలో సంస్థ హెూండా 0 సలూన్ మరియు హెూండా 0 ఎస్‌యూవీ మోడళ్లను పరిచయం చేసింది. ఇప్పుడు, ఈ సిరీస్‌కు అనుబంధంగా హెూండా 0 ఏను చేర్చింది. ‘నెట్‌జీరో’ లక్ష్యాన్ని చేరుకోవడంలో భాగంగానే తమ వాహనాలకు ‘జీరో’తో పేర్లు పెడుతున్నట్లు కంపెనీ వెల్లడించింది. హెూండా ఇప్పటికే భారత మార్కెట్లో రాబోయే సంవత్సరాల్లో పలు ఎలక్ట్రిక్ మోడళ్లను ప్రవేశపెట్టనున్నట్లు ప్రకటించింది, ఇవన్నీ 2050 నాటికి కార్బన్ న్యూట్రాలిటీ లక్ష్యాన్ని సాధించే దిశగా సంస్థ చేస్తున్న కృషిలో భాగమే.



# వర్షం కారణంగా మొదటి టీ20 రద్దు


## సూర్యకుమార్, శుభ్‌మాన్ గిల్‌ల విధ్వంసం

కాన్‌బెర్రాలో వర్షం క్రికెట్ అభిమానుల ఆనందంపై నీళ్లు చల్లింది. భారత్–ఆస్ట్రేలియా మధ్య జరిగిన మొదటి టీ20 మ్యాచ్ రద్దు అయ్యేందుకు కారణమైంది. వర్షం కారణంగా, కేవలం 58 బంతులు మాత్రమే ఆడగలిగారు. ఈ సమయంలో, టీం ఇండియా ఒక వికెట్ నష్టానికి 97 పరుగులు చేసింది. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ –శుభ్‌మాన్ గిల్ ఫోర్లు, సిక్సర్ల వర్షం కురిపించారు. కానీ 10వ ఓవర్‌లో, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం ప్రారంభమైంది. వర్షం ఆగిపోవడానికి గంటన్నర పాటు వేచి ఉన్న తర్వాత కూడా ఆగలేదు. చివరకు చూసిన నిర్వాహకులు మ్యాచ్ రద్దు చేసినట్టు ప్రకటించారు. ఇప్పటికే వర్షం పడుతుందని భావించారు. మ్యాచ్ సకాలంలో ప్రారంభమైనప్పటికీ, ఆరో ఓవర్‌లో వర్షం వచ్చి దాదాపు అరగంట పాటు ఆటను నిలిపివేసింది. ఆ తర్వాత మ్యాచ్‌ను ఒక్కొక్కరికి 18 ఓవర్లకు కుదించారు. వర్షం తర్వాత మ్యాచ్ తిరిగి ప్రారంభమైనప్పుడు, సూర్య, గిల్ దూకుడుగా బ్యాటింగ్ ప్రారంభించారు. ఇద్దరూ ఆస్ట్రేలియన్ బౌలర్లను పూర్తిగా దెబ్బతీశారు, కానీ అకస్మాత్తుగా, 10వ ఓవర్‌లో మళ్ళీ భారీ వర్షం మొదలైంది, మ్యాచ్ తిరిగి ప్రారంభం కాకుండా నిరోధించింది. వర్షం ప్రారంభమైనప్పుడు, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ 24 బంతుల్లో 3 ఫోర్లు, రెండు సిక్సర్లతో 39 పరుగులు చేశాడు. శుభ్‌మాన్ గిల్ 20 బంతుల్లో 4 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 37 పరుగులు చేశాడు. భారత్ కేవలం 9.4 ఓవర్లలో ఒక వికెట్ నష్టానికి 97 పరుగులు చేసింది.టాస్ గెలిచిన ఆస్ట్రేలియా కెప్టెన్ మిచెల్ మార్ష్ మొదట బ్యాటింగ్ చేయాలని నిర్ణయించుకున్నాడు. అయితే, భారత బ్యాట్స్ మెన్ తన నిర్ణయం తప్పని నిరూపించుకున్నాడు. అభిషేక్ శర్మ 14 బంతుల్లో 19 పరుగులు చేసి నాలుగు ఫోర్లు బాదాడు. నాథన్ అలెన్ అభిషేక్ ను అవుట్ చేశాడు. సూర్యకుమార్ యాదవ్ 24 బంతుల్లో 39 పరుగులు చేశాడు, శుభ్‌మన్ గిల్ 20 బంతుల్లో అజేయంగా 37 పరుగులు చేశాడు. గిల్ నాలుగు ఫోర్లు, ఒక సిక్సర్ బాదగా, సూర్య మూడు ఫోర్లు, రెండు సిక్సర్లు బాదాడు. ఆస్ట్రేలియా తరఫున, జోష్ హాజిల్‌వుడ్ 3 ఓవర్లలో 24 పరుగులు ఇచ్చాడు.



మాథ్యూ కున్హెమాన్ 2 ఓవర్లలో 22 పరుగులు, మార్కస్ స్టెయిన్స్ 1 ఓవర్లో 10 పరుగులు, నాథన్ ఎల్లిస్ 1.4 ఓవర్లలో 25 పరుగులు ఇచ్చాడు. జేవియర్ బార్టెట్ 2 ఓవర్లలో 16 పరుగులు ఇచ్చాడు.

ఆస్ట్రేలియాతో జరిగిన తొలి టీ20లో భారత టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ రికార్డు నెలకొల్పాడు. ఈ బ్యాట్స్‌మన్ రెండు సిక్సర్లు కొట్టి, టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లలో 150 సిక్సర్లు కొట్టిన ప్రపంచంలో ఐదో ఆటగాడిగా నిలిచాడు. ఈ జాబితాలో రోహిత్ శర్మ అగ్రస్థానంలో ఉన్నాడు, అతను ఫార్మాట్ నుంచి రిటైర్ అయ్యే ముందు 159 మ్యాచ్‌ల్లో 205 సిక్సర్లు కొట్టాడు. ఈ మ్యాచ్‌లో మూడో స్థానంలో వచ్చిన సూర్యకుమార్ యాదవ్ తన దూకుడు విధానాన్ని కొనసాగించాడు. 10వ ఓవర్ మూడో బంతికి ఇన్నింగ్స్‌లో 150వ టీ20ఐ సిక్స్‌ను పూర్తి చేశాడు.




## 38ఏళ్ల వయసులో వరల్డ్ రికార్డ్

### వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో అగ్ర స్థానానికి రోహిత్

### ఐసీసీ వన్డే క్రికెట్ ర్యాంకింగ్స్ విడుదల

ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ తాజాగా వన్డే క్రికెట్ ర్యాంకింగ్స్‌ను విడుదల చేసింది. ఇందులో భారత మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ సంచలనం సృష్టించాడు. ఆస్ట్రేలియాలో వన్డే సిరీస్‌లో అద్భుతమైన ప్రదర్శన తర్వాత అతను వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో అగ్ర స్థానానికి చేరుకున్నాడు. ఈ క్రమంలో అతడు టీమ్ఇండియా టెస్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌ను వెనక్కి నెట్టి ఆ స్థానానికి చేరుకున్నాడు. ఇటీవలే ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే సిరీస్‌లోని మొదటి మ్యాచ్‌లో కేవలం 8 పరుగులతో బ్యాట్స్‌మెన్‌గా వెనుదిరిగాడు రోహిత్ శర్మ. అయితే రెండో, మూడో మ్యాచ్‌ల్లో అద్భుతంగా రాణించాడు. 2వ వన్డేలో రోహిత్ శర్మ 73 పరుగులు చేయగా.. ముచ్చటగా మూడో వన్డేలో సెంచరీ చేయడమే కాకుండా 121 రన్స్‌తో నాటౌట్‌గా నిలిచాడు. మొత్తం సిరీస్‌లో రోహిత్ శర్మ అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. అతను 3 మ్యాచ్‌ల్లో 202 పరుగులు చేశాడు. శుభ్‌మాన్ గిల్ గతంలో ఐసీసీ వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో ఉన్నాడు. అయితే, ఇప్పుడు అతను మూడో స్థానానికి పడిపోయాడు. గిల్ 745 రేటింగ్ పాయింట్లతో ఉన్నాడు. ఆఫ్ఘనిస్తాన్‌కు చెందిన ఇబ్రహీం జద్రాన్ 764 రేటింగ్ పాయింట్లతో రెండవ స్థానంలో ఉన్నాడు. ఆస్ట్రేలియా సిరీస్ తర్వాత, రోహిత్ శర్మ రెండు స్థానా లు ఎగబాకి 781 రేటింగ్ పాయింట్లతో అగ్రస్థానానికి చేరుకున్నాడు. ఆస్ట్రేలియా తో జరిగిన మూడు వన్డేల సిరీస్ మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీకి అంతగా గుర్తుం డిపోయేది కాదు. మూడో వన్డేలో అతను 74 పరుగులు చేసినప్పటికీ.. కోహ్లీ గతం లో వరుసగా రెండు వన్డేల్లో డకౌట్ అయ్యాడు. ఇది అతని ఐసీసీ ర్యాంకింగ్స్‌పై ప్రభావం చూపింది. కోహ్లీ ఒక స్థానం దిగజారి టాప్–5 కంటే ఇంక దిగి పోయాడు. కోహ్లీ ప్రస్తుతం 745 రేటింగ్ పాయింట్లతో ఆరో స్థానంలో ఉన్నాడు. రోహిత్, విరాట్ సుదీర్ఘ విరామం తర్వాత భారతదేశం తరపున ఆడుతున్నా రు. ఇద్దరు అనుభవజ్ఞులు ఇప్పుడు దక్షిణాఫ్రికాతో జరిగే వన్డే సిరీస్‌లో ఆడుతున్నారు.

## శ్రేయస్ ఎలాంటి సర్జరీ జరగలేదు

### బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా వెల్లడి



సిడ్నీ వేదికగా జరిగిన ఆసీస్ మ్యాచ్‌లో భారత ఆటగాడు శ్రేయస్ అయ్యర్‌కు తీవ్ర గాయం కావడంతో ఆస్పత్రిలో చేరారు. అతడి ప్లీహానికి గాయమవడంతో అంతర్గతంగా రక్తస్రావం జరిగి ఐసీయూలో చేర్చినట్లు వార్తలు వచ్చాయి. శ్రేయస్ అయ్యర్‌కు శస్త్ర చికిత్స జరిగిందని, కనీసం ఎనిమిది వారాల పాటు విశ్రాంతి అవసరమని వైద్యులు సూచించినట్లు క్రికెట్ వర్గాలు పేర్కొన్నాయి. అయితే శ్రేయస్ పరిస్థితిపై బీసీసీఐ మరోసారి స్పందించింది. శ్రేయస్ పరిస్థితి నిలకడగానే ఉన్నట్లు పేర్కొంది.అతడు ఎలాంటి సర్జరీ చేయించుకోవడం లేదని బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా వెల్లడించారు. 'శ్రేయస్ అయ్యర్ పరిస్థితి బాగానే ఉంది. వైద్యులు అనుకున్న దానికంటే వేగంగా శ్రేయస్ రికవరీ అవుతున్నాడు. డాక్టర్ రిజ్వాన్‌తో నిరంతరం టచ్‌లోనే ఉన్నాం. సిడ్నీ ఆసుపత్రిలోనే భారత జట్టు వైద్యుడు కూడా ఉన్నారు. పూర్తిగా కోలుకుని రావడానికి కనీసం ఎనిమిది వారాలు పడుతుందని అనుకుంటున్నాం. కానీ, శ్రేయస్ తీరును చూస్తే ఇంకాస్త ముందుగానే కోలుకున్నా ఆశ్చర్యపోనక్కర్లేదు. వైద్యులు కూడా శ్రేయస్ పరిస్థితి మెరుగుదల బాగా ఉందని తెలిపారు. ఇప్పటికే అతడు తన రోజువారీ కార్యక్రమాలను చేసుకుంటున్నాడు. గాయం తీవ్రంగా అయి ఉండొచ్చు. కానీ ప్రమాదం నుంచి మాత్రం బయటపడ్డాడు. ఇప్పటికే ఐసీయూ నుంచి శ్రేయస్‌ను సాధారణ రూంకు మార్చారు' అని సైకియా వివరించారు. ఇక శ్రేయస్?కు శస్త్రచికిత్స జరిగినట్లు సోషల్? మీడియాలో వార్తలు వచ్చాయని సైకియా అన్నారు. కానీ అతడికి ఎలాంటి సర్జరీ జరగలేదని చెప్పారు. అయితే శ్రేయస్ ప్లీహంలో అంతర్గత రక్తస్రావం అయ్యిందని, దానిని ఆపేందుకు భిన్నమైన వైద్య ప్రక్రియను చేపట్టినట్లు తెలిపారు. అందుకే, చాలా త్వరగా రికవరీ అవుతున్నాడని పేర్కొన్నారు. ఇలాంటి గాయాలు ఉన్నప్పుడు కనీసం ఏడు రోజులు ఆసుపత్రిలోనే ఉండాలని అన్నారు. వేగంగా కోలుకుంటున్నప్పటికీ శ్రేయస్ కూడా ఆసుపత్రిలోనే ఉంటాడని సైకియా స్పష్టం చేశారు. సిడ్నీ వేదికగా ఆసీస్‌తో జరిగిన మూడో వన్డేలో క్యాచ్‌ను అందుకునే క్రమంలో శ్రేయస్ అదుపు తప్పి నేలపై పడ్డాడు. దీంతో పక్కటెములకు గట్టి దెబ్బ తగిలింది. వెంటనే బీసీసీఐ మెడికల్ టీమ్ శ్రేయస్?ను ఆసుపత్రికి తరలించింది. పక్కెటెముకల్లో అంతర్గతంగా రక్తస్రావం అయినట్లు వైద్యులు గుర్తించారు. దీంతో అతడిని ఐసీయూలో చేర్చారు. ఇప్పటికే శ్రేయస్ కుటుంబసభ్యులు ఆస్ట్రేలియాకు పయనమైంది. కాగా, ఈ సిరీస్‌కు ముందు అయ్యర్?ను వైస్ కెప్టెన్‌గా నియమించారు. తొలి మ్యాచ్‌లో ఫెయిలైన అయ్యర్ రెండో వన్డే హాఫ్ సెంచరీతో రాణించాడు. అడిలైడ్? వేదికగా జరిగిన ఈ మ్యాచ్?లో అయ్యర్ 61 పరుగులు చేశాడు. ఇక మూడో వన్డేలో ఫీల్డింగ్ చేస్తుండగానే గాయపడ్డాడు. శ్రేయస్ మళ్లీ ఆడాలంటే దాదాపు రెండు మూడు నెలల వరకు ఆగాల్సి వస్తోంది. ఇక ఆసీస్ టూర్‌లో భాగంగా భారత్? జట్టు 5 టీ20ల సిరీస్‌ను ఆడనుంది. బుధవారం కాన్‌బెర్రా వేదికగా మొదటి? మ్యాచ్ జరగనుంది. మూడు వన్డేల సిరీస్‌ను టీమ్ఇండియా ఇప్పటికే 2–1 తేడాతో కోల్పోయింది.

## 6 పరుగులకే ఆలౌట్..

### బంగ్లా, మాల్దీవుల మహిళా క్రికెట్ జట్ల మధ్య మ్యాచ్



ఫాన్ బ్యాటింగ్‌కు పేరుగాంచిన టీ20 క్రికెట్‌లో, ఒక జట్టు కేవలం 6 పరుగులకే ఆలౌట్ అయింది. మొదట్లో ఈ చెత్త రికార్డును ఎవరూ నమ్మలేదు. ఎందుకంటే, టీ20 క్రికెట్‌లో ఇంత స్కోరును ఊహించడం కష్టం. ఈ మ్యాచ్ స్కోరు కార్డు ఒక పీడకల లాంటిది. ఒక జట్టు 20 ఓవర్లలో 250 పరుగులు దాటగా, మరొక జట్టు అదే టీ20 మ్యాచ్‌లో కేవలం 6 పరుగులు మాత్రమే చేసి చరిత్రలో ఒక అవమానకరమైన రికార్డును లిఖించింది. ఈ మ్యాచ్ డిసెంబర్ 5, 2019న దక్షిణాసియా క్రీడల మహిళల క్రికెట్ పోటీలో బంగ్లాదేశ్ మహిళా క్రికెట్ జట్టు, మాల్దీవుల మహిళా క్రికెట్ జట్టు మధ్య జరిగింది. నేపాల్‌లోని పోఖారాలో జరిగిన మ్యాచ్‌లో, బంగ్లాదేశ్ కెప్టెన్ సల్మా ఖాతున్ టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ ఎంచుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ తమ ఓపెనర్లు ఇద్దరినీ చౌకగా కోల్పోయింది. కానీ, నిగర్ సుల్తానా, ఫర్గానా హక్‌ల అద్భుతమైన భాగస్వామ్యం బంగ్లాదేశ్ 20 ఓవర్లలో 255/2 పరుగుల భారీ స్కోరును సాధించింది.

19 పరుగుల స్వల్ప స్కోరుకే ఇద్దరు ఓపెనర్లను కోల్పోయిన తర్వాత, బంగ్లాదేశ్ జట్టు చౌకగా ఆలౌటవుతుందనే ఊహాగానాలు చెలరేగాయి. కానీ, నిగర్ సుల్తానా, ఫర్గానా హూక్‌ల అద్భుతమైన సెంచరీలు జట్టును 20 ఓవర్లలో 255 పరుగుల భారీ స్కోరుకు చేర్చాయి. ఈ మ్యాచ్‌లో సుల్తానా 65 బంతుల్లో 14 ఫోర్లు, మూడు సిక్సర్లతో అజేయంగా 113 పరుగులు చేయగా, ఫర్గానా హౌక్ 53 బంతుల్లో 20 ఫోర్లతో సహా 110 పరుగులు చేశాడు. విశేషమైన విషయం ఏమిటంటే, ఇద్దరు బ్యాట్స్‌మెన్స్ అజేయంగా నిలిచారు. జట్టు మొత్తం 255 పరుగులు సాధించడంలో సహాయపడింది. 255 పరుగులు చేసిన తర్వాత బంగ్లాదేశ్ విజయం సాధిస్తుందని 99% ఖచ్చితంగా ఉంది. కానీ మైదానంలో ఉన్న ప్రేక్షకులకు, బంగ్లాదేశ్‌కు కూడా ఈ మ్యాచ్‌లో 249 పరుగుల భారీ తేడాతో గెలుస్తుందని ఎవ్వరికీ తెలియదు. నిజానికి, 20 ఓవర్లలో 256 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే మాల్దీవుల మహిళా క్రికెట్ జట్టు 12.1 ఓవర్లలో కేవలం ఆరు పరుగులకే ఆలౌటైంది. షమ్మా అలీ అత్యధికంగా 2 పరుగులు చేశారు. సజా ఫాతిమత్, కినానాథ్ ఇస్మాయిల్ ఒక్కొక్క పరుగు చేయగా, మిగతా బ్యాటర్స్ ఖాతా తెరవలేకపోయారు. జట్టు మొత్తానికి రెండు పరుగులు అదనపు పరుగులుగా జోడించబడే పరిస్థితి ఏర్పడింది. బంగ్లాదేశ్ మహిళా క్రికెట్ జట్టు తరపున రీతు మోని, సల్మా ఖాతున్ అత్యుత్తమ బౌలింగ్ ప్రదర్శనలు ఇచ్చారు. వీరు ముగ్గురు బ్యాటర్లను ఔట్ చేశారు. రీతు తన నాలుగు ఓవర్లలో 1 పరుగుకు మూడు వికెట్లు పడగొట్టింది. అందులో మూడు మెయిడెన్ ఓవర్లు కూడా ఉన్నాయి. అదే సమయంలో, కెప్టెన్ సల్మా తన 3.1 ఓవర్లలో 2 పరుగులకు మూడు వికెట్లు పడగొట్టింది. రబేయా ఖాన్ తన రెండు ఓవర్లలో కేవలం ఒక పరుగు మాత్రమే ఇచ్చి వికెట్ తీసుకోలేకపోయింది. అయితే, పూజా చక్రవర్తి, నహిదా అక్తర్ ఒక్కొక్క బ్యాటర్‌ను ఔట్ చేయడంతో, మాల్దీవులు 12.1 ఓవర్లలో కేవలం 6 పరుగులకే ఆలౌట్ అయింది.




## నన్ను విలన్‌గా మార్చేశారు

### భారత స్టార్ బౌలర్ మహమ్మద్ షమీ

భారత స్టార్ బౌలర్ మహమ్మద్ షమీ టీమిండియాకు దూరంగా ఉన్నప్పటికీ.. రంజీ ట్రోఫీలో సంచలనం సృష్టిస్తున్నాడు. రంజీ ట్రోఫీలో అద్భుతంగా రాణించి తాను రీఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు నిరూపించుకుంటున్నాడు. రంజీ ట్రోఫీలో రెండు మ్యాచ్‌లలో 15 వికెట్లు తీసి తన ఫిట్‌నెస్‌ను నిరూపించుకోవడమే కాకుండా సెలెక్టర్లకు గట్టి సమాధానమిచ్చాడు. కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో గుజరాత్‌తో జరిగిన రెండో రౌండ్ మ్యాచ్‌లో మొత్తం 8 వికెట్లు పడగొట్టి బెంగాల్ జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. మ్యాచ్ అనంతరం టీమిండియాలో ఎంపిక కాకపోవడంపై జరుగుతున్న వివాదంపై షమీ కీలక ప్రకటన చేశాడు.మంగళవారం గుజరాత్‌పై రెండో ఇన్నింగ్స్‌లో షమీ 38 పరుగులిచ్చి 5 వికెట్లు పడగొట్టి, తన జట్టుకు 141 పరుగుల తేడాతో భారీ విజయాన్ని అందించాడు. మ్యాచ్ తర్వాత మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ.. ఆస్ట్రేలియా పర్యటనకు ఎంపిక కాకపోవడంపై చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ చేసిన వ్యాఖ్యల గురించి అడగ్గా, షమీ ఇలా అన్నాడు."నాకు తెలుసు, ఈ ప్రశ్న వస్తుందని. నేను ఎప్పుడూ ఏదో ఒక వివాదంలో ఉంటాను. మీరు నన్ను అప్పటికే విలన్‌గా మార్చేశారు. దీని గురించి నేను ఇంకేం చెప్పగలను? ఈ రోజుల్లో సోషల్ మీడియాలో ప్రతి చిన్న విషయాన్ని వక్రీకరించి చూపిస్తున్నారు. నా పని కేవలం బాగా ప్రదర్శన ఇవ్వడం, ఫిట్‌గా ఉండి భారత జట్టు కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉండడం. నాకు అవకాశం దొరికినప్పుడల్లా నా అత్యుత్తమ ప్రదర్శన ఇస్తాను. మిగతాదంతా సెలెక్టర్లపై ఆధారపడి ఉంటుంది." అని పేర్కొన్నాడు. షమీ ఇంకా మాట్లాడుతూ.. "ఒక కష్టమైన దశ నుంచి బయటపడి బాగా రాణించడం చాలా సంతోషాన్నిస్తుంది. ప్రపంచ కప్ తర్వాత నా సమయం చాలా కష్టంగా, బాధాకరంగా ఉంది. కానీ ఆ తర్వాత నేను రంజీ ట్రోఫీ, వైట్–బాల్ క్రికెట్, ఐపీఎల్, దులీప్ ట్రోఫీ ఆడాను. ఇప్పుడు నా ఫామ్ మళ్లీ పూర్వ స్థితికి వచ్చింది. నాలో ఇంకా చాలా క్రికెట్ మిగిలి ఉందని నేను స్పష్టంగా అనుభూతి చెందుతున్నాను" అని చెప్పాడు.షమీ అహ్మదాబాద్‌లో జరిగిన 2023 వన్డే ప్రపంచ కప్ ఫైనల్ తర్వాత ఏడాదికి పైగా టీమిండియాకు దూరంగా ఉన్నాడు. ఆ తర్వాత ఛాంపియన్స్ ట్రోఫీ కోసం జట్టులోకి తిరిగి వచ్చాడు. భారత జట్టు తరఫున చివరి మ్యాచ్ 2025 మార్చి 9న దుబాయ్‌లో న్యూజిలాండ్‌తో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్. అప్పటి నుంచి మహమ్మద్ షమీ టీమిండియాలోకి తిరిగి రావడానికి ఎదురుచూస్తున్నాడు.షమీ చిన్ననాటి కోచ్ మొహమ్మద్ బద్రుద్దీన్ మంగళవారం మాట్లాడుతూ.. షమీ తన ఫామ్‌ను తిరిగి పొందాడని, పూర్తిగా ఫిట్‌గా ఉన్నాడని అన్నారు. "అతని ఫామ్ తిరిగి వచ్చింది, అతను 100 శాతం ఫిట్‌గా ఉన్నప్పుడు మాత్రమే ఇలా జరుగుతుంది. షమీకి ఫామే ముఖ్యం. ఒకసారి అతనికి ఫామ్ దొరికితే, అతను వేరే బౌలర్‌గా మారిపోతాడు. ఈ రోజు నేను చూసింది పాత షమీని. నాకు ఎటువంటి లోపం కనిపించలేదు" అని కోచ్ వ్యాఖ్యానించాడు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



# మెగా 158లో నేను భాగం కావడం లేదు

## నటి మాళవికా మోహన్ ప్రకటన విడుదల

మెగాస్టార్ చిరంజీవి బాబీ కాంబినేషన్‌లో ఒక సినిమా రాబోతున్న విషయం తెలిసిందే. వాల్తేర్ వీరయ్య లాంటి సూపర్ హిట్ తర్వాత ఈ జోడి మళ్లీ కలిసి పనిచేయబోతుంది. మెగా 158 అంటూ రాబోతున్న ఈ ప్రాజెక్ట్ త్వరలోనే సెట్స్ మీదకి వెళ్లనుంది. అయితే ఈ ప్రాజెక్ట్‌లో హీరోయిన్‌గా మాళవిక మోహనన్ నటించబోతున్నట్లు వార్తలు వచ్చాయి. తాజాగా ఈ వార్తలపై నటి స్పందిస్తూ.. అవన్నీ రూమర్స్ అంటూ తెలిపింది. ఈ మేరకు ఆమె సోషల్ మీడియా వేదికగా ఒక ప్రకటన విడుదల చేశారు. నేను 'మెగా 158' చిత్రంలో నటిస్తున్నానని ఆన్‌లైన్‌లో అనేక వార్తలు వస్తున్నాయి. అయితే నా కెరీర్‌లో ఏదో ఒక రోజు ఐకానిక్ చిరంజీవి సార్‌తో స్క్రీన్ పంచుకోవాలని నేను ఎంతగానో కోరుకుంటున్నాను. కానీ ప్రస్తుతం నేను ఈ ప్రాజెక్ట్‌లో భాగం కావడం లేదు. ఆ వార్తలు అవాస్తవం అంటూ మళావిక రాసుకొచ్చింది. దీంతో చిరంజీవి సరసన మాళవిక నటించబోతున్నారనే ఊహాగానాలకు తెరపడింది. త్వరలోనే ఈ చిత్రంలో నటించబోయే కథానాయిక గురించి చిత్ర బృందం అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది.ప్రస్తుతం చిరంజీవి నాలుగు సినిమాలతో బిజీగా ఉన్నారు. అనిల్‌రావిపూడి దర్శకత్వంలో 'మన శంకరవరప్రసాద్ గారు' రూపొందుతోంది. వచ్చే ఏడాది సంక్రాంతికి ఇది విడుదల కానుంది. అలాగే వశిష్ఠ దర్శకత్వంలో సోషియో ఫాంటసీ ఫిల్మ్ 'విశ్వంభర' రానుంది. వీటితో పాటు శ్రీకాంత్ ఓదెల, బాబీ దర్శకత్వంలో రెండు ప్రాజెక్ట్‌లు లైనప్‌లో ఉన్నాయి. ఇక మాళవిక 'ది రాజాసాబ్' తో పలకరించేందుకు సిద్ధంగా ఉన్నారు. ప్రభాస్ హీరోగా రూపొందుతోన్న ఈ చిత్రం జనవరి 9న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# సినిమాల్లోకి స్టార్ వారసురాలు


## ఎంట్రీ ఇస్తున్న మహేశ్ బాబు మేనకోడలు జాన్వీ

సినిమాల్లోకి మరో స్టార్ వారసురాలు ఎంట్రీకి రంగం సిద్ధమైంది. సూపర్ స్టార్ కృష్ణ కుటుంబం నుంచి తొలిసారి హీరోయిన్ రంగ ప్రవేశం చేస్తుంది. సూపర్ స్టార్ మహేశ్ బాబు సోదరి , నిర్మాత మంజుల కూతురు జాన్వీ స్వరూప్ కథానాయికగా తెరపైకి రానున్నట్లు వార్తలు వైరల్ అవుతూ సినీ వర్గాల్లో పెద్ద చర్చగా మారింది.2010లో సందీప్ కిషన్ హీరోగా మంజుల దర్శకత్వంలో వచ్చిన మనసుకు నచ్చింది సినిమాతో 10 ఏండ్ల వయసులోనే బాలనటిగా మంచి గుర్తింపు సంపాదించుకున్న జాన్వీ ఆపై తన కెరీర్‌పై దృష్టి పెట్టి ఉన్నత చదువులు పూర్తి చేసి డ్యాన్స్ ఇత్యాది అన్ని రంగాల్లో తర్ఫీదు తీసుకుని మల్టీ టాలెంటెడ్ అని అనిపించుకుంది. అయితే.. సినిమాలలో నటించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నట్లుగా తాజాగా చేసిన గ్లామర్ ఫొటో షూట్ సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతోంది. జాన్వీ గతంలో మనకు కనిపించిన దానికి విరుద్ధంగా పూర్తిగా ఔట్ అండ్ ఔట్ స్టైల్, లుక్ మార్చి సరికొత్తగా ట్రెండింగ్ వేర్‌లో వివిధ డ్రెస్సింగ్లతో దర్శనమిచ్చి కృష్ణ, మహేశ్ బాబు అభిమానులను, నెటిజన్లను ఒకింత ఆశ్చర్యానికి గురి చేసింది. మరోవైపు కృష్ణ కుమారుడు దివంగత రమేశ్ బాబు వారసులు జయకృష్ణ, సైతం హీరో హీరోయున్లుగా వేర్వేరు చిత్రాలతో ఎంట్రీ ఇస్తున్న సమాచారం తెలిసిందే. ఇది ఇలా ఉండగానే ఇప్పుడు జాన్వీ కూడా సిద్ధమవుతుండడంతో కృష్ణ, మహేశ్ అభిమానుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది.




# శ్రీలంకలో బిజీగా పెద్ది టీమ్

## జాన్వీ, రామ్‌చరణ్‌పై పాట చిత్రీకరణ




గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న ప్యాన్ ఇండియా ప్రాజెక్ట్ 'పెద్ది'పై ప్రేక్షకుల్లో అంచనాలు పెంచుతున్నాయి. 'ఉప్పెన'తో సెన్సేషన్ సృష్టించిన బుచ్చిబాబు సానా దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమా ఇప్పటికే భారీ క్రేజ్ సంపాదించుకుంది. తాజా సమాచారం ప్రకారం, 'పెద్ది' టీమ్ ప్రస్తుతం శ్రీలంకలో కీలకమైన షెడ్యూల్‌లో బిజీగా ఉంది. అక్కడ రామ్ చరణ్, జాన్వీ కపూర్ జంటపై ఓ అందమైన పాటను చిత్రీకరిస్తున్నారు. ఈ పాటకు ఆస్కార్ విన్నర్ ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండటంతో, ఇది విజువల్‌గా, మ్యూజికల్‌గా గ్రాండ్ ట్రీట్‌గా మారబోతోందని ఫిల్మ్‌నగర్ టాక్. రామ్ చరణ్ కూడా ఇటీవల శ్రీలంక బయలుదేరినట్లు సమచారం. ఇంతలో, శ్రీలంక లొకేషన్స్ నుంచి కొన్ని ఆసక్తికరమైన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. డైరెక్టర్ బుచ్చిబాబు సానా, సినిమాటోగ్రాఫర్ రత్నవేలు కలిసి దిగిన ఫోటోలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. ఆ ఫోటోల్లో ఇద్దరూ ఒక పాత రైల్వే ట్రాక్ టన్నెల్ ముందు నిలబడి ఉన్నారు. ఈ లొకేషన్ చూసి ఫ్యాన్స్‌లో ఆసక్తికరమైన చర్చ మొదలైంది. ఇది కేవలం సాంగ్ కోసం మాత్రమేనా? లేక సినిమాలో కీలకమైన యాక్షన్ లేదా ఎమోషనల్ సీక్వెన్స్‌కు సంబంధించిందా? అని ముచ్చటించుకుంటున్నారు. ఆ టన్నెల్ బ్యాక్‌డ్రాప్ సినిమాకు ప్రత్యేకమైన భావోద్వేగ టచ్ ఇస్తుందని అంచనా. రత్నవేలు వంటి టాప్ సినిమాటోగ్రాఫర్ ఈ ప్రాజెక్ట్‌లో ఉండటంతో, విజువల్స్ నెక్ట్స్ లెవల్‌లో ఉంటాయని ఫ్యాన్స్ నమ్మకం. బుచ్చిబాబు, రత్నవేలు ఇద్దరి కాంబినేషన్ పిక్స్ ఆ అంచనాలను మరింత పెంచాయి. మొత్తానికి, 'పెద్ది' టీమ్ శ్రీలంకలో ఫుల్ స్వింగ్‌లో షూటింగ్ జరుపుకుంటోంది. విలేజ్ స్పోర్ట్స్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమాలో చరణ్‌ను మల్టిపుల్ లుక్స్‌లో చూడబోతున్నారని టాక్. 2026 మార్చి విడుదల లక్ష్యంగా సినిమా శరవేగంగా షూటింగ్ పూర్తి చేసుకుంటోంది.






# బాహుబలి రిలీజ్‌పై రాజమౌళి ఇంటర్వ్యూ




ఎస్.ఎస్. రాజమౌళి దర్శకత్వంలో వచ్చిన బాహుబలి సినిమా మళ్లీ రీ రిలీజ్ కాబోతున్న విషయం తెలిసిందే. 'బాహుబలి: ది ఎపిక్' అనే పేరుతో రెండు భాగాలను ఒకే పార్టుగా అక్టోబర్ 31న రీ రిలీజ్ చేయబోతున్నారు మేకర్స్. ఈ సందర్భంగా రాజమౌళి, ప్రభాస్, రానా స్పెషల్ ఇంటర్వ్యూలో పాల్గొని, షూటింగ్ జ్ఞాపకాలు గుర్తుచేసుకున్నారు. ఇందులో ఫస్ట్ పార్ట్‌తో పాటు సెకండ్ పార్ట్‌కి సంబంధించిన విషయాలను పంచుకున్నారు. తాజాగా ఈ ఇంటర్వ్యూకి సంబంధించిన ఫుల్ వీడియోను చిత్రయూనిట్ విడుదల చేసింది.

# మాస్ జాతరకు తిరుగులేదు

## నటుడు రాజేంద్రప్రాసత్ వ్యాఖ్యలు వైరల్

రవితేజ నటించిన మాస్ జాతర సినిమాలో నటుడు రాజేంద్ర ప్రసాద్ కీలక పాత్ర పోషించారు. అయితే ఆ మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్ కార్యక్రమంలో సీనియర్ నటుడు రాజేంద్ర ప్రసాద్ తాజా వ్యాఖ్యలు ప్రస్తుతం సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. రవితేజ హీరోగా నటిస్తున్న 'మాస్ జాతర' సినిమా ప్రమోషన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఇటీవలి కాలంలో అన్ని మసాలాలు సరిగ్గా కలిసిన మాస్ సినిమా రాలేదు. ఆ లోటును తీర్చేది ఈ మాస్ జాతర అని విశ్వాసంగా తెలిపారు. అంతేకాకుండా, ప్రేక్షకులు థియేటర్‌లో ఈ సినిమాను చూస్తే ఖచ్చితంగా ఆనందంతో తేలిపోతారని అన్నారు. తన మాటలతో అందరినీ ఆశ్చర్యపరుస్తూ, ఈ సినిమా ప్రేక్షకులను ఆకట్టుకోకపోతే నేను సినిమాల నుంచి తప్పుకుంటాను అని రాజేంద్ర ప్రసాద్ ఘాటుగా వ్యాఖ్యానించారు. తన కెరీర్‌లో ఎందరో తారలతో కలిసి పనిచేసినప్పటికీ, రవితేజతో ఇదే తన మొదటి కాంబినేషన్ అని చెప్పారు. రవితేజతో కలిసి పనిచేయడం ప్రత్యేక అనుభూతిగా ఉంది. మాస్ జాతర అనే అద్భుతమైన సినిమాను చేయడానికి ఇంత సమయం పట్టింది. దర్శకుడు భాను అద్భుతంగా తెరకెక్కించారు. నా పాత్ర గురించి ఇప్పుడే చెబితే థ్రిల్ పోతుంది , థియేటర్‌లో చూసి ఆనందించండని అన్నారు.




# పరేష్ రావెల్ ది తాజ్ స్టోరీపై కేసు దాఖలు

బాలీవుడ్ నటుడు పరేష్ రావల్ ప్రధాన పాత్రలో నటిస్తున్న వివాదాస్పద చిత్రం 'ది తాజ్ స్టోరీ'. ఈ సినిమా అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అయితే ఈ సినిమా విడుదలని అడ్డుకోవాలంటూ ఢిల్లీ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. ఈ చిత్రం చారిత్రక వాస్తవాలను వక్రీకరించడమే కాకుండా, మత సామరస్యాన్ని దెబ్బతీస్తుందని పిటిషనర్ ఆరోపించారు. అడ్వకేట్ షకీల్ అబ్బాస్ ఈ పిటిషన్‌ను దాఖలు చేయగా.. ఇందులో ఆయన సెన్సార్ బోర్డు , కేంద్ర ప్రభుత్వం, చిత్ర నిర్మాత, దర్శకుడు, నటుడు పరేష్ రావల్‌ను ప్రతివాదులుగా చేర్చారు. ఈ చిత్రం తాజ్ మహల్ చారిత్రక వాస్తవాలను వక్రీకరించడమే కాకుండా, మత సామరస్యాన్ని దెబ్బతీస్తుందని తెలిపాడు. అలాగే ఒక ప్రత్యేక రాజకీయ సిద్దాంతాన్ని ఈ చిత్రం ప్రోత్సహిస్తోందని పిటిషనర్ ఆరోపించారు. ఈ సినిమా విడుదలైతే మత విద్వేషాలకు దారితీసే అవకాశం ఉందని ఇది దేశ లౌకిక స్ఫూర్తిని దెబ్బతీస్తుందని అబ్బాస్ ఆందోళన వ్యక్తం చేశారు. అయితే ఈ పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టు స్పందిస్తూ.. ఈ పిటిషన్‌ను తక్షణమే విచారించడానికి నిరాకరించింది. ఈ అంశాన్ని సాధారణ విచారణలో భాగంగా పరిశీలిస్తామని కోర్టు స్పష్టం చేసింది.

